THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Ninth day of the First Session of the
Andhra Pradesh Legislative Assembly

THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 30th March, 1972.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

SHORT-NOTICE QUESTION AND ANSWER

SHORT SUPPLY OF FERTILISERS IN NIZAMABAD DISTRICT

S. N. Q. No. 2-A :—Sri M. Narayana Reddy (Bodhan):—

Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether his attention has been drawn to the extreme short supply of fertiliser in Nizamabad District in general and in Bodhan and Nizamabad taluks in particular which is seriously affecting the standing paddy crops over vast areas; and

(b) what urgent steps are being taken to meet the situation to relieve the distress of the farmers?

The Minister for Agriculture (Sri Kakani Venkataratnam):—

(a) It is reported by the Collector that the supply position of fertilisers in Nizamabad district is normal, Sir.

(b) The District Collector is reviewing the position of fertiliser supply and distribution in the district every fortnight to meet the situation.

ఎ. నిజామాబాద్ జిల్లాలో ఎరువుల సరఫరా పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నదని కలెక్టరు రిపోర్టు చేశారు.

బి. ఎరువుల సరఫరా, పంపిణీ పరిస్థితి మెరుగుపరచడానికి జిల్లా కలెక్టరు పతుము రోజులకొకసారి సమీక్షించి తగు చర్యలు తీసుకొనుచున్నారు.

(శ్రీ ఎం. నారాయణరెడ్డి :—డి. ఎ. పి. గారు 62 వేల టన్నుల ఫర్టిలైజర్సు కొరకు డిమాండ్ చేశారు. దానికి మొత్తము ఇంతవరకు వచ్చింది 33 వేల టన్నులు

అయితే, సుమారు 18 వేల టన్నులు ఫర్టిలైజర్సు ఇంకా అవసరం ఉన్నది. కలెక్టరు రిపోర్టులో నార్మల్ సప్లయి ఉన్నదని చెప్పారు. 52 వేలు టన్ను ప్రాజెక్టెడ్ డిమాండులోనుంచి ఇంతవరకు వచ్చింది 33 వేల టన్ను అనేది ఒకటి. రెండవది, నిజామాబాద్ జిల్లాలో ఫర్టిలైజర్సులో ప్రత్యేకంగా అమోనియం సల్ఫేట్ వాడకం ఎక్కువ. మరి అది నిజామాబాదులో కొరత ఉన్నప్పుడు, కాల్షియం అమోనియం నైట్రేట్ చాలా అవసరంగా ఆ జిల్లాకు సప్లయి అవుతున్నది. కాల్షియం అమోనియం నైట్రేట్ అక్కడ అవసరం లేదు. అటువంటిది అక్కడ చాలా అవసరంగా సప్లయి చేస్తున్నారు. కావలసినటువంటి అమోనియం సల్ఫేట్ కొరతగా ఉంటున్నది. అదిగాక వైజాగ్ పోర్టునుంచి ఫిబ్రవరిలో 2 వేల టన్నులు అంటే 40 వేల బస్తాలు అమోనియం సల్ఫేట్, కాల్షియం అమోనియం నైట్రేట్, 20 వేల బస్తాలు అక్కడనుంచి వచ్చినప్పుడు ఒక్కొక్క బస్తాలో 10 కిలోలు, 12 కిలోలు, 14 కిలోలు ఈవిధంగా తక్కువగా ఉండడంవలన రెండు మూసములనుంచి అది పంపకము కాలేదు. దాన్నిగురించి విచారణ జరపాలనికూడ రిక్వెస్టు చేశారు; దీనికి ఎవరు బాధ్యులని. ఈ 40 వేల బస్తాలు, ఇవి తక్కువ తూకము ఉన్నాయని డిస్ట్రిబ్యూట్ కాకుండా అట్లనే ఉంటున్నాయి. అదికూడ పార్టీ సప్లయి క్రిందనే వచ్చింది. ముఖ్యంగా మినిస్టరుగారికి నేను మనవిచేసేది ఏమిటంటే, నార్మల్ సప్లయి అన్నారు, అది కరెక్టు కాదని వారికి మనవిచేస్తున్నాను. ఇంకా 18 వేల టన్నుల ఫర్టిలైజర్సు అవసరం ఉన్నది. ప్రత్యేకంగా నిజామాబాదు జిల్లాలో అమోనియం సల్ఫేట్ అవసరం ఉన్నది. కనుక కాల్షియం అమోనియం నైట్రేట్ ఏదైతే అక్కడ ఉన్నదో అది అవసరం లేనప్పుడు, ఆంధ్రప్రాంతములో ఈ ఫర్టిలైజరు ప్రత్యేకంగా అవసరం ఉన్నదికాబట్టి, ఇది అక్కడికి పిల్పుచేసి, అమోనియంసల్ఫేట్ అవసరంగా నిజామాబాదు జిల్లాకు సప్లయిచేస్తారా అని అడుగుతున్నాను.

(శ్రీ) కాకాని వెంకటరత్నం :—అమోనియం సల్ఫేట్ ఉన్నంతవరకు, అన్ని జిల్లాలకు పంచుతున్నాము. ఇది ఇప్పటికికూడ నిజామాబాద్ జిల్లాలో ఫిబ్రవరి 29 తేదీనాటికి 450 టన్ను నిలవ వున్నది. అట్లాగే యూరియా 2,899 టన్నులు ఉన్నది. మొత్తము 6,842 టన్నులు ఉన్నది. ఇప్పటికి వచ్చినటువంటి అమోనియం సల్ఫేట్లో 30,15 టన్నులు నిజాంబాద్ జిల్లాకు కేటాయించాము. హెచ్చుగా అమోనియం సల్ఫేట్ మనకు రావడంలేదు. అందువల్ల, ఉన్నదానిలో అందరికికూడా రైతు అవసరాన్నిబట్టి కొన్నిచోట్ల సర్దవలసివస్తుంది. అట్లాగే అమోనియం సల్ఫేట్ కూడ నిజామాబాద్ జిల్లాకు ఎక్కువభాగము సర్దుతున్నాము. ఉన్నదానిలో సర్దుబాటు చేసుకోవలసిన అవసరంఉన్నదని మనవిచేస్తున్నాను. కోరడమేమో చాలాకోరాము, లక్ష టన్నులు కోరాము. లక్ష టన్నులు ఇస్తామని సెంట్రల్ గవర్నమెంటు అన్నది. కాని వారు అది సప్లయికావడంలేదని చివరకు ఇవ్వలేదు. ఇప్పుడు వచ్చిందికూడ, ఈ వారములో వచ్చింది, అదేమో ఎగుమతి చేస్తున్నాము. ఇక పోతే 5 కిలోలు తక్కువగా ఉంటున్నదన్నమాట యథార్థమే. దానికి ప్రత్యేకంగా మనిమినికూడ పెట్టాము. ఇది మాకు జవాబుదారీ లేదని రైల్వేవారు అంటున్నారు. ఈగోడౌన్సులో మంచి, స్టీమరులోమంచి వేసేటప్పుడు ఇదేదో జరుగుతున్నది. అందుకొరకు మనిమిని ప్రత్యేకంగా పెట్టాము. ఇప్పటికి వచ్చినదాంట్లో ఒకసారి లోటు వచ్చింది. దాని కొరకు మనిమిని వేయడం, తనిఖీ చేయడం జరిగింది. కాని జవాబుదారీ రైల్వే

పడడంలేదు, అవతల తెచ్చినటువంటి వాళ్లుకూడ జవాబుదారీ పడడంలేదు. ఏదయినప్పటికి, ఇకముందు అటువంటి లోటు రాకుండా చూస్తాము.

(శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—అధ్యక్షా, వివిధ జిల్లాలలో సాయిల్ టెస్టు జరిపి, ఎక్కడ ఏ రకంగా అవసరం ఉంటుందని తెలుసుకొని, దానిగురించి తగిన అంచనాలు వేసుకొని ఆ ప్రపోర్షనేట్‌గా కేంద్ర ప్రభుత్వాన్ని ఎరువులు కావాలని కోరడం ఆ పద్ధతిలో ఏమైనా ప్రయత్నం చేస్తున్నారా? మన వాటి కంసెంట్‌లో 10 పాయింట్లు తక్కువగా ఉంటుందని చాలా రోజులనుంచి కంప్లైయింట్సు వస్తున్నప్పటికి, ఇప్పుడు ఏదో మనిషిని వేశామని అంటున్నారు. ఎప్పటినుంచో జాగ్రత్త తీసుకోవలసింది, ఇప్పటివరకు ఎందుకు తీసుకోలేదని?

(శ్రీ కాకాని వెంకటరత్నం :—కావలసినటువంటి వ్యవహారాలకోసం, ఇది అన్ని జిల్లాలకు సంబంధించిన వ్యవహారం కాబట్టి ప్రత్యేకంగా ఒకసారి నేనుకూడ పర్సనల్‌గా వెళ్ళి ఒక మేమొరాండము ఇచ్చి అక్కడ వున్న మిండియాగారితో మాట్లాడాను. ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌గారితోకూడ మాట్లాడాను. మాకు వచ్చినటువంటి నరుకు ఇది అని వారు చెప్పుతున్నారు.

(శ్రీ వి. శ్రీకృష్ణ :—సాయిల్ టెస్టు జరిపి, ఏరకమైన ఎరువు ఏజిల్లాకు ఎంత రిక్వయిర్మెంటు ఉంటుందనే విషయం గుర్తించి మన స్టేట్‌కు ఏది ఎంత రిక్వైర్మెంటు ఉంటుందని ఇవన్నీ దృష్టిలోపెట్టుకొని కేంద్ర ప్రభుత్వాన్ని ఆవిధంగా అప్రోచ్ చేశారా?

(శ్రీ కాకాని వెంకటరత్నం :—దానిగురించి వేరుగా ప్రశ్న వేయాలి. సాయిల్ టెస్టు అది వేరుగా వున్నది.

(శ్రీ ఎం. నాగిరెడ్డి (గురజాల) :—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు చెప్పుతూ ఒక్కొక్క బస్తాలో 5 కిలోలు తక్కువగా వుంటున్నవని అంటున్నారు. 5 కిలోలు కాదు, 10, 15 కిలోలు తక్కువగా ఉన్నాయి. బ్లాకులో తీసుకొన్నటువంటి అప్పులు అన్ని మార్కెటింగ్ సొసైటీస్‌లో వేస్తూవుంటే, ఎరువులు అప్పులు, అవి తీసుకొనివెళ్ళితే, ఎంత తక్కువ ఉన్నాసరే, అదే తీసుకొనివెళ్లుతారా లేదా, లేకపోతె లేదు అంటున్నారు. అవి తక్కువగా వుండడంవలన చాలా రేటు పడుతున్నది. కనుక ఆ లోటు సరిచేసేంతవరకు ఉన్న వెయిట్‌నుబట్టి రేటు వసూలుచేసేటటువంటి పరిస్థితి కల్పించేందుకు చర్యలు తీసుకొంటారా?

(శ్రీ కాకాని వెంకటరత్నం :—ఇప్పుడు లోటుగా వస్తున్నమాట యథార్థము. దానికోసమే కొన్నిరోజులు ఆపాము తీసుకోకుండా. ఇప్పుడు డెమరేజ్ తగులుతుంది. ఇక తప్పనిసరిగా తీసుకోవలసివచ్చి, కేంద్ర ప్రభుత్వానికి తెలియవరచి వారియొక్క దృష్టికి ఇది తీసుకువచ్చి యీ లోటునుగురించి, ఇది ఏమిచేయాలి అనేదానిమీద ఇప్పుడు కరస్పాండెన్సు జరుగుతున్నది. ఈ విషయంలో మనకు, గవర్నమెంటుకు నష్టము రాకుండా చేయాలని ప్రయత్నం చేస్తున్నాము.

(శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :—ఎరువుల విషయములో ఉన్న ఎరువులు సరిపోకపోవడం, మనకువచ్చే ఎరువులు తక్కువరావడం వీటన్నింటిని

సరిచూడడానికి సెంట్రల్ గవర్నమెంటుకు ప్రాకారం ఉన్నారు. అంతేనా చేసినటువంటి తరుగు గురించి మీరు ఏమి యిక్కడ విచారణ జరిపారు? (2) ఒకలక్ష టన్నుల ఎరువు వాడమన్నారు. ఎక్కడెక్కడ వాడారు? (3) నిజామాబాదుకు సంబంధించినది మొత్తం కావలసిన ఎరువులు ఎంత? ఎంత సప్లయి చేస్తున్నారు? ఎంత లోటుఉన్నదని అడుగుతున్నాను.

శ్రీ కాకాని వెంకటరత్నం:—ఒకలక్ష టన్నులుకావాలని రబీ సీజనులో యిస్తారనివారు చెప్పారు. అది రాలేదని చెప్పాను. లోటుగురించి చెప్పాను. ఒక పీక్ వచ్చింది. 15 వేల టన్నులు. దానిలో లోటువచ్చింది. లోటువస్తే తీసుకోకుండా కొన్నిరోజులు వాగన్లు తీసిదింపి అట్టిపెట్టాము. సెంట్రల్ గవర్నమెంటుకు తెలియపరిచాము రైల్వేవారికి తెలియపరిచాము. వైజాగ్ పీక్యార్డు వారికి తెలియపరిచాము. మా డిపార్టుమెంటువారు కూడ వెళ్లి, తణిఖ చేసుకొని తూకము వేసుకొని అట్టిపెట్టి వారితో కరెస్పాండెన్సు జరుపుతున్నారు.

శ్రీ సి. వి. కె. రావు:—ఆ సరుకు తీసుకోకుండా లోటు ఎట్లా తెలుసుంది? తీసుకోకుండా ఉంచవలసిన అవసరం ఏమివచ్చింది?

శ్రీ కాకాని వెంకటరత్నం:—అవన్నీ తూకంవేసి రైల్వే వాగన్లనుంచి దింపి తక్కువ వచ్చిందని మొత్తం తరుగు లెక్కవేసి అది సెంట్రల్ గవర్నమెంటుతో కరస్పాండెన్సు నడుస్తుంది.

శ్రీ వి. శ్రీకృష్ణ:—జిల్లాల వారిగా సాయిల్ సర్వే చేయించి ఆయా సాయిల్సుకు ఏ రకమైన ఎరువు ఎంత కావాలి, తెలుసుకొని అవి తెప్పించుకొంటే ఉపయోగంగాని లేకపోతే నిరుపయోగం అవుతాయి. ఆ విధంగా సర్వే జరిపించి తెలుసుకొన్నారా?

శ్రీ కాకాని వెంకటరత్నం:—సాయిల్ వ్యవహారం చూసేందుకు ప్రతి జిల్లాకు ఒక్కొక్క చోట ఆఫీసున్నది. దానికి ప్రత్యేకంగా స్టాఫ్ ఉన్నది. వారు పరిశోధనచేసి ఫలానా సాయిల్‌కు ఫలానా ఎరువని చెబుతున్నారు. అది వేరు. ఇవాళ అన్ని రకాల ఎరువులు వ్యవసాయ డిపోలలో ఉన్నవి. ఎవరికి ఏది కావాలో తెచ్చుకోవచ్చును.

శ్రీ వి. శ్రీకృష్ణ:—వేరే డిపార్టుమెంటు ఉన్నది. జిల్లాలవారి సాయిల్ సర్వే జరిపి ఆ భూములకు ఏ రకమైన ఎరువులు ఎంత కావాలి అంచనావేసుకొని ఆ నిష్పత్తి ప్రకారం ఆ జిల్లాకు కావలసిన ఎరువులు తెప్పించాలి. ఆ పద్ధతిగా ఎరువులు తెప్పిస్తున్నారా? లేనిచో అనవసరమైన ఎరువులు తెచ్చి అవసరమైనవి లేకుండా చేయడం, రైతులు యిబ్బంది పడటం జరుగుతోంది. రైతుకు ఆడిగే ఎరువులు లేవంటున్నారు.

శ్రీ కాకాని వెంకటరత్నం:—ఏ రకం సాయిల్‌కు ఏ ఎరువు కావాలో ఆ రిపోర్టు ఉన్నది.

శ్రీ ఎ. వి. కె రావు:—సాయిల్ ప్రకారం ఉపయోగించవలసిన ఎరువులు మీరు తెప్పించి సప్లయిచేస్తున్నారా? లేదా

శ్రీ కాకాని వెంకటరత్నం:—అన్నిరకాల ఎరువులు వున్నవి. రైతు వెళ్లి అడిగితే యిస్తున్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ:—రైతులు వెళ్లి అడిగితే కావలసినవి లేవంటున్నారు. ఒక ఎరువు అడిగితే ఒక ఎరువు ఇస్తున్నారు మంత్రిగారు తెలుసుకొని చెబితే మంచిది. ప్రతీ జిల్లాలో సాయిల్ సర్వే జరిపి ఎరువులు కావలసినవో ఆ ప్రకారం అంచనాలు వేసుకొని మొత్తానికి దాన్నికి కావలసిన రిక్వైర్‌మెంట్సు ఫలానా డిమాండును ఫలానా ఎరువులు కావాలని తెప్పిస్తే ఉపయోగంగా ఉంటుంది ఆ ప్రకార సాయిల్ సర్వే జరిపి ఆ నిష్పత్తిలో ఎరువులు తెప్పిస్తున్నారా?

శ్రీ కాకాని వెంకటరత్నం:—ఆ ప్రకారమే చేస్తున్నారు

శ్రీ యం. నాగిరెడ్డి —సాయిల్ టెస్ట్‌చేసి రూల్సుప్రకారం చేస్తున్నామంటున్నారు. నాగార్జున సాగర్ క్రింద కొత్తభూములకు డ్రయి అమ్మోనియా కావాలి. మిర్చికి భోస్ఫేట్ కావాలి. యూరియా వస్తుంది. ప్రత్యేకంగా కావలసి వచ్చినవి బ్లాక్ మార్కెట్టు చేస్తున్నారు. సాయిల్ టెస్టింగ్ చేయడం ఆలస్యమయితే లోకల్‌గా ఉన్న రైతులను అడిగితే వారే చెబుతారు. దానిని బట్టి తెప్పిస్తున్నారా?

శ్రీ కాకాని వెంకటరత్నం:—రైతులకు కావలసిన ఎరువులు డిపోలలో ఉన్నవి. వారిభూమికి సిఫారసు చేసిన ఎరువు అగ్రికల్చర్ డిపార్టుమెంటు వారిని అడిగితే యిస్తారు. వారివద్ద లేకపోతే తెప్పించి ఇస్తారు

శ్రీ డి. వెంకటేశం (కువ్వం):—మనం తెప్పించిన ఎరువులు తక్కువ పడ్డాయి. పార్లేజీవచ్చింది సెంట్రలు గవర్నమెంటుకు తెలిపామంటున్నారు. రైతుకు అమ్మేటప్పుడు, పార్లేజీవస్తే ఆ వెయిటుప్రకారం అమ్ముతున్నారా, లేక పూర్తి ధరకు అమ్ముతున్నారా? 5 కిలోలు, పదికిలోలు తగ్గితే ఆ రైతువద్ద దానికి తగ్గించి ధరతీసుకొంటున్నారా, లేకపూర్తి రేటుకు అమ్ముతున్నారా?

శ్రీ కాకాని వెంకటరత్నం:—దానికి సంబంధించిన వత్తంవుంటే తక్కువ వుంటే ప్రభుత్వం భరిస్తుంది. తూకము వేసిన ప్రకారం లెక్కప్రకారం రైతువద్ద తీసుకొంటారు.

మిస్టరు స్పీకర్:—60 కిలోలు ఉండవలసినది 45 కిలోలుంటే ఆతగ్గిన వైటు లెక్కప్రకారం అమ్ముతున్నారా?

శ్రీ కాకాని వెంకటరత్నం:—45కే అమ్ముతారు.

శ్రీ డి. వెంకటేశం:—అట్లాచేయుటలేదు. అందులో ఎన్ని కిలోలున్నా సరే పూర్తిరేటుఇచ్చి తీసుకోవాలి. 60 రూపాయలయితే అంతే ఇవ్వాలి,

లేకపోతే ఎరువులు యివ్వటంలేదు అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ప్రభుత్వం ఏమిచర్య తీసుకొంటున్నారు?

(శ్రీ) కాకాని వెంకటరత్నం :—ఎంతమందము తగ్గితే తగ్గినదానికి రైతు మీద వేయము. ప్రభుత్వం భరిస్తుంది.

(శ్రీ) వి. శ్రీకృష్ణ —అధ్యక్షా, ఇపుడు గౌరవ సభ్యులు బస్తాలో తక్కువ ఉంటే తగ్గించి తీసుకోవటంలేదు, మొత్తం బస్తాకు ఉన్నఖరీదే తీసుకొంటున్నారని ఫ్యాక్టు చెబుతున్నారు. ఈ దిమంత్రిగారు పరిశీలన చేయిస్తారా?

(శ్రీ) కాకాని వెంకటరత్నం :—అటువంటి జరగకుండా చేస్తున్నాము దాని కొరకుకూడ ఇపుడు ఇద్దరు మనుషులను పెట్టాము. పిఓ నుంచి, రైల్వేవేగన్స్ నుంచి సరుకు దింపినపుడు అన్నివిధాల కాపలా పెట్టి సరుకు తగ్గుదల లేకుండా చేయాలని ప్రయత్నం చేస్తున్నాము

(శ్రీ) సి. వి. కె. రావు :—50 కె. జి. ల బస్తా 50 రూ లు ఉంటే—ఆ బస్తాలో 45 కె జి. లే ఉంటే, 45 రూ. లు తీసుకొంటున్నారా? మొత్తం 50 రూ. లు తీసుకొంటున్నారా? ఆ విషయంలో మంత్రిగారికి అనుమానంఉంటే, రేపు డిపార్టుమెంటువారిని కనుక్కొని చెప్పమనండి.

(శ్రీ) కాకాని వెంకటరత్నం :— బస్తా తూకంవేసి—ఎంతఉంటే అంత రేటుకే ఇస్తున్నాము.

(శ్రీ) వి. శ్రీకృష్ణ :—మంత్రిగారు తూకం ప్రకారం తీసుకొంటున్నామన్నారు. బస్తా తూకం ఎంతఉంటే, అంతకే, ఆ రేటుకే రైతులకు ఇవ్వాలి అనేది మంత్రిగారిని స్పెసిఫిక్‌గా యీ ఫ్లోర్‌నుంచి ప్రకటన చేయమనండి

(శ్రీ) కాకాని వెంకటరత్నం :—ఎంతకయితే తూకం ఉన్నదో అదే ఖరీదు తీసుకొంటున్నాము.

మిస్టర్ స్పీకర్ :—గౌరవ సభ్యులు అది లేదంటున్నారు మీరు విచారించండి.

(శ్రీ) వి. శ్రీకృష్ణ :—ఆ రకంగా ఆర్డర్ యిస్యూ చేయమనండి.

(శ్రీ) పి వి. నరసింహారావు :—ఆర్డర్ కాదు. కనుక్కొని చెబుతారు.

(శ్రీ) వి. శ్రీకృష్ణ :—ఎంత తూకం ఉంటుందో అదే తీసుకొంటున్నాము ఎక్కువ తీసుకోవటం మా ఉద్దేశ్యం కాదని మంత్రిగారు చెబుతున్నారు. ఆ విధంగా ఆర్డర్ యిస్యూ చేయమనండి.

(శ్రీ) పి వి. నరసింహారావు :—సి. వి. కె రావుగారు కనుక్కొని చెప్పమన్నారు కనుక్కొని చెబుతారు.

(శ్రీ) కాకాని వెంకటరత్నం :—ఎంత తూకం ఉంటుందో, అంతకే తీసుకొంటున్నాము. ఎక్కువ తీసుకోవటంలేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ. -ఆ విధంగా ఆర్డర్ ఇస్యూ చేయమనండి.

Mr. Speaker : That means the Government has accepted in principle that the rate will be according to the quantity available in the bag. Whether it is being observed or not, they will enquire, find out and make a statement.

Sri C. V. K Rao :—Does the Minister stick to that point? I request the Chair to get it verified, because he has furnished very wrong information.

Mr. Speaker :—Let him first make an enquiry.

శ్రీ సి. వి. కె. రావు :—ఇపుడు వ్యవసాయ మంత్రిగారు ఇపుడుబస్తాలో ఎంత తక్కువఉండేది—అంత తక్కువ ధరకు రైతులకు ఇస్తున్నామనేది ఖచ్చితంగా చెబుతున్నారా అని అడుగుతున్నాను.

శ్రీ కాకాని వెంకటరత్నం :—బస్తా తూకంవేసి తక్కువ ఉన్నదానికి డబ్బు తీసుకోకుండా ఎంతయితే తూకం ఉన్నదో దానికి ఖరీదు తీసుకోమంటున్నామని చెబుతున్నాను.

Sri C. V. K Rao :—Thank you, Sir. I would request the Chair to get the matter verified.

Mr. Speaker :—They have agreed to verify.

Sri C V. K. Rao : He is liable to be dealt with for giving false information.

Mr. Speaker :—Where is the question of false information at this stage.

Sri C. V. K. Rao :-Actually the ryot is paying more. It appeared in the press also.

Mr. Speaker :—He said he would enquire into the matter.

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఎంక్వయిరికూడ అవసరంలేదు. ఖచ్చితంగా ఆ బస్తా తూకంవేసి ఎంతఅయితే తగ్గింపు వస్తుందో ఆది తగ్గించి—ఆ బస్తాలో ఉన్నదానికే తీసుకోమని ఆర్డర్ ఇచ్చాము. అంతకంటె చెప్పేది ఎకు: వలేదు.

శ్రీ బి. ఎల్లారెడ్డి :—అట్లా కాకుండా—మొత్తంబస్తాకు లెక్కకట్టి ఎక్కువ తీసుకొన్నవారిపై ఏమి చర్య తీసుకొంటారు?

శ్రీ కాకాని వెంకటరత్నం :—అసలు ఎక్కువ తీసుకోవటంలేదు.

శ్రీ బి. ఎల్లారెడ్డి (ఇందుర్తి) :—ఎక్కువ తీసుకొన్నవారిపైన చర్య తీసుకొంటారా?

Mr. Speaker : -Then this question does not arise. Let us hear what is being done there in the districts.

శ్రీ బి ఎల్లారెడ్డి :—అట్లా ఎక్కువ తీసుకొన్నట్లు మాకు కంప్లెయింట్స్ వచ్చాయి.

శ్రీ కాకాని వెంకటరత్నం :—అటువంటిది ఏదైనా కంప్లెయింట్ ఉంటే ఇవ్వండి. విచారణ చేయిస్తాము.

శ్రీ [illegible] వెంకటేశ్వరం: ఎంత తూకంఉంటే ఎవరో రైతులదగ్గర డబ్బు తీసుకొంటున్నామని మీరాడుతున్నారు అట్లా ఎటువంటిదీ చెప్పలేదని చెప్పారు అయితే ఆ పార్టీవాళ్ళు ఎవరు మీట్ అవుతున్నారు? జిల్లా కోపరేటివ్ బ్యాంకు మీట్ అవుతున్నారా? ప్రభుత్వం రికవరీ చేస్తున్నదా? ఈ లోటు ఎవరు పూర్తిచేస్తున్నారు? గవర్నమెంట్ పూర్తిచేస్తున్నదా?

Mr. Speaker :—Government is meeting that shortage or that loss

శ్రీ డి. వెంకటేశ్వరం —ఇంతవరకు ఎంతిచ్చారు? ఏ పార్టీకి వచ్చింది? ఇంతవరకు మీరు వచ్చిన ఎరుపులలో ఎంత పార్టీకి వచ్చింది? ఆలాస్ పూర్తిచేయటానికి కోపరేటివ్ బ్యాంకులకు ప్రభుత్వం ఎంతడబ్బు ఇచ్చింది?

Sri P. V Narasimha Rao .—Please give us some time for all the details to collect. One thing is leading to another here It is better if time is given

Sri C V. K Rao —The stand taken by the Agriculture Minister is quit clear But I cannot understand how the Chief Minister would try to white-wash that thing. Let him correct his Minister. It is open to him He can correct him We have no objection. One thing is said by the Agriculture Minister and the Chief Minister is doubtful about the veracity of this Minister.

Mr. Speaker . The Chief Minister is only trying to help the House and he can always do that

శ్రీ వి. శ్రీకృష్ణ —గవర్నమెంట్—ఎంత పెయిట్ ఉంటే అంతకే ధర తీసుకోమని ఆర్డర్ యిస్యూ చేశామన్నారు ఆ ఆర్డర్ ఎపుడు ఇస్యూచేశారు? ఆ ఆర్డర్ కాపీ యూ హావుస్‌లో టేబుల్‌మీద పెడతారా?

శ్రీ కాకాని వెంకటరత్నం —ఇస్తాము

శ్రీ సి వి. కె రావు —ఎపుడు ఇస్తారు? రేపు ఉదయానికి ఇవ్వమనండి

శ్రీ కాకాని వెంకటరత్నం :—రెండు మూడు రోజుల్లోగాని ఇవ్వలేను

శ్రీ సి. వి. కె. రావు :—రెండు మూడు రోజులు అవసరంలేదు రేపు ఇప్పించమనండి.

POINT OF INFORMATION

re: LEVY OF PENALTIES ON THE AYACUTDARS OF NAGARJUNASAGAR PROJECT AREA.

Sri D. Krishna Reddy (Narasaraopeta) :—Sir, Penalties are being collected from the ryots in the Nagarjunasagar Project area. [illegible] నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద పెనాల్టీస్ విధించడం గురించి [illegible] విన్నవించుకోదలచాము. మొదట [illegible] పంటలు ఇచ్చినవ్వుడు ఆయకట్టులోకి చేరిన

కొన్ని భూములు సాగులోకి తీసుకురావడం జరిగింది. దానికి నీరు యివ్వడంవల్ల మిగతా భూములకు ఊటపారి ఆ భూములు వండక క్రొత్తగా మాగాణీ చేసిన మెరక భూములు కూడ పండకుండా దెబ్బతిన్నాయి. మెట్ట పైరులు దెబ్బతినడంవల్ల 63లో రిప్రజంట్ చేసి ముఖ్యమంత్రిగారిని మిగతా ఆఫీసర్స్‌ను కలుసుకొని చెప్పగా వారు నీరు ఎక్కువగా యస్తున్నది. ఇప్పుడు కాలవలలో ఫరవాలేదు, ఎంత నీరు అయినా వాడుకోవచ్చు. సాగులో ఉన్నా లేక పోయినా రైతులు మాగాణి చేసుకోవచ్చునని చెప్పారు. ఆ ప్రకారమే ఎక్కువగా ఎక్స్‌ట్రా పైపులుకూడ యిచ్చి రైతులను ప్రోత్సహించి సహాయం చేశారు. రైతులు కష్టపడి ఎకరానికి 400, 500 రూపాయలు ఖర్చుపెట్టి గట్లు పోస్తే 63లో వరదలువచ్చి గట్లు కొట్టుకుపోయినాయి. రైతు ఎకరానికి 400, 500 రూపాయలు నష్టపడ్డారు. మళ్లీ గట్లు పోసుకోడానికి రైతు దగ్గర డబ్బులేక పోయింది. భూమి తనఖాబ్యాంకులో, ఐ. ఎమ్ ఎస్. లోన్స్, సొసైటీచ్వారా లోన్స్ తీసుకురావడం జరిగింది. 69లో పెట్టుబడి పెట్టడానికి కూడ రైతుల దగ్గర డబ్బు లేకపోయింది. 69లో పంట సరిగా రాలేదు. అప్పుడు ముఖ్య మంత్రిగారికి విన్నవించుకున్నాము. అప్పుడు పెనాల్టీస్ రద్దు చేయడం జరిగింది. 70లో కరువు వచ్చినది. రైతులు అసలు లాండ్ రెవిన్యూ కట్టలేని పరిస్థితిలో పడ్డారు. ఆ సంవత్సరం కూడ పెనాల్టీస్ వేయము అన్నారు. ఇప్పుడు మళ్లీ ఈ సంవత్సరం విపరీతంగా ఎకరానికి 6 రెట్లు మొదలుకొని 9 రెట్లవరకు పెనాల్టీస్ వేస్తున్నారు. అంటే ఎకరానికి 90 మొదలు 145 రూపాయలవరకు పెనాల్టీస్ వేస్తున్నారు. గత నాలుగు సంవత్సరాలనుంచి బకాయిపడ్డ లాండ్ రెవెన్యూ కట్టలేని స్థితిలో ఉంటే పెనాల్టీస్ కట్టడం చాల కష్టమైన విషయం. దయచేసి ఈ పెనాల్టీస్‌ను రద్దు చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. కలెక్టరుగారు బలవంతంగా వసూలు చేసేది ఆపవలసిందని ఉత్తరువు పంపవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

ముఖ్యమంత్రి (శ్రీ పి. వి. నరసింహారావు) :—అధ్యక్షా, కృష్ణారెడ్డిగారు వారు యిదివరకు రిప్రజంటేషన్ యిచ్చినారు. I have called for the report from the Collector and I shall take whatever action that is necessary on receipt of the report.

PRIVILEGE MOTION

re : Alleged statement of the Minister for Housing

Sri Ch. Parasurama Naidu (Parvathipuram) :—Mr. Speaker, Sir, the Hon'ble Minister for Accommodation is pleased to state at Visakhapatnam as follows :

"రాష్ట్రంలో మురికి వాడల నిర్మూలన బోర్డు ఏర్పాటు చేయమన్నట్లు గృహ వసతి శాఖామాత్యులు శ్రీ ఎల్. లక్ష్మణదాసుగారు యిక్కడ తెలియజేశారు."

He made a positive statement This is a positive announcement of new policy by the Government and it is made outside the House.

మిస్టర్ స్పీకర్ :—అది క్రొత్తగా చెప్పినారా లేక పాలది యిదివరకు చెప్పినటువంటిది ఇదివరకు ఈ సభకు తెలిసినటువంటి దానిని పునరావృతం చేస్తూ పలికినారా ?

Sri. Ch. Parasurama Naidu;— That has to be established whether it was announced earlier or not, I think it was not announced earlier either in the House or elsewhere.

The second statement is as follows :—

"హౌసింగ్ బోర్డువల్ల మరింత ప్రయోజనం చేకూరేటట్లు దానిని మార్చను న్నట్లు" కూడా తెలియజేశారు.

So, there will be a change in the policy of the Housing Board. It is also an announcement made. It is no doubt true that my Hon'ble friend made this statement as a new Minister, all of a sudden. Hon'ble Chair may take a leniet view. But, still it is a breach of privilege for consideration.

గృహావసతి శాఖామంత్రి (శ్రీ ఎల్. లక్ష్మణదాస్) :—అధ్యక్షా, ప్రివిలేజ్‌కి ఎటువంటి భంగకరమైన విషయాలు దీనిలో లేవని విశాఖపట్టణం వెళ్ళినప్పుడు అక్కడ యిళ్లగురించి బాధ పడుతున్నటువంటివారు ఆ రిప్రజంటేటివ్స్ వచ్చి మద్రాసులో స్లమ్ క్లియరెన్స్‌బోర్డు చాల చక్కగా పని చేస్తున్నది అటువంటిది మన రాష్ట్రంలోకూడ ఏర్పాటు చేయాలి అంటే అది పరిశీలన చేసి అది సక్రమంగా పనిచేసేటట్లయితే తప్పకుండా అటువంటి ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంలో ఆలోచన చేస్తామని చెప్పాము. కాని ఏర్పాటు చేశాము అని చెప్పలేదు. జిల్లాలో ఎక్స్‌టెండు చేశారు అన్నారు. జిల్లాలకు ఎక్స్‌టెండు చేసినది యిప్పుడుకాదు. 1970-71 లో 7 జిల్లాలకు, 71-72 లో 7 జిల్లాలు మొత్తం 14 జిల్లాలు అవి యిక్కడ టేబిల్ మీద పెట్టారు. అందు చేత క్రొత్త పాలసిగాని హౌస్‌కు తెలియకుండా చేసిన విషయాలు ఏమికావు. అందుచేత యిది ప్రివిలేజ్ క్రిందికి రాదని మనవి చేస్తున్నాము.

Mr. Speaker :—I think the Minister's statement satisfied you.

Sri Ch. Parasurama Naidu :—If it is satisfactory to the Chair, I am satisfied.

Mr. Speaker :—It is satisfactory to me. However, for the benefit of the House, I would like to observe that the practice has been that so long as the House is in Session, the House ought to be the first to know any particular policy or change of policy. When the House is not in Session, it is left to the Government. Any sort of information must first be known to the House, when it is in session, so that the Members may not raise issues by surprise knowing information from sources other than the House.

POINT OF INFORMATION

re: AGE LIMIT FOR RECRUITMENT TO THE POSTS OF SUB-INSPECTORS OF POLICE.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, ఇప్పుడు ఎస్.ఐ. రిక్రూట్‌మెంట్ విషయంలో గతసంవత్సరంవరకు 26 సంవత్సరాలు ఏజ్ లిమిట్ పెట్టారు. గత సంవత్సరంవరకు

అది అమలు జరుగుతున్నది. హౌస్ లో ఈ విషయం ప్రశ్న సమయంలో చెప్పినట్లు గుర్తు. సుప్రీమ్‌కోర్టు డెసిషన్ కూడా ఉన్నట్లు నాకు తెలుస్తున్నది. కాని ఈ సంవత్సరం 25 సంవత్సరములకే లిమిట్ చేయడంవల్ల చాలమంది యాస్పిరెంట్స్ యిప్పుడు రెక్రూట్‌మెంట్‌లోకి రావడానికి అవకాశం లేకుండా ఉన్నది. అల్ ఆఫ్ ఎ సడన్ ఒ సంవత్సరంలో ఎందుకు చేంజ్ చేశారు. అలాంటి యిబ్బంది ఎందుకు కలిగింది. 30 తో ఆ సైమ్ కూడా లాప్స్ అవుతుందేమో? గత సంవత్సరం ఉన్నట్లుగానే 28 సంవత్సరాలు ఉండేటట్లుగానే రిక్రూటింగ్ ఏజ్‌ని చేసి వెంటనే యిన్‌స్ట్రక్షన్స్ పంపిస్తే మంచిదని కోరుతున్నాను. నిన్న మంత్రిగారిని కలిసి మాట్లాడినప్పుడు పాలసి మార్చుకొని అట్లా చేయబోతున్నామని చెప్పారు. ఇవ్వాళ స్టేట్‌మెంట్ చేయబోతున్నామని చెప్పారు. కృష్ణమూర్తినాయుడు, మంత్రిగారులేరు. ఇవ్వాళ స్టేట్‌మెంట్ చేస్తాము అన్నారు చీఫ్‌మినిస్టర్ గారు. దాని విషయం చెప్పాలి.

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, అనుక్రుతంగా యిది 25 సంవత్సరాలు వుండేది. సెప్టెంబర్ 71 లో రెండు ప్రభుత్వాలమధ్య ఒక నిర్ణయం జరిగింది. కేర్‌టేకర్ కాలములో 28 కి దానిని పెంచారు. ఆతరువాత దానికి సంబంధించిన హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ వారు ఏమన్నారంటే 28కి పెంచడం వలన చాలావరకు ఎఫీషియెన్సీ తగ్గిపోతున్నది. వారికి ట్రెయినింగ్ యివ్వలసి వుంటుంది కాంచ్ దెమ్ యంగ్ 25 వుంటేనే బాగుంటుందని వారు చెప్పడం జరిగింది. అందుకని దానిని మళ్లీ 25 కి తగ్గించారు? ఇప్పుడు చాలామంది యువకులు వచ్చి నాకు చెప్పడం జరిగింది. దానివలన కొంతమందికి నష్టమవుతున్నది. అవకాశాలు పోతున్నాయని చెప్పారు. అందువలన, దానిని గురించి పరిశీలిస్తున్నాం. ఇప్పటికి రెండుమారులు లాస్ట్ డేట్‌ను పొడిగించడం కూడా జరిగింది. మూడవసారి కూడ పొడిగించమని నేను చెప్పాను. ఏప్రిల్ అఖరు వరకు కూడ దానిని పొడిగిస్తున్నారు. ఈలోపల యోగ్యమైన ఒక నిర్ణయం తీసుకుంటాము. ఇతర రాష్ట్రాలలో ఏవిధంగా వున్నదో కూడ కనుక్కోమని చెప్పాను. ఆ తరువాత, నిర్ణయం తీసుకుంటాము.

re : SUPPLY OF ADMINISTRATION REPORT FOR 1971-72.

Sri C. V. K. Rao :-Sir, on a point of order. The Chief Minister has promised on 24th of this month when I brought to his notice that the latest Administration Report is not supplied, that the latest position regarding the Administration Report of 1970-71 will be intimated to the House in two or three days. That is the commitment he has made on the floor of the House. He made that on 24th. To-day is 30th and now he should have already stated whether he is ready with the information or not. My point is if the Minister makes a commitment, it is better that he should stick to that.

Sri P. V. Narasimha Rao :—I have called for the information I will place it in a day or two.

Sri C. V. K. Rao :—When once he made a promise he should stick to that.

Mr. Speaker :—One plus two becomes three.

Sri C. V. K. Rao :—Will he stick to that at least-

Calling attention to matters of urgent Public Importance :

re : Alleged political murders in Mulug Constituency on the night of 14-3-1972.

(శ్రీ) సంతోష్ చక్రవర్తి (ములుగ్) :—అధ్యక్షా, 14-3-72 తేదీన ఒకే రాత్రి ఎల్లారెడ్డిపల్లి, నల్లకుంట, రామకృష్ణాపురం హామ్లెట్ ఆఫ్ లక్ష్మీదేవపేటలో ముగ్గురు కాంగ్రెసు కార్యకర్తలను నక్సలైట్సు-రాజేశ్వరరావు కార్యకర్తలు హత్యచేసినారు. దాదాపు 15 రోజులైనది. ఇంతవరకు పోలీసు ఏమీ చర్య తీసుకోలేదు. దీనివలన పబ్లిక్‌లో కన్‌ఫ్యూజన్ క్రియేట్ అయినది. దాదాపు రెండువేలమంది పోలీసు స్టేషన్స్ అనండి, సిటీస్‌కు వచ్చివుంటున్నారు. చాలా భయభ్రాంతులు ఏర్పడినవి. ప్రభుత్వం యీ విషయమై, పబ్లిక్‌లో కాన్ఫిడెన్సు క్రియేట్ చేయాలి.

Any how, these three incidents have created panicky among the public for which the Government has to make certain arrangements in this matter.

Sri P. V. Narasimha Rao :—It is a fact that these murders were political murders. They were motivated by absolute desperation on the part of the Naxalites in the wake of great victory of the Congress. They are feeling that their days are numbered and acts are perpetrated and they are more desperate in their nature. I have to inform the House that the I. G. P. has gone to Warangal to-day or he had gone yesterday. There is a high level Conference of officers. These persons will be combed and different combing operations were started as the House is aware. The hide-outs of these Naxalites are not easy to discover and all the culprits will be apprehended, which I assure the House.

(శ్రీ) బి. రత్నసభావతి (రాజంపేట) :—అధ్యక్షా, తమ కోక సబ్మిషన్, నాలుగు రోజులక్రిందట యీ ములుగు ప్రాంతానికి—సంతోష్ చక్రవర్తిగారి నియోజకవర్గం—ఇప్పుడు వారు మెన్షన్ చేశారునేమ్, రాజేశ్వరరావు అని—వీరికి ప్రత్యర్థి—వారు మమ్ములను ఎప్రోచ్ చేస్తే—మేము కూడా పోయి వచ్చినాము, ఆ ఎల్లారెడ్డి, ఆ ప్రాంతాలన్నీ పోయి తిరిగి వచ్చినాము. ఇంగులో, ఐ. జి. గారిని కూడా మీట్ అయినాము. వారు చెప్పారు ఐ. జి. ములుగు పోయినారని. వారు భోక్తమునపే మేము మీట్ అయి ఒక పెద్ద మెమొరాండం కూడా వారికి సబ్మిట్ చేశాము. అవన్నీ ఎంక్వయిరీ చేసి వచ్చిన తరువాత, మీరు అసెంబ్లీలో ఏదయినా డిస్కస్ చేస్తే బాగుంటుందని వారు సలహా కూడా యిచ్చారు. మేము యిచ్చిన మెమొరాండం, రాజేశ్వరరావు గారు యిచ్చిన పెటిషన్ అవన్నీ కూడా—రేపో మరువాడో మేము ఎడ్జర్న్ మెంట్ మోషన్‌గానో కాలెటన్షన్ నోటీసుగానో తీసుకురావాలనే ఉద్దేశంలో తొందరగానే యిది వచ్చింది.

re : Critical position of Water storage level in Nizamsagar·

Sri P. V. Narasimha Rao :—I have already answered.

(శ్రీ బి. రత్నసభాపతి :—అందుకని, తమకు మనవిజేసేదేమంలె, వారు యిచ్చిన నోటీసు, యీ ప్రొద్దు మేము యిచ్చేవి రెండూ క్లబ్ చేసి ప్రస్తావనకు తీసుకువస్తే బాగుంటుంది.

(శ్రీ పి. వి. నరసింహారావు :—ఇందులో క్లబ్ చేయవలసినదేమీ లేదు.

(శ్రీ బి. రత్నసభాపతి :—ముఖ్యమంత్రిగారి అన్సర్ చాలా బోల్డ్ ఆన్సర్. There is nothing for us to take objection to the facts or anything· నేను చెప్పేదేమంటే—సంతోష్ చక్రవర్తిగారు మాట్లాడుతూ, రాజేశ్వరరావు అని వారు పేరు చెప్పారు ; రాజేశ్వరరావు యిక్కడ లేరు. వారి తరపున చెప్పుకోవలసిన విషయాలు మాకు వున్నాయి. మేము అక్కడకుపోయి విచారించి, దానిపై ట్రూత్, ఫాక్ట్సు తీసుకువచ్చాము. అందుకని ముఖ్యమంత్రి గారికి, మీకు కూడ మనవి జేస్తున్నాను. కూలంకషంగా, డిటెయిల్డ్ డిస్కషన్‌కు కనీసం 20 నిమిషాలు యిస్తే బాగుంటుంది.

Sri P. V. Narasimha Rao:— In that case, you may kindly spare a few minutes to read the statement with all the facts, because further interpellations will have no room. I read whatever information is available with me.

(శ్రీ బి. రత్నసభాపతి :—అధ్యక్షా, ఒక చిన్న మనవి. మేము ముఖ్యమంత్రిగారిని కలవాలనుకున్నాం యీ రోజు సాయంత్రంగాని, రేపు ఉదయంగాని, మా నోటీసు కూడ తీసుకుని, అంతా సమగ్రంగా తీసుకుని,. వారు స్టేట్‌మెంట్ యిస్తే బాగుంటుందని మీ ద్వారా వారికి మనవిజేస్తున్నాను.

Mr. Speaker :— This Call Attention motion is before the House. I am closing this If another Call attention is given, I shall consider whether it should be allowed or not, or whether any discussion could be allowed. For the present, I am closing this. I am going to the next item.

re : CRITICAL POSITION OF WATER STORAGE LEVEL IN NIZAMSAGAR

The Minister for Irrigation (Sri P. Narasa Reddy) :—The District Irrigation Development Board, Nizamabad, considering the water level position of Nizamsagar Reservoir, decided to authorise only 10,800 acres of Adsali and 5,000 acres of Eksali sugarcane cultivation this year. The water level on 28-3-1972 is +1391.6 and capacity at this level is 4.64 TMC feet· The present available water level is sufficient to supply water to the above authorised area upto 19th June, 1972.

(2) But against the total authorised area of 15,800 acres, the area actually under irrigation is 35.000 acres; since the ryots have cultivated the following areas unauthorisedly :

Adsali	5,400 acres
Eksali	3,400 ,,
Ratoon	2,060 ,,
Other crops such as paddy and irrigated dry	8,350 ,,

(3) In view of the unauthorised cultivation in a large extent, it has become difficult to supply water for the entire areas. It has also become very difficult to supply water only to the authorised fields as the unauthorised areas are intermingled with authorised areas. However, every effort is being made by the local officers with the help of the revenue officials to ensure proper regulation of water to the authorised fields to save the crops.

(4) The meeting of the District Irrigation Development Board has also been fixed by the Collector for 6th April, 1972, with a view to taking further effective steps in the matter.

Sri M. Naryan Reddy:—Mr. Speaker Sir, the Hon'ble Minister pointed out that as against 16 thousand acres of authorised cultivation that was allowed in view of the water storage in the Nizamsagar some 35 thousand acres is being irrigated 19 thousand acres of unauthorised cultivation of sugarcane, paddy and other crops is there. In view of the water storage only 16 thousand acres were allowed and the present Ayacut is some 35 thousand acres and the Minister also conceded that it is not possible to exclude unauthorised cultivation for the purpose of irrigation. The ayacut is just by the side of authorised cultivation. My information is Sir, that from now to 7th June six wettings are necessary to save the crops, whereas the present storage level in Nizamsagar is unprecedented and as against the storage levels during the last three years it is far less. So it would not be possible even to give three wettings. The Hon'ble Minister has not mentioned as to how and what specific arrangements are being made to utilise the present water storage in Nizamsagar to give irrigation facilities to the entire ayacut He has merely mentioned that all efforts are being made as you know Sir, the storage capacity of Nizamsagar is less than half. Water under Nizamsagar is like liquid gold and some times it is traded like as such. So my submission would be whether the main canal will be closed, to effect rotation as was done in 1963-39, under similar circumstances. It is not enough to say that efforts are being made. This is very extraordinary critical situation where 35 thousand acres of standing crop is involved. The second point Sir, that 19 thousand acres of unauthorised cultivation has come to stay in spite of the decision of the Irrigation Development Board to tell only 16 thousand acres was allowed. I want that this matter should be enquired into because it is a recurring problem under Nizamsagar. A particular ayacut is fixed under Tibandi every year. But far in excess of that ayacut unauthorised cultivation takes place putting the authorised cultivation also in great danger and difficulty. Whether the Hon'ble Minister would make an effort to find out the real causes for such a large extent of unauthorised cultivation and see after finding out how this can be prevented for the future so that such a situation may not arise? The third point Sir, that the Tahbandi is done under Nizamsagar by the Revenue Officials. Our experience is that under Nizamsagar Tahbandi ought to have been done or should be done atleast for future by the Irrigation Authorities only. They are fully aware of the water level, storage level and the area that can be reached in Rabi season; whereas Tibandi matter is entrusted to Revenue Officials who more often than not act against the advice of the Irrigation Authorities. That has

been our experience. So, may I take this opportunity to suggest to the Minister that atleast for future, (hereafter) that the Tibandi matter, fixation of ayacut from year to year under Nizamsagar until it is restored fully by repair, may be exclusively entrusted to the Irrigation Department to the exclusion of the Revenue Authorities, so that they may be made responsible for unauthorised cultivation as well as for rushing water to the authorised cultivation.

Sri P. Narsa Reddy:—I had seen the reports of the last year and year before last. It has been the habit and unfortunate habit under Nizamsagar to have unauthorised cultivation every year. Last year it was against 16 thousand acres. Now inspite of all efforts that were made, penalties levied; there have been much pressures on all sides to see that the penalties were stayed. This is always a chronic disease for which necessary effort will have to be made not only by the Government but also by the public representatives of those districts who are well aware of these difficulties time and again. Now the second point as to how better the existing water is to be regulated for the existing ayacut, I have contacted the Collector and the PWD officials there Sir. They have fixed a meeting of the Board. On their advice the distribution, whether the main canal should be stopped or in what manner the water could be supplied to authorised area, could be looked into. The other point which the Hon'ble Member raised was that whether the Tibandi should be entrusted entirely to the P. W. D. officials or the Revenue, it is a question of policy. It has to be decided by the Government. We will naturally take the member's observation into view and consider how best we could see that further unauthorised cultivation under Nizamsagar do not continue and see that encouragement to unauthorised people would not be there any more.

re: Lack of supply of water to the standing crop under K. C. Canal in Nandyal and Allagadda tauks in Kurnool District.

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి (పాణ్యం):—అధ్యక్షా. కామపీడితమైన రాయలసీమకు కె. సి. కెనాలు ఒక్కటే జీవనాధారమని అందరికీ తెలుసు. కానీ, కె. సి. కెనాలు క్రింద వున్న ఆయకట్టు రైతాంగానికి ప్రతి సంవత్సరంకూడా రెండవ పైరుకు నీటి సరఫరా అనేది ప్రాణసంకటమైన క్లిష్టసమస్యగా పరిణమించుతున్నది. ఇది గత 10-12 సంవత్సరాలుగా జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన క్రమ పద్ధతిలో ఒక విధానాన్ని యింతవరకూ రూపొందించకపోవడం చాలా దురదృష్టం. ప్రతి సంవత్సరంకూడా ఆయకట్టు రైతాంగం తమ ప్రతినిధులద్వారా మంత్రుల ద్వారా నీటికోసం ప్రయత్నం చేయడం జరుగుతున్నది. ఈ సంవత్సరంకూడా ఆయకట్టు రైతాంగం ప్రతినిధివర్గం ప్రభుత్వానికి చేసిన విన్నపాలను పురస్కరించుకొని ముఖ్యమంత్రిగారూ, ఉపముఖ్యమంత్రిగారూ ఆయకట్టులో కొంత భాగానికి అయినా రెండవ పైరుకు నీటి సరఫరా చేయిస్తామనే నిర్ణయం తీసుకువ్వారు. అక్కడ యిప్పుడు చాలా స్లూయిసెస్ మూసేసి కొన్ని స్లూయిసెస్ క్రింద మాత్రం నీరివ్వడానికి ఏర్పాటు చేయడం జరిగింది. వాటిక్రిందకూడా నీరులేక పైరు ఎండి పోవడం జరిగింది. పోయిన బేస్తవారం నేను కొంతమంది గౌరవసభ్యులూ

చీఫ్ ఇంజనీరుగారితో మాట్లాడి అక్కడ వున్న క్లిష్ట సమస్యను వారికి తెలియజేసి వెంటనే నీటిసరఫరా లేకపోతే పరిస్థితి పూర్తిగా దెబ్బతింటుందని చెప్పడం జరిగింది. శుక్రవారం సాయంత్రం మంత్రిగారిని కలిస్తే వారు 500 క్యూసెక్కు అదనంగా నీరివ్వడానికి ఏర్పాటు చేస్తామని చెప్పారు. శుక్రవారంనాడే మేము ఆ రైతాంగానికి హామీ యివ్వడం జరిగింది. శనివారంనాడు నేను నా నియోజక వర్గం వెళ్లాను. ఆదివారం మా గ్రామానికి వెళ్లి అక్కడ వున్న పరిస్థితి చూస్తే చాలా విషాదకరంగా ఉన్నది. పొలాలలో వున్న పైరంతా ఎండిపోయినది. నేను ఆ పొలాలలోకి పోయి చూచినప్పుడు అక్కడ వున్న రైతాంగం ఆత్మీయులకు అంత్యక్రియలు చేసి శ్మశాన భూమినుండి తిరిగి వస్తున్నవారివలే కనిపించారు. పైరంతా ఎండిపోయింది. ఇక వేరుసెనగ పైరుమాత్రమే ఉన్నది. అది కూడా చావుబ్రతుకుల మధ్యలో ఉన్నది. కనుక వెంటనే ప్రత్యేకమైన సిబ్బందిని ఏర్పాటుచేసి ప్రతి ఒక్క స్లూయిస్ క్రింద నీటి సరఫరా అయ్యేట్లు చేస్తే తప్ప ఆ వేరుసెనగ పైరుకూడా బ్రతకదు. రైతులు యీ సంవత్సరం పొందిన నష్టం యింత అంది అని చెప్పడానికి కాదు. వారి శ్రమ వృథా అయిపోయింది. పెట్టుబడికూడా వృథా అయిపోయింది. అంతేకాకుండా, తుంగభద్ర క్రింద వున్న నీటిని పృష్ణాకెల్టాకు రాలించబోతున్నారనే అపోహ, అలజడి కర్నూలు, కడప ప్రాంతాలలోని ఆయకట్టు రైతాంగంలో రేకెత్తించారు. ఇది సక్రమమైనది కాదు. దీనివల్ల గ్రామాల్లో చాలా దుష్ప్రభావాలు ఏర్పడుతున్నాయి ఇప్పటికైనా ఒక నిర్దుష్టమైన పద్ధతి ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Sri P. Pulla Reddy (Gadwal) :—Mr. Speaker, Sir, .

Mr. Speaker : —Your name is not there.

Sri P. Pulla Reddy :—The question is very relevent in this connection.

Mr. Speaker :—Let the Minister reply first.

Sri P. Narasa Reddy :—Mr. Speaker, Sir, the total ayacut that has been developed under Tudicherla Channel system under K. C. Canal for the second crop, is 8,000 acres. The tail-end villages under the system, viz., Korrapolur, Chindakur, Gadigarevulu Karimaddula, Erraguntla and Paramatur are situated at about 20 miles from Tudicherla Head sluice. Except in these tail end villages, the ayacut is being fed properly and the crops have not suffered for want of water. In the tail-end villages of Chindakur and Gadidarevula under Chindakur channel there is an ayacut of 100 acres which required immediate wetting. Under Karimaddula Erraguntla Channel which covers tail-end villages of Erraguntla and Karimaddula, about 100 acres of ayacut is suffering for want of water supply. Under Korrapolur channel 15 acres require immediate wetting.

But since the information that I have had on 28-3-1972 at about 10-30 p.m. wetting has been done and this ayacut which was likely to suffer has been looked into.

re : Diverting water from Thungabhadra Dam to Krishna Ayacut which adversely affects the lands under K. C. Canal.

To cope up with the present situation, the Tudicherla channel system is divided into 3 reaches and water is rushed down to every reach on turn system closing the other two reaches. As per the latest report received from the Executive Engineer, K. C. Canal Division, Nandyal on 28-3-1972, the tail-end ayacut under Karimabdulla Erraguntla Channel and Korrapolur channels has almost been fed by the required water supply. As regards the tail-end ayacut under Chindakur channel, effective steps have been taken by the Executive Enginner, K. C. Canal division to push down more supplies to the ayacut. One Assistant Engineer and the staff have been diverted for effective control of sluices feeding the tail-end ayacut of Tidicherla system. Immediate instructions have also been issued to the lowest officer to see that all authorised ayacut, wherever it is, must be wetted where it has not been done, as soon as possible.

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—టెయిల్ ఎండ్‌లోని గ్రామాలకు నీరు సరఫరా కావడం లేదని చెప్పారు. సరఫరా చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని చెబుతున్నారు. కాని అక్కడ ఉన్న పైరు పూర్తిగా నష్టపడిపోయింది. ఇప్పుడుండే పైరు పేరుకెనగ. దానికి నీరు సరఫరా చేయడానికి ప్రయత్నాలు జరగడంలేదని చెప్పడానికి విచారిస్తున్నాను. అక్కడ ఉండే లస్కర్లకు అసిస్టెంటు ఇంజనీర్లకు ఎంత డబ్బు కావాలంటే అంత డబ్బు ఇస్తున్నారు. రాత్రికి రాత్రి ఎక్కువ డబ్బు ఇచ్చే చోటికి తరిలించుకుపోవడం టెయిల్ ఎండ్‌కు నీరు రాకపోవడం జరుగుతోంది. ప్రత్యేకమైన సిబ్బందిని అక్కడ ఏర్పాటుచేసి పేరుకెనగ పైరునైనా సంరక్షించాలని కోరుతున్నాను.

Sri P. Narasa Reddy:—It is true that the I. D. crop under the tail-end villages is suffering primarily due to this reason that as much as 30,000 acres is unauthorised wet cultivation under this canal recently this year. All this unauthorized wet cultivation is in between In spite of stringent measures that are being taken, water to the tail-end is being taken with great difficulty and we have issued strict instructions to see that unauthorized people do not get away with the water.

(శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి :— కె. సి. కెనాల్ క్రింద ఆర్లగడ్డ తాలూకాలో దాదాపు 10 వేల ఎకరాలు వరి సాగు, 30 వేల ఎకరాల పేరుకెనగ సాగు పెట్టారు. మా కాలువ నుంచి పది రోజుల వరకు చుక్క నీరు లేకుండా ఎండి పోయింది. సుంకేశల వద్ద కనీసం 2600 క్యూసెక్కులు వారం రోజులు పారితేనే కాని మాకు నీరు రాదు. అక్కడ అంత నీరు పారేట్లు చేసి పోలీసు బందోబస్తు కూడా పెడితే తప్ప మా ఆర్లగడ్డ తాలూకాలో టెయిల్ ఎండ్ భూములకు నీరు అందవు. అక్కడ పంట దెబ్బ తినేట్లు ఉంది కాబట్టి నీరు సప్లయి అయేట్లు చూడాలని కోరుతున్నాను.

re : Diverting water from Thungabhadra Dam to Krishna Ayacut which adversely affects the lands under K. C. Canal.

(శ్రీ ఎమ్. సుబ్బారెడ్డి (నందికొట్కూరు) :—అధ్యక్షా, కె. సి. కెనాలు మాత్రమే కాకుండా తుంగభద్ర డాం క్రింద లో లెవెల్ ఛానల్, హైలెవల్ ఛానల్,

e : Diverting water from Thungabhadra Dam to Krishna Ayacut which adversely affects the lands under K. C. Canal.

రాజోలుబండ డైవర్షన్ స్కీము ఉన్నది. వీటిమాదిరిమే తుంగభద్రడాంనుంచి వచ్చే నీరు సక్లయి కావలసి ఉంటుంది దీనికి సరైన సక్లయి కాకుండా అన్ అథరైజ్డ్‌గా కృష్ణా డెల్టాకు నీరు పంపి పోయిన మంత్రి గారు చేసిన పుణ్యం కారణంగా రాయలసీమలో ఉండే కాస్త పంట ఎండిపోవడానికి అవకాశం ఏర్పడింది. కెనాలే నీటి ఆధారంగా ఉంటున్న మోట్లను నీరు అందకుండా పోతున్నది త్రాగడానికి నీళ్లు లేని ప్రాంతాలున్నాయి. కె. సి. కెనాల్‌కు 3000 క్యూసెక్కులు ఇవ్వవలసిన వాటర్‌కు బదులుగా 500 క్యూసెక్కులు మాత్రమే ఇచ్చి అనాథరైజ్డ్‌గా ఉంచని ప్రభుత్వ ఉద్యోగులు తమ్ము తాము డిఫెండ్ చేసుకోడానికి సరైన లెక్కలు ఇవ్వకుండా ఉన్నారనే విషయమై సందేహించవలసిన అవసరం లేదు. మంత్రి గారు గట్టి ప్రయత్నం చేసి సరైన లెక్కలు తెప్పిస్తే అన్‌ఆథరైజ్డ్ సక్లయిషన్ ఉండదని చెబుతున్నాను. వారు ప్రభుత్వానికి తప్పుడు లెక్కలు ఇస్తున్నారని చెప్పడంలో సందేహం లేదు. విలేకి ఆఫీసర్లనుంచి జరుగుతున్న పని ఇది. రాయలసీమలో 15 పర్సంటు కంటే ఇరిగేషన్ లేదని తెలిసినదే. తుంగభద్ర రిజర్వాయరులో నీళ్లు లేవని ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారు ఎలక్ట్రిసిటీ బంద్ చేశారు. బావులు త్రవ్వించుకుని ఎలక్ట్రిసిటీ తీసుకుంటే మినిమం ఛార్జి కట్టవలసి ఉంటుంది. 15 పైసలకు పెంచాము అంటున్నారు. ఎలక్ట్రిసిటీ ఇవ్వడానికి నీరు లేకపోయే. పొలాల్లో పండించడానికి నీరు లేకపోతే రాయలసీమ పరిస్థితి ఏమిటి? కాంపోజిట్ రాష్ట్రంలో రాయలసీమ కరువు ప్రాంతం కాబట్టి రాయలసీమవారికే పబ్లిక్ వర్క్స్ శాఖ ఇచ్చే వారు. ఈ నాడు తెలంగాణా వారికి ఇవ్వడం జరిగింది. జరిగితే జరిగింది. సంతోషం. పోయిన తెలంగాణా మంత్రి గారే మాకు సక్లయి లేకుండా నెల్లూరు జిల్లాకు ఇచ్చారు. కృష్ణా డెల్టాకు ఇచ్చారు. ఉపముఖ్యమంత్రి గారితో ఘర్షణ కూడా జరిగింది. డిస్కషన్ వచ్చింది. రాయలసీమ పరిస్థితి ఏమిటో ముఖ్య మంత్రి గారు పరిశీలించి ఉన్న కాస్త నీరైనా అందచేస్తారని లేకపోతే కరువు ప్రాంతం కరువు ప్రాంతంగానే ఉంటుందని మా విన్నపం. సరైన చర్చచేయించి తగిన సదుపాయం చేస్తారని మనవిచేస్తున్నాను.

Sri P. Pulla Reddy:-The 20 T.M.C. of water from Tungabhadra is its contribution to Krishna, and this water is being taken to Nagarjunasagar. This was an unofficial arrangement made with the Mysore Government and this is still being continued. On account of this, several tanks and lands under the R. D. S. and K. C. Canal are suffering for want of adequate water. The unfortunate diversion of 20 T. M. C. from Tungabhadra water with the mutual agreement of Mysore Government should actually be given to Gadwal and Alampur, but it is being utilised elsewhere. If this water is to be utilised, it must first be used in Telangana and then to Rayalaseema and then later on only for Krishna.

Sri P. Narasa Reddy:—Second crop under K. C. Canal was authorised this year as follows :—

(1) Water should be allowed for the localised sugarcane and double crop wet lands for wet cultivation;

(2) The balance water should be distributed among the two districts of Kurnool and Cuddapah as follows:-

Kurnool 48,000 acres (Irrigated Dry)
Cuddapah 24,000 acres (Irrigated Dry)

This water should be distributed as follows:-

(a) Water should be allowed to as much areas of the localised extent of irrigated dry as is required by ayacutdars of those localised areas for raising irrigated dry crop;

(b) Water should be allowed to an area of about 10,000 acres in Kurnool District liable for submersion under Srisailam Reservoir for raising irrigated dry crop;

(c) In respect of the balance water, permission should be given by the Collectors, Kurnool and Cuddapah for rasiing irrigated dry crops in the localised single wet areas.

The supply of water to K. C. Canal required by the above ayacut has been maintained. Local officers are already attending to any difficulties felt in pockets for wetting them and special efforts have been made by them to wet the entire area and on account of special efforts the entire area has been wetted. Therefore, the question of damage to the crops does not arise.

500 క్యూసెక్కులు నీటి వసతి మాత్రమే సుంకేసుల ఛానల్ దగ్గర ఇస్తున్నారని పెద్దలు సుబ్బారెడ్డిగారు మనవిచేశారు. That is not true. About 2400 cusecs of water is being given to K. C. Canal. I do not want to go into further merits, but want to assure hon. members that under no circumstances will authorised cultivation under K. C. Canal suffer; whatever water is due from Tungabhadra that water level is being maintained and the water is being given for authorised cultivation. However, there appears to be about 30,000 acres under unauthorised cultivation— this is subject to correction and I am requesting the Collectors to verify as to what extent unauthorised cultivation is taking place. Nevertheless, I want to assure hon. Members that on no account will K. C. Canal be deprived of the water due for it. So far as water for Krishna Delta is concerned what is now being asked is besides what K.C. Canal should have got. There is no dispute about what water should be given to K.C. Canal.

Sri P. Pulla Reddy:—Sir, my point has not been answered, about utilisation of water in Telangana and Rayalaseema.

Sri P. Narasa Reddy:—That is separate. I shall take the hon. Member's observation.

POINT OF INFORMATION
re : SUPPLY OF RIGS

(శ్రీ) కె. రంగదాసు :— అధ్యక్షా! గవర్నరుగారి స్పీచ్ దగ్గర నుంచి నిన్నటి వరకు మంచినీటి విషయము, రిగ్స్ విషయము అందరు సభ్యులు మొర పెట్టుకుంటున్న విషయము తమకు తెలిసినదే. మంత్రిగారు ఢిల్లీ వెళ్ళి వచ్చినట్లు వుంది. ఆ చర్చల వివరము శుభవార్త కొంచెము సభ్యులకు చెబుతారేమో అని అడుగుతున్నాను.

Mr. Spcaker:—It appears members have read in the press that Mr. Manik Rao, Minister for Municipal Administration, has been specially deputed to Delhi to get some more rigs. Has he anything to say?

మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ యమ్. మాణిక్ రావు):—అధ్యక్షా! నేను 28 వ తేదీ సాయంత్రము ఢిల్లీ వెళ్ళాను. ముఖ్యమంత్రిగారు ఇక్కడ నుంచి 20 వ తేదీన ఒక లెటరు పంపించారు. గ్రామాలలోగాని, మునిసిపాలిటీలలోగాని వాటరు షార్టేజి వుందని నేను ఢిల్లీలో అడ్వైజర్స్, రూరల్ వాటర్ సప్లయి, గవర్నమెంటువారితో మాట్లాడినపుడు వారము రోజుల లోపల రిగ్స్ పంపిస్తామని వారు చెప్పారు. 28 వ తేదీన ఉమాశంకర్ దీక్షిత్ గారిని కలిసి 4 రోజులుగా గౌరవ సభ్యులు వెలిబుచ్చుతున్న ఆందోళనను తెలియజేశాను. కొన్ని పేపర్సు వారికి చూపించాను. కొన్ని గ్రామాలవారు 2, 3 మైళ్ళ దూరము నుంచి నీరు తెచ్చుకొనే పరిస్థితి కూడ వుందని చెప్పాను. పబ్లిక్ హెల్తుకి సంబంధించిన సీనియర్ మోస్ట్ ఆఫీసరు కె. కె. దాస్ గారితో నిన్న ఒక గంటసేపు మాట్లాడడము జరిగింది. ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను వద్ద రిగ్స్, యునెస్కో-వారు పంపిన రిగ్స్ సరిపోవు ఇంకా కావాలని, 25, 30 రిగ్స్ వరకు 5 నెలలపాటు కావాలని చెబితే వారము రోజులలో 12, 15 రిగ్స్ మధ్యప్రదేశ్ నుంచి, ఒరిస్సా నుంచి పూల్ చేసి పంపిస్తామని చెప్పారు. నిన్ననే సీనియర్ ఆఫీసర్సుతో మీటింగు పెట్టుకొని ఈ ఫేజ్డు ప్రోగ్రామ్ ఎట్లా పెట్టుకోవాలనే ఆలోచన చేయడము జరుగుతున్నట్లు మనవి చేస్తున్నాను.

PAPERS LAID ON THE TABLE

50 th Annual Report of M/S Singareni Collieries Co. Ltd. for the year ended 31st March, 1971.

The Minister for Industries (Sri J. Vengala Rao):—I lay on the Table under Section 619 (A) (3) of the Companies Act, 1956, a copy of the 50th Annual Report of M/s. Singareni Collieries Company Ltd. for the year ended 31st March 1971.

Mr. Speaker:— Paper is laid on the Table

GOVERMENT BILLS

THE ANDHRA PRADESH APPROPRIATION (VOTE ON ACCOUNT) BILL, 1972.

The Minister for Finance (Sri A. Bhagavantha Rao):—I move: "That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1972, be taken into consideration."

Mr. Speaker:— Motion moved.

శ్రీ వి. శ్రీకృష్ణ:— అధ్యక్షా! ప్రస్తుతము 140 కోట్ల రూపాయలు ఈ వోట్ ఆమోదానికి పెట్టినది. ఫైనాన్స్ మినిష్టరుగారి సమాధానము అయిపోయిన తరువాత మరల వారి దృష్టికి తీసుకురావాలని అనుకొంటున్నాను. అహోరాత్రాల టోకు వ్యాపారాన్ని జాతీయము చేయాలని అధికార పార్టీ తీర్మానము

చేసి దానిని అమలుచేయడానికి ఇంతవరకు చర్యలు తీసుకొనకుండా కేంద్రప్రభుత్వం నీరుగారుస్తున్నది. మన చేతులు బంధించబడినవి, మనము హెల్ప్‌లెస్ కండిషన్‌లో వున్నట్లు చెబుతున్నారు. కేంద్రప్రభుత్వము సూచించిన మేరకయినా ఇక్కడ మనము తీసుకొనవలసిన స్టెప్స్‌ని జాగ్రత్తవహించి తీసుకొనడము లేదు. లాండ్ రిఫారమ్స్‌ని అమలుజరుపడానికి చర్యలు తీసుకోకుండా ఆలస్యము చేస్తున్నారు. సంవత్సరం వరకు రికార్డు ఆఫ్ రైట్స్ తయారుకాకపోతే, ఆ తరువాతనే చేస్తానని చెబుతున్నారు. అగ్రికల్చర్ ఇన్‌కమ్ అవసరమని కేంద్రములో వున్నవారు ప్రతిపాదన పెట్టినప్పటికి దానిని కొంచెము చాటవేసే పద్ధతులలో, ఫీజిబుల్ కానే పరిస్థితులలో నీరుగారుస్తున్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని పరిశీలించి అమలు చేస్తామనేది చెప్పాలి. ప్రొఫెషన్డ్ పాలసీలకు ప్రాక్టీసుకు ఎంత తేడా వుంటున్నదో ఆలోచించండి. ఈ హౌసులో అనేక సందర్భాలలో చర్చకు వచ్చినది. ఎస్టిమేట్సు కమిటీ రిపోర్టులో వున్నది. ప్రభుత్వము నిర్వహించే క్వాజీ గవర్నమెంటు ఇన్‌స్టిట్యూషన్సులో దుబారాను తగ్గించడము అవసరమని చెప్పబడినది. అసలు ఆ షోను రద్దు చేయాలని మనవిచేస్తున్నాను.

ముఖ్యంగా ఖాదీబోర్డుగురించి చెబుతాను. దుబారా తగ్గించడానికి పీటినన్నిటిని వైండప్ చేయడం శ్రేయస్కరమని చెబుతున్నాను. నేషనల్ డిఫెన్స్ ఫండ్ వసూలు చేశారు. ఉపాధ్యాయులు ఒకరోజు జీతం ఇచ్చారు. ఒక్కొక్క ఉపాధ్యాయుడు 20 రూపాయలనుండి 200 రూపాయలవరకు టిక్కెట్లు అమ్మిన సంఘటనలు సమితులలో వున్నాయి. మాపట్ల బి. డి. వో. ఒక్కొక్క టీచర్ నాలరీనుండి 50 రూపాయలు బలవంతంగా ఎందుకు మినహాయించుకొనే పరిస్థితి వచ్చిందో అర్థం కావడంలేదు. జబర్దస్థిగా వసూలు చేయకూడదని స్ట్రిక్ట్ ఆర్డర్స్ పంపాలని మనవి చేస్తున్నాను.

ఎన్నికలు అయిన తరువాత సమితులలో తాము చెప్పిన పనులు చేయని ఉపాధ్యాయులను విండిక్టివ్ యాటిట్యూడ్‌తో ట్రాన్స్‌ఫర్ చేసే పరిస్థితి వుంది. సమితులలో ఈ సంవత్సరం ట్రాన్స్‌ఫర్స్ లేకుండా వుండాలని జనరల్ ఇన్ స్ట్రక్షన్స్ యివ్వాలని కోరుతున్నాను. మహానందగారు నాకు ఒక ఉత్తరం వ్రాశారు. ట్రాన్స్‌ఫర్స్ ఏవిధంగా జరుగుతున్నది. కనుక ట్రాన్స్‌ఫర్స్ చేయకూడదని జనరల్‌గా ఇన్ స్ట్రక్షన్స్ పంపాలని, అక్రమాలు జరుగకుండా చూడాలని కోరుతున్నాను. మన హైదరాబాదులో వుండే ఎగ్రికల్చరల్ యూనివర్శిటీలోని నాన్ టీచింగ్ స్టాఫ్ నిరాహారదీక్ష చేస్తున్నారు. తీవ్ర పరిస్థితులు రాబోతున్నాయి. నిన్న మీటింగ్ జరిగివుంటుంది. మేనేజ్‌మెంట్ ఇచ్చే సమాధానంబట్టి ఫైనల్ నిర్ణయం రాబోతుంది. రెగ్యులరైజేషన్ ఆఫ్ సర్వీస్, ఇతర ఫెసిలిటీస్ విషయాల్లో వారికి అన్యాయాలు జరిగాయి. ఇరెగ్యులర్ ప్రమోషన్స్ జరుగుతున్నాయని, పర్మినెంట్ మజ్దూర్స్‌కు 5 రూపాయలు బేసిక్‌లో పెంచకుండా వుండటంలో న్యాయం లేదని వారు అంటున్నారు. ప్రభుత్వం వెంటనే ఇంటర్వీన్ అయి పరిస్థితులు సీరియస్ కాకుండా చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాము. ఆంధ్రాబ్యాంకు ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. నిన్న ముఖ్యమంత్రిగారు సమాధానం ఇచ్చారు. మాకు వస్తున్న

ఇన్ఫర్మేషన్ చాలాచోట్ల పోలీసు ఆఫీసర్స్ ఏజెంట్స్ కుర్చీలలో కూర్చుని జబర్దస్తీగా పని చేయిస్తున్నారని, ఖమ్మంనుండి మాకు టెలిగ్రాం వచ్చింది. వెంగళరావుగారు ఇక్కడే వున్నారు. వారు బాధ్యత తీసుకొని...

(శ్రీ) కె. వెంగళరావు :—మంగళగిరిలో జరిగేవాటికి శ్రీకృష్ణగారు జవాబుదారి అయితే ఖమ్మంలో జరిగేదానికి నేను బాధ్యత వహిస్తాను.

(శ్రీ) వి. శ్రీకృష్ణ :—మాపట్నంనుండి జరిగినవాటికి నేను బాధ్యత వహిస్తాను. మంత్రిగారి నియోజకవర్గానికి తాము బాధ్యత వహించలేనంటే నేనేమీ చెప్పలేను. ఆ సమ్మె న్యాయసమ్మతంగా పరిష్కారం అయ్యేట్లు చూడాలి. అది ఆలిండియా లెవెల్‌కు వెళ్లబోతున్నది. సింపథిటిక్ సమ్మె జరుగబోతున్నది దానివల్ల రాష్ట్రంలో అనేకమంది ఇబ్బందిపడుతున్నారు. ఎకానమీకూడా దెబ్బతింటున్నది. అక్రమమైన విక్టిమైజేషన్ జరగకుండా వెంటనే ఇంటర్వీన్ అయి దీనిని పరిష్కరించేటట్లు చూడాలని, పోలీసు అధికార్లు ఏజెంట్ సీటులో కూర్చుని బలవంతంగా పని చేయించకుండా చూడాలని కోరుతున్నాను. అలా జబర్దస్తీగా పనులు చేయిస్తున్నట్లు ప్రతి జాగ్‌నుండి కూడ ఇన్ఫర్మేషన్ వస్తున్నది. వాటిని పరిశీలించవలసిందిగా మనవిచేస్తున్నాను.

ఇక పబ్లిక్ సెక్టారులో అగ్నిగుండాలదగ్గర మైరియిన్ వుంది. అక్కడ ఎన్నికలరోజు సెలవు ఇవ్వలేదు. సెలవు ఇవ్వాలని ఎలక్షన్ కమిషన్‌నుండికూడా ఉత్తర్వులు వున్నాయి. కాని అక్కడ వారికి ఇవ్వలేదు. స్టేటు గవర్నమెంటు మాకు సంబంధం లేదని చెప్పకుండా ఆ విషయం పరిశీలించి కార్మికుల హక్కులను కాపాడాలని కోరుతున్నాను. విజయవాడ, కొవ్వూరు డబల్ లైన్ వేస్తున్నారు. పోస్ట్ అండ్ టెలిగ్రాఫ్స్‌వారుకూడా తమ పని నెరవేర్చారు. అక్కడ పని చేసేవారికి రు. 2-45 పైసలుమాత్రం వేతనం యిస్తున్నారు. ఇతర రాష్ట్రాలలో నాలుగు రూపాయలు ఇస్తున్నారు. అర్బన్ ఏరియాస్ అయితే 5 రూపాయలు ఇస్తున్నారు. పంజాబ్, ఉత్తరప్రదేశ్, హరియానాలలో అలా ఇస్తున్నారు. నార్త్-ఈస్టర్న్ సర్కిల్‌లో 5 రూపాయలనుండి 7 రూపాయలవరకు ఇస్తున్నారు. మన రాష్ట్రంలో రెండున్నర ఇవ్వడం సరికాదు. ఎందుకు ఎక్కువ ఇప్పించడానికి మన ప్రభుత్వం ప్రయత్నించకూడదు? సెంట్రల్ రైల్వేబోర్డువారితో మాట్లాడి ఎందుకు యితర రాష్ట్రాలలోమాదిరి ఇప్పించకూడదు? వారు కి-50 ఇవ్వమని అడిగారు. కనీసం అదైనా ఇప్పించండి. వారు సమ్మె నోటీసు ఇవ్వకముందే తగిన చర్యలు తీసుకొని వారికి సరైన వేతనం ఇప్పించాలని కోరుతున్నాను. విజయవాడలో న్యూస్ పేపర్ ఎంప్లాయీస్ యూనియన్ థర్డ్ కేటగిరి పేపర్ పెట్టాలని ఆ ఉద్యోగులు తమ డిమాండులను ముఖ్యమంత్రిగారికి, లేబర్ మంత్రిగారికి పంపారు, ప్రభుత్వం ఇంటర్వీన్ అయి ఆ సమస్యనుకూడ పరిష్కరించాలి. ప్రభుత్వం ఓట్ ఆన్ అకౌంట్ క్రింద 145 కోట్లు అడుగుతున్నప్పుడు ప్రభుత్వం అందరకూ న్యాయం కలిగే విధంగా వర్యలు తీసుకోవాలి. మీరు చెప్పే మాటలలో దగా, మోసము లేదని రుజువుపరచుకోవాలంటే ఎన్నికలలో ప్రజలకు యిచ్చిన వాగ్దానాలు నెరవేర్చుకోవాలంటే ఈ సమస్యలన్నిటిని సత్వరంగా పరిష్కరించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు) :—అధ్యక్షా, ప్రవ్య వినియోగ బిల్లును సమర్థిస్తూ రెండు విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకురావలచుకొన్నాను. ముఖ్యంగా కృష్ణా-గోదావరి డెల్టా డ్రయినేజ్ బోర్డు అనేది వర్పడివుంది. దానిక్రింద యాక్టు తయారైనది. ఈ యాక్టుప్రకారం కృష్ణా, గోదావరి డెల్టాలో డ్రయినేజి ప్రాబ్లెమ్‌ను తీర్చటంకోసం చాలా కాల్వలు ప్రవ్వడం వగైరా కార్యక్రమాలు ప్రారంభమైనాయి. ఈ సందర్భంలో ఒక విషయం చెప్పాలి. ముఖ్యమంత్రిగారు ఇది ప్రజల ప్రాజెక్టు, డబ్బు ప్రజలనుగ్గరనుండి టాక్స్‌రూపంలో వసూలుచేస్తున్నారు. ఈ యాక్టు తయారయ్యేటప్పుడుకూడా ఒక నిర్ణయం చేయడం జరిగింది. ముఖ్యంగా ప్రజలనుండి వసూలుఅయ్యే విధానాలద్వారా కాకుండా ప్రభుత్వంనుండి అది రాష్ట్రప్రభుత్వం కానివ్వండి, కేంద్రప్రభుత్వం కానివ్వండి ఇది బృహత్ ప్రణాళిక కనుక 70, 80 కోట్లు అవుతుంది. అందులో ప్రజలవాటాగా 24 కోట్లు వసూలు అవుతున్నది. మిగిలిన మొత్తం కేంద్ర ప్రభుత్వంనుండికాని, లేదా రాష్ట్రనిధులనుండి కాని సమకూర్చుకొని యావత్తు డ్రైనేజి సమస్యను తీర్చాలనేది మూల ప్రాతిపదిక. దాని కారణంగా ప్రజలు ఏదైతే వాటాయివ్వవలసి ఉంటుందో, అది గత రెండు సంవత్సరాలలో తుఫాను కారణంగా, అనేక యిబ్బందుల కారణంగా చెల్లించ లేకపోయారు. ఈ సంవత్సరము, గత నాలుగు సంవత్సరాల వాయిదాలను ఒకేసారి తీర్చడము జరిగింది. కొంత మంది మూడు వాయిదాలలో కొంత మంది నాలుగు వాయిదాలలో చెల్లించారు. యీ చెల్లించిన మొత్తాన్ని డ్రైనేజ్ వర్క్స్ మీద ఖర్చు పెట్టవలసి ఉంది. గత రెండు మూడు సంవత్సరాలుగా ప్రజలకు వచ్చినటువంటి యిబ్బదదుల వల్ల ఈ కార్యక్రమము నిర్వహించడానికి ప్రభుత్వము కొంత అప్పుగా యిచ్చింది. ఈ అప్పును యివాళ వసూలు అవుతున్న డ్రైనేజ్ సెస్‌లో నుండి ప్రభుత్వము జమ వేసుకోవాలనే ఉద్దేశ్యములో ఉందని తెలుస్తుంది ఈ వార్త నిజమో అబద్దమో తెలుపవలసిన అవసరము ఉంది. తాము కష్టపడి ఎదుగు బొదుగు లేనటువంటి తమ వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోడానికి. మామూలు లోన్స్ సెస్సులు చెల్లించడమే గాకుండా, యీ డ్రైనేజ్ సెస్ చెల్లించినప్పుడు, ఈ చెల్లించిన మొత్తాన్ని ప్రభుత్వము జమ కట్టుకునే పద్ధతి పెడితే అది చాలా విచారకరమైనటువంటి విషయము. ఈ మొత్తము ఏదైతే వసూలుఅయిందో దానిని ఆ డ్రైనేజ్ కార్యక్రమాల కొరకే ఖర్చుపెట్టవలసి ఉంది. ఈ సందర్భములో ప్రభుత్వ శాఖలకు ఏవో కొన్ని యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చినట్లు తెలుస్తుంది ; ప్రస్తుతము జరుగుతున్న పనులను ఆపుజేసి, కొత్త పనులు స్వీకరించ వద్దని—అదే నిజమైతే యిది చాలా అన్యాయమని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ సంవత్సరము సుమారు 8 కోట్లు చాదాపుగా వసూలు అవబోతున్నవి. ఈ 8 కోట్లలో యింత వరకు యిచ్చిన మూడు కోట్లను ప్రభుత్వము జమ చేసుకుంటే, పూర్తి పనుల కొరకు యీ ధనము వినియోగించే అవకాశము లేకుండా పోతుంది. ముఖ్యంగా అధికోత్పత్తిని సాధించాలనుకున్నప్పుడు, డ్రైనేజ్ ప్రాబ్లెమ్ తీరాలంటే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికంగా ఖర్చు పెట్టవలసింది పోయి, యిప్పుడు ప్రజలు యిస్తున్న దాని నుండి తమ అప్పు క్రింద తీర్చుకోవాలని చూడడము సమంజస్యమైనది కాదు.

ఇప్పటికే డ్రైనేజ్ వర్క్స్ చాలా సఫర్ అయిఉన్నవి. పనులు పూర్తి చేస్తే తప్ప లాభము లేదు. అంతే గాకుండా యీ డ్రైనేజ్ ప్రోబ్లెమ్ క్రింద బడమేరు, తమ్మిలేరు, ఎర్రకాలువ అనేక పెద్ద ప్రాజెక్టులు ఉన్నవి. వేస్టు అయ్యే వాటర్ ను ఉత్పత్తి సంపదకు వినియోగించి పొలాలకు తోడ్పడేవిధంగా చేయడము డ్రైనేజ్ కార్యక్రమములో ఉంది. అందుచేత ఈ డబ్బును జమ కట్టకుండా. డ్రైనేజ్ కార్యక్రమాలకే ఉపయోగించాలని ఆర్థిక శాఖా మంత్రి గారిని కోరుతున్నాను. రెండవ విషయము. మొన్న కూడా చెప్పాను. విజయవాడలో ఒక స్కూటర్ ఫ్యాక్టరీ శాంక్షన్ అయి ఉంది. ఏదో లైసెన్సుదారు మందగొండి తనము వల్ల యింకా సఫలీకృతం కాలేదు. ఆ కారణముచేత దీనిని మరొకచోటకు మారిస్తే అది న్యాయము కాదని మనవి చేస్తున్నాను, విజయవాడ ఆంధ్ర దేశానికి నడిబొడ్డు. అనేక రకాలైన పరిశ్రమలు ఉన్నవి. జవహర్ ఆటో నగర్ ఉంది, దీనిలో అది పెట్టినట్లయితే ఒక మధ్య తరహా కుటీర పరిశ్రమగా రూపొందితే ఆర్థికముగా లాభంరావడమేకాక ఎంతోమందికి ఎంప్లాయిమెంటుకలుగజేస్తుంది. అందుచేత యీ ప్రాజెక్టును ఏ కారణమువల్ల కూడా అక్కడ నుండి మార్చకుండా విజయవాడలోనే ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఇండస్ట్రీస్ మినిస్టరు గారు కూడా యిక్కడే ఉన్నారు. వారికి కూడా ముఖతః చెప్పడం జరిగింది. సభా మూలకంగా చెప్పడం జరుగలేదు. ఇండస్ట్రీస్ మినిస్టరు గారు ఆర్థిక మంత్రి గారు యీ విషయమును చూడాలని మనవిచేస్తున్నాను. మూడవ విషయము. విజయవాడలో 15 సంవత్సరాలకు పూర్వము 80 ఎకరాల భూమిని జనరల్ హాస్పిటల్ ఏర్పాటు చేసే ఉద్దేశముతో కేటాయించడం జరిగింది. ఈ మధ్యన ఎలక్ట్రిసిటీ వారు 8, 10 ఎకరాలు తీసుకున్నారు. ఇం ఎస్. ఐ. హాస్పిటలు వారు 20 ఎకరాలు తీసుకున్నారు. పోతే ఇంకా 50, 60 ఎకరాలు పడావుగా ఉంది. ప్రస్తుత జనరల్ హాస్పిటల్ అక్కడి జనాభాకు సరిపోవడములేదు. స్థలం సరిపోవండలేదు. అందుకని యిప్పుడు పడావుగా ఉన్న 60 ఎకరాలలో అనుబంధ హాస్పిటల్‌గా అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. వెంటనే ప్రభుత్వము ధనము కేటాయించవలసిన అవసరము లేదు. కొంత భూమిని ఎలక్ట్రిసిటీ వారికి అమ్మితే దాదాపు 8 లక్షల రూపాయలు ప్రభుత్వానికి వచ్చాయి. ఆ 8 లక్షలు యిన్‌వెస్టు చేసి అక్కడ హాస్పిటల్ పెడితే విజయవాడ అవసరాలు తీరడానికి వీలు ఉంటుంది. అది డెడ్ కాపిటల్‌గా పడి ఉంది. 60 ఎకరాలు పడావుగా పడివుంది. అవసరము వచ్చినప్పుడు దానిని అమ్మి వేసే పద్ధతిగాకుండా, ఏ వర్షన్ నిమిత్తము అయితే ఇది వరకు కొన్నారో, అందులో కొంత అమ్మగా వచ్చినటువంటి డబ్బును, యీ కార్యక్రమానికి ఉపయోగించాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్) :—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టే బిల్లును మేము కాదన్నా వారు ఆమోదింపచేసుకుంటారు. అందులో సందేహం లేదు. మంత్రిగారు, తమ నిమ్నోధానమును, చాలా త్వరలోముగించే అలవాటు శక్తి వారికి ఉంది. ఎన్నో కోట్లరూపాయలు అభివృద్ధి ప్రణాళికల కొరకు ఖర్చు పెడుతున్నారు, ఆ ఖర్చు పెట్టేటప్పుడు సరిగా ఖర్చుపెట్టకము లేదని యీ పక్షం

నుండి ఆ పక్షము నుండి మేము మొరపెట్టుకుంటున్న సంగతి తమకు తెలియ నటువంటిదిగాదు.

(Mr. Speaker in the Chair)

ముఖ్యంగా డిప్యూటీ చీఫ్ మినిస్టర్ గారి ఆధ్వర్యములో పి. డబ్ల్యు డి. రోడ్స్ అండ్ బిల్డింగ్స్ ఉంది. రోడ్స్ కొరకు అని మెటల్ తెప్పించి సంవత్స రంన్నర అయినా దానిని ఉపయోగించకుండా ఉండడమువల్ల, అది వృథాగా పడి ఉంది, డబ్బు ఖర్చు అయిందని ప్రజలు విమర్శిస్తుంటే అది ప్రభుత్వ దృష్టికి రాకపోవడము విచారకరము స్పెసిఫిక్‌గా ఒకటి రెండు ఉదాహరణలు చెబు తాను. కొల్లాపూర్ నుండి యాపర్ల 20 మైళ్ళ దూరము. రెండు సంవత్సరాల క్రింద మెటల్ తెప్పించి ప్రోగుచేసి పెట్టారు. ప్రతిరోజు ఆర్. టి సి. బస్సులు, ప్రయివేటు బస్సులు 18 బస్సులు కొల్లాపూర్ నుండి అక్కడికి వచ్చి వెళ్లుతూ ఉంటాయి. ఆ 20 మైళ్లు ప్రయాణం చేయాలంటే ప్రయాణికులకు చాలా ప్రయాసగా ఉంటుంది. ఆ ప్రయాణము చేయాలంటేనే భయపడతారు. ఇంకొకటి కొల్లాపూర్ నుండి సింగోటు అని 5 మైళ్ల దూరము. మెటల్ తెచ్చారు. కాని పరచలేదు. ఈ రకంగా ఆ ప్రాంతములో ఒక లక్ష రూపాయలు ఖర్చు పెట్టి ఉంటే మొత్తము రాష్ట్రములో యీ దుస్థితి ఎట్లా ఉందో తమరు ఆలో చించాలి మొత్తము మీద కంట్రాక్టర్స్‌కు అధికారులకు ఉన్న సంబంధాన్ని ఎవరూ కాదనలేరు. వారియిబ్బందిని వీరు, వీరియిబ్బందిని వారు సర్దుకుపోతూ ఉంటారు కాని ప్రజలకు జవాబుదారు ప్రభుత్వము అనేది గుర్తు చేసుకుంటే, మరి మంత్రి గారు యీ విషయములో చర్యలు తీసుకోకపోతే ప్రజా ప్రతినిధులు ఎంత మొరపెట్టుకున్నా ఆ విషయాలను ఆలోచించకపోతే, కంట్రాక్టర్స్, అధి కారులతో మంత్రులు కూడా చేరారా అని మేము భావించవలసి వస్తుంది. అందువలన అధ్యక్షా, ఇది కేవలం ఏదో నిందించడంకాదు. ప్రజలు బాధలు అనుభవిస్తున్నారు వారి బాధలు వివడం లేదని అంటున్నారు. ఇక మైనర్ ఇరిగేషను విషయం ఉంది. కొన్ని లక్షల రూపాయలు మంజూరు చేస్తారు. కొన్ని వేల మరమ్మతులు కావు. సరయిన ఆచరణ లేదు. కంట్రాక్టరులకు అధికారులకు మధ్య ప్రభుత్వం తోక్యం చేసుకోదు. అధికారులంతే మంత్రుల శాఖలకు సంబంధించినవారు. మంత్రులకు కూడా బాధ్యత ఉంది. మంత్రులకు బాధ్యత ఉందనుకుంటే మొదట ఇలాంటి అక్రమాలు జరగకుండా చూడాలని కోరుతున్నాను, తరువాత ప్రతి ఎలక్షనులకు ముందు ప్రభుత్వం ఒక జి.వో. జారీ చేస్తుంది. సమితులలో ఉన్న స్టాఫ్‌ను ట్రాన్స్ఫరు చేయడానికి జిల్లా అధికారం ఉంటుంది. ఎలక్షన్లుకుముందు ఆ ట్రాన్స్ఫరుచేసే అధికారము ప్రెసిడెంటులకు ఇస్తారు. ఈ అంశే ట్రాన్స్ఫరు ఆ అంశె ట్రాన్స్ఫరు [illegible] ఎలక్షనులయిపోయివాయి కాబట్టి ఆ ట్రాన్స్ఫరు చేసే అధికారము [illegible] జిల్లా అధికారులకు ఇవ్వాలని కోరుతున్నాను. ప్రభుత్వ డబ్బు దుర్వినియోగాన్ని తగ్గించాలని తోంది. ప్రతిడెంట్లు మూడు వాలుగు వెలల్లో ఎన్నో [illegible] ఖర్చుపెట్టి డబ్బుదుర్వినియోగం చేస్తున్నారని. ఘన రాష్ట్ర అవసరాలకు [illegible] తెలుపు. యీ బడ్జెట్టు ఇలాగ ఉంటే ప్రజలు ఎలాగ తలిస్తారు.

తరువాత మంచినీరు విషయం ఉంది. మా ప్రాంతంలో నార్లు ఉన్నవి. అనేక గ్రామాలకు పోతే ఒక్కొక్క మనిషి యీనార్ల కురువులతో కాళ్లకు చేతులకు కట్లుకట్టుకొని బాధపడుతూ కనిపిస్తారు. వారినిచూస్తుంటే చాలా బాధాకరంగా ఉంటుంది. మన స్వతంత్రంవచ్చి 25 సంవత్సరములయినా ప్రజలకు త్రాగడానికి మంచినీరు సప్లయి చేయలేకపోతున్నారు. ఇది మన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీయా వారికి ఏమి సౌకర్యాలు కలిగించడంలేదు. ఆంధ్ర ప్రాంతంగురించి నాకు తెలియదుకాని మా తెలంగాణా ప్రాంతంలో ఏ ప్రాంతముకు ఏ సభ్యులు వెళ్లిచూచినా మంచి నీటికొరత తప్పకుండా చూచే ఉంటారని నేను అనుకుంటున్నాను. సభ్యులు కొంతమంది వోట్ల కోసము వెళ్లినప్పుడు మంచినీటికొరత తీరుస్తామని వాగ్దానాలు చేస్తే చేసి ఉండవచ్చును. కాని అవన్ని నిరుపయోగమయిన వాగ్దానాలు. ప్రభుత్వం ప్రజలకు మంచినీరు సప్లయి చేయించడానికి త్వరగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

తరువాత మైనరుఇరిగేషను స్కీము 18–20 సంవత్సరాలనుంచి ఉన్నాయి. మంత్రులకు మంత్రుల సన్నిహితులకు అయితే ఏమీ ఇబ్బందిలేదు. అన్ని ఫార్మాలిటీస్ కొద్దిరోజులలోనే పూర్తిచేశారు. కాని మా బోటివారికి 20 సంవత్సరాలయినా ఆ ఫార్మాలిటీస్ పూర్తి కావు. అది అట్లాగ ఉన్నది పరిస్థితి. ఏడు లక్షలతో ప్రారంభించిన ఎస్టిమేటు ఇప్పుడు 15 లక్షలు అయింది. ఇంకొక సంవత్సరం పోతే రిటరన్ కూడా రాదు కాంట్రాక్టర్ కాన్సిల్ చేస్తారు. ఆర్థికంగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం కొన్ని వర్గాలవారికి ఏమయినా సదుపాయాలు చేయవచ్చుకాని సామాన్యులకు మాత్రం కాదు. ముఖ్యమంత్రిగారు తెలంగాణావారు, తెలంగాణా అలజడి వచ్చిన పరిస్థితులు అందరకూ తెలుసు. తిరిగి ఆచరిత్ర పునరావృతంకాకుండా చూడాలి. అసాధ్యత మంత్రులయిన కాబినెట్ పైన ఉంది. రాష్ట్రంలో ఎవరూకూడా ప్రభుత్వ విధానాలపయిన సంతృప్తిగా లేకుండా ఉంటే ఎవరిని సంతృప్తి పరచినట్లు మీరు? లంచగొండితనం ఉన్నవారిని సంతృప్తి పరచవచ్చుగాని సామాన్యప్రజలను మాత్రము కాదని మనవిచేస్తున్నాను. కాబట్టి సాధ్యమయినంతవరకూ మంత్రిగారు చెప్పినట్లుగా నిర్దిష్ట పరిపాలన సాగించాలని కోరుతూ శలవుతీసుకొంటున్నాను.

Sri K. Subba Rao (Proddutur):- Mr. Speaker, Sir, budgeting in a developing country like ours is an art in itself and deficit financing [illegible] concomitant of developing economy. Borrowing within and without [illegible] part and parcel of deficit financing and is a must in a developing country like ours. Sir, as a person belonging to Rayalaseema, [illegible] of the agricultural drought conditions in the [illegible] and otherwise, the House need not be impressed about [illegible] in Rayalaseema. The glory of Rayalaseema is a thing [illegible] there is no reason why that glory cannot be revived [illegible] Rayalaseema is having abundant natural [illegible] are properly harnessed, every dis[illegible] Government [illegible] Rayalaseema Devel[illegible]

Sir, that the Board may be made a Statutory Board because, as it is, the recommendations of the Board are only recommendatory but not mandatory. When once it is made a Statutory Body I think it will be incumbent on the Government to take up the recommendations of the Board and implement them as far as possible. So, Sir, I take this opportunity to appeal to the Government to make the Rayalaseema Development Board a Statutory Board and appeal to the Chief Minister to move in the House such a resolution and make it a statutory body.

Further, so far, the executive of the Rayalaseema Development Board is not constituted. The sooner it is constituted the better. I appeal to the Chief Minister to constitute the Executive Committee of the Rayalaseema Development Board as early as possible and also nominate the Chairman of the Board so that the Rayalaseema Development Board may be made active.

In the allocation of funds, there is much disparity between the funds alloted to the Telangana region and the Rayalaseema region. That matter has to be probed into and I appeal to the Government to do justice to the Rayalaseema region as a whole and make Rayalaseema in all its aspects a highly developed region industrially and it has got the potentially. Every district has got its own mineral wealth and resources With these few words. I appeal to the Goveenment to make the Rayalaseema Development Board a statutory body so that it may be more effective and its recommendation may be implemented.

శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి (గూడూరు):—అధ్యక్షా. ఆంధ్రప్రదేశ్‌లో నాగార్జునసాగరు పోచంపాడు వంశధార ప్రాజక్టులు నిర్ణీత సమయంలో ప్రభుత్వం పూర్తిచేయనందువలన అనుకోకుండా ఖర్చు పెరిగింది. దుర్వినియోగం అయినందువలన మన రాష్ట్రానికి అధోగతి వచ్చింది. అవకాశాన్ని సక్రమంగా ఉపయోగించుకుని పూర్తిచేసుకునే కార్యక్రమాలు ముఖ్యమంత్రిగారుగాని కాబినెట్ గాని బాధ్యత తీసుకుని నిర్ణీత కాలములో పూర్తిచేసుకోడానికి ప్రయత్నం చేసి ఉంటే బాగుండేది సైక్లోన్ రిలీఫ్ క్రింద రాష్ట్రం కొన్ని పనులు చేపట్టి చేశారు. వరద నివారణ పథకాలు అనులు చేశారు. వాటికి బిల్లులు ఇప్పటికీ చెల్లించలేదు. ఆర్థిక వనరులు అధికం చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ లాటరీ విస్తరం ఎందుకు ఇంట్రడ్యూస్ చేయరు అని అడుగుతున్నాము. ఇతర రాష్ట్రాలమంచి టికట్లు తెచ్చి మన రాష్ట్రంలో అమ్మి డబ్బుతీసుకుని పోతున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ఎందుకు ఒక నిర్ణయం తీసుకోరు? వెల్ఫేర్ ఫండు మాదిరిగా హరిప్రసాదు మాదిరిగా కాకుండా సీనియర్ ఐ. ఎ. యస్. ఆఫీసరు అధ్వర్యాన స్టేట్ లాటరీ ఏర్పాటుచేస్తే మన ఆర్థిక వనరులు కొంతవరకు మెరుగుపరచవచ్చు అని భావిస్తున్నాను.

తరువాత రాష్ట్రములో కొన్ని జిల్లాలలో మాత్రము పెట్రోలియమ్ను సబ్సిడి ఇస్తున్నారు. కొన్ని జిల్లాలకు పెట్రోలియమ్ సబ్సిడీ ఇవ్వడములేదు. చిత్తూరు జిల్లాలో పెట్రోలియమ్ను సబ్సిడీ ఇస్తున్నారు. ప్రక్క పక్కనుండే నెల్లూరు జిల్లాలో సబ్సిడీ ఇవ్వడంలేదు. ఇది [illegible] తరువాత పరిస్థితులలో [illegible]

అంతకుముంతునుంచి ఉన్నటువంటి సదుపాయంకాదు. నెల్లూరు జిల్లాకు ఎందుచేత అటువంటి అవకాశం కల్పించడంలేదో అర్థం కావడంలేదు. రాష్ట్రంలో కూడా ఈ డిస్‌పారిటి ఎందుకు వస్తున్నదో వాకు అర్థం కాకుండాఉంది. గత సంవత్సరంలో ప్రతి సమితికి అన్ స్పెంట్ బాలన్సెస్ అని ఒక లక్ష రూపాయలు కేటాయించారు. కొన్ని సమితులు నిర్ణీత కాలంలో ఖర్చు పెట్టాయి. ఖర్చు పెట్టనటువంటి సమితుల నుండి ఆ డబ్బు తీసుకొని ఖర్చు పెట్టినటువంటి సమితులకు ఇచ్చి ఎన్‌కరేజ్ చేస్తే బాగుంటుందేమోనని కూడా మనవిచేస్తున్నాను. ఎలక్ట్రిసిటీ స్కీమును గురించి చెప్పాలంటే పూర్తిగా సర్కారు జిల్లాలను నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నది. రాయలసీమ, తెలంగాణా తప్ప సర్కారు జిల్లాలలో నెల్లూరుతో సహా ఎక్కడా ఈ విద్యుత్ పథకాలు మాత్రం అమలు జరపడంలేదు. స్తంభాలు, వైరు కూడా తెలంగాణాకు, రాయలసీమకు తరలించేస్తున్నారు. వాళ్ళకు ఇవ్వవద్దని నేను చెప్పడంలేదు. వాళ్ళకు 50 గ్రామాలకు ఇస్తే నెల్లూరు, సర్కార్లకు కనీసం 10 గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇవ్వడం బాగుంటుందనే ఉద్దేశంతో మనవిచేస్తున్నాను. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయవద్దని ఎవరూ చెప్పడంలేదు. రాయలసీమ అభివృద్ధి కావాలి, తెలంగాణా అభివృద్ధి కావాలి. కాని సర్కారు జిల్లాలు నిర్లక్ష్యం కాకూడదని మాత్రం మనవిచేస్తున్నాను. అక్కడ ఉన్నటువంటి మెటీరియల్ సంతటిని కూడా తెలంగాణా, రాయలసీమ జిల్లాలకు తరలిస్తున్నారని కూడా మనవిచేస్తున్నాను. గూడూరు మునిసిపాలిటీకి టీచింగు గ్రాంట్సు సెకండరీ స్కూల్సుకు, ఎలిమెంటరీ స్కూల్సుకు సంబంధించి ఎరియర్సు గ్రాంటు 3 లక్షల రూపాయల చిల్లర బాకీ ఉంది. ఒక మునిసిపాలిటీకి ప్రభుత్వం 3 లక్షల రూపాయల చిల్లర టీచర్లకు జీతాలు ఇవ్వలేదంటే, ఎరియర్సు గ్రాంటు ఇవ్వ లేదంటే ఆ మునిసిపాలిటి ఏ విధంగా నడవాలో అర్థం కాకుండా ఉంది. అదే విధంగా గూడూరు మునిసిపాలిటీ. రాష్ట్రంలో అనేక మునిసిపాలిటీలకు ఈ విధంగా విద్యాశాఖకు సంబంధించినటువంటి గ్రాంటు, టీచింగు గ్రాంటు ఇవ్వ కుండా ఆపుదల చేయడం మాత్రం అన్యాయంగా ఉందని మనవి చేస్తున్నాను. గూడూరులో ఒక మిల్కు చిల్లింగు సెంటరుకు పెట్టాలనికూడా కోరి ఉన్నాము. అలవికానన్ని నిధులున్నాయి ఆ హెడ్ క్రింద. దయచేసి గూడూరులో ఒక పాలశీతల కేంద్రాన్ని పెట్టాలనికూడా అర్థిస్తున్నాను. తరువాత లా అండ్ ఆర్డర్ ప్రోబ్లమును గురించి ఒక విషయం మనవిచేసుకొని ముగిస్తాను. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా వమ్ము అయిపోయాయి. కందుకూరులో జరిగినటువంటి సంఘటనలు స్పీకరుగారికి బాగా తెలుసు. ఒక పోలీసు సబ్ ఇనస్పెక్టరుని మర్డర్ చేయడం జరిగింది. డి. ఎస్. పి. గారు గాయపడడం జరిగింది. 4, 5 రోజుల క్రితం ఆములూరులో 4, 5 మర్డర్లు జరిగాయి. సామాన్య ప్రజానీకం పౌర జీవితం నష్టంచిపోయిందేమోనని విస్తున్నది. ప్రాణరక్షణ ఉంటుందా లేదా అనే భయం, సందేహం ప్రతి ఒక్కరిలో కలుగుతున్నది. ఈ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి రక్షణ కల్పిస్తుందా అనే సందేహం కలుగుతూ ఉంది. ఒక్కపూటే ఆములూరులో 4, 5 మర్డర్లు జరిగినాయంటే దిక్కులేని పరిస్థితిగా తయారైంది. ముఖ్యమంత్రి గారు శ్రద్ధ తీసుకొని హోంమంత్రిగారికి పట్టాభిషేకం చేసినారు. కిరీటం మాత్రం

కృష్ణమూర్తినాయుడుగారికి పెట్టి ఖడ్గం మాత్రం ఆయన చేతికి తీసుకొన్నారు. ఆ ఖడ్గం అంటే లా అండ్ ఆర్డర్. కాని ఖడ్గాన్ని వరలోనుంచి ఎప్పుడూ బయటకు తీయకుండా ఆ వరలోనే పెట్టుకొని కూర్చుంటే మాత్రం ఈ రాష్ట్రంలో అరాచక శక్తులు రెచ్చిపోయి సామాన్య పౌరులకు ప్రాణహాని కలిగిస్తూ ఉంటే ప్రభుత్వం ఎంతకాలం నిలుస్తుందా అనే భయం, సందేహం సామాన్య పౌరుడికి కలుగుతూ ఉంది. తరువాత అన్నింటికన్నా ముంచి నిరుద్యోగ సమస్య ఉంది. విద్యావంతులలో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్య విప్లవానికి దారి తీస్తుందేమోననే భయ సందేహాలు కలుగుతూ ఉన్నాయి. ప్రోగ్రాం అని ఒకటి పెట్టినారే కాని అది విద్యావంతులు కానటువంటి వారికి సంబంధించినటువంటి ప్రోగ్రాం. కూలీలకు పనికివచ్చేటటువంటి ప్రోగ్రాము అది. దేశంలో ఎప్పుడైనా ప్రజాస్వామ్యం చచ్చి అయిపోవాలంటే, విప్లవం చెలరేగాలంటే నిరుద్యోగ విద్యావంతులలో ఉన్నటువంటి నిరుద్యోగమే దానికి ప్రాతిపదిక అవుతుంది. విద్యావంతులలో ఈనాడు నిరాశ, నిస్పృహ మోతాదు మించుతూ ఉంది. ఈ మోతాదును మించనీయకుండా చేయడానికి కనీసం నిరుద్యోగులైన ఉద్యోగస్థులకు కొంత సబ్సిడీ అయినా దీనిలో కనబరచి ఉంటే ఎంతైనా బాగుండేదేమోనని పిస్తున్నది ఆర్థికశాఖామంత్రిగారు ఇప్పటికైనా పునరాలోచించి ఏదైనా నెలకు ఇంతనేటటువంటి సబ్సిడిని ఏర్పాటుచేస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

Sri Ch. Parasurama Naidu:—Mr. Speaker Sir, I rise to request that a Development Board may be established for the Uttar Andhra, i.e., the districts of North-Srikakulam and Visakhapatnam. It is universally acknowledged that the two districts are backward districts; that the majority of the people of the districts having been classified as backward. It is also known that there was absolutely no irrigation scheme, no industry whatever expect in Visakhapatnam town. It is a matter of general importance. Otherwise in the entire area no industry of any significance was established from the Governmental side. There was no irrigation scheme. Vamsadhara Scheme for which the foundation stone was laid during Mr. Sanjivayya's Ministry, till to-day no progress had taken place. I bring to your kind notice one important scheme which is as old as 1917. Ever since 1917 Janjavathi Scheme was a hope of the people of Parvathipuram taluk. The Janjavathi never finds its shape. There is no doubt the difficulty of the reservoir being located in the Orissa area, is there. It is just on the border. Jaikota is on the border of the village. If the reservoir is located at the place with small cost, much benefit has to be reaped. Unfortunately no attempt whatever has been made to negotiate with the Orissa Governments as in other cases to secure the site. I had suggested, when I was M. L. C. long ago that the small barren area which would be submerged for the purpose of constructing a reservoir, may be taken on lease. That amount of lease can be surcharged upon the lands that would be collected in the ayacut area. It is not a very difficult problem. The difficulty is want of attention by the Government and want of attention to the area. It is at the end of the stage. We are not only at the end of the stage but we are also at the end of the attention of the Government. Let alone the Reservoir Scheme; the Reservoir Scheme had been given up for the

reason of this Orissa difficulty. Then the Barrage Scheme had been taken up with our border. It had been investigated. Survey organisations had taken place and everything was finished so far as investigation was concerned and tenders were to be called for. At that time, the scheme was abandoned or somehow for what reasons, I do not know. The reasons which I have to learn are that the black waters in the basin would not be sufficient for the lower riparian requirements. But Sir, I have consulted some of the Engineers. They said that the water in the rainy season would be sufficient not only for the lower riparian channels but also for this Janjavathi Scheme.

We have 56" of rain in our taluk, one of the best rain-fall areas. So, the scheme may be taken up, which is the hope of entire people of Parvathipuram taluk for whom there is no benefit of other scheme. There is no doubt barrage of Nagavalli was constructed by the British, in our time only the right canal was constructed; but the benefit of that is not to Parvathipuram taluk. So some scheme whatever the scheme that may be beneficial to the people of Parvathipuram taluk may be taken up.

Next, I will bring to the notice of the Minister about the Pasupuvaripalem Scheme. I have toured this area eversince 1967 and every men, women and children are eagrely waiting for the scheme. When I went to them, everybody was asking about the scheme. This scheme was also investigated; but never formed a shape. I do not know why. It is one in which the people of the area have been so much hope for liberation from the economic fall down. So, this scheme may also, I hope, will receive the necessary attention of the hon. Minister.

I next move to the subject of transfer of teachers in Panchayati Samithis. All of a sudden the Government was pleased to invest the Samithi presidents with power to transfer teachers. There was abuse of power in respect of transfer of teachers. There were several complaints. Previously, the power was vested with B D.Os. I do not know for what was reason this power of transfer of teachers has been vested with the Samithi Presidents. As a matter of fact, during the course of elections these vesting of powers has received utomost abuse; and it was used for elections. Why this potentially mischeivous provision shoud have been made? Therefore, reversion back to the old position is very desirable in the intrests of good administration. Therefore I request this change may be made. With these few words, I take my seat, Sir.

శ్రీ ఎ. భగవంతరావు:—అధ్యక్షా, మాట్లాడిన సభ్యులు చాలా కాంక్రీటుగా పాజిటివ్‌గా కొన్ని సజెషన్స్ ప్రభుత్వానికి అందజేసినందుకు వారికి నేను కమెండు చేయాలి. శ్రీ కృష్ణగారు లాండ్ రిఫార్మ్స్‌గురించి ఈ ఆపోర పదార్థాల జాప్యము గురించి చెప్పిన మాటలే చెప్పారు. దానికి ఇదివరకే సమాధానము చెప్పడం అయింది. రెండవది, ఈ భూదీ బోర్డు మొదలైన సంస్థలన్నిటినీ వైండప్ చేయాలని చెప్పారు. దానికి ఇదివరకే చెప్పాము. భూదీ బోర్డు వయిండప్ [illegible] తప్పు జరిగితే ఆ తప్పు జరగకుండా

చూడడానికి కావలసిన సలహాలు ఇవ్వవలసిందని. ఆ తప్పులు రానివ్వకుండా చూడడానికి ప్రభుత్వము గట్టిగా కృషి చేస్తుందని మాత్రము చెప్పదలచుకొన్నాను. నేషనల్ డిఫెన్స్ ఫండ్ గురించి మాట్లాడారు. దాన్ని గురించి చీఫ్ మినిస్టరుగారు నిన్న స్టేట్ మెంట్ ఇవ్వడం జరిగింది గనుక నేను ఇప్పుడు ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. తరువాత ట్రాన్స్ఫర్సు గురించి జనరల్ ఆర్డర్సు ఇవ్వాలని చెప్పారు. అది ఎట్లా ఫీజిబిలిటీ ఉన్నదో ప్రభుత్వము ఆలోచించవలసి యున్నది. నాన్ టీచింగు స్టాఫ్ గురించి రిజ్ ఫాస్ట్ జరుగుతున్నది. అది అటు ఇటు వస్తున్నప్పుడు చూశాము. అది ఏ ఇస్యూస్ వలన జరిగింది అనేది నా దృష్టికి రాలేదు. వస్తే వెంటనే జోక్యము చేసుకొని ఏదైనా పరిష్కార మార్గము చూస్తాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—నాన్—ఇంప్లిమెంటేషన్ ఆఫ్ జి. ఓ. స్.

శ్రీ ఎ. భగవంతరావు :—అదే. తరువాత ఆంధ్రబ్యాంకుల్లో పోలీసు ఆఫీసర్సు వెళ్ళినదాని గురించి చెప్పారు. పోలీసు ఆఫీసర్సు వెళ్లడం మంచిదికాదు. బహుశః ఆబ్యాంకుల్లో పనిచేస్తున్న ఆఫీసర్సు పోలీసు ఆఫీసర్సుయొక్క అసిస్టెంట్ కోరవలసిన అవసరం ఏమి వచ్చిందో నాకు తెలియదు. అక్రమంగా వెళ్ళినట్లు ఉంటే, దానిమీద చర్య తీసుకొనే అవకాశము ఉన్నది. పబ్లిక్ సెక్టారులో అగ్నిగుండాల కాపర్ మైన్సు విషయం చెప్పారు. అది మా దృష్టికి వచ్చింది. మన స్టేటు గవర్నమెంటు తరపున ఎంతవరకు ప్రయత్నం చేసుకొనే అవకాశము ఉన్నదో ఆ లీగల్ ఇంప్లికేషన్సు తెలియదు. విచారిస్తాను. ఆ విధంగానే సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించిన విజయవాడ రైల్వే లయిన్లో వారికి ఇచ్చే వేతనాల గురించి, విజయవాడ మునిసిపల్ ఎంప్లాయీస్ పంపించిన మెమోరాండము గురించి చెప్పారు. దానిమీద ఏమి యాక్షన్ తీసుకోవాలో అది మునిసిపల్ మినిస్టరుతో మాట్లాడుతాను.

శ్రీ వి. శ్రీకృష్ణ:—సెంట్రల్ గవర్నమెంటు రైల్వే ఇతర స్టేట్సుకంటె చాలా తక్కువ ఇస్తున్నారు.

శ్రీ ఎ. భగవంతరావు :—అదే. తరువాత భాస్కరరావుగారు డయినేజీ సెస్సు కలెక్షన్స్ జరుగుతున్నాయి. ఈ కలెక్షన్సు ప్రకారం డయినేజీ పనులు చేయవలసిన బాధ్యత ప్రభుత్వముమీద ఉన్నది. కాని ఈ డబ్బులలో కొంత భాగము ఇదివరకు గవర్నమెంటు ఇచ్చింది కాబట్టి దాంట్లో తగ్గించుకొంటారా అనే విషయం సూచించారు. నిన్న ఈ గవర్నర్ డిస్ మినిస్టరుతో ఈ విషయము మాట్లాడాను. వారుకూడ ఈ విషయాన్ని గురించి మాట్లాడవలసిన అవసరం ఉన్నది. దానిని పరిష్కారం చేయాలని సూచనగా చెప్పారు. అందుచేత, బహుశః అందరికి అనుకూలంగా ఉండే విధంగానే పరిష్కారం చేసే ప్రయత్నంచేస్తామని భాస్కరరావుగారికి చెప్పుతున్నాను. తరువాత విజయవాడలో రెండు, మూడు సమస్యలు గురించి వారు చెప్పారు, వాటిని ఆలోచించడానికి ప్రయత్నంచేస్తాము. రంగదాసుగారు కొన్ని మంచి సలహాలు ఇచ్చారు. వారు చెప్పినటువంటి వార్ల్ ఫాద నిజంగా భరించలేనటువంటిది. మంచినీటి విషయంలో కొన్ని డిస్ట్రిక్ట్సులో

అట్లాంటిది ఉన్నది. అందుకని ఈ మంచినీటి విషయంలో ఇలోధిక భారాన్ను ప్రభుత్వము తీసుకొని అది ఎంత తొందరగా పరిష్కారం చేయడానికి వీలుపడుతుందో ఆ విషయాన్ని మునిసిపల్ మినిస్టరుగారిని దృష్టికి పంపించి దగ్గర పెట్టుకొని వారితో సంగతి గురించి వారు చేసిన స్టేటుమెంటు మీరు వింటారు. ఎట్టి అని తొందరగా అది పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తామని మెంబరు గారి దృష్టికి తెస్తున్నాను.

ఈ కంట్రాక్టర్స్ మెటల్ తెచ్చి రోడ్స్ మీద పడవేశారుగాని సరిగా పని చేయటంలేదని చెప్పారు. అనవసరంగా మెటల్ తెచ్చి ఫార్మేషన్ కాకుండా ఉంచితే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటుందనుకోవటం పొరబాటు. ఆ విషయం గురించి వారితో మాట్లాడతాను. సుబ్బారావుగారు మంచి విషయాలు చెప్పారు. ధన్యవాదాలు. రాయలసీమ గ్లోరీ గురించి చెప్పారు. I assure the Member that the Rayalaseema's glory would be restored.

Mr. Speaker :—How are you going to restore ?

(శ్రీ ఎ. భగవంతరావు :—స్పీకర్ గారితో మాట్లాడిచేస్తాము. శ్రీనివాసులు రెడ్డిగారు కొన్ని మంచి విషయాలు చెప్పారు స్టేట్ లాటరీస్ పెట్టాలన్నారు. అవి పునరాలోచించవలసిన విషయం. ఒకసారి ఆలోచించి అవసరం లేదని నిర్ణయించుకున్నాము రాజగోపాలచారిగారివంటి పెద్దలు లాటరీస్ స్టేట్స్ నడపడం మంచిది కాదనే అభిప్రాయం వ్యక్తం చేయటంచేత అవి ఆపుదల చేయటం జరిగింది. అవి స్టేట్ ఫైనాన్స్‌కు అవసరం అనుకుంటే ప్రయత్నం చేస్తాము ఎలక్ట్రిసిటీకి సర్కార్ జిల్లాలలో ఖర్చు పెట్టటం లేని దానికి సంబంధించిన స్తంభాలు అవి రాయలసీమకు తరలిస్తున్నారని చెప్పారు. అవి ఎక్కడో యేమిటో మా పవర్ మినిస్టర్ గారితో మాట్లాడి దాని సంగతి చూస్తాము. లా అండ్ ఆర్డర్ బాగా లేదనే మాట జనరల్‌గా చెప్పే మాట కాదు. ప్రత్యేకంగా అక్కడక్కడ ఎలక్షన్స్‌లో హడావిడి జరగడంలో కందుకూరి ప్రాంతంలో కొంత హడావిడి జరిగిన మాట నిజమే. అది జనరల్‌గా చెప్పటానికి అవకాశం లేదు. విద్యార్థులైన అన్ ఎంప్లాయ్ వారికి కొంత ఏదో చేయాలని యిచ్చిన సలహాకూడా కన్సిడర్ చేయవలసినటువంటిదే. పరసురామ వాయుడుగారు, శ్రీకాకుళం విశాఖపట్టణం జిల్లాలు చాలా వెనుకబడి ఉన్నవని అన్నారు. అది ప్రత్యేకంగా సూచించవలసిన అవసరం లేదు. ప్రభుత్వం యొక్క ఆలోచన కూడా అదే. వారు చాలా ప్రాజక్టును గురించి కూడా చెప్పారు. ఈ ప్రాజెక్టు ఎక్కడెక్కడ తీసుకొనటానికి అవకాశం ఉంటుందో కన్సర్నడ్ డిపార్టుమెంట్స్‌కు పంపి పరిశీలన చేయిస్తాము. ట్రాన్స్‌ఫర్ ఆఫ్ టీచర్స్ విషయంలో ప్రసిడెంటు వెట్ అయ్యి ఉన్న ఆర్డర్స్ మార్చడం మంచిదని సలహా యిచ్చారు. అది ఎంతవరకు రీ కన్సిడర్ చేయడానికి అవకాశం ఉందో పరిశీలన చేయిస్తామని మనవి చేస్తున్నాను.

(శ్రీ డి. వెంకటేశం :— మంత్రిగారిచ్చిన సమాధానంలో అన్నింటిని చూస్తామని చెబుతున్నారేగాని కాంక్రీట్‌గా ప్రపోజల్స్ ఇచ్చినా ప్రభుత్వం అమలు జరుపుతారని చెబుతున్నాను. బెటర్‌మెంట్ లెవీ వసూలుచేసి రెండు సంవత్సరాలైనది

కొన్ని లంచములు వసూలు చేశారు. రెండు సంవత్సరాల నుంచి లంచములు చేయకుండా ఉన్నారు. దాని సంగతి యేమైనదో చెప్పకుండా ప్రతిదానికి చూస్తామని చెప్పడం సరైనది కాదు. పార్ట్‌లాం అనడం తప్ప మరేమీ కనపడడం లేదు. ప్రభుత్వం కాంక్రీట్‌గా యేమి చేస్తున్నారో చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ :—డైగ్రేస్ చెయ్ లేదనుకుంటాను.

Sri D. Venkatesam :—I am entitled to speak on the problems anywhere in the State.

Mr. Speaker :—The question is :

'That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1972, may be taken into consideration'.

The motion was adopted.

Clauses 2, 3, Schedule, Clause 1, Enacting Formula & Long Title.

Mr. Speaker : —The question is :

"That Clauses 2, 3, the Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

The motion was adopted. Clauses 2, 3, Schedule, clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri A. Bhagavantha Rao :—I beg to move :

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1972, be passed"

Mr. Speaker .—Motion moved. (pause)

Mr. Speaker : —The question is :

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1972, be passed".

The motion was adopted.

THE ANDHRA PRADESH APPROPRIATION BILL, 1972.

Shri A. Bhagavantha Rao :—I beg to move :

"That the Andhra Pradesh Appropriation Bill, 1972 be taken into consideration."

Mr. Speaker : —Motion moved.

Sri C. V. K. Rao :—Mr. Speaker Sir. I oppose this Bill. I have got to explain how the Government is bankrupt in its administrative policy. I will simply confine myself to the law and order position. When the Government is bankrupt from the economic position its attitude towards the people would be repressive and it plays political role in it and much poverty and unemployment exist in the country, naturally the social structure would be upset. Not being able to solve that, the Government would resort to repressive measure. That is what this Government did.

It has put in jail the workers of the peasants' representatives numbering about 4000, and now all of them are being repressed under the plea that this Government is trying to establish a social order of justice and fair play. It is dealing with such cases, oppressing and depriving their leaders by putting in jail and as such, this is a Government of repression. This is an exploitation. I demand on my behalf and of the people, the peasants and the workers of this State, that the Government should immediately set free these thousands of workers and peasant leaders. In order to solve its own problem, it has killed 21 important leaders in the State under the plea that they are naxalites. No doubt there are political opponents to this Government. They may come from different social philosophy. Also there may be rivalries. There may be other political leaders of different philosophy.

Sir, if the ruling party has got any roots in the people should it not convince the people of its readiness by its methods? On the other hand, it is resorting to total annihilation, that is where it is labelling opponents as naxalites.

I demand that this Government should stop this kind of wretched repressive policy and should try to win, rather than annihilate its political opponents. This is all I have got to say, Sir.

శ్రీ పి. జనార్థనరెడ్డి (కమలాపూర్) :—సభాపతిజీ, ఇపుడు ప్రభుత్వం లక్ష్యము వసూలు కానందువల్ల కార్యక్రమాలు కొన్ని చేయలేకపోయామని చెప్పారు. శ్రీనివాసరెడ్డిగారు కూడా చెప్పినట్లు, ఒక్క మునిసిపాలిటీలకే కాదు, పంచాయితీ సమితులకు గవర్నమెంట్ పెద్ద పెద్ద బకాయిలు పడి ఉంది. పులబార్‌నగర్ పంచాయితీ సమితికి మెడికల్ డిపార్టుమెంట్ 40 వేల రూ.లు, ఇరిగేషన్ డిపార్టుమెంట్ 40 వేల రూ.లు—ఇట్లా మొత్తంమీద డిపార్ట్‌మెంట్స్ అన్నీ కలిపి లక్షల రూ.లు బకాయి పడి ఉంది. లక్కడ టీచర్స్‌కు జీతాలు లేనపుడు సమితి జనరల్ ఫండ్స్‌నుంచి ఇవ్వటం జరిగింది. అటువంటి డబ్బు 6 సం.ల నుంచి బకాయి పడి ఉంది. గవర్నమెంట్ ఇంకవరకు చెల్లించలేదు. ఆర్థిక మంత్రిగారు వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొంటే సమితులు బాగా పనిచేస్తాయి. సమితులు బాగా పని చేయటం లేదని, వాటిని వైండప్ చేయాలనే అభిప్రాయం కొంతమంది సభ్యులు మీ దృష్టికి తెచ్చారు. దానికి కారణాలు లేకపోలేదు. సమితులలో సిబ్బంది బాగానే ఉండిగాని వారు పనిచేయటానికి డబ్బులేక, వారికి పనిలేక సూర్పోవటం జరుగుతున్నది. మొదలు పంచాయితీ సమితికి మంచినీటి బావులు త్రవ్వించే కార్యక్రమం ఉండేది. ఇప్పుడు ఆ కార్యక్రమం ప్రభుత్వం వేరే ఇంజనీర్స్‌కు అప్పగించడం జరిగింది. ఇపుడు పంచాయితీ సమితులకు మంచినీటి బావులు త్రవ్వే కార్యక్రమం లేకుండా చేశారు. ఫేమిన్ వర్క్స్, రేప్ వర్క్స్ పంచాయితీ సమితి పర్వ్యూలో లేకుండా చేశారు. అవి కూడ ప్రభుత్వ సిబ్బందికి అప్పగించడం జరిగింది. పంచాయితీరాజ్యం మొదలు పెట్టినపుడు అన్ని కార్యక్రమాలు పంచాయితీ సమితులకు అప్పగించారు. ఇపుడు ఆ కార్యక్రమాలన్నీ తీసి, ప్రభుత్వ సిబ్బందికి అప్పగించటంవల్ల పంచాయితీ సమితులు వెలకొల్పి వాటిద్వారా గ్రామాలు అభివృద్ధి చేసుకొందామని ఏర్పాటే

అభిప్రాయం మొదలు ఉండెనో ఆ అభిప్రాయం ఇపుడు లేకుండా ఉంది. ప్రభుత్వానికి పంచాయితీ సమితులమీద నమ్మకం లేకపో, లేక పంచాయితీ సమితలను తీసివేద్దామనే అభిప్రాయంతోనో, ప్రభుత్వ బిల్డింగ్‌కి ఆ కార్య క్రమాలు అప్పగిస్తున్నాడు. అలా అప్పగించడం మంచిది కాదు. దానివల్ల ప్రభుత్వ డబ్బు నష్టమేగాని, ప్రజలకు మాత్రం లాభం చేకూరదు. అన్ని తాలూకాలలో కాలేజీ ఎడ్యుకేషన్ పెట్టాలని హుజూర్‌నగర్ కాలేజీలోగాని ఇతర కాలేజీలలోగాని సైన్సు చెప్పే స్టాఫ్. లెక్కలు చెప్పే స్టాఫ్ ఇంటరువరకు పోస్టింగ్ కాలేదు. ఈ కాలేజియేట్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీకి అప్పగిస్తే కాలేజి నిర్వ సక్రమంగా జరుగుతుందనే అభిప్రాయం ఎంతమంది ఉంది ఈ స్టాఫ్ ఎందుకు దొరకటంలేదనే ప్రశ్న వేసుకొన్నప్పుడు — యూనివర్సిటీకి వేరే డిపార్ట్‌మెంట్స్‌కు మధ్య కో ఆర్డినేషన్ లేదని చెప్తున్నాను. యూనివర్సిటీకి వేరే డిపార్టుమెంట్స్‌కు మధ్య కోఆర్డినేషన్ ఉండాలని చెపుతున్నాను డిపార్టుమెంట్స్‌కు ఎంతమంది ప్రొఫెసర్స్, డాక్టర్లు అవసరం ఉన్నారు, ఈ కాలేజీలలో ఎంతమంది లెక్చరర్స్ అవసరం ఉన్నారు. యీ రెండు మూడు సంవత్సరాలలో ఎంతమంది కావాలి అన్నది యూనివర్సిటీ ఆలోచించి అటువంటి విద్యార్థులను తయారుచేసి వీనకు కావలసిన స్టాఫ్‌ను సప్లయి చేసే స్థితిలో ఉండాలి. కాలేజీలలో స్టాఫ్ లేకపోతే విద్యార్థులు ఎట్లా చదవాలి? కాలేజీలలో కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయలేదు. హుజూరాబాద్‌లో ఒక కాలేజి పెట్టారు. అక్కడ కో ఎడ్యుకేషన్ ఉంది. అక్కడ లేవటరీగాని, యూరినల్ గాని ఏర్పాటు చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. ప్రభుత్వ దివాళాకోరుతనం యీ విధంగా ఉంది. కో ఎడ్యుకేషన్ ఉన్న ఆ కాలేజీలో లేవటరీలేక ఆడపిల్లలు బాధపడుతుంటే అధికారులు రెండు సంవత్సరాల నుంచి ఊరుకొంటున్నారంటే అది చాలా శోచనీయమైన విషయము. నిజామాబాదు, వరంగల్, కరీంనగర్ జిల్లాలకు కలిపి కోపరేటివ్ రంగంలో స్టార్చ్ ఫ్యాక్టరీ పెడతామని మూడు సంవత్సరాలనుంచి ఒక్కొక్క సభ్యుని దగ్గరనుంచి 100 రూ 1000 రూ. చొప్పున చందాలు వసూలు చేశారుగాని ఇంతవరకు దానివిషయం నిర్ణయం తీసుకోకుండా ఆ ఫ్యాక్టరీ అక్కడ పడి ఉంది. అది చాలా విచారించతగ్గ విషయం. పెద్దగ్రామాలలో, తాలూకా లెవెల్ గ్రామాలలో కూడ మంచినీటికి ఇబ్బంది ఉన్నది. హుజూరాబాదులో నల్లల స్కీము లేదు. ఇన్‌ఫ్లుయన్స్ ఉన్న ఎం. ఎల్ ఏ.కు చెందిన గ్రామాలలో మంత్రుల గ్రామాలలో-అక్కడ 300, 400 మంది మాత్రమే జనం ఉన్నా-ఆ గ్రామాలలో నల్లాలు పెడుతున్నారు. పెద్దపెద్ద గ్రామాలలో, నీరు లభించక బాధపడుతున్న గ్రామాలలో, ఉద్యోగులు ఎక్కువ సంఖ్యలో ఉన్న తాలూకా గ్రామాలలో నల్లాలు పెట్టకుండా చిన్నచిన్న గ్రామాలలో నల్లాల స్కీము చెడుతున్నారు. ఇది శోచనీయమైన విషయము. తాలూకా గ్రామాలలోమంచినీటి సౌకర్యం కలుగజేస్తారని ఆశిస్తున్నాను. మనది వెల్‌ఫేర్ స్టేటు అని చెప్పుకొంటున్నాము. ఎక్కడ చూసినా కుష్ఠు రోగుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్నది. గవర్నమెంటు రిపోర్టు ప్రకారం నూటికి ఇద్దరు కుష్ఠు రోగులు ఉన్నారు. వారికొరకు ప్రత్యేకంగా మెడికల్ డిపార్టుమెంటులో స్కీము

లేకపోవటం శోచనీయమైన విషయం. కుష్టు రోగులకొరకు ప్రతి జిల్లా లెవెల్‌లో, తాలూకా లెవెల్‌లో ఒక హాస్పిటల్ పెట్టినట్లయితే, కుష్టు రోగ నివారణకు అవకాశం ఉంటుంది మనవి చేస్తున్నాను

శ్రీ ఎం. తులసీదాస్ (సోంపేట) :—అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ ప్రత్యేక వినియోగబిల్లును నేను సమర్థిస్తున్నాను శ్రీకాకుళం, విశాఖపట్నం చాలా వెనుకబడిన జిల్లాలు అని అందరూ అంగీకరిస్తారు ఆ రెండు జిల్లాల అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక డెవలప్‌మెంటు బోర్డు వేయమని మేము చాలా కాలంను చి కోరుతున్నా, ఇంతవరకు లేటువటి బోర్డు వేయటానికి ప్రభుత్వం ప్రయత్నం ఎందుకు చేసుట లేదో అర్థం కావట లేదు వెంటనే అటువంటి బోర్డువేయవలసినదిగా కోరుతున్నాను ఆంధ్రదేశాన్ని పీడించిన నక్సలైట్ విధానం శ్రీకాకుళం జిల్లాలో ప్రారంభమైంది, అది ప్రారంభమైన ఒకటిన్నర సంవత్సరములు దుగానే మేము ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము కాని ఆంధ్ర ప్రభుత్వం నక్సలైట్ దురంతాలు విపరీతంచే వరకు అనేకమంది ప్రాణాలుకోల్పోయేంత వరకు మేము చెప్పిన విషయాలు గ్రహించలేదు తర్వాత ప్రభుత్వం గ్రహించటమేకాకుండా, మేము ఇచ్చిన సలహాలు పాటించింది. కొన్ని కొన్ని కోట్ల రూపాలు వ్యయం అయినవి. దానికి పరిష్కార మార్గాలు మనవి చేశాము లక్కిడిపిసు, మస్కాపారిశ్రామికుల, హరిజనుల, వేదవారియొక్క ఆర్థికపరిస్థితి బాగుచేయాలని ముందుగానే మేము కోరాము వారికి జీవితంమీద నిరుత్సాహం పట్టడి, వారు అవకాశవాదుల చేతులోపడి, దుర్మార్గాము మరచిపోయి కొన్ని చట్టవిరుద్ధమైన చర్యలు చేశారు. ప్రభుత్వం వాటిని బాగా అదుపులో పెట్టారు. వారికి జీవితంమీద ఆశ కల్పించారు. వారి ఆర్థిక పరిస్థితి బాగుచేయాలని మేము కోరినదానిని ప్రభుత్వం అంగీకరించిందిగాని, ఇంతవరకు వారి ఆర్థికాభివృద్ధి కొరకు ఇక్కడ ఏ పరిశ్రమలుగాని, ఏ ప్రాజెక్టులుగాని చేపట్టలేదు. శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు ఉంది అది నత్తనడక లాగా నడుస్తున్నది. దానిని వరల్డ్ బ్యాంక్ స్కీము క్రింద అన్‌క్లూడ్ చేసి చేయాలని కోరాము అది వరల్డ్ బ్యాంక్ స్కీములో అన్‌క్లూడ్ చేస్తేకాని కాదు దానికి 87 కోట్ల రూ. లు ఏ పది సంవత్సరాలలోనో ఖర్చుచేస్తే—లేకపోతే ధరలు పెరిగి ఆ ప్రాజెక్టు కాస్ట్ 50 కోట్ల రూ లు అవుతుంది. అటువంటి పెద్దపెద్ద స్కీములు వరల్డ్ బ్యాంక్ స్కీములక్రింద అన్‌క్లూడ్ చేయించి అవి సత్వరమే అయ్యేటట్లు చేయాలని కోరుతున్నాను ఈ గిరిజనులకు—నక్సలైట్ ఉద్యమం దృష్టిలో పెట్టుకొని మొదటి పంచదార మిల్లుకు సెంట్రల్ గవర్నమెంట్ లెటర్ ఆఫ్ ఇంటెంట్ ఇచ్చారు. ఆ పంచదార మిల్లు ఏర్పాటుచేయటానికి ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు దానికి సత్వర చర్యలు తీసుకొని అది వేగంగా చేస్తే అక్కడ ఉన్న గిరిజనులకు, మస్కాపారిశ్రామికులకు, హరిజనులకు వెనుకబడినవారికి కనీసం ఉపాధి కల్పించటానికి అవకాశం ఉంటుంది. శ్రీకాకుళం, విశాఖ జిల్లాలో ఎక్కువమంది నక్సలైట్ కేసులు ఉన్నాయి. ఆ పంచదార మిల్లు పెడితే వారి ఆర్థికపరిస్థితి మెరుగు పడటానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాము. సాధ్యమైనంత వ్యవధిలో ఈ ప్రాజెక్టు మీరు పూర్తిచేయాలని కోరుతున్నాము కాయలకీమ డెవలప్‌మెంటు బోర్డు

అన్నారు. తెలంగాణా అభివృద్ధి బోర్డుఅన్నారు. కాని శ్రీకాకుళం విశాఖ జిల్లాల అభివృద్ధికి ఎట్టి ప్రయత్నం జరగటంలేదు. ఆ జిల్లాల ప్రజలు ఉత్కళ దేశంలో చేరిపోతే బాగుంటుందని భావిస్తున్నారు. అది సరైన వాదన కాదను కోండి. ఆ జిల్లాలను ప్రత్యేకదృష్టితో చూడాలని, సత్వరమే ఆ జిల్లాల అభివృద్ధికి చట్టబద్ధమైన బోర్డు ఏర్పాటుచేయాలని ఆ రకంగా లభివృద్ధిచేసే సక్సలైట్ ప్రమాదాన్ని తొలగించాలని, అందుకు ఆ జిల్లాలను ఆర్థికంగా లభివృద్ధి చేయటంతప్ప ఇంకో గత్యంతరం లేదని మనవి చేస్తున్నాను వంకధార ప్రాజెక్టు గురించి, మంచినీ పంచదార మిల్లుగురించి, అక్కడ ఉన్న ఇరిగేషన్‌సోర్సెస్ గురించి ప్రత్యేకంగా ఆలోచించాలని కోరుతున్నాను. కాని అనేక చెరువులు అక్కడే ఉన్నాయి. శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో ఎక్కువ చెరువులు ఉన్నాయి.10 సంవత్సరాల నుంచి చేసిన చెరువులే చేస్తున్నారు దప్పితే మిగతా చెరువులగురించి స్టాండర్డ్స్ మెయిన్‌టెయిన్ చేస్తున్నారా, రెస్టొరేషన్ స్కీమ్ అమలు పరుస్తున్నారా అనేది చెప్పలేనటువంటి స్థితిలో ఉన్నారు. ఇవన్నీ ప్రభుత్వం దృష్టి తీసుకోవాలని మనవి చేస్తూ, ఈ బిల్లును సమర్థిస్తున్నాను. తమకు ధన్యవాదాలు అర్పిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి (గుర్జాల) :— అధ్యక్షా, ఈ అప్రాప్రియేషన్ బిల్లు సందర్భంలో కొన్ని సూచనలు ఆర్థికమంత్రి గారి దృష్టికి తేదలిచాను. వ్యవసాయాభివృద్ధి, గ్రీన్ రెవల్యూషన్ అని చెపుతున్నటువంటి పరిస్థితులలో ముఖ్యంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టువంటి నూతనంగా నిర్మించబడినటువంటి ప్రాజెక్టు క్రింద భూములను రిక్లమేషన్ చేయవలసిన అవసరం ఉంది ప్రభుత్వం కూడ బుల్‌డోజర్స్‌ను డిపార్ట్‌మెంట్ ను డిపెట్టి చేసేది. గత సంవత్సరం వరకు గంటకు 25 రూపాయలు చొప్పున సప్లయి చేసే బుల్‌డోజర్స్ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు అప్పజెప్పిన తరువాత గంటకు 78 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారు. ఒక ఎకరా బాగుచేయాలంటే 8,9 గంటలు పడుతుంది. పలనాడు, ఏనుకొండ, సత్తెనపల్లి ఒంగోలు జిల్లాలో మిట్ట పల్లాలు ఉంటాయి. మీకు తెలుసు. అది చదును చేసి రిక్లమేషన్ చేయాలంటే బుల్‌డోజర్స్‌తో ఎకరానికి 500, 600 రూపాయలు అయితే తప్ప కావడం లేదు. నష్టం వస్తుందని అనుకొనేటట్లయితే ప్రభుత్వం సబ్సిడీ యిచ్చి అయినా లధికోత్పత్తిని దృష్టిలో పెట్టుకొని రైతాంగానికి బుల్‌డోజర్ రేట్‌ను 25 రూపాయలు చేయడానికి పూనుకుంటుందని ఆశిస్తున్నాను. పొగాకును గురించి పెద్ద ఆందోళన జరిగిన తరువాత, అది కూడ ఎన్నికల ముందు జరగడంతో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కూడ ఒకటి ఎస్. టి. సి. కొనాలని నిర్ణయించారు. ఒక మేనేజర్‌ను వేశారు. ఎస్ టి. సి. కొనాలనేటటువంటి పొగాకును కొందరు వర్కర్ మీడియేటర్స్‌గా వర్తకుల దగ్గర కొంటూ, వీని వేసేటటువంటి రేట్ కంటే ఎస్. టి. సి. 100 రూపాయలు తక్కువ కొంటూ ఉండడం, అది కూడ నెల రోజులు, 20 రోజులకుగాని డబ్బు యివ్వటువంటి పరిస్థితి జరుగుతున్నది. ఎస్. టి. సి. తరపున మేనేజర్. ఎక్కడా పనికిరాచినరుకు అంతా ఆంధ్రదేశానికి పనికి వస్తుంది. ఇదివరకే ఆయన పైన అనేక చార్జెస్ ఉంటే, కొద్దిరోజులలో రిటైర్ కావడానికి కయారైనటువంటి అధికారిని ఎస్. టి. సి

మేనేజర్‌గా బాగాకు కొనడానికి వేస్తే ఆయన, మీడియేటర్స్‌గా ఉండేటటువంటివారు లాభాలు వచ్చిన వెంటనే 100 రూపాయలకు తక్కువ కొంటూ ఉన్నారు. అంటే రైతాంగం ఎంత నష్టపడుతూ ఉందో ఆలోచించాలి, దీని మీద ప్రభుత్వం చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. గుంటూరు ఛానల్ విషయం 6, 7 ఏండ్లుగా చర్చలలో వచ్చినది. ఇవ్వాళ భూములకు సీళ్లు యివ్వడం సంగతి అలా ఉంచి మంచి నీళ్ళు లేకుండా 20, 30 గ్రామాలవాళ్లు చచ్చిపోతున్నారు. అందుకని వెంటనే పూర్తి చేసి ఈ వేసవి కాలంలో మంచి నీరు గుంటూరు పరిసర ప్రాంతాలకు సప్లయి చేయకపోయినట్లయితే నానా యాతనకు గురి అవుతారు. ఇది ప్రభుత్వం వెంటనే తీసుకోవాలని మనవి చేస్తున్నాను. నాగార్జునసాగర్, తుంగభద్ర ప్రాజెక్టు వీటి ద్వారా రిలోకలైజేషన్ యిదివరకు చర్చలలో వచ్చినది. ఆర్థిక మంత్రిగారికి కూడా తెలుసు. రిలోకలైజేషన్ చేయవలసిన పరిస్థితులు ప్రభుత్వానికి తెలిసినప్పటికి విపరీతంగా పెనాల్టీస్ వేస్తున్నారు. ఒక్కొక్క తాలూకాకు 40, 50 లక్షలు ఉన్నాయి. వీటిని వెంటనే నిలుపుదల చేసి రైతాంగాన్ని బాధపెట్టకుండా రిలోకలైజేషన్ ప్రారంభించాలని కోరుతున్నాను.

లేబర్ విషయం చూస్తే రోజు రోజుకు అధ్వాన్నమైన పరిస్థితులు. ఇండస్ట్రీస్ పెంచాలి. లేబర్‌కు అనుకూలమైన చట్టాలు తేవాలి అంటూ, మాచర్ల సిమెంట్ ఫ్యాక్టరీలో 1963-64 సంవత్సరాలలో ప్రభుత్వం నిర్ణయించిన ప్రొడక్షన్ కెపాసిటీ కంటె ఓవర్ అండ్ అబౌవ్ ప్రొడక్షన్ చేసినందుకు యిన్‌సెంటివ్ బోనస్ 18 లక్షల రూపాయలు గవర్నమెంట్ యిచ్చారు. ఆ 18 లక్షలలో కార్మికులకు భాగస్వామ్యం కావాలి. ప్రొడక్షన్ పెరగడం అంటే కార్మికులు కూడ చేసేనే వస్తుంది. అందుకని ప్రొడక్షన్‌లో 50 పర్సంట్ కార్మికవర్గానికి యిన్‌సెంటివ్ బోనస్‌లో యివ్వాలని అంటే సిమెంట్ ఫ్యాక్టరీ వారు నిరాకరిస్తే, దానిని ట్రిబ్యునల్‌కు పెడితే ట్రిబ్యునల్‌లో కార్మికులకు అనుకూలంగా 50 పర్సంట్ కార్మికులకు యివ్వాలి అని అంటే డబ్బు ఉన్నటువంటి మేనేజ్‌మెంట్ కాబట్టి సుప్రీం కోర్టుకు వెళ్ళింది. సుప్రీం కోర్టు అలా చేసుకుంటూ 10 పర్సంటు మనుషులే చేసుకోండి అన్నారు. దురదృష్టవశాత్తు కార్మికులకు డబ్బులు లేవు. పెద్ద అడ్వకేట్స్‌ను పెట్టగలిగిన స్థితి లేదు. అందుకని సుప్రీం కోర్టు చాల విచిత్రమైన తీర్పు యిచ్చారు. "The Supreme Court today ruled that the mere fact that there had been increased production in an industrial concern would not, in the absence of a specific provision of law or agreement by the management, entitle the workmen of that concern to claim incentive bonus." రాష్ట్ర ప్రభుత్వాలు యిన్‌సెంటివ్ స్కీమ్ యిస్తేటప్పుడు దానిలో కార్మికులకు భాగస్వామ్యం ఉంది. వారికి యివ్వాలి అనే స్పెసిఫిక్ ఉత్తరువు లేదనే కారణంతో కార్మికులకు మేనేజ్‌మెంటుకు అగ్రిమెంటు కుదరలేదు. కాబట్టి యిన్‌సెంటివ్ బోనస్ మేనేజ్‌మెంటు తీసుకుంటుంది. కార్మికులకు లేదని సుప్రీమ్ కోర్టు యిచ్చినది. 18 లక్షల రూపాయలు. కాస్త కాదు. ఇంకా మూడు సంవత్సరాలు తరువాత ఉన్నాయి. కాదాపు 30, 40 లక్షల రూపాయలు

రామకృష్ణ సిమెంట్ ఫ్యాక్టరీ,యిలాంటి ఫ్యాక్టరీలకు యిన్ సెంటివ్ బోనస్ పేరుతో వస్తే రేయింబగళ్ళు కష్టపడ్డటువంటి కార్మికులకు భాగస్వామ్యం లేదు. మాచెర్ల సిమెంట్ ఫ్యాక్టరీలో రెండవ వేజ్‌బోర్డు అమలు జరిపేటటువంటి పరిస్థితులు లేవు. రాష్ట్రం అంతా కార్మికులకు వేజ్‌బోర్డు నిర్ణయాలు అమలు జరపడం లేదు. అసి స్టాట్యూటరి ప్రొవిజన్స్‌గా చేయడానికి ప్రభుత్వం ఎందుకు ముందుకు రాలేదు. అవి యాక్చువల్‌గా ఎనాక్టు చేయడానికి కమిటి వేశారు. కమిటి రికమెండేషన్ లయింది. ఆవేజ్‌బోర్డు రికమండేషన్ అంగీకరిస్తున్నారు ప్రభుత్వం, అన్నీ అంగీకరించి నటువంటి వారు చట్ట రూపంలో తేనటువంటి పరిస్థితి మూలంగా వాళ్ళ యొక్క ఒపినియన్‌కు వరలే పరిస్థితిల్లు యివ్వాళ కార్మికవర్గం నష్టపడుతున్నది. విపరీతమైన రుమ్మ. మంత్రులు అంతా మాచెర్ల వస్తూనే ఉంటారు ఊరంతా సిమెంట్ ఫ్యాక్టరీ దుమ్ము తప్ప ఏమి లేదు. మొత్తం జనం సిలికాసిస్‌తో బాధపడుతున్నారు. వర్కర్స్ 13, 15 మంది ఇ. ఎస్. ఐ. హాస్పటల్‌లో ఉన్నారు. అది సిలికాసిస్ అయితే ఆ మేనేజ్‌మెంట్ ఇ. ఎస్. ఐ డాక్టర్స్‌ను పట్టుకొని అది సిలికాసిస్ కాదు, పరాలిసిస్ అంటున్నాగు. ఒక్క సిమెంట్ ఫ్యాక్టరీలోనే 21, 50 మందికి పరాలిసిస్ వస్తుందా? మైకా మైన్స్‌లో ఉండే జబ్బు సిలికాసిస్. ఆ సిలకాసిస్‌కు యిదివరకు బోర్డు ఉండేది. ఆ బోర్డును సిమెంట్ యిండస్ట్రీకి అనుకరించని కారణంగా మేనేజ్‌మెంట్ ఇ. ఎస్. ఐ. డాక్టర్లను లంచంతో కొనేసి పరాలిసిస్ అని వ్రాస్తూ ఉంటే వాళ్ళ లైఫ్ అంతా రూయిన్ అయిపోతోంది. సిలికాసిస్ బోర్డును ఏర్పాటు చేయాలి. ఇప్పటికి ముగ్గురు నలుగురు బాధపడుతున్నటువంటి వారు ఉన్నారు. ఆర్థిక మంత్రిగారికి కూడ మా జిల్లాయే. జిల్లాలో అన్ని తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో జూనియర్ కాలేజెస్ ఉన్నాయి రేపల్లెలో పెట్టారు, తెనాలిలో పెట్టాగు. వారి పరిసరాలలో పెట్టారు. గురజాల తాలూకా హెడ్ క్వార్టర్. డిస్ట్రిక్టు మునిసిఫ్ కోర్టు ఉన్నాయి అన్నీ ఉన్నాయి. జూనియర్ కాలేజి పెట్టడానికి ప్రభుత్వం తయారుగా లేదు. ఎలక్ట్రిసిటి లైన్స్ విషయంలో మాడ— ఎలక్ట్రిసిటి లైన్ యిచ్చారు. పోల్స్ వేశాము. వైరింగ్ జరిగింది. కాని ఎలక్ట్రిసిటి స్ట్రీట్ లైనింగ్ యివ్వరు. ఎలక్ట్రిసిటి ఎక్కువ ఉన్నది గదా. కోత కోస్తున్నాము అని చెప్పవచ్చు, సంవత్సరం క్రితం నడికూడి పంచాయితీకి లైన్స్ వేసి చాల ఖర్చు పెట్టి ఉన్నారు. అలాంటి యివ్వలేదు. హరిజన్ సైట్స్ విషయంలో ఒక సంగతి చెప్పాలి. ఇప్పుడు ఉన్న టువంటి ప్రొసీడింగ్స్‌వల్ల చాల డేట్ అవుతున్నది. ఎవరిదైనా భూస్వామిది భూమి తీసుకొని హరిజనసైట్స్ యివ్వాలంటే ప్రపోజర్ బట్టి ఈ లోపల రెండు వుడినెలు వేస్తారు. దానికి యింతవిలువ అంటారు. కోర్టుకు వెడతాడు. అందువల్ల నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు, రైల్వేలైన్స్ వేసేటప్పుడు భూములు ఆక్వైర్ చేసినప్పుడు వేసిన విధంగా లాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ ఎమర్జన్సీ క్లాజ్ ట్రీట్ చేసి తీసుకొని తరువాత కంపెన్సేషన్ యిచ్చే పరిస్థితి అయితేతప్ప మీరు యివ్వరు ప్రభుత్వం ఊరికే మాటలు చెప్పడం. మేము షరో ఇవ్వబోతున్నాం, ఎవరికో అడ్డం వచ్చారనేది, అలా అడ్డంవచ్చేది, కోర్టుకు వెళ్ళేదిమాత్ర

ప్రభుత్వ పథకానికి సంబంధించిన భూస్వాములు. అందుకని లాండ్ ప్రాసిక్యూషన్స్‌లో మాస్సు రావాలి. రైల్వేలైన్సు లేట్ అవుతున్నాయి. నడికూడి–వీరనగర్ గురించి ఆందోళన చేస్తున్నారు. నాగార్జునసాగర్ దగ్గర అనేక బిల్డింగులు ఊరికే పడి ఉన్నాయి కోట్ల రూపాయలు విలువగలవి. ఏమైన పరిశ్రమలు పెడతారా? నాగార్జున యూనివర్సిటిపెట్టి ఆంధ్ర తెలంగాణ యింటిగ్రేషన్‌కు దోహదం చేస్తారా? నల్లగొండజిల్లాలో రైళ్ళులేవు. ఎక్కడికు పోవాలి అనినాకూడ రోడ్సులేవు. వాడపల్లి పాందుగల మధ్య బ్రిడ్జి కట్టేట్లయితే డెవలప్ మెంట్‌కు అవకాశం ఉంటుంది. ఇంటిగ్రేషన్‌కు తోడ్పడుతుంది. పాందుగల–వాడపల్లి రోడ్ వేయాలని మీ దృష్టికి తీసుకువస్తూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. బి. తిరుమలయ్య (వికారాబాద్) :—అధ్యక్షా, వికారాబాదు తాలూకాలో సర్పనపల్లి ప్రాజెక్టు యింతవరకు ఒకప్రక్కన మాత్రమే పూర్తి అయింది. లక్షరూపాయిలపైన ఖర్చు అయింది. రెండు సంవత్సరాలకుపైగా అయింది. ఆగిపోయింది. వర్షాకాలం కానందువల్ల, పశువులకుకూడా నీళ్ళు లేక, త్రాగడానికి నీళ్ళులేక ప్రజలు చాలా బాధపడుతున్నారు. వికారాబాదు తాలూకాలో నీటిసమస్య చాలా ఎక్కువగా వున్నది. పంటలు పోయినవి. రబీ పోయినది. అక్కడ భూమితనఖా బ్యాంకువారు ఎడ్లను, దూడలను బజారులోపెట్టి అమ్మిస్తామన్నారు వెంటనే కలెక్టరుకు ఆదేశాలుయిచ్చి ఆ బ్యాంకు పనులను ఆపివేయరని ఆశిస్తున్నాను. ఇంతవరకు ఆ చెరువు పని పూర్తిచేయడం పని లోచించారు? వెంటనే దానిగురించికూడ ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఇప్పటికి మూడు వాలుగు సంవత్సరాలైనది. లక్షరూపాయిలకు పైగా ఖర్చు అయివుండవచ్చును; అది అట్లాగే ఖరాబు అయిపోయినది. ఎందువలన అది ఆగిపోయినది? వెంటనే దానినిగూర్చి తెలుసుకుని పూర్తు చేయించాలని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, వికారాబాదు తాలూకాలో హరిజనుల ఇళ్ళగురించి రెండు సంవత్సరాలక్రిందట దరఖాస్తులు పెట్టి ఉరగడం జరుగుతున్నది. గుడిశెకు నూరు రూపాయిల చొప్పున యిస్తామని చెప్పారు. ఆ భాగాలు యివ్వడంలేదు. డబ్బు యివ్వడంలేదు. గవర్నమెంటు ప్రజలకు ఆశలుపెట్టి, మోసగించి ఓట్లు వేయించుకోవడంతప్ప యింకేమీ చేయడంలేదు. వికారాబాదు తాలూకా చాలా వెనుకబడిన తాలూకా. మంచినీటికొరత చెప్పడానికి వీల్లేదు. మంచినీటి కొరకు ఒకవూరునుంచి మరొక వూరుకు దూడలను ఎడ్లను తోలుకు పోయి కామిళ్ళతో నీళ్ళు తెచ్చుకుంటున్నారు. నీటికొరత చాలా ఎక్కువగా వున్నది. దీనివిగురించి తగినవర్య తీసుకోవలసిదిగా కోరుతున్నాను. ఈ బ్యాంకు విషయంలోకూడా చాలా అన్యాయంగా నడుస్తున్నది. దానిని ఆపుజేయించ వలసిదిగా కోరుతూ యింతటితో నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను.

శ్రీ యస్. లోకనాథం నాయుడు (పెద్దపల్లి) :—అధ్యక్షా, ఆర్థికశాఖా మాత్యులు ప్రవేశపెట్టిన ఎప్రాప్రియేషన్ బిల్లు సందర్భంగా నేను కొన్ని విషయాలు ప్రస్తావించదలుచుకున్నాను. ప్రమాణ సంవత్సరానుండి అంటే

బ్రిటిష్ వారి పాలననుంచి వంశధార ప్రాజెక్టుగురించి చెబుతూ—దాని తరువాత నాగార్జునసాగర్ కట్టారు. శ్రీశైలంప్రాజెక్టు కట్టారు; ఇన్ని కట్టడం జరిగినది గాని, వంశధార కడతారనే ఆశమాత్రం ఎక్కడా కనిపించడంలేదు. ఎందుకంటే—వందరూపాయలు ఎస్టిమేట్—ప్రొవిజన్ వుందంటే, చానికి రెండర్సు కాల్‌ఫర్ చేస్తే, 150 రూపాయలు యిస్తేనేగాని పనిచెయ్యము అని కృష్ణా, గుంటూరు జిల్లాలనుంచి వచ్చిన కంట్రాక్టర్సు చెయ్యడం జరుగుతున్నది. దీనినిబట్టి యిది ఎంత అగమ్యంగా తయారైనదో తమరినే గమనించవలసినదిగా కోరుతున్నాను. శ్రీకాకుళం జిల్లాలో వున్నవారుఅంతా—ప్రధానంగా వున్నకారు రైతులే, ఒక్క పెద్ద భూస్వామికూడా అక్కడలేడని తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇప్పటికి సుమారు అయిదారు సంవత్సరాలనుంచి వంశధార ప్రాజెక్టు ఎస్టిమేషన్ ప్రిపేర్ చేసిన దగ్గరనుంచి, ఏవయినా చిన్న చిన్న వాగులు వుంటే—ఆ వాగులపై ఆనకట్టలకొరకు ఎస్టిమేట్స్ ప్రిపేర్ చేయమన్నా, పెద్ద చెరువులువుంటే వాటి రెస్టొరేషన్‌క్రింద రిపేర్ చేయమన్నా ఇంజనీరింగ్ డిపార్టుమెంటువారు వంశధార ప్రాజెక్టువర్కులో వున్నాం, యిప్పుడు ఎస్టిమేట్స్ ప్రిపేర్ చేయలేమని అంటున్నారు. దీనివలన, వంశధారేగాకుండా, యితర పనులకుకూడా మేము నోచుకోకుండా వున్నామని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

మరొకప్రక్కన గిరిజనులు రెండురోజులు కష్టపడితే తప్ప కావిడ కర్రలు కొట్టలేరు. కావిడికర్రలకు రూపాయి, రూపాయిన్నరతప్ప పెచ్చుగారాదు. అలాగే, మనరాష్ట్రంలో పెచ్చుగా ఉప్పు పండించేప్రాంతం మా శ్రీకాకుళి ప్రాంతం అయివున్నది. నాలుగు మాసాలు కొన్ని కోట్ల రూపాయిల విలువచేసే ఉప్పును పండించి దేశం సలుమూలలకు మా ప్రాంతంనుంచే ఉప్పు సప్లయ్ అవుతుంది. కాని, అక్కడ వున్న లేబర్, వ్యవసాయకూలీలకు కొండపని ఎక్కడా వారికి దొరకదు. కాబట్టి ఉప్పు పండించాలి. ఉప్పు మూడు మాసాలుతప్ప పెచ్చు కాలం పండించడానికి అవకాశం వుండదు. అందుచేత, ఆ మూడు మాసాల తరువాత, వారికి కూలిలేక చాలా బాధపడడం జరుగుతున్నది. ప్రభుత్వంవారు సోడాయాష్ ఫ్యాక్టరీ అక్కడ స్థాపిస్తామని రెండు సంవత్సరాలనుంచి చెబుతున్నారుగాని యింతవరకూ కృషిమాత్రం కనిపించడం లేదు. ఇంక, చేపలు పట్టేవారికికూడా సరియైన సదుపాయాలు లేవు. వారు పట్టినచేపకు సరియైన రేటులేదు. కోస్తాప్రాంతం చాలావున్నది. ఎన్ని అడుగులు త్రవ్వినా మంచినీళ్ళు దొరకవు. ఒక్కొక్కచోట ఉప్పునీరు పడుతుంది పైప్స్ ద్వారా ఆ కోస్తా గ్రామాలవారికి నీళ్ళు సప్లయ్‌చేయడం చాలా అవసరమని మనవిజేస్తున్నాను. ఎందుకంటే—యీ రకరకాలైన వృత్తులవారికి ఏ విధమైన సహకారం లేకపోవడంచేతనే మా జిల్లాలో యీ నక్సలైట్ ఉద్యమం ప్రారంభమైనది. ఆ ఉద్యమంలో ఎంత డబ్బు ఖర్చుపెట్టారో ప్రభుత్వానికి తెలుసు. ఒక్కొక్క ఖూనీ జరిగినప్పుడల్లా హోంమినిస్టరుగారు రావడం, పర్యటన చేయడం జరుగుతున్నది. సెంట్రల్ పోలీసువారికి, ఆర్మ్‌డ్ పోలీసువారికి

కొన్ని కోట్లరూపాయిలు ప్రభుత్వంవారు వెచ్చించారు అందుకే, యీవంశధార నిర్మాణం నిమిత్తం సంవత్సరానికి మూడుకోట్ల రూపాయలయినా కేటాయించి యీ ప్రాజెక్టు సత్వరమే పూర్తయ్యేట్లుగా చేస్తేమంచిది. దీనినిగురించి ఎందుకు ఆలోచించడంలేదో నాకు అర్థం కావడంలేదు.

సమితులలో స్కూలు బిల్డింగ్సు షుమారు అయిదారు సంవత్సరాల నుంచి సగం సగం కట్టి ఆపివేశారు. అవి పడిపోతున్నాయి. వాటిని పూర్తిచేయడానికి గ్రాంట్సు యివ్వడంలేదు. రోడ్లు, మంచినీటి నూతుల పరిస్థితి కూడా అలాగే వున్నది. సగం సగం పనులు చేసి నిలిపివేశారు. కనీసం వాటినైనా పూర్తిచేయడానికి సమితులకు హెచ్చుగా నిధులు యివ్వవలసినదిగా ఆర్థిక శాఖా మంత్రిగారిని ప్రార్థిస్తూ యింతటితో ముగిస్తున్నాను.

శ్రీ ఎన్. ఆర్. వెంకటరత్నం (గుంటూరు II):— అధ్యక్షా, ఈనాడు మన రాష్ట్రీ ఆర్థిక పరిస్థితి చాలా ఆందోళనకరంగా వున్నది. ఈ విషయం ఒక్కదానినిబట్టి మనకు బాగా అర్థం అవుతుంది. మనయొక్క ఓవర్ డ్రాఫ్టు చాలా ఎక్కువగా వున్నదని ప్రతి వారూ ఆందోళన పడుతున్నారు-పాలక వర్గంలో వున్నవారు కూడా. మనవారు ఒకవైపున చెబుతున్న - రత్నాల రాసులు రాయలసీమ, కాకలుతీరిన కాకతీయ సామ్రాజ్యం, ధాన్యాగారం సర్కారు ప్రాంతం - అని చెప్పుకునే రాష్ట్రం యిప్పుడు ఎందుకని యిటువంటి పరిస్థితిలోకి వచ్చింది? అనేది మనం ఆలోచించవలసిన అవసరమున్నది. మనకు ఎప్పుడయితే డబ్బు కావలసివస్తుందో అప్పుడు కేంద్రీ ప్రభుత్వం వద్దకు పరుగెడుతున్నాం. వారు ఓవర్ డ్రాఫ్టు యిస్తున్నారు. ఇచ్చినప్పుడల్లా వారు మనల్ని బెదరిస్తున్నారు - యికనుంచి యివ్వము, యికనుంచి మీ ప్లాన్ కట్ చేయవలసి వస్తుంది అని. ఈ విధంగా బెదరిస్తున్నట్లు పాలకవర్గంవారే చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితి ఎందుకు వస్తున్నది? ఒకటి మనవిజేస్తున్నాను—యికనుంచి మనకు ఓవర్ డ్రాఫ్టు యివ్వకపోతేనే మంచిదని అనిపిస్తున్నది. అటువంటి పరిస్థితి వస్తే మన కాళ్లపై మనం నిలబడడానికి మనం ప్రయత్నం చెయ్యమేమోనని నాకు అనిపిస్తున్నది. ఈ ఓవర్ డ్రాఫ్టు లేకుండా మన ఆర్థిక వ్యవస్థను మనము సక్రమంగా దిద్దుకోలేమా? అనేది ఆలోచించాలి. మనం దిద్దుకోగలమనే నమ్మకం, ధైర్యం నాకు వుంది. దానిని మనం మూడు భాగాలుగా చేసుకుంటే సరిపోతుంది. మొదట— వేస్టేజ్ లేకుండా చేసుకుంటే మన ఆర్థిక వ్యవస్థను మనం చాలా భాగు చేసుకోవచ్చు. మనకున్న ఆర్థిక వ్యవస్థలో మనకు 29 మంది మంత్రులను పెట్టుకోవడం వేస్టు కాదా? ఇంతమంది మనకు అవసరమా? ఈ మంత్రివర్గాన్ని యింకా పెంచాలనే ఉద్దేశం ఉన్నట్లు వినిపిస్తోంది. ఇది మనకు అవసరమా, శక్తి వున్నదా? మొదటిలో మన రాష్ట్రం వచ్చినప్పటినుంచి కూడా ఖర్చులు పెరుగుతున్నాయా తగ్గుతున్నాయా అనేది కూడా ఆలోచించుకోవాలి. నేను ప్రజల అభిప్రాయము మనవిచేస్తున్నాను. ప్రతి చిన్న పనికి కూడా యీనాడు విమానంలో ఢిల్లీ వెళ్లడం ప్రజలు గమనిస్తున్నారు. ప్రతి చిన్న విషయానికి కూడా ఢిల్లీ వెళ్ళడం—

సీల్డుకవర్ బిజినెస్ అయిపోతోంది. చిన్న సలహా కోసం, ఆదేశం కోసం ఢిల్లీవరకూ వెళ్లడం, ఆ సీల్డు కవరు యిక్కడ విప్పడం జరుగుతోంది. ప్రజలు యివి గమనించి యిది అవసరమా అని ప్రశ్నలు వేస్తున్నారు. డబ్బు లేదంటూ అప్పుల పాలయి కూడా యీ ఖర్చు ఎందుకు చేస్తున్నారని ప్రజలు అడుగుతున్నారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు త్రాగుతూ తననెవ్వరూ చూడలేదనుకొనే విధంగా వ్యవహారాలు చేస్తే సాగదు. ప్రతి డిపార్టుమెంటులోనూ చిన్ననుంచీ పెద్దవరకూ కరప్షను ఎక్కువగా ఉన్నది. మనకు నేషనల్ మలేరియా ఎరాడికేషను స్కీము ఒకటున్నది. ఆ విధంగానే నేషనల్ కరప్షను ఎరాడికేషన్ ఒక ప్రోగ్రాముగా పెట్టుకొని నివారిస్తేనే మనం బాగుపడతామనే నమ్మకం కలుగుతోంది. బ్లాక్ మార్కెట్ ఇ గా విజృంభించి వుంది. దానినిరికట్టితే మనం కరప్షనును చాలా వరకూ అరికట్టిన వారమవుతాము. తరువాత, మునిసిపాలిటీలు ప్రజావసరమైన కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నది. నేను గుంటూరు మునిసిపాలిటీ సంగతి చెబుతున్నాను. గుంటూరులో రెండు స్కీములున్నాయి. నల్లవాడ దగ్గర, జాగర్ల మూడి దగ్గర వాటర్ సప్లయి స్కీములున్నాయి. వంపలకొలది టాక్స్ యిస్తున్నారు కానీ వాటినుంచి నీరు రావడంలేదు. నల్లవాడ చెరువు అభివృద్ధి చేసి వాటర్ సప్లయి చేస్తామంటున్నారు. ఎప్పటికప్పుడు చేయడంలేదు. గుంటూరు మునిసిపాలిటీలో తెలగా హాస్టల్ ఉన్నది. దానిని ఆనుకొని సైట్ సాయిల్ రిజర్వేషను చేసే చోటు ఉన్నది. అక్కడ స్టూడెంట్సు దుర్గంధం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారు. కలెక్టరుకూ, చైర్మనుకూ పిటిషన్సు పెట్టుకున్నారు. చివరకు ఆ పాలకవర్గం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మునిసిపాలిటీ ముందు డేరా వేసి సత్యాగ్రహం కూడా చేశారు. అయినా దానిని ఇంతవరకూ తీయడం జరగలేదు. ప్రజలకు ఉపయోగించే పనులు చేయడానికి మునిసిపాలిటీవారు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? మరి ప్రభుత్వం ఏమి చేస్తున్నది?

మా గుంటూరుజిల్లాలోని వినుకొండ ప్రాంతానికి మించిన వెనుకబడిన ప్రాంతం మొత్తం ఆంధ్రరాష్ట్రంలోనే లేదని నా ఉద్దేశం. ప్రతిపాడు ప్రాంతములో దాదాపు నాలుగైదు మైళ్లు పోతేనే తప్ప ఒక నీటిచుక్క కూడా దొరకని పరిస్థితి ఉన్నది. ప్రజాప్రతినిధులు యిక్కడ వున్నప్పటికీ కూడా ప్రభుత్వ దృష్టికి ఎందుకు తీసుకురావడంలేదో నాకు అర్థం కావడంలేదు. వారు పాలకవర్గ పార్టీలో ఉండడం వల్ల ప్రభుత్వదృష్టికి తీసుకురావడంలేదేమోననిపిస్తోంది. ఈనాడు గవర్నమెంటు ఉద్యోగస్తులకు డియర్‌నెస్ ఎలవెన్సు, హౌస్ రెంట్ ఎలవెన్సు యిస్తున్నారు. దానిని కాలేజీ టీచర్సుకు అమలుపరచలేదు. గతములో కూడా ఆ కాలేజీ టీచర్సు యీ హౌస్ ముందు నిరాహార దీక్ష, సత్యాగ్రహం చేయడం జరిగింది. అప్పుడు వున్న గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రామిస్ చేశారు. వారికి కూడా దీనిని వర్తింప చేస్తామని. కానీ అమలులో తేలేదు. చివరకు వారికి గత్యంతరంలేక హైకోర్టుకు వెళ్ళారు. సింగిల్ బెంచిలో వారికి అనుకూలంగా తీర్పు వచ్చింది. గవర్నమెంటు అపీలు కూడా చేసింది. అది పెండింగులో ఉన్నది. హెచ్. ఆర్. ఎ. యివ్వడం లేదు. వారు కూడా మన రాష్ట్రంలో పనిచేస్తున్నారు. ఈ గవర్నమెంటు ఉద్యోగస్తులతో సమంగా వారికి ఎందుకు యివ్వకూడదు? యు. జి. సి. స్కేల్సు వర్తింప

చేస్తున్నాము అనుకో వాళ్ళకి రాదని ఆర్గ్యుమెంటు చెబుతున్నారు. కానీ అది సరికాదనీ, యీ రాష్ట్రంలో పనిచేసేవారందరికీ వర్తింపచేయాలనీ, డిస్క్రిమినేట్ చేయకూడదనీ మనవిచేస్తున్నాను.

Sri A. Sriramulu (Eluru): - Sir, Our Finance Minister seems to be a big encyclopaedia of information. Whatever question is raised, he is prepared to answer it. He has covered a wide variety of subjects ranging from agriculture to automic energy. That is why not one question could be elicited and a correct answer secured from him. It is a very casual handling of the discussion thatis taking place. I do not expect him to be ready with all the points or issues that are raised. I only expect the Finance Minister to deal certain issues which are under his control or which were known to him effectively rather than try to answer every point that has been raised here in such a casual and half-hearted manner.

Aware of this particular background, I wish to place before this House the growing discontent in the services. Whatever the Government wants to do, that will have to be done through its instrument, i. e., administrative machinery. This machinery is some how getting very badly agitated and frustrated. I would place before the Finance Minister three points: one is, recently the Government has increased D. A to the State Government employees. After increasing the D. A.. Government has issued another order that a sum of Rs. 5 should be recovered from all the employees towards national savings. I do not say the habit of saving is bad. I would only say the Government should have taken the employees or the employees' organisations into confidence before issuing such an order. Because the order has already been issued, there is a sort of resentment in the community of employees. That is one aspect. The employees in Hyderabad city are very much disappointed, because the former Chief Minister and the Finance Minister-both of them had given an assurance to grant house rent allowance and city allowance at the central rates. That has not been kept up,and even the present Ministry has not thought it fit to consider that particular question. To add to these two things, we have a huge army of nearly 12,000 employees who are supposed to be temporary. They have no security of service. But these people have been there for a pretty long time, raning from 3 years to 15 years. All these temporary employees—they have formed themselves into a temporary employees' Association—All these employees are temporary because the Government could not give them any protection, and they have formed themselves into an association This is a matter which requires the immediate attention of the Government. When we do not give them security of service, there is nothing that we can expect from this section of people. Finally, retrenchment, I think, in the Nagarjunasagar project is in the offing. In the first week of April, I hope about 2 thousand people are likely to be thrown out of employment. If the Goverament does not pay adequate attention to this problem, they will be encouraging another call for agitation which is necessary. Atleast on these points, I hope the Finance Minister will reply.

Sri A. Bhagavantha Rao :—Sir, I often wonder whether the concept of democracy has to be re-understood or changed. జాతిని ప్రోగ్రెసివ్ లైన్స్‌మీద నడుపుతూ మేవ ప్రజానీకానికి సేవచేయాలనే అకుంఠిత దీక్షతో దేశాన్ని నడుపుతున్న ప్రధాన మంత్రిగారినే అవసరం వచ్చినప్పుడు అక్కడక్కడ సభలలో విమర్శ చేయడం కనబడుతోంది. ఇలాంటి వ్యక్తి స్వాతంత్రం రష్యా, చైనా మొదలైన దేశాలలో ఉందో లేదో సి. వి. కె. రావుగారి వంటి ఇతర మిత్రులు చెప్పాలికాని నేను చూడలేదు కాబట్టి చెప్పలేను. ఆయాదేశాలలో ప్రభుత్వం వైఖరి బాగాలేదని ఈ విధానం నచ్చడంలేదని ఒక చిన్నమాట. ఒక చిన్న పొరుగు పార్టీ వ్యక్తులలో వచ్చినా ఇతరులలో వచ్చినా వారిని ఏమి చేస్తున్నారనేది మనకు తెలుసు.

(శ్రీ వి. శ్రీకృష్ణ :—మనతో స్నేహంగావుండే ఫారిన్ కంట్రీ గురించి చెబుతున్నారు. మంత్రిగారు రాష్ట్రపతి, అనేక మంది పార్లమెంటు సభ్యులు వెళ్ళి చూచివచ్చారు; వారు చేసిన స్టేటుమెంట్స్ ఐనా చదివితే బాగుంటుంది. నాకు తెలియదు అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

(శ్రీ ఎ. భగవంతరావు :—ఇటువంటి సిద్ధాంతాలు మన దేశానికి వచ్చి ఇక్కడ లా అండ్ ఆర్డరును భగ్నంచేస్తే సిద్ధాంతం పేరుతో దేశంలోని అరాచక శక్తులను రేకెత్తించి నక్సలైట్లను ఏమీ చేయకూడదని వారందరిని జైలులోకూడా పెట్టకూడదని వాదన చేయడం ఎంత సబబుగా ఉందో సి. వి. కె. రావు, ఆయన మిత్రులకే తెలియాలి. గవర్నమెంట్ ఆఫ్ రిప్రెషన్ అని కాని మరొకరకంగా కాని వాదించడం ఎంత సబబో అర్థం కావడంలేదని గౌరవ సభ్యులకు చెప్పదలచుకున్నాను. పంచాయతీ సమితులకు బకాయిలు ఉన్నవని జగన్నాధరెడ్డిగారు అన్నారు. పంచాయితీల ఆర్థిక వనరులు సరిగా లేవని వాటిగురించి సర్వే చేయడానికి రిపోర్టు ఇవ్వడానికి కమిటీ చేయడం జరిగింది. తొందరలో ఆ కమిటీ రిపోర్టు అందితే వాటి ఆర్థిక వనరులను ఎక్కువ చేయడానికి అవకాశం దొరుకుతుందని ఆశిస్తున్నాను. పంచాయితీ సమితులను ఎబాలిష్ చేయాలనికూడా వారి అభిప్రాయాన్ని చెప్పారు. కాలేజి ఎడ్యుకేషన్ గురించి ఒక సూచన చేసినట్లుగా భావిస్తున్నాను. అన్ని కాలేజీలను యూనివర్శిటీ ఎందుకు తీసుకోకూడదని. ఉన్నాయా యూనివర్శిటీ క్రింద ఉన్న కాలేజీలనే గవర్నమెంటు ఎందుకు తీసుకోకూడదనే వాదన వస్తున్నప్పుడు వాటిని యూనివర్శిటీలోచేర్చే ప్రతిపాదన చేయడం మంచిది కాదు. కుష్ఠురోగుల గురించి వారు చెప్పారు. నిజమే, రాష్ట్రంలో ఎంత ఎక్కువ అవుతున్నది తెలుసుకోవలసిన అవసరం వుంది. దీనినిగురించి సత్వరంగా సర్వే చేయించి సరైన మార్గం కనుక్కోవాలని డిపార్టుమెంటును ఆదేశించదలచుకున్నాను. తులసీదాసుగారు ఒక మంచి సలహా యిచ్చారు. వంశధార ప్రాజెక్టు వరల్డ్ బాంకు స్కీము క్రింద ఎందుకు తీసుకోకూడదన్నారు, ఆ విషయం ఎగ్జామిన్ చేయిస్తాను. లోకనాధం నాయుడుగారుకూడా వంశధార గురించే చెప్పారు. నాగిరెడ్డిగారు చాలా విషయాలు మాట్లాడారు. బుల్‌డోజర్లు విషయం ఎన్. టి. సి. వారు రూ. 100 లు తక్కువ ధరకు కొంటున్న విషయం చెప్పారు.

ఆ వివరాలను నేను వెరిఫై చేయాలి. గుంటూరు ఛానెల్ గురించి సత్వరం యాక్షన్ తీసుకుంటాను. నాగార్జునసాగరు లోకలైజ్ చేయాలనే ప్రతిపాదన పరిశీలిస్తాను. మాచెర్ల సిమెంటు ఫ్యాక్టరీలో లేబరు విషయం చెప్పారు. సుప్రీం కోర్టు జడ్జిమెంటు వచ్చిన తరువాత మేము కలుగచేసుకునే అవకాశం లేదని గౌరవ సభ్యులకు తెలుసు.

(శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ఇనాక్ట్‌మెంట్ లేదు కాబట్టి సుప్రీంకోర్టు జడ్జిమెంటు యిచ్చారు. ఇనాక్ట్‌మెంట్ చేసి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ ఇవ్వవచ్చునుకదా.

(శ్రీ ఎ. భగవంతరావు :—గుజరాలలో జూనియర్ కాలేజీ ప్రతిపాదన కుబ్బునుబట్టి ఉంటుందని వేరే చెప్పనక్కరలేదు. రైల్వే లైన్స్ గురించి ఇదివరకే మాట్లాడారు. ఇప్పుడు మాట్లాడారు. ఇండ్ల స్థలాల గురించి చెప్పారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నది. తొందరగా ప్రొసీజర్ సింప్లిఫై చేసి ఇండ్లస్థలాలను అందచేస్తే మంచిదనే విషయంలో భేదాభిప్రాయంలేదు. తొందరగా చేయాలనే అనుకుంటున్నాము. తిరుమలయ్య, లోకనాధంనాయుడుగార్లు మట్లాడారు. ఉప్పు పండించడం గురించిమాట్లాడారు. కోస్టల్ ఏరియా మొత్తానికి సంబంధించిన విషయం. ఫిషర్మెన్‌కు సబ్సిడియర్ ఆక్యుపేషన్‌గా పనికివచ్చే విషయం. దీని విషయం అలోచించవలసి వుంది. వారి సలహా తీసుకుని పరిశీలన చేయిస్తాను. వెంకటరత్నం నాయుడుగారు రెండు మూడు సలహాలు మంచివే చెప్పారు. మనం మన కాళ్ళమీద నిలబడాలనేది చాలా కమెండబుల్ సజెషన్. మరొక సూచన కూడా బాగానే ఉంది. ఎట్లా అమలు చేస్తారనేది తెలియదు కాని బాగానే ఉంది. It is a commendable suggestion. I agree with him entirely.

He suggested a National Corruption Eradication Programme. I entirely agree with him. నైట్ సాయిల్ తెలగ హాస్టలు వద్ద వేస్తున్నారని చెప్పారు. I will see that the Collector is directed to examine and see that some action is taken. I will write to the Collector. కాలేజి టీచర్సు గురించి నా వద్దకు ఇదివరకే ఒక రిప్రెజెంటేషన్ వచ్చింది డి. ఏ. గురించి హైకోర్టులో ఉన్న విషయం గురించి హెచ్. ఆర్. ఏ గురించి. I will get it examined. శ్రీరాములుగారు there is a growing discontent in the Services అని మొదలు పెట్టి ఎన్. డి. ఎఫ్ రూ. 5 లు తీసుకుంటున్నారని వైజాగ్‌లో హెచ్. ఆర్. ఏ. సి. సి. ఏ ఇవ్వాలని అన్నారు. వీటి గురించి ఇదివరకే కేబినెట్‌లో డిస్కస్ చేశారు. మొత్తం హెచ్. ఆర్. ఏ ఇస్తే ఎంత పైనాన్షియల్ కమిట్‌మెంటు ఉంటుందనే విషయంపై సరైన లెక్కలు తేలక ప్రభుత్వం వారి నిర్ణయానికి వదిలిపెట్టారు. ఈ ప్రభుత్వము ఈ విషయము గురించి ఆలోచించకతప్పదు. తిరిగి దీనిని ఆలోచిస్తామని మాత్రమే చెబుతున్నాను. రిప్రెజెంటేషన్ ఇన్ నాగార్జునసాగర్ ఏరియా 12 వందల కొంపొరరీ వారి విషయము చూస్తాము.

(శ్రీ ఎ. శ్రీరాములు :—లెక్కలు తేలలేదని చెప్పారు. 15 సం. లుగా తేలని లెక్కలు 10 రోజులలో తేలవు అని మనవిచేస్తున్నాను. ప్రభుత్వానికి ఎంత మంది ఉద్యోగులు వున్నారనే లెక్కలు లేవు. ఆలాంటి లెక్కలు తయారు చేయించుకోవాలి. లేనిపోని లెక్కలు వేసుకొనడం సరియైన పద్ధతి కాదు. ఎంత త్వరగా నిర్ణయము తీసుకొంటే అంత మంచిది అని మనవి చేస్తున్నాను. నక్సలైట్స్‌ని శిక్షించకూడదు అని మేము అన్నట్లు వారు అబ్జర్వేషను చేశారు. ఆ వేషంతో అమాయక ప్రజలను శిక్షించడమునే మేము వ్యతిరేకిస్తున్నాము. అంతకు ముందు వున్న కతలను మనస్సులో పెట్టుకొని అమాయక ప్రజలను నక్సలైట్స్ అని చెప్పి పీడిస్తున్నారు. దానిని ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇతర దేశాల నుంచి అభిప్రాయము వచ్చినది అంటున్నారు. వారిని కూడా రష్యా వెళ్ళి రావలసినదిగా చెబుతున్నాను. చాలమంది మంత్రులు వెడుతున్నారు కదా. సిడ్నీ వెబ్ మహాశయుడు రష్యాలో 4 సం. లు వుండి సోవియట్ కమ్యూనిజం ఇన్ న్యూ సివిలిజేషను అని వ్రాశారు. ఈ మంత్రిగారిని కూడ వెళ్ళాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ వి. శ్రీకృష్ణ :—ప్రభుత్వములో ఎంతమంది ఉద్యోగులు వున్నారనే సంఖ్య ప్రభుత్వానికి తెలియకుండా వుందని శ్రీరాములుగారు చెప్పిన పాయింటుకు సమాధానము చెప్పాలి.

(శ్రీ ఎ. భగవంతరావు :—హెచ్. ఆర్. ఎ. ఇవ్వడానికి ఫైనాన్షియల్ కమిట్‌మెంటు ఎంత వుంటుందనే మాట. యన్. జి. ఓ. స్ అసోసియేషను తరఫునుంచి 70 లక్షలు వుంటుందని చెప్పడం జరిగింది. గవర్నమెంటు లెక్కలమబట్టి ఒకటిన్నర కోట్లు వుంటుందనే మాట వుంది. ఫైనాన్షియల్ కమిట్‌మెంటు ఎంత అనేది వుంది. కొత్త ప్రభుత్వము తిరిగి విచారించి నిర్ణయము తీసుకొనడానికి వదిలివేశాము. తప్పకుండా నిర్ణయము చేస్తాము. నంబర్ ఆఫ్ ఎంప్లాయీస్ ఎంత అనేదాన్ని గురించి డిస్‌ప్యూట్ లేదు.

Sri A. Sreeramulu :—The mathematics of the Finance Department seems to be different from the established and accepted mathematics. Our figures cannot be disputed because they are the actual figures. I would request the Government to accept those figures because the Finance Ministry cannot give any figure.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Appropriation Bill, 1972 be taken into consideration."

The motion was adopted.

CLAUSE 2, SCHEDULE, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

Mr. Speaker:—The question is :

"That Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted and Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri A. Bhagawa tha Rao :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Appropriation Bill, 1972 be passed."

Mr. Speaker : – Motion moved.

(Pause)

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Appropriation Bill, 1972 be passed."

The motion was adopted.

THE ANDHRA PRADESH APPROPRIATION (NO. 2) BILL, 1972

Sri A Bhagavantha Rao :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1972 be taken into consideration."

Mr. Speaker : –Motion moved.

(శ్రీ జి.వి. రత్తయ్య (తాడికొండ) :— అధ్యక్షా! గ్రామీణ ప్రాంతాలలో సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాము. రైతులు పండించే పంటలకు పెట్టుబడి ఎక్కువ అవుతున్నది. మిర్చిగాని, పొగాకుగాని ఇతర కమర్షియల్ క్రాప్స్‌గాని వాటికి సంబంధించినంతవరకు గవర్నమెంటు ప్రత్యేకమైన స్కీము కల్పించి ప్రొటెక్షన్ యిస్తే తప్ప రైతులకు గిట్టుబాటు అయ్యే పరిస్థితి లేదు. గవర్నమెంటు పరిష్కారము చేయలేకపోతే వ్యవసాయానికి సంబంధించినంతవరకు రిసోర్సెస్ చాల దెబ్బతిని గ్రామీణ ప్రాంతాలలో రైతులు చాల అనర్థాలకు గురికావలసివస్తున్నది. నాగార్జునసాగర్ కి సంబంధించినంతవరకు గుంటూరు నుంచి అమరావతి వరకు ఆయకట్టు వుంది. ఆ ఎక్సెస్ వాటరుకు మార్గము చూపించకుండా వదిలివేస్తున్నారు. దానికి సంబంధించిన 5 వేల ఎకరాలలో 3, 4 సం.లుగా ఏ విధమైన పంట పండక జమ్ము పెరిగివుంది, కాని దీనికి గవర్నమెంటు శిస్తును మాత్రము వసూలుచేస్తున్నారు. ఇదివరకువున్న రెవెన్యూ మినిస్టరుగారికి పెచ్చరిక చేశాము ఇరిగేషను మినిస్టరుగారికి చెప్పివున్నాము. దానికి వెంటనే ఔట్ లెట్ చూపిస్తే ఆ 5 వేల ఎకరాలలోని పంట దక్కుతుంది. అందువల్ల ఆ ఎక్సెస్ వాటరు పోవడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. గుంటూరు జిల్లాలోని తాడికొండ, నీరుకొండ, కొరగల్లు, నెలూరులలోని 5 వేల ఎకరాలలో 3, 4 సం.లలో ఏ విధమైన పంట లేకుండా వుంది. దానిమీద చర్య తీసుకోవాలి. తాడికొండ నుంచి రాయపూడి మంగళగిరి వరకు రూరల్ డెవలప్ మెంటు క్రింద సెంట్రల్ గవర్నమెంటు 24 లక్షల గ్రాంటు యిచ్చివున్నది. దానికి చెండర్సు పిలిచి పూర్తిచేయకుండా వున్నారు. ఆ విషయములో శ్రద్ధ తీసుకొని గ్రాంటు అయివున్న 25 లక్షలను ఖర్చు చేయవలసిన అవసరము వున్నది. లోగడ వున్న రోడ్సు అండ్ బిల్డింగ్సు మినిస్టరు గారు వెంటనే అమలుచేస్తామని అన్నారు. దానికి 25 గ్రామాలు అటాచ్

అయివున్నవి. ఆ రోడ్సు బాగుచేస్తే మార్కెటింగు సౌకర్యాలు ఏర్పడుతాయి. వైకుంఠపురం పంపింగ్ స్కీముకు 1955 నుంచి ఆందోళన జరుగుతున్నది. దాని ఫస్టు ఫేజి మాత్రము అమలుజరిగివుంది. రెండవ ఫేజుకు సంబంధించి అనేకసార్లు రిప్రజెంటు చేసినప్పటికి ఏ విధంగాను అమలుచేయకుండా నెగ్లెక్టు చేస్తున్నారు. వెంటనే అమలు చేయవలసిన అవసరము వుంది. ఆ సర్ ప్లస్ వాటరును ఇరిగేషనుకు సంబంధించి డైవర్టు చేస్తే 15 వేల ఎకరాలు సాగుచేసుకోడానికి అవకాశం వుంటుంది. దానిని పరిశీలన చేయాలని మనవి చేస్తున్నాను. గుంటూరు జిల్లాలో 1968 లో 4 కాలేజీలు పెట్టడము జరిగింది. 3 సం.లు నడిపితే తరువాత కొంత గ్రాంటు యిస్తామన్నారు. 4 సం.లు పూర్తి అయినది. మే నెల తరువాత 5 వ సం.లో పడబోతున్నాము. టీచింగు గ్రాంటు ఇవ్వకపోవడము వల్ల ప్రతి కాలేజీకి 60, 70, 80 లక్షలు నష్టము వస్తున్నది. కాలేజీలను నడిపించడము కష్టమవుతున్నది. కనుక ఆ విషయములో టోకెన్ గ్రాంటు ఇవ్వకపోతే చాల కష్టమవుతుందని మనవిచేస్తున్నాను.

(శ్రీ) సి హెచ్. వెంకటరావు (మైలవరం) :— అధ్యక్షా ! నేను మినిస్టరు మూవ్ చేసిన అప్రోప్రియేషను బిల్లును బలపరుస్తున్నాను. ప్రస్తుతము మన రాష్ట్రములోని వెనుకబడిన ప్రాంతాలు కరువు కాటకాలతో బాధపడుతున్న విషయము అందరకు తెలుసు. లాండ్ రెవెన్యూని ఫోర్స్‌బుల్‌గా కలెక్టుచేయడము అన్ని జిల్లాలలో జరుగుతున్నదని చెప్పారు. కృష్ణాజిల్లాలోని మెట్ట ప్రాంతాలలో కరువు కాటకాలతో బాధపడుతున్న ప్రాంతాలలో జప్తులుచేసి వసూలు చేయడము చాల అన్యాయము. డెల్టా ప్రాంతాలలో కొంత పండినది. అక్కడ వసూలుచేసినా ఫరవాలేదు. కాని అప్ లాండ్సు ఏరియాస్‌లో వసూలు చేయడము అన్యాయము. వెంటనే దానిని స్టాప్ చేయకపోతే ఆందోళనకు దారితీస్తుంది. పశువులకు మేత లేదు. రైతులకు, వ్యవసాయ కూలీలకు సరియైన ఆహార పదార్థాలు లేని పరిస్థితులలో వారు ఏ విధంగా తీసుకువచ్చి శిస్తులుకడతారో ఆలోచించాలి. అందువల్ల రెవెన్యూ కలెక్షన్సును వాయిదా వేయవలసిన అవసరము వుందని మనవిచేస్తున్నాను. నాగార్జునసాగర్ నీరు ఎడమ కాలువ ద్వారా కృష్ణాజిల్లాలోని మెట్ట ప్రాంతాలకు పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు, చింతలపూడి తాలూకాలకు రావలసిన అవసరము వుంది. ఇంటర్ స్టేట్ డిస్‌ప్యూట్ అనండి, ఆంధ్ర, తెలంగాణా విషయము అనండి, ఒక అనిశ్చిత పరిస్థితిఏర్పడినది. ప్రాజెక్టు ఏరియాగా లోకలైజ్ చేయడము జరిగింది. కాని నీరు వస్తుందో రాదో అనే అనిశ్చిత పరిస్థితి ఏర్పడివుంది. నీరు ఆ ఏరియాస్‌కు వస్తుందని ప్రభుత్వమువారు ఒక కేటగారికల్ స్టేటుమెంటు యివ్వవలసిన అవసరము వుందని మనవిచేస్తున్నాను. రాయలసీమకు డెవలప్ మెంటు బోర్డును ఏర్పాటు చేసినారు. తెలంగాణాకు ప్రత్యేక అవకాశాలు కలుగచేస్తున్నారు. కోస్తా జిల్లాలకు కూడా అభివృద్ధి బోర్డు పెట్టడము అవసరము కనుక సాధ్యమైనంత త్వరలో నెలకొల్పాలని మనవిచేస్తున్నాను. పరిశ్రమలకు సంబంధించి విజయవాడలో స్కూటర్ ఫ్యాక్టరీని లొకేట్ చేయవలసిన అవసరము వుంది. అక్కడ సుమారు 200 ఎకరాలను అక్వైర్ చేశారు. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్

పెట్టి వున్నారు. 80 ఎకరాలు మిడియమ్ స్కేలు ఇండస్ట్రీలు పెట్టడానికి ప్రత్యేకించి వున్నారు. అందువల్ల అక్కడ స్కూటర్ ఫ్యాక్టరీని పెట్టించాలని కోరుచున్నాను. ఫారెస్టు ఏరియాస్‌లో ఫారెస్టుకి ఉపయోగములేని, సాగుకు లాయకీ అయిన భూములను పేదలకు ఇవ్వడానికి ప్రొపోజల్సు గవర్నమెంటు దగ్గర పెండింగులో వున్నవి. లక్షా 50 వేల ఎకరాలకు పట్టాలు ఇచ్చారు. లక్షా 10 వేల ఎకరాలు ఫారెస్టుకు ఉపయోగము లేకుండా వుంది. దానినుంచి ఎటువంటి ఆదాయము ప్రభుత్వానికి రావడము లేదు. ప్రభుత్వానికి ఆదాయము లేకపోగా ఫారెస్టు గార్డుస మొదలైన స్టాఫ్ క్రింద ఖర్చు వుంటున్నది. జిల్లాల నుంచి డిస్ట్రిక్ట్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు పంపించిన రికమెండేషన్సు మీద గవర్నమెంటు డెసిషన్ తీసుకోవాలని చెప్పారు. సాధ్యమైనంత త్వరలో జిల్లాల నుంచి వచ్చిన రికమెండేషన్సును ఇన్వెస్టిగేటు చేసి ఎక్కువ పొలాన్ని పేదవారికి యిస్తే సాగుచేసుకొనడానికి అవకాశము వుంటుందని మనవిచేస్తున్నాను.

(శ్రీ జె. దామోదరరావు (బుగ్గారం) :— అధ్యక్షా! ప్రభుత్వ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను అధీనములో వున్న యంత్రాలు వారి నిబంధనల ప్రకారముగా రైతులకు అందుబాటులో లేవని మనవిచేస్తున్నాను. ఇదంతా త్వరలో గవర్నమెంటు చేతుల్లో తీసుకొంటే రైతులకు అందుబాటులో వుంటుంది. ప్రభుత్వం పెట్టిన కండిషన్స్ రైతులకు అందుబాటులో లేవు. కనుక గవర్నమెంటు తీసుకొంటే మంచిదని నా అభిప్రాయం. ఈనాడు కరువు పరిస్థితి వర్షపు నీరులేక అవస్థపడుతున్న ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి ఇవ్వాలి. కావులము లోతుచేయాలి. కనీసం కావులను లోతు చేయించి విద్యుచ్ఛక్తి ఇస్తే కొత్తవంట పండించుకోటానికి అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను. ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి డిపార్టుమెంటు క్రిందవున్న విలేజ్ డిస్పెన్సరీస్ చాలా అధ్వాన్నంగా నడుస్తున్నాయి. వారు నిర్ణయించిన టైమ్ షెడ్యూల్ పరిగాలేదు. ఒకటి ఏప్రిల్ నుండి 80 సెప్టెంబరువరకు ఎండాకాలం అవడం ఎంత సమంజసంగా వుంటుందో ఆలోచించండి. ప్లెటూర్లలో 8 నుండి 12 గంటల టైమ్‌ను నిర్ణయించారు. ఆ టైమ్ రైతులకు, వ్యవసాయ కూలీలకు అందుబాటులో లేదు కనుక 7 నుండి 11 గంటలవరకూ మార్చాలని మనవి చేస్తున్నాను. ఏప్రిల్ ఒకటి నుండి 80 సెప్టెంబరు వరకు ఎండాకాలం అని, ఆక్టోబరు ఒకటి నుండి చలికాలం అని నిర్ణయించారు. అలాకాక వేసవికాలం ఒకటి రెండు నెలలు ముందుగానే ప్రారంభమవుతుందని నిర్ణయించాలని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ టి. చిట్టినాయుడు (పాడేరు) :—అధ్యక్షా, మా విశాఖపట్టణం జిల్లాలోని గిరిజన ప్రాంతానికి చెందిన పాడేరు ఏరియాలో గత సంవత్సరం అనావృష్టి వల్ల పంటలులేక కరువు ఏర్పడింది. అక్కడ వ్యవసాయాభివృద్ధికి ఏజన్సీ గిరిజన ప్రాంతంలో మైనర్ ఇరిగేషన్ చాలా అవసరం. పాడేరు నది పంలోవున్న చిలకమామిడి స్కీము నది కొంత జరిగింది. రెండు లక్షలు ఖర్చుకావడం జరిగింది కాని ఇక ఎకరంకూడ సాగుకాలేదు. దానివల్ల ఉపయోగం లేకపోవడంతో

ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. మైనర్ ఇరిగేషన్‌లో ఎక్కువ డబ్బు ఖర్చు అయి తక్కువ భూమి కల్టివేట్ కావడం ఏజన్సీ గిరిజన ఏరియాలలో జరుగుతున్నది. కనుక స్థానికులు, పంచాయతీల సలహా తీసుకొని ఉపయోగంగా వుండే చిన్న చిన్న స్కీములు తీసుకొంటే ఎక్కువ ఆదాయం రావడానికి అవకాశం వుంటుంది. పాడేరు ప్రాంతానికి రెండుసంవత్సరాలక్రితం ఎలక్ట్రిసిటి సప్లయి చేశారు. అక్కడ సబ్సిడి వెల్స్‌కు గ్రాంటు ఇచ్చి మోటార్స్ సప్లయి యిస్తే వ్యవసాయాభివృద్ధి జరుగుతుందని ఇంతకుముందు రెండుమూడుసార్లు చెప్పడం జరిగింది. కనుక బావులకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాను. గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం దీర్ఘకాల ఋణాలకై కోటానుకోట్ల రూపాయలు కేటాయించి వెల్ఫేర్ పీపుల్ అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నది. అది బాగానేవుంది; 8, 10, 12 సంవత్సరాలక్రితం గిరిజనాభివృద్ధికోసం కొన్ని కొన్ని డిపార్టుమెంట్స్ ద్వారా గిరిజనులకు అప్పులు ఇవ్వడం జరిగింది. కాని వారు తెలివిగలవారు కాకపోవడంచేత, అమాయకులు కావడంచేత ఆ డబ్బును సక్రమంగా వినియోగించుకో లేకపోయారు. ఆ ఋణాలకు సద్వినియోగం చేసుకోవడం జరగలేదు. ఇప్పుడు ఆ లోన్స్ తిరిగి ఇవ్వాలని డిపార్టుమెంటువారు ఇప్పుడు నోటీసులు ఇస్తున్నారు. ఎన్నికలలో ఏ ప్రాంతానికి వెళ్ళినా ప్రజలు తమ బాధలను చెప్పుకోవడం జరిగింది. గిరిజన ప్రాంతాలకు సంబంధించినంతవరకూ ఈ దీర్ఘకాల ఋణాలను రైటాఫ్ చేయాలని మనవిచేస్తున్నాను.

పాడేరు తాలూకా ప్రస్తుతం 2 లక్షల జనాభా కలిగివుంది. ఇది గిరిజన ప్రాంతము, ఆరు పంచాయతీ సమితులు కలిగినటువంటి తాలూకా. మెట్టలతో గుట్టలతో కూడినటువంటి ప్రాంతము, కమ్యూనికేషన్స్ లేవు. పాడేరు హెడ్ క్వార్టర్సు. ఇంతకుముందు వున్నటువంటి కమ్యూనికేషన్స్ మినిస్టరుగారు చూశారు. ప్రస్తుతము మా పాడేరు హెడ్ క్వార్టర్సుకు రవాణా సౌకర్యాలు వున్నవి. ఇంటీరియర్ ప్లేసెస్‌కు లేవు. అరకుదాకా బస్సులు వున్నవి. మిగిలా ప్లేసెస్‌కు లేవు. రవాణా సౌకర్యాల గురించి పాడేరులో ఆర్. అండ్ బి డివిజన్ పెట్టడము జరిగింది. అది వుండడము మూలంగా పాడేరు టు అరకు, పాడేరు టు చింతపల్లి; పాడేరు టు వైజాగ్, రోడ్స్ వర్కు జరిగింది. కోటి రూపాయలకు పైగా యీ మూడు మేన్ రోడ్స్ గురించి ఖర్చు పెట్టడము జరిగింది. కాని దురదృష్టవశాత్తు యిప్పుడు ఆ డివిజనును నర్సిపట్నం మార్చాలని ప్రపోజలు వున్నట్లు తెలుస్తున్నది. ఆర్. అండ్. బి. డివిజను పాడేరులోనే కంటిన్యూ చేసినట్లయితేనే రవాణా సౌకర్యాలు అభివృద్ధి కావడానికి అవకాశ ముంటుందని మనవిచేస్తున్నాను.

పోతే మెడికల్‌కు సంబంధించి కొంత చెప్పాలి. ఏజన్సీ గిరిజన ప్రాంతాలలో కొన్ని కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నప్పటికి, మెడికల్ విషయములో మాత్రము అభివృద్ధి జరుగడములేదు. నిన్న మినిస్టరుగారికి చెప్పాను. వారుకూడా పాడేరు రావడము జరిగింది. తాలూకా హెడ్ క్వార్టర్సు అయిన పాడేరులోవున్న హాస్పిటల్ ఏ స్థితిలోవుందో వారికి తెలుసు. మెడికల్‌గా యింప్రూవ్ చేయడానికి మా ప్రాంతానికి

సహాయము చేయాలని కోరుతున్నాను. పోతే యిందాక లాంగ్ టర్మ్ లోన్స్ గురించి చెప్పాను. గత సంవత్సరము గిరిజన కార్పొరేషను ద్వారా క్రాప్ లోన్స్ క్రింద, ఎరువుల క్రింద, విత్తనాల క్రింద, డబ్బు క్రింద కొంతమంది గిరిజనులకు యిచ్చారు. గత సంవత్సరము సరైన వర్షాలులేక పంటలులేక ప్రజలు కరువుకాటకాలతో బాధపడుతున్న విషయము ప్రభుత్వానికి తెలుసు, ప్రభుత్వముకూడా గ్రాంట్లు యిచ్చి కరువు పనులు చేయిస్తున్నది. మా ఏరియా గురించి పర్సనల్ గా గిరిజన కార్పొరేషన్ జనరల్ మేనేజరు ద్వారా తెలుసుకోవచ్చును. మా ఏజన్సీ ప్రాంతములో చింతపండు, సీకాయలాంటి ప్రొడ్యూస్ వుంటుంది కరువుకాటకాలు వచ్చిన యీ పరిస్థితులలో వారికి కరక్కాయకూడా దొరకడములేదు. దానితాలూకు రేటు తగ్గిపోయింది. ఇప్పుడు అక్కడి ప్రజలు చాలా దీనస్థితిలోవున్నారు. ఈ పరిస్థితులలో గిరిజన కార్పొరేషనువారు రూల్సు ప్రకారముగా అని, యింతకుపూర్వము యిచ్చిన లోన్స్‌ను తిరిగి చెల్లించుమని అడుగుతున్నారు. ప్రజలు యివ్వలేని స్థితిలో వున్నారు. ఒక సంవత్సరము వరకు వాయిదావేసి యింటరెస్ట్ తగ్గించిచేస్తే బాగుంటుందని మనవిచేస్తూ యీ అవకాశము యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

شری سید رحمت علی - (آصف نگر) جناب اسپیکر صاحب - میں فینانس منسٹر صاحب کے پیش کردہ بل کی تائید کرنے کے لئے آپ کے سامنے کھڑا ہوا ہوں - اس موقع پر میں آپ کے توسط سے دو یا تین باتیں حکومت کے علم میں لانا چاہتا ہوں جو شہروں کے مفاد کے لئے ضروری سمجھتا ہوں - سب سے پہلے میں شہر حیدر آباد میں دواخانوں کی جو خراب حالت ہے اور جسکی وجہ سے عوام مصیبت اٹھا رہے ہیں اوسکی طرف حکومت کی توجہ مبذول کرانا ضروری سمجھتا ہوں - یہ ٹھیک ہے کہ ہمارے ہیلتھ منسٹر صاحب نے نیلوفر دواخانے کا اچانک معائنہ فرمایا - لیکن ایسے معائنوں سے ہم اون دشواریوں پر قابو نہیں پاسکتے جن کا سامنا عوام کو کرنا پڑ رہا ہے - میں یہ بات بھی حکومت کے علم میں لانا چاہتا ہوں کہ پرانے شہر میں وکٹوریہ زنانہ ہاسپٹل میں ۱۰ - ۱۵ - روز سے آپریشن تھیٹر بند کردیا گیا ہے - اسکی وجہ یہ ہیکہ وہاں پر ٹیٹانس کا ایک کیس ہوگیا تھا - ٹیٹانس کا کیس کیسے ہوتا ہے میں اسکے متعلق فنی رائے نہیں دے سکتا - البتہ ڈاکٹر فاطمہ النساء بیگم وغیرہ جیسے لوگ رائے دے سکتے ہیں - لیکن اتنا کہہ سکتا ہوں کہ یا تو مریض کے جسم میں ٹیٹانس کے جراثیم ہوں یا پھر خود آپریشن تھیٹر میں گندگی ہو جسکی وجہ ٹیٹانس ہوسکتا ہے - وکٹوریہ زنانہ ہاسپٹل میں ٹیٹانس سے (۳) اموات واقع ہوچکی ہیں - اسکے بعد سے گزشتہ ۱۰ - ۱۱ روز سے آپریشن تھیٹر بند کردیا گیا ہے - اور وہاں کے مریضوں کو نیلوفر دواخانہ منتقل کردیا گیا ہے - لیکن وہاں جو مریض جارہے ہیں اونکا آپریشن وہاں کے ڈاکٹر نہیں کرتے بلکہ وکٹوریہ زنانہ ہاسپٹل کے ڈاکٹر کرتے ہیں - اور یہ بھی بڑے

دکھ کی بات ہیکہ نیلوفر دواخانہ میں جن مریضوں کا آپریشن کیا جاتا ہے اونکا بلڈ پریشر تک بھی چک نہیں کیا جاتا ۔ اس غفلت کی وجہ سے ایک بد نصیب عورت کی موت واقع ہوگئی ۔ ہمارے شہر میں دواخانے اس لئے بنائے گئے ہیں کہ اون میں مریضوں کا علاج کیا جائے نہ کہ اونکو سلاٹر ہاوز بنادیا جائے ۔ شہر کے کسی بھی دواخانے میں عوام کو جن دشواریوں کا سامنا کرنا پڑتا ہے اوسکا اندازہ بڑی آسانی کے ساتھ لگایا جاسکتا ہے ۔ خاص طور پر نیلوفر دواخانہ کا ۔ وہاں پر روزآنہ دو ہزار معصوم بچوں کا مرجوعہ رہتا ہے ۔ لیکن ۱۰ بچوں تک ہی چٹھیاں دینا بند کردیا جاتا ہے جسکی وجہ سے سینکڑوں بچے بلا کسی علاج واپس چلے جاتے ہیں آوٹ پیشنٹس میں بچوں کے لئے ۴ ڈاکٹروں کا انتظام کیا گیا ہے ۔ یہاں پر کیو میں ہزاروں بچے کھڑے رہتے ہیں لیکن ۹ بجے چٹھیاں دینا بند کردیا جاتا ہے اور بہت سے بچوں کو واپس جانا پڑتا ہے ۔ میں معزز ہلتھ منسٹر صاحب کی توجہ آپ کے توسط سے فیور ہاسپٹل کی طرف مبذول کرانا ضروری سمجھتا ہوں ۔ مجھے نہایت افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ فیور ہاسپٹل میں جہاں مریضوں کو رکھا جاتا ہے وہاں پر اسبسٹاس کا شیڈ ڈالا گیا ہے ۔ اس مقام پر جہاں جانور بھی نہیں رہ سکتے بخار کے مریضوں کو رکھا جاتا ہے ۔ وہاں جو لوگ علاج کے لئے جاتے ہیں اون کو برابر مصیبتوں کا سامنا کرنا پڑ رہا ہے ۔ اس لئے میں یہ عرض کرونگا کہ شہر کے کسی بھی دواخانے کی تحقیقات کے لئے سی آئی ڈی کے لوگوں کو ڈیپیوٹ کیا جائے تو پتہ چلے گا ہزاروں روپیوں کی قیمتی دواوں کو تھیلیوں میں بھر بھر دواخانے سے باہر لیجایا جاتا ہے اور اونھیں چور بازار میں بیچا جاتا ہے ۔ میں یہ بھی کہہ سکتا ہوں کہ (۵۰) فیصد سے زیادہ دوائیں چور بازار میں بیچ دی جاتی ہیں ۔ اس پر کسی قسم کی چکنگ نہیں ہے ۔ مریضوں کو جو خوراک تجویز کیجاتی ہے وہ بھی اچھی نہیں ہوتی جسکی وجہہ سے مریضوں کو مصیبتوں کا سامنا کرنا پڑتا ہے ۔ میں چاہونگا کہ اس سلسلہ میں کافی توجہ دیجائے ۔ میں ایک اور بات آپ کے توسط سے حکومت کے علم میں لانا چاہتا ہوں اس ہاوز کو ایر کنڈیشنڈ بنانے کی مانگ کیگئی ہے ۔ لیکن میں کہونگا کہ اس ہاوز کو ایر کنڈیشنڈ بنانے کی بجائے اس تاریخی شہر حیدرآباد کو پانی کی سربراہی کا انتظام کیا جائے ۔ اس کے لئے ہمارے واٹر ورکس کے طریقہ کار کو بدلنا ضروری ہے ۔ ہمارے شہر میں اس وقت (۱۸) لاکھ کی آبادی ہے ۔ عثمان ساگر کا تالاب یہاں کی تین چار لاکھ کی آبادی کی ضروریات کی تکمیل کے لئے بنایا گیا تھا ۔ مانجرا سے بھی پانی کی سپلائی کا انتظام ہو رہا ہے لیکن اس کے باوجود شہریوں کو دقت کا سامنا کرنا پڑ رہا ہے ۔ آگادی کے موقع پر میرے پاس تقریباً ایک سو ٹیلیفون

کالس نل کھلا رکھنے کے تعلق سے آئے - میں نے اکیزیکیٹیو انجینیر سے کہا کہ لوگ پانی کے لئے ترس رہے ہیں آپ انتظام کیجئے - لیکن کوئی توجہ نہیں دیگئی -

پرانے شہر میں بچیوں کے لئے ایک کالج قائم کرنے کی حکومت سے مانگ کیگئی تھی - اس معاملہ پر توجہ دینا ضروری ہے - اگر حکومت اپنے طرف سے کالج قایم نہیں کرسکتی تو خانگی اداروں کو موقع دینا چاہئے - انوارالعلوم ایوننگ کالج کی جانب سے رپریزنٹیشن کیا گیا لیکن ایڈمنسریشن کی جانب سے اتنے کڑے شرائط رکھے جاتے ہیں کہ کالج قائم نہیں ہوسکتا - اس لئے میں عرض کرونگا کہ اس معاملہ میں اگر پرائیوٹ اسوسی ایشنس تعلیم پھیلانا چاہتے ہیں تو اونکے راستے میں کسی قسم کی رکاوٹ نہیں پیدا کرنا چاہئے - ایسے کالج کے قیام سے پرانے شہر میں بچیوں کے لئے بہت سہولت ہوگی -

(శ్రీ బి. రత్నసభాపతి :— అధ్యక్షా! ఎప్రొప్రియేషను బిల్లు శాసన సభ ఆమోదముతో నాలుగు మాసాలకు ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జటు అనండి లేక వోట్ ఆన్ అకౌంటు అనండి దానిపయిన చర్చ ముగిసింది. పదెనిమిది రోజుల నుంచి బడ్జటు ఉపన్యాసములలో సభ్యులు చాలా విషయాలు చెప్పారు. సిద్ధాంత ముల ప్రకారము ఏ పార్టీ మేనిఫెస్టో మీద వారు వెళ్లవచ్చును. కాకపోతే యీ సమావేశములో శాసన సభ్యులు చాలమంది వారి నియోజక వర్గాలలో లోకల్‌గా జరిగే అక్రమాలు అన్యాయాలు గురించి చాలా విషయాలు చెప్పారు. కాని ఒకే కొరత ఉంది. ఆర్థిక మంత్రిగారు ఎన్నో విషయాలకు సమాధానము చెప్పారు. సమగ్రమయిన సమాధానము వారినుంచి రాలేదు. సభ్యులు ఎన్నో సమస్యలు తెలియచేశారు. వారి సమాధానము ఎవరికి తృప్తిగాలేదు వారు చేసిన జి.వో.లు సరిగా అమలుకావడము లేదు. లోపము ఎక్కడ ఉన్నదో చూచి అది సరిదిద్దకపోతే వారు సమాధానము చెప్పే అవసరంలేదు. అది చాలా విచారకరము. నేను ఒక సలహా ఇస్తున్నాను. శాసన సభ్యులు చేసిన ఉపన్యాసముల సారాంశము తెప్పించి వారి గ్రివెన్సెస్ తీర్చడానికి ప్రయత్నిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. తరువాత అన్ని పార్టీలవారు హరిజనుల అభివృద్ధిని గురించి చెప్పిన దానిలో బేధాభిప్రాయములు లేవు. కాంగ్రెసువారుగాని కాంగ్రెసు ప్రభుత్వముగాని అందరూ ఎలక్షనుల ముందు తరువాత కూడా హరిజనుల అభివృద్ధికి ప్రయత్నము చేస్తామని చెప్పారు. అందుకని ప్రభుత్వముతో సహకరించాలని అందరూ చెప్పారు. కాని యీ రోజుకూ ప్రభుత్వ నిర్ణయాలు చెప్పిన మాటలు అమలుకాలేదు. యీ రోజుకూ హరిజనులకు ఇళ్ళ స్థలాలు లేవు. అన్ని పార్టీలవారు పోటీలు పడి ప్రయత్నం చేస్తామన్నారు. ప్రతి గ్రామములో శాసన సభ్యులు ఇతరులు అందరూ ఎంత్యుజియాస్టిక్‌గా జీల్‌తో పనిచేస్తున్నారు. వారికి ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ నిర్ణయం ప్రకారంగా ప్రభుత్వ డబ్బుతో కొని వారికి ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. కడప జిల్లాలో ముఖ్యంగా మా రాజంపేట ప్రాంతములో అటువంటి ప్రయత్నము చేశారు. కాని రెండు సంవత్సరాలుగా వారి అర్జీలు సర్వే రికార్డులు అన్ని సోషల్ వెల్ఫేరు

డిపార్టుమెంటులో ఉన్నాయి. రెండు సంవత్సరములనుంచి చర్య తీసుకొనడములేదు. ప్రభుత్వము స్థలము అక్వయిరు చేసీ డి ఫారం ఇచ్చారు. అయిదు సెంట్లు చొప్పున పట్టాలు ఇచ్చారు. వారికి పంచ రూపాయల వరకూ సహాయము చేయాలని నిర్ణయించారు. ఇన్ సెంటివ్ గ్రాంట్సు ఇచ్చారు. కాని ఆ ఉత్తర్వులు ఆపుచేయమని ఆర్డర్సు జారిచేసినట్లుగా తెలిసింది. అదే నిజమయితే చాల ఘోరమయిన సంగతి. హరిజనులకు ఇళ్లు కట్టాలని దానికి ఆర్థిక సహాయం చేయాలని చెప్పి దానికి భిన్నంగా ఉత్తర్వులు ఇస్తే మాత్రం అది ఘోరమయిన విషయం. ఆర్థిక పరిస్థితి ఇలాగున్నప్పుడు సోషల్ సర్వీసెస్‌కు సంబంధించినంతవరకూ హరిజనులకు సంబంధించినంతవరకూ కట్ చేయకూడదు. ఓవర్ డ్రాఫ్టు పొజిషను ఎలాగున్నాసరే వీరి విషయములో ఖర్చు కట్ చేయకూడదు. 20, 21 జిల్లాలకు చేరి మొత్తము 20 లక్షలకంటె ఎక్కువ ఖర్చుకాదు. కాబట్టి యీ విషయములకు సమాధానం మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. వారి ఇళ్ళస్థలాలు ఇవ్వాలి, ఆర్థిక సహాయము అందుకు చేయాలి. వాటికి భిన్నంగాగాని ఉత్తర్వులుంటె అన్యాయము. అటువంటి ఉత్తర్వులుగాని నిజముగా ఉంటె అవి విత్‌డ్రా చేసి వారికి ఆర్థిక సహాయం చేయాలని మనవిచేస్తున్నాను.

తరువాత రాయలసీమ సుమారు 200 సంవత్సరముల క్రితము సస్యశ్యామలంగా ఉండేది. పంటలు బాగా పండేవి. సర్కారు జిల్లాలకు ధాన్యము సప్లయి బాగా చేసేవారు. ఇప్పుడు అన్ని గ్రామాలలోనూ కరువుకాటకము ఉన్నది. అయిదు సంవత్సరాలకు ఒకసారి కరువు వచ్చేది, మూడు సంవత్సరాల కొకసారి కరువువచ్చేది అని 20-26 సంవత్సరాలక్రిందటి చరిత్ర ఉన్నది. కాని యీరోజు ప్రతి రెండుసంవత్సరములకు ఒకసారి కరువు వస్తోంది. కొన్ని జిల్లాలలో ప్రతి సంవత్సరం కరువు వస్తోంది. ప్రభుత్వం ఏదో చేస్తున్నది. కరువు వచ్చినప్పుడు లోన్సు ఇచ్చి సహాయము చేస్తున్నదికాని శాశ్వతముగా కరువు ప్రాంతాలలో కరువు రాకుండా చేయలేకపోతున్నది. ఆది విచారకరమయిన సంగతి. రెండు సంవత్సరాలక్రిందట రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డు ఏర్పాటుచేశారు. యీ బోర్డువారు రాయలసీమ తాలూకాలో ఏతాలూకాలలో శాశ్వతముగా కరువు ఉన్నది దానినిగురించి రెండు విషయాలు చెప్పారు. హార్డ్ కోర్ తాలూకాలలో ఉన్న ప్రాంతాలకు కరువు నివారించడానికి ఆలోచనలేదు. హార్డ్‌కోర్‌కు సంబంధించి మా రాజంపేట తాలూకా ఉన్నది. నాలుగయిదు సంవత్సరాలనుంచి ప్రతి సంవత్సరం కరువు ఉన్నది. వర్షాలు తక్కువ కాబట్టి కరువు ఉంటున్నది. గత సంవత్సరం వర్షాలు లేవు. నదులలోను చెరువుల లోనూ నీరులేదు. బావులలో నీరులేదు. బావులనుంచి నీరు విద్యుచ్ఛక్తి ఉపయోగించినాకూడా విద్యుచ్ఛక్తివలన ఉపయోగం లేకుండా ఉంది. ఎందుకంటె బావులనుంచి విద్యుచ్ఛక్తి ద్వారా ఉన్న కొద్దినీరు ఉపయోగించుకొందామంటె ఒక గంట పనిచేయకుండానే ఎలక్ట్రిసిటి బంద్ అయిపోతుంది. కరంటు చార్జెస్ తప్పడములేదు. చచ్చిపోతుంటే డాక్టరు ఫీజుకూడా ఇచ్చుకోలేని స్థితిలో ఉన్న మా ప్రాంతాలకు యీ ఎలక్ట్రిసిటి ఒక సమస్యగా ఉంది. హార్డ్‌కోర్ తాలూకాలలో ఇప్పుడు ఏమి చేస్తారు, శాశ్వతముగా ఏమి చేస్తారు

అనేది చెప్పలేదు. హార్డ్‌కోర్ తాలూకాలలో యీ రోజు ప్రత్యేక సమస్య ఒకటి ఉంది. యీ రోజు ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీము వేశారు. గత సారి యీ సమస్య చర్చకు వచ్చింది. ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీము నీరు సమృద్ధిగా ఉన్న ప్రాంతాలుకే శాంక్షను చేస్తున్నారుకావి రాయలసీమ ప్రాంతముకు యీ స్కీములు ఎన్ని శాంక్షనుచేశారని అడుగుతున్నాను. ఈ ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయిస్కీమ్స మంచినీరు ప్రాగడానికి లేనిచోట్ల అమలుచేసి సౌకర్యాలు కల్పించాలిగాని మంచినీరు సమృద్ధిగా ఉన్న ప్రాంతాలకు అమలుచేసి సౌకర్యాలు కల్పిస్తే ఏమిలాభము? ఈ రోజు స్కీమ్సు అన్నీ తయారుచేశారు. అప్లికేషన్సు పెట్టుకున్నారు. మీరు ఇచ్చినటువంటి పాటరన్ ప్రకారమే, గవర్నమెంటు ఎవాల్వు చేసిన ప్రకారమే కాన్‌ట్రిబ్యూషన్సు కూడా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాము. మా పరిస్థితి ఈ విధంగా ఉంది కనుక మా పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మాకు ప్రయారిటీ ఇచ్చి శాంక్షను చేయమని అంశే వినేనాధుడు లేకపోతే ఏమి చేయమంటారు? రాయలసీమలో ఉన్నటువంటి ప్రత్యేకంగా హార్డ్‌కోర్ కాటగిరికి సంబంధించినటువంటి తాలూకాలలో మంచినీటి పథకాలు అప్లికేషన్సు పెట్టుకొని సర్వే చేసినట్లు ఏమీలేదు. కనీసం ఇప్పుడైనా శాంక్షను చేసి వాళ్ళకు మంచినీళ్లు సప్లయి చేయమని కోరుతున్నాను. తరువాత ప్రతి రోజు గవర్నమెంటుకు రిపోర్టు వస్తున్నాయి. అది నాకూ తెలుసు. రాయలసీమలో ప్రత్యేకించి ఈ వేసవికాలంలో ఎంత దీనంగా ఉంటుందో వారికి తెలుసు, తమరికి తెలుసు. ఈ దీనంగా ఉన్నటువంటి పరిస్థితులలో ఎన్నో ఇండ్లు తగులబడిపోతూ ఉంటాయి. గ్రామాలలో అన్ని పూరుకొట్టాలు ఉంటాయి. గడ్డితోను లేక బోదతోను ఇళ్ళు వేసుకొనే అలవాటు ఉంది ఎంత డబ్బు ఉన్నటువంటి ధనికులైనా ఇళ్లు కట్టుకొనే అలవాటులేదు. ఎందుకంటే ఈ వేసవికాలంలో ఈ బోద కొట్టాలలో సుఖంగా, చల్లగా ఉంటుందనే ఉద్దేశంతో ఇళ్లు కట్టుకొనడంలేదు. ప్రతి సంవత్సరం ఇళ్లు తగులబడిపోవడం అనేది వార్మల్ ఫీచర్ అయిపోయింది; ప్రత్యేకించి కడప జిల్లాలో. ఎవరో తగులబెట్టడం అనేదికాదు. యాక్సిడెంట్సువల్ల తగలబడడం అనేది నార్మల్ ఫీచర్ అయిపోయింది. దీనిపైన వారికి ఆర్థికసహాయం ఎట్లా ఇస్తున్నారంటే ఏదో 200 సంవత్సరాలక్రితం బ్రిటిష్‌వారు తయారుచేసినటువంటి బి. ఎన్. ఓను అనుసరించి 10, 15, 20 రూపాయలు ఇస్తున్నారు. వారి ఇళ్లు అవి సర్వనాశనమైపోతే వాళ్లకు 15 రూపాయలు ఇస్తున్నారు. ఇలా ఇవ్వడం చాలా హాస్యాస్పదమని మనవి చేస్తున్నాము. దీనిపైన బ్రిటిష్ వారికి ఉన్నటువంటి దృక్పథం ఆ లెగసిగా మనం తీసుకోకుండా ఆ దృక్పథాన్ని మార్చుకొని ఈరోజు సక్రమంగా ఒక నిర్ణయద్దమైనటువంటి ఒక పాలసీని రూపొందించవలసిందిగా కోరుతున్నాను; ఇవి ప్రత్యేకమైనటువంటి శ్రద్ధతో పైనాన్సు మినిస్టరుగారు ఆలోచన చేసి గవర్నమెంటులో నచ్చచెప్పి కాబినెట్‌లో ఒక డెసిషను తీసుకొనేవిధంగా చూడాలని కోరుతూ వెలుపుతీసుకొంటున్నాను.

శ్రీ ఎ. భగవంతరావు:—అధ్యక్షా, ఇప్పుడు రత్తయ్యగారు, వెంకటరావు గారు ఈ విషయంలో మాట్లాడుతూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి

తీసుకొనివచ్చినందుకు సంతోషం. వాటిని కూలంకషంగా విచారించవలసివటువంటి అవసరంఉందని చెబుతున్నాను. చామోదరరావుగారు మాట్లాడారు. చిట్టినాయుడుగారు గిరిజనుల విషయమై మాట్లాడారు. దీర్ఘకాలిక ఋణాలు, ఈ క్రాప్‌తోనన్నకూడా వాయిదా వేయించాలనేటటువంటి ప్రతిపాదన చేశారు. అవి గిరిజనులయొక్క పరిస్థితులనుబట్టి నిజంగా ఎంతవరకు చేయడానికి అవకాశం ఉన్నదో యాక్టివ్‌గా ప్రభుత్వంచేత పరిశీలింప చేస్తానని చెబుతున్నాను. రహమత్ అలీగారు చెప్పిన విషయాలను, ఇంకా మిగిలినటువంటి విషయాలన్నింటిని మనస్సులో పెట్టుకొని పరిశీలిస్తాము. రత్నసభాపతిగారు మామూలుగానే మాట్లాడారు. అది ధోరణే. How I wish he would once again come to the Ruling Party.

Sri B. Rathnasabhapathi :—I don't think I can oblige him at this age.

Mr. Speaker :—Any way it is not good to encourage.

(శ్రీ ఎ. భగవంతరావు :—నేనుఊరికే నాబలం పెరగడానికి అనడంలేదు. ఆయన మెంటల్ యాటిట్యూడ్ను మార్చుకోడానికి అవకాశం ఉంటుందని నేను అశిస్తున్నాను. ఎప్పుడూ అపోజిషను పార్టీలోనే ఉంటే ఆ తికమక. ఆ తెవెల్ ఆఫ్ క్రిటిసిజం కొంచెము నరైనటప్పు చారినివట్టిపోయే ప్రమాదం ఉందేమోనని నాకు భయంగా ఉంది. ఇక్కడ ఉంటే బాగా సేవచేయడానికి పనికివస్తారు. ఆయనజేసిన సలహాలన్ని రేపు ప్రత్యేకంగా చర్చిస్తున్నారు కాబట్టి ఆ చర్చించిన రోజులలో వానిని గురించి చెప్పడం, సమాధానాలు అించడం జరుగుతుంది. హరిజనులగురించి ప్రత్యేకంగా వారుఒక సూచన చేశారు, గవర్నమెంటు పాలసీకూడ అదే. హరిజనులకు హౌసు సైట్సు తొందరగా ఇవ్వడానికి ఏమి అవకాశం ఉన్నదో చూడడమే గవర్నమెంటు యొక్క లక్ష్యం. దానిని ఎంత తొందరగా చేయాలనేదే పరిస్థితి. చాలామంది హరిజనుల ఇళ్ళలోకి పోయి వారి బాధలు గమనించి ఉన్నాము. అందుచేత ఈ విషయం తొందరగా పరిష్కారం అయ్యేదానిలో ముందుకు రావాలని మా లక్ష్యం. కాబట్టి రత్నసభాపతిగారు ఎట్‌లీస్టు దానిలో మాకు సహకరించవలసిందని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ బి. రత్నసభాపతి :—పట్టాలు ఇచ్చినతరువాత 100 రూపాయలు ఇన్ సెంటివ్ గ్రాంటు ఇచ్చేదిఉంది, దానిని ఆపుదలచేసినట్లు వింటున్నారు. అది కాదనిచెబితే నేను సంతోషిస్తాను. దానిలో మాత్రం వారికి సంపూర్ణమైన సహకారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను.

Ssi A. Bhagavantha Rao :—I was told that it is being given. ఇన్ సెంటివ్ గ్రాంట్ను 100 రూపాయలు ఇస్తున్నారు. ఏమైనామార్పు ఉంటే వారం, 10 రోజులలో తెలియచేస్తాను. I will ascertain and I will tell you.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1972 be taken into consideration."

The motion was adopted.

CLAUSE 2, SCHEDULE, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

Mr. Speaker :—The question is :

"That Clause 2, the Schedule, Clause 1, Enacting Formula and Long title do stand part of the Bill."

The motion was adopted.

Clause 2, Schedule Clause 1, Enacting Formula and Long title were added to the Bill.

Sri A. Bhagavantha Rao :—I beg to move :

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1972 be passed."

Mr. Speaker :—Motion moved.

(Pause)

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1972 be passed".

The motion was adopted.

Mr. Speaker :—The House is adjourned to meet again at 8-30 a.m. tomorrow.

12·28 P.M. (The House then adjourned till Half-Past Eight of the clock on Friday the 31st March, 1972).

Tenth day of the First Session of the

Andhra Pradesh Legislative Assembly.

THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 31st March, 1972.

The House met at Half-past-Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ANNOUNCEMENT

re: DECISIONS OF THE MEETING OF THE LEADERS OF GROUPS HELD ON 30-3-72

Mr. Speaker:—I will have to make an announcement to the House. I am to announce the following decisions of the meeting of the Leaders of Groups held on 30-3-1972, regarding the business that we are going to transact.

31-3-1972 i.e., to-day	Non-official business.
1-4-1972 Saturday	Ratification of the Constitution (Twenty fifth Amendment) Bill, 1971.
2-4-1972 Sunday	Holiday.
3-4-1972 Monday	Ratification of the Constitution (Twenty fifth Amendment) Bill, 1971. After that, we will take a small Bill, i.e., The Gajapathinagaram and Ongole District Formation (Amendment) Bill, 1972.
4-4-972 Tuesday	The Public Wakfs Extension of Limitation Andhra Pradesh (Amendment) Bill, 1972. After that, we will have a two-hour discussion on the Fire Accidents in the State.
5-4-1972 Wednesday	Holiday.
6-4-1972 Thursday	Discussion on the drought conditions in the State and we will take up discussion on the scarcity of drinking water in the State-either both together or separately-two hours each.

7-4-1972 Friday .. Non-Official Business.
And by then if there is any Government business, we will take up on the 8th.

MESSAGE FROM THE GOVERNOR

re: Motion on Address by the Governor.

Mr. Speaker:—I have got another announcement. This is the letter from the Governor:—

"Dear Speaker,

I write to acknowledge with thanks the receipt of your D. O. letter dated 28-3-1972 with which you have been good enough to send me copy of the resolution adopted by the Andhra Pradesh Legislative Assembly thanking me for my address to the joint session of both Houses of the Legislature on the 21st March, 1972. I am extremely grateful to the House for the resolution."

BUSINESS OF THE HOUSE

Mr. Speaker:—Now, regarding the notice whether the Government is proposing to impose a cut of 10% in the expenditure of State Government Budget for 1972-73, thereby introduce retrenchment of the services of the Government employees as they resorted to in 1966-67 in order to pay back heavy overdraft amounts due for 1972-73 Mr. C.V.K Rao will speak.

ఆర్థిక మంత్రి (శ్రీ ఎ. భగవంతరావు):—రేపుతీసుకోండి మంచిది. నాకు హేండోవర్ చేశారు చీఫ్ మినిస్టరుగారు. ఇన్ఫర్మేషన్ తెప్పిస్తాను.

Mr. Speaker:—All right; I will take up tomorrow.

Sri C.V.K. Rao (Kakinada):—Now what about Mysore rejecting our request for release of water.

Mr. Speaker:—I am taking up. It is not under Rule 341.

Sri C.V.K. Rao:—(Then it is under) Zero hour.

Mr. Speaker:—Not even zero hour. This is an issue which is agitating the minds of the entire House. I don't call it a zero hour. This is a much better hour on which we should bestow some time. Why not we take up when Mr. Narasareddy is here?

(శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి):—కమ్యూనికేషన్ ఏమివచ్చిందో ఇన్ఫర్మేషన్ చెబితే బాగుంటుంది.

Mr. Speaker:—That is why I will ask the Minister to come to the House. Immediately he comes I will suspend the business and then take up.

(శ్రీ వి. రత్నసభాపతి (రాజంపేట):—చీఫ్ మినిస్టరుగారుండటం మంచిది; వారు అవసరం అని మనవిచేసుకొంటున్నాను నర్సారెడ్డిగారు ఫాక్చ్యుయల్ ఇన్ఫర్మేషన్ యివ్వవచ్చును. There are certain proposals which the

Opposition wants to make and place before the Hon'ble Speaker. చీఫ్ మినిస్టరుగారిని రమ్మనమంటే బాగుంటుంది.

Mr. Speaker:—The Chief Minister has informed me and then he has left for Delhi on an urgent work. He is coming tomorrow. Anyway, we will takeup as soon as the Minister for Irrigation comes; then we shall consider in what form we should deal with the issue and we can take up tomorrow and by then Chief Minister also will be present.

Sri C.V.K. Rao:- On a previous occasion when the Chief Minister was leaving the House while in session and going out of station, I raised objection on the floor of the House and then Mr. Brahmananda Reddy was the Chief Minister- as you know- was the longstanding Chief Minister- he himself admitted that he did a mistake in absenting himself when the session was there. He went out of station; he went to Delhi and Mr. P. V Narasimharao might be going more times than the previous Chief Minister. This is a practice which has to be curtailed. After all these matters which he could deal with by getting in touch with the people concerned on the phone and by other means and now the respect of the House is much more important than a particular business which he would be having at Delhi. Therefore I would request you to give necessary instructions because there has been a precedent and the Chief Minster- Mr. Brahmananda Reddi apologised to the House. Later on he did not leave the House while in session.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :-అధ్యక్షా, ఇది సెకండ్ టైము- చీఫ్ మినిస్టరుగారు ఢిల్లీకి వెళ్ళడం. ఏమంత అర్జంటువల్ల వచ్చింది? గవర్న మెంటు వర్కా? పర్సనల్ వర్కా? ఇక్కడ రెండు హౌసులూ నడుస్తున్నాయి. అప్పుడు బిజినెస్ కమిటీలో చెప్పకుండాకూడ వెళ్ళిపోయారు. బ్రహ్మానందరెడ్డిగారు చీఫ్‌మినిస్టరుగా ఉన్నప్పుడు బిజినెస్ కమిటీలోచెప్పి వారి సబ్జెక్ట్‌వుంటే చెప్పి యింకొక రోజున పెట్టుకొని వెళ్ళేవారు. ఈ ముఖ్యమంత్రిగారు చెప్పకుండానే వెళ్ళిపోతున్నారు. Being a Chief Minister he must be here. You please clarify.

శ్రీ యమ్. నాగిరెడ్డి (గురజాల) :—ముఖ్యమంత్రిగారు ఢిల్లీ పనిమీద వెళ్ళారంటున్నారు. రాజ్యసభ మెంబర్సు గురించి అనుకొంటున్నారు. అది పోనీయండి. వారు అక్కడ ఉన్నారు కాబట్టి కేంద్రంతో మైసూరు గవర్న మెంటు మీద వత్తిడితెచ్చి మనం నీరు తెచ్చుకోవలసిన అవసరం ఉన్నది. మేజర్ ఇరిగేషన్ మంత్రి రాగానే యిస్తే ఈ హౌసు అభిప్రాయం ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగారు తెలియజేసి వత్తిడి చేస్తారు.

Mr. Speaker :-Let the Minister for Irrigation come; We will know what the exact position is. After that we shall consider what we should do in the House and certainly whatever we do will be communicated to the Chief Minister; the Deputy Chief Minister is here.

Point of Information :
re : Order issued by the Government stating that President of Panchayat Samithis who were elected as Members of the Legislature need not resign.

PAPERS LAID ON THE TABLE

Amendments to Rules 17 and 21 of the Taxation and Finance Rules

The Minister for Municipal Administration (Sri M. Manik Rao).-Sir, I beg to lay on the Table copies of the amendments issued to rules 17 and 21 of the Taxation and Finance Rules Part-I Taxation Rules contained in Schedule II to the Andhra Pradesh Municipalities Act, 1965.

Mr. Speaker :-Papers laid.

POINT OF INFORMATION

re: ORDER ISSUED BY THE GOVERNMENT STATING THAT PRESIDENTS OF PANCHAYAT SAMITHIS WHO WERE ELECTED AS MEMBERS OF THE LEGISLATURE NEED NOT RESIGN

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి (నూడూరు) :—అధ్యక్షా, 1964కు పూర్వం సమితుల, జిల్లా పంచాయత్ ల యాక్టు ప్రకారం సమితి అధ్యక్షులుగా ఉన్నటువంటి వ్యక్తి శాసన సభ్యులు అయినప్పటికి రాజీనామా చేయవలసిన అవసరం లేదు. కాని 1964లో అమెండ్ మెంట్ వచ్చిన తర్వాత సమితి అధ్యక్షుడైన వ్యక్తి శాసన సభ్యులుగా ఎన్నికైతే—ఎన్నికైన తేదీనుంచి 5 రోజుల లోపల సమితి అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని యాక్టులో పొందుపర్చటం జరిగింది; 1964 అమెండ్ మెంట్ ప్రకారం. కాని, మొన్న 26వ తేదీ ప్రభుత్వం ఒక ఉత్తరవు జారీ చేసింది. సమితి అధ్యక్షులుగా ఉండి శాసన సభ్యులుగా ఎన్నికైన వ్యక్తి సమితి అధ్యక్ష పదవికి రాజీనామా చేయవలసిన అవసరంలేదని ఉత్తరువు 26వ తేదీ ప్రభుత్వం జారీ చేసింది. ఇది ఎగ్జిక్యూటివ్ ఆర్డర్. స్టాట్యూటరీ రూల్సును అధిగమించటానికి, ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ను ఉపయోగించుకోటానికి వీలు ఉన్నదా అన్నది తేలవలసిన సమస్య. ఇప్పటికే ఎంతోమంది సమితి అధ్యక్షులు శాసన సభ్యులు అయినతర్వాత వెంటనే సమితి అధ్యక్షపదవికి రాజీనామా చేశారు. ఇటువంటివాటికి ఎన్నికలతేదీలు కూడ నిర్ణయించటం జరిగిపోయింది. రాజీనామా చేసిన వ్యక్తులు ఉపసంహరించుకొనేదానికి కూడా కలెక్టర్లకు, బి. డి. ఓ.లకు తాఖీదులు పంపించుకొన్నారు. ఇది చిక్కు సమస్య అయినది. దీని విషయంలో పంచాయితీరాజ్ మంత్రిగారుగాని, ముఖ్యమంత్రిగారుగాని క్లారిఫై చేయవలసి ఉన్నది.

Mr. Speaker :– I will ask the Panchayath Raj Minister.

Sri Y. Venkata Rao (Vemuru) :—That order was communicated. దానివల్ల కొంచెం కనుఫ్యూజన్ కూడ క్రియేట్ అయింది. అది క్లారిఫైచేస్తే బాగుంటుంది.

Mr. Speaker :– We will ask the Panchayathi Raj Minister to come. As soon as he comes I will ask him to clarify this matter.

The Deputy Chief Minister (Sri B. V. Subba Reddy) :-If notice is given, we will be able to get correct information.

Sri B. Ratnasabhapathi :—It is a clear instance where an executive order in contravention of the statutory provisions has been issued by the Government.

Sri B. V. Subba Reddy :—It will be difficult if the hon. Members raise a point off-hand like this. Unless notice is given we cannot get information. After all one day's notice will do.

Sri B. Ratnasabhapathi :—Not necessary. ఎలక్షన్స్ అయిపోయిన తర్వాత, యీ పర్వడిన పరిస్థితిలో ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డరు యిచ్చారు. అది స్టాట్యూటరీ ప్రొవిజన్‌కు కాంట్రావీన్ చేస్తూ తీసుకువచ్చిన ఎగ్జిక్యూటివ్ ఆర్డరు. Whether it comes under privilege and whether it constitutes a breach of privilege-it has to be studied further ; for that we will have to give notice positively and a discussion has to be raised in the Assembly. చాలా మంది ఇక్కడనుంచి వెళ్ళిపోయి రాజీనామా ఇవ్వాలనే ఉద్దేశ్యంలో (ఆ రాజీనామా యాక్సెప్టు చేయకపోతే 10 రోజులలోపల అసెంబ్లీ మెంబర్ షిప్‌కి ప్రమాదం అవుతుందనే ఉద్దేశ్యంతో) అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నా, మధ్యలోనే వారి గ్రామాలకు పోయి రాజీనామా ఇచ్చి, యాక్సెప్టు చేయించుకొన్న తర్వాత—ఇట్లాంటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ఇవ్వటం చాలా అన్యాయము. Apart from the Constitutional provision, statutary provisions contravene చేస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డరు ఇవ్వటానికి ప్రభుత్వానికి అధికారం ఉన్నదా ? ఇది చాలా ప్రమాదకరమైన యాటిట్యూడ్ అని మనవి చేస్తూన్నాను. That is a different issue which has to be studied from the point of view of law.

Mr. Speaker :—Let the Panchayati Raj Minister come. I will see that he comes to the House and then clarifies the position. Afterwards you can raise any questions that you want.

Sri D. Venkatesam (Kuppam) :—My submission is-let the Minister come and answer; that is there. But what is the rule position. The position has to be clarified.

Mr. Speaker :—Who should clarify. You want me to clarify or the Minister to clarify. I have permitted the issue to be raised. Let the Minister for Panchayat Raj come; I will see that he comes and he will be able to give the full information as to why and how it was issued.

Sri B. V. Subbareddy :—With your permission, I would like to suggest that the Minister may be asked to make a statement tomorrow. If he is well equipped with the information well and good. Otherwise, he will make a statement tomorrow.

Sri Ch. Parasurama Naidu (Parvathipuram) :—I have read the paper-the circular issued by the Government. It is not in contravention of the statute. It only purports to be an interpretation of the

statutory provisions. There was a notion that the statutory provision, as it stands, requires the resignation of a Samithi President if he is elected as M.L.A. The Department's interpretation is that no such resignation is called for; whether that interpretation is correct or not is a matter for decision in a court of law.

Mr. Speaker:—Let the Minister come; we shall take up.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, ఉపముఖ్యమంత్రిగారు చెప్పినట్లు వారికి ఇన్ఫర్మేషన్ అక్కరలేదు. ఆ జి.ఓ. ఇస్యూచేసింది వారే కాబట్టి-వారికి వేరే ఫైల్ అక్కరలేదు.

Mr. Speaker:—I said it should be done to-day; he can be sent for; he will come to the House and then clarify the position. It does not take much time.

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు) :—అధ్యక్షా, సిన్న సప్లిమెంటరీ బడ్జెట్ మీద నేను మాట్లాడుతూ ఒక విషయం ఆర్థికమంత్రిగారి దృష్టికి తీసుకురచ్చాను. ఆ విషయం ఆలోచిస్తామన్నారు. మీడియం ఇరిగేషన్ మంత్రిగారు కూడా ఇక్కడ ఉన్నారు. కృష్ణాగోదావరి డెల్టాలో.....

మిస్టర్ స్పీకర్ :— ఏదైనా ఒక ఇస్యూ రెయిజ్ చేయదలచుకొంటే 10 నిమిషముల ముందు నా ఛాంబర్‌లో చెబితే వారికి ఇన్‌ఫర్‌మేషన్ పంపిస్తాను కాబట్టి మీరు నాకు రేపు చెప్పండి. If it is an important thing, I will give you time tomorrow.

When these matters were brought to my notice, since I felt they were important I would allow. But my advice is that it would be better if they are raised when the Minister concerned is here.

శ్రీ ఎ. భాస్కరరావు :— ఇంతవరకు ఇక్కడ బిజినెస్ ప్రకారము జరగలేదు. మొట్టమొదట పురపాలక సంఘాలమంత్రి టేబుల్‌మీద పేపర్స్ పెట్టారు. తర్వాత మరొక టాపిక్ వచ్చింది. ఇది జీరో అవర్ క్రింద పరిగణించి యీ విషయం తీసుకురావటం జరుగుతున్నది.

Mr. Speaker :—Now that the issue has come, let me make it clear that there is no zero hour so far as this House is concerned.

Sri B. V. Subba Reddy:—To avoid zero hour, Rule 341 has been included in the Rules.

Sri C. V. K. Rao:—About the absence of the Ministers we are put into an irksome position. You must give some instructions. If the Minister is not available whom are we to ask. The Ministers are supposed to be sitting here. If they have urgent work, they have to get permission.

Mr. Speaker:—It is very difficult to say whether one is having urgent work or not. Now if we follow the rules—supposing you have

given under Rule 341 these two issues that you have raised earlier-the Ministers could have been present. I shall certainly make them to be present. But if you raise issues suddenly and throw a surprise to them, to the Chair and the House and then find fault, it may be difficult. But any way, Mr. Rao, I will tell you this issue has been coming often and again in the House. Tomorrow the Chief Minister will be present. I shall give you some time to raise this issue of the presence of the Chief Minister and other Ministers in the House. Then we shall decide the future procedure about that.

PAPERS LAID ON THE TABLE

THE ANDHRA PRADESH EXCISE (GRANT OF EXPENSES) RULES, 1971.

The Minister for Excise (Sri P. Mahendranath) :— I beg to lay on the Table copies of the Andhra Pradesh Excise (Grant of Expenses) Rules, 1971 issued under the Andhra Pradesh Excise Act, 1968 and published in the Rules Supplement to Part II of the Andhra Pradesh Gazette dated 6-1-72 as required under section 72 (4) of the Andhra Pradesh Excise Act, 1968.

Mr. Speaker :—Papers laid on the Table.

BUSINESS OF THE HOUSE

Mr. Speaker :—(to Sri Nagi Reddy) before you move the Resolution you can have the opinion of the House regarding the time that we should allow for these resolutions. If we fix up certain time limit, then it would facilitate our going to the next one.

Sri C. V. K. Rao :—You divide the time for each resolution.

Mr. Speaker :—For this Resolution shall we have an hour ?

(శ్రీ వి. కృష్ణ :—రిజల్యూషన్ యొక్క యింపార్టెన్స్ బట్టి తీసుకోవడం మంచిది. ఇక్కడ కొన్ని రిజల్యూషన్స్ ఉన్నాయి. ఫుడ్‌కు సంబంధించి, షుగర్ యిండస్ట్రీ నేషనలైజేషన్ అని. లాండ్ ప్రాబ్లెమ్ అని వైడర్ సెక్షన్‌కు యింటరెస్ట్ ఉన్నటువంటి మేజర్ ప్రాబ్లెమ్. పాలసీ మాటర్స్, గవర్నమెంట్ యిమిడియేట్‌గా శ్రద్ధతీసుకోవలసింది. మిగతా వాటికి టైమ్ అలాట్ చేయవద్దు అని అనను. ఫస్ట్ రిజల్యూషన్ ఫుడ్ ప్రాబ్లెమ్ చాల యింపార్టెంట్. చాలా గ్రేవ్ సిట్యుయేషన్. అందరు ఎక్స్‌ప్రెస్ చేసినది. దానిని డిస్కస్ చేయడానికి ఎక్కువ టైమ్ తీసుకుంటే మంచిది. దానికి రెండు గంటలు అయినా అలాట్ చేయండి.

Mr. Speaker :—We will have two hours for this Resolution.

Sri E. Ayyapu Reddy (Panyam) :— May I just make a request with regard to the allotment of time with regard to the reported denial of the Mysore Government to release waters in the newspapers. If the Minister for Major Irrigation comes, some half an hour or one hour may be set a part for discussion of this problem to-day itself. The rest of the time may be divided for non-official resolutions.

Mr. Speaker :—I don't want to limit any time. How we conclude with and in what manner we are going to do, we shall decide

You can take any amount of time. I know it is such an important issue.

Sri E. Ayyapu Reddy:—Are we having discussion to-day itself?

Mr. Speaker:—As soon as the Minister for Irrigation comes. I will even suspend this non-official business, ask him to make a statement and then we shall proceed with.

Non-Official Business Resolution

re: Taking over Foodgrains trade by the Government

Sri M. Nagi Reddy :—"That this House recommends to the Government to take up the whole sale business (both purchasers and sales) in food grains either through the Food Corporation or through other public agency for ensuring reasonable rates to the ryots for his produce and for making available food grains to consumers at fair prices, as the food policy being adopted by the State Government regarding the purchase and distribution is not ensuring reasonable rates to the ryots for his produce and not making available food grains to consumers at fair prices and the Government should also take steps to see that the reasonable rates are paid to ryots during harvesting season and food grains are made available to consumers at fair prices."

Mr. Speaker:— Resolution moved.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—అధ్యక్షా, ప్రభుత్వం అనుసరించేటటువంటి అవకతవక విధానాలవల్ల మిల్లర్స్‌కు, ఆహారధాన్యాల వ్యాపారస్తులకు అనుకూలంగా ఉండే పద్ధతులు అనుసరిస్తున్నందువల్ల రోజు రోజుకు జీవితావసర వస్తువులు ప్రధానంగా ఆహార వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడం జరుగుతున్నది. పంట కళ్లాల తరుణంలో రైతులకు యిచ్చే రేటు తక్కువగా ఉండడం, నాలుగైదు నెలలు వ్యాపారస్తులు నిలువ చేసిన తరువాత విపరీతంగా రేట్స్ పెరగడం వల్ల మధ్యతరగతి ఉద్యోగస్తులు, పట్టణ ప్రాంతాలలో ఉండే పారిశ్రామిక కార్మికులు, విపరీతమైన రేట్స్‌తో కొని నష్టాలకు గురి కావడం కనబడుతున్నది. ఉదాహరణకు పోయిన సంవత్సరం విషయం చూసినట్లయితే ఆహార ధాన్యాల పంట రాగానే కళ్లాల తరుణంలో 84, 86, 86 రూపాయలకు కూడ అక్కుళ్ళ వడ్ల బస్తా కొనడానికి నిరాకరించారు. దానిమీద రాష్ట్రం మొత్తంగా పెద్ద ఆందోళన జరిగితే ఫుడ్ కార్పొరేషన్ మార్కెట్‌లోకి వస్తే 84, 86 రూపాయల చొప్పున కొనుగోలు చేశారు. బ్యాంకులు వారికి అనుకూలంగా ఉంటున్నాయి. నేషనలైజేషన్ బ్యాంకులు అనుకుంటున్నప్పటికి బ్యాంకులు యిచ్చే అప్పు సౌకర్యాలు మిల్లర్స్‌కు వ్యాపారస్తులకు అనుకూలంగా ఉండడంవల్ల ఈ ధాన్యం అంతా కొని నిలవచేసినటువంటి వ్యాపారస్తులు నాలుగైదు నెలలు నిలవ చేసిన తరువాత ధాన్యం బస్తా 60, 70 రూపాయలు అమ్మిన విషయం, అన్ని ప్రాంతాలలో కిలో బియ్యం రు. 1—50 పైసలకు అమ్మిన విషయం మనకు స్పష్టంగా కనబడుతున్నది. అన్ని కష్టాలకు ఓర్చి విపరీతమైన రేట్స్‌కు ఎరువులు మొదలైనవి కొని పండించినటువంటి రైతుకు

బస్తాకు ఖర్చులతో సహా 34, 35 రూపాయలు ఉంటే మూడు నాలుగు నెలలు ధాన్యం నిలవచేసినటువంటి మిల్లర్స్, గుత్త వ్యాపారస్తులు బస్తా 60, 70 రూపాయలకు అమ్ముకుంటే బస్తాకు 20, 25 రూపాయలు లాభం వచ్చిన ఘటనలు ఉన్నాయి రాష్ట్రం మొత్తంమీద అందోళన రావడం, దానిమీద ప్రభుత్వం కార్మిక కేంద్రాలుగా ఉండే పట్టణ ప్రాంతాలలో కొన్ని రేషన్ షాప్స్ పెట్టారు. ఆ రేషన్ షాపులకు అయినా తగిన ధాన్యాన్ని సప్లయి చేయగలిగిన స్థితిలో ప్రభుత్వం ఉన్నదా? ఏ కొద్దో, గొప్పో యివ్వడం, అది రేషన్ కార్డులు యిచ్చామని కొన్ని పట్టణాలలో చెప్పడం, గంటలకొద్దీ క్యూలో నిలబడి తెచ్చుకోవాలని చెప్పడం వల్ల తెల్ల వారుఝామున రెండు గంటలనుంచి వెళ్ళి రేషన్ షాపులలో పడిగాపులు కాస్తూ ఉంటే—మధ్యాహ్నం 12 గంటలు 1 గంటకో ఒక కిలో రెండు కిలోలు సగం మందికి యిచ్చి స్టాక్ అయిపోయింది, 5 బస్తాలు, 10 బస్తాలు యివ్వమన్నారు, అయిపోయింది వెళ్ళి పొండి అని చెప్పడం జరుగుతున్నది. పట్టణ ప్రాంతాలలో ఉండే కార్మికులు బియ్యం రేషన్ షాపులలో పడిగాపులుపడి ఉండడంవల్ల పనిచేసుకోవడానికి వీలు లేకుండా పనిపోవడం, రేషన్‌షాపులో బియ్యం దొరకనటువంటి పరిస్థితి మనం కళ్ళారా చూస్తున్నాము. ప్రభుత్వం పండించే రైతుకు గిట్టుబాటు ధర యిచ్చే పరిస్థితిలో లేదు. రెండవ వైపున కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగస్థులు సరసమైన రేట్లుకు ధాన్యాన్ని సప్లయిచేసే పరిస్థితిలో లేదు. ప్రభుత్వం తనకు కావలసిన కోటా అనే పేరుతో నూటికి 60 వంతులు, 70 వంతులు సారెకు ఒక నిర్ణయంచేస్తూ తాము కొన్నటువంటి ధాన్యంలో ప్రభుత్వానికి 60 వంతులు 70 వంతులు యివ్వాలి అనడం మిగతావి ఫ్రీ మార్కెట్‌లో అమ్ముకోవాలనే ఉత్తరువు ప్రభుత్వం జారీచేసినది. ఎప్పుడైతే ఫ్రీ మార్కెట్‌లో అమ్ముకోవాలని ఉత్తరువు యిచ్చినదో మిల్లర్స్ ప్రభుత్వానికి సప్లయిచేసేది చేయడం, మిగతాది అంతా విపరీతమైన రేట్లుకు బైట ఫ్రీ మార్కెట్‌లో అమ్ముకోవడం జరుగుతోంది. ప్రభుత్వానికి యిచ్చేది అయినా నూటికి 60 వంతులు, 70 వంతులు చెప్పిన ప్రకారంగా యిచ్చారా అంటే వారు దొంగరికార్డు సృష్టించడం కొన్న దానిలో యివ్వవలసిన కోటా యివ్వకుండా సేల్స్‌టాక్సు కూడ ప్రభుత్వానికి ఎగగొట్టే పరిస్థితులలో యితర లెక్కలలో చూపించకుండా మిగతాది ఫ్రీ మార్కెట్‌లో అమ్ముకోవడం జరుగుతున్నది. దీనితోపాటు యితర రాష్ట్రాలకు ఎగుమతి చేయాలని పర్మిట్లు యివ్వడం, ఆగొడవ అంతా అసెంబ్లీలో వచ్చినది. బస్తాకు 4, 5 ఈ మంత్రివర్గంలో ఉండే ముఖ్యులందరు వసూలుచేసుకొని కేరళకు యితర రాష్ట్రాలకు ఎగుమతి చేయాలనేటటువంటి దానితో రెండున్నర కోట్ల రూపాయలు వసూలుచేశారని అంతా అనుకుంటున్నారు. అందరికి తెలిసినటువంటి విషయం. మూకలు అనే పేరుతో, ఉప్పుడుబియ్యం అనేపేరుతో వందలు వేలు వాగన్స్ యితర రాష్ట్రాలకు వెళ్ళడం చిట్టచివరకు పట్టుపడడం తమకు తెలుసు. ఆంధ్రదేశంలో కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి ఒకజోన్, తెలంగాణాకు ఒక జోన్ మిగతా ప్రాంతంఅంతా ఒక జోన్ అని పెట్టినటువంటి దానిఫలితంగా మన రాష్ట్రంలోనే వివిధప్రాంతాలలో

వివిధ రేట్లు ఉండడం ఉన్నాయి. గుంటూరుజిల్లాలో ఉండే బియ్యం హైదరాబాదు వచ్చేటప్పటికి విపరీతమైన లాభాలు వస్తున్నవి. నాగార్జునసాగర్ చెక్‌పోస్ట్ దగ్గర అక్కడఉండే అధికారులను ఎవరినోఒకరిని పట్టుకొని గుంటూరుజిల్లాలో ఉండే ధాన్యాన్ని నాగార్జునసాగర్ యివతలకు తెచ్చుకొని దేవరకొండలో, మిరియాల గూడెంలోనో పన్నెట్టు కనుక సృష్టించుకొన్నాడు అంటే బస్తాకు 15, 20, 25 రూపాయలు లాభం హైదరాబాదుకు వచ్చి అమ్ముకుంటే ఉంటుంది. ఎందుకు ఉండాలి ? ఒక స్టేటులోనే మూడు జోన్‌లుగా విభజించి వివిధ రేట్లు విపరీతమైన వ్యత్యాసంతో ఉండడం మనకు స్పష్టంగా కనబడుతున్నది. అందువల్ల మిల్లర్స్‌కు కోటా వద్దతి పెట్టి ప్రభుత్వానికి యివ్వాలనే వద్దతి వల్ల, ఫ్రీ మార్కెటు అనేది యివ్వడంవల్ల ఈ రేట్లు పెరగడం జరుగుతున్నది. పండించిన రైతుకు గిట్టడం లేదు. కొనుక్కొనే వినిమయదారులు విపరీతమైన రేట్లుతో కొనుక్కోవలసి వస్తున్నది. రాష్ట్రంలో ఉండే ఆర్థిక పరిస్థితి మీద కూడ ఈ ప్రభావం పడుతున్నది. మొన్నటిదాకా 90 పైసలు యిచ్చినటువంటి బియ్యం యివ్వాళ పత్రికలలో చూస్తే సర్కారు జిల్లాలలో కిలో రు. 1.05 పైసలకు, రు. 1.10 పైసలకు పోతోందని చెపుతున్నారు. దాళవాపంటకూడ మార్కెటులోకి వస్తున్న దశలోనే ముతక ధాన్యం కిలో రు. 1. 10 పైసలు పోతూ ఉంటే సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు వచ్చేటప్పటికి, ఈ సంవత్సరం కూడ ప్రభుత్వం యిదే పద్ధతులలో తన విధానాన్ని కొనసాగించేటట్లయితే కిలో రూపాయిన్నర రెండు రూపాయలకు పోయినాగాని మనం ఆశ్చర్యపడాల్సిన అవసరంలేదు. ఈ రకంగా వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీద కూడ దీని ప్రభావం పడుతున్నది. ఎప్పుడైతే ధరలు పెరుగుతాయో, అప్పుడు మధ్యతరగతి ఉద్యోగస్తులు, టీచర్స్, ఎన్. జి. ఓ. లు నాలుగవ తరగతి ఉద్యోగస్థులు, పారిశ్రామిక కార్మికులు కొనే జీవితావసర వస్తువుల ధరలు పెరుగుతాయి. ఆమేరకు కరువు భత్యం పెంచాలనే ఆందోళన చేయడం చాల న్యాయ సమ్మతమైనటువంటిది. అందుకని వారు ఆందోళన చేయకతప్పడం లేదు. ఈ ఆందోళన చేసినవారిని నిర్దాక్షిణ్యంగా అణచివేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేసింది. జీతాలకు సంబంధించి పెంచాలంటే – సామాన్య ప్రజానీకంపై, గ్రామీణ ప్రాంతాల ప్రజానీకంపై పన్నులు వేయవలసివస్తుంది అని, గ్రామీణ ప్రాంతాల ప్రజానీకానికి, మధ్యతరగతి ఉద్యోగులకు మధ్య పేచీ పెట్టడానికి ఈ ప్రభుత్వం, ఒకరిపై ఒకరిని ఉసిగొల్పడానికి ఈ ప్రభుత్వం పూనుకుంటున్నది తప్ప సరసమయిన రేట్లకు ధాన్యాన్ని సప్లయి చేసి, పెరుగుతున్న ధరలను అరుపులో పెట్టి, యీ సమస్యను పరిష్కరించడానికిమాత్రం పూనుకోవడంలేదు. ఈ విష వలయంనుంచి-వస్తువుల ధరలు పెరిగేకొలది, కరువుభత్యం పెరగాలని కార్మికులు ఉద్యోగులు ఆందోళన చేయడం, దానిని పెంచుతామని పెద్దఎత్తున ప్రజలపై ప్రభుత్వం పన్నులు వేయడం. యీ ప్రభుత్వం విధానం వలన ప్రజల జీవన పరిస్థితులు రోజురోజుకు క్షీణిస్తున్నవి తప్ప మెరుగు కావడంలేదు. ప్రభుత్వం ఈ విధానం ప్రజలలో ప్రభుత్వం ఎడల తీవ్ర వ్యతిరేకతను పెంపొందిస్తున్నదని నేను

ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. ఈ విషవలయం నుంచి బయటపడటానికి ప్రభుత్వం ప్రయత్నించాలి—యీ ఆహార పదార్థాలు, జీవితావసర వస్తువులు గ్రామ ప్రాంతాలలో సరసమయిన రేట్లకు సప్లయి చేయడానికి పూనుకున్నప్పుడే అప్పుడు మాత్రమే వారి జీవితాలకు గ్యారంటీ ఏర్పడుతుంది. ఇది చేయమని అనేక సంవత్సరాలుగా కమ్యూనిస్టుపార్టీ, ఇతర ప్రజాస్వామిక సంస్థలు అనేక పార్టీలు కూడ కోరుతున్నవి. ఆహార పదార్థాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం జాతీయం చేయాలని కోరుతున్నాం. ఇవాళ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వుంది. దానిద్వారా మొత్తం పంట కళ్ళాల సీజనులో ధాన్యాన్ని కొని, నిలవ చేసి, ఆ ధాన్యాన్ని యీ చౌక డిపోలద్వారా ప్రభుత్వమే విడుదల చేయడానికి పూనుకుంటే యీ అవకతవకలు, యీ ఒడుదుడుకులు రావడానికి అవకాశమే లేదు. ఆ ప్రకారంగా చేయడానికి ప్రభుత్వం ఎందుకు పూనుకోదు ? రైసు మిల్లర్సుతో, గుత్త పెట్టుబడిదారులతో లాలూచి పడటంతప్ప యీ ప్రభుత్వం ప్రజలకు నిజంగా సరసమైన రేట్లకు ఆహార పదార్థాలు అందజేయాలని అనుకోడం లేదు. ప్రభుత్వం మొత్తం ఆహార పదార్థాల వ్యాపారాన్ని జాతీయం చేసి, ఈ ఎఫ్. సి. ఐ. ద్వారాగాని, లేక రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక యిన్స్టిట్యూషనును-ఒక సంస్థను ఏర్పాటు చేసి, దానిద్వారాగాని, మొత్తం తనే కాని, నిలవచేసి, దానిని సరసమయిన రేట్లకు ప్రజలకు అందచేయడానికి పూనుకోవాలని అనేక సంవత్సరాలుగా మేము కోరుతున్నాం. అలాంటి పద్ధతిని ప్రభుత్వం అనుసరించడానికి పూనుకోని ఫలితంగానే ధాన్యాగారమని పిలువబడే ఆంధ్రదేశంలో కిలో రు. 1-50, రు. 2-00 లకు కొనుక్కోవలసిన దుర్గతి ఏర్పడిందనే విషయాన్ని తమద్వారా నేను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఒక వైపున పండించే రైతుకు గిట్టుబాటయిన ధర లేకపోవడం, మరొక వైపున అతను తనకు అవసరమైన ఎరువులు మొదలయిన వాటిని అధిక ధరలకు కొనుక్కోవలసిన పరిస్థితిలో వుండడం, తను పండించేదానికి మినిమమ్ గ్యారంటీ లేకపోవడంవలన ఆంధ్ర దేశంలో రోజు రోజుకూ పంటల పరిస్థితి అధ్వాన్నమవుతున్నదనే విషయం చూస్తున్నాం. ఆంధ్ర దేశం ధాన్యాగారమని, గ్రీన్ రివల్యూషన్‌లో ఎంతో అభివృద్ధి అయినామని ప్రభుత్వం చెబుతున్నప్పటికి, ప్రభుత్వం ప్రకటించిన లెక్కలను బట్టి చూస్తేనే—52-53 నుంచి 54-55 వరకు; అన్ని పంటల వెరుగుదల యితర రాష్ట్రాల ప్రకారంగా చూస్తే—సగటు నూరు ప్రాతిపదికగా చూస్తే ఆంధ్ర రాష్ట్రం తొమ్మిదవ రాష్ట్రంగా వుంది. ఆహార పంటల వెరుగుదల చూస్తే మన రాష్ట్రం ఆరవ రాష్ట్రంగా ఉంది మొత్తం ఆహారేతర పంటల విషయంగా చూస్తే మన రాష్ట్రం పన్నెండవ రాష్ట్రంగా ఉంది. ఇదంతా ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారంగానే నేను చెబుతున్నాను. అలాగే, నీటి వనరులు కలిగించడం విషయంలో కూడ, మన రాష్ట్రంలో నూటికి 30 వంతుల భూమికే నీరు సప్లయ్ చేయిస్తుంటే—హరియానాలో 81వంతులు, జమ్ము-కాశ్మీర్‌లో 87 వంతులు, పంజాబ్-87 వంతులు

తమిళనాడు 66 వంతులు, ఉత్తర ప్రదేశ్-32 వంతులు యీ విధంగా చేస్తున్నారు. అలాగే ఆహారధాన్యాల ఉత్పత్తి చూసినప్పటికి కూడా—ఇవాళ ఆంధ్ర దేశంలో పెరుగుదల బ్రహ్మాండంగా వుంది అంటున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో 65-66 వ సంవత్సరంలో 60.97 లక్షల టన్నులు పండితే, 70-71 కి 68.87 లక్షలు మాత్రమే పండినది. ఇది ఏ మాత్రం పెరుగుదలో మీరే గమనించండి. పంజాబ్‌లో 38 లక్షల నుంచి 76 లక్షల టన్నులకు పెరిగింది; తమిళనాడులో 50 లక్షల నుండి 70 లక్షల టన్నులకు పెరిగింది. పశ్చిమ బెంగాల్‌లో 54 లక్షల నుంచి 74 లక్షల టన్నులకు పెరిగింది. ఉత్తరప్రదేశ్‌లో 153 లక్షల నుంచి 194 లక్షల టన్నులకు పెరిగింది. ఈ రకంగా చూసినట్లతే మన రాష్ట్రం ఆహారపదార్థాల ఉత్పత్తిలో కూడా వెనుకబడటానికి కారణమేమంటె—ప్రభుత్వం రైతాంగం యొక్క హక్కులను కూడా కాపాడే పరిస్థితి లేకపోవడమే. రెండవది—పంటలు పండించిన దానిలో, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ఫలితంగా, రైతులకు పంట వచ్చిన సందర్భంలో—వేరుశనగ, ప్రత్తి, మిర్చి, పసుపు ఏ వస్తువు చూసినప్పటికి, రైతు కళ్ళంలోనుంచి కొనే రేటుకు, తరువాత రేటుకు మనం విపరీతమైన తేడా చూస్తున్నాం. అలాగే చెరుకు విషయం తీసుకున్నట్లయితే — సాధారణ ప్రజానీకమంతా యివాళ పంచదార వాడుకునే పరిస్థితి వుంది. చెరుకు—టన్నుకు వంద రూపాయలు రైతుకు యివ్వమని ప్రభుత్వంపై ఎంత వత్తిడి తెచ్చినా, యివాళ వందరూపాయలకు చెరుకుధర గ్యారంటీ చేయడానికి ప్రభుత్వం పూనుకోవడంలేదు. పంచదార ధర చూస్తే మాత్రం—కిలో మూడు రూపాయలు, రూ. 3-25 పైసలు యీ విధంగా వుంది. ఏ మేరకైతే పంచదార ధర పెరుగుతున్నదో ఆ మేరకు రైతుకు ధర పెరగడం లేదు. పంచదార ధర మాత్రం విపరీతంగా పెరిగిపోతున్నది. దీనిని కూడా—మిగతా ఆహారధాన్యాలవలె కొంత గవర్నమెంటు, కొంత ఫ్రీ మార్కెట్లో అమ్ముకోవచ్చునని చెబుతున్నారు. అయితే పంచదార ధర మాత్రం విపరీతంగా పెరగడం మనం చూస్తున్నాం. అట్లాగే వేరుశనగ కూడా, రైతు పండించే వేరుశనగకు—పుట్టి రూ. 200, 250 లు ధర పలకని పరిస్థితిలో—నూనెలు మాత్రం కిలో అయిదు రూపాయలు, రూ. 5-25 లు పెట్టి మామూలు ప్రజలు కొనుక్కోవలసివస్తున్నది. అలాగే మిర్చి, పసుపు విషయంలో కూడా. ఈ పరిస్థితి నుంచి మనం బయటపడాలంటే—ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలి. ఆ నిర్దిష్టమైన చర్యలు ఏమిటంటే—ఎఫ్. సి. ఐ. ద్వారా మొత్తం ఆంధ్ర దేశంలో వుండే ఆహారధాన్యాలన్ని కూడా, వ్యాపార పంటలతో సహా, మొత్తం ప్రభుత్వమే కొని నిలవ చేయాలి. లేదా, ఎఫ్. సి. ఐ లో పాటుగా మన స్టేట్ తరపున ఒక సంస్థను ఏర్పాటు చేసి, ఆ సంస్థద్వారా మొత్తం కళ్ళంలోనే కొని, అవన్నీ నిలవ చేసి, అవసరమైనప్పుడు వాటినన్నింటినీ సరసమైన రేట్లకు ప్రజలకు అందచేయాలి. ఇవాళ మిల్లులను ప్వాధీనం చేసుకోమని మేము కోరడంలేదు రైస్ మిల్లును ఎలాగే వుంచవచ్చు. ప్రభుత్వం కొన్న ధాన్యాన్ని అదె మిద ఆ మిల్లులలో ఆడించవచ్చు.

వారికి అద్దె క్రింద రేటు యివ్వవచ్చు. ఆ రేటుతో వారికి అయ్యే కంటిన్జెన్సీ ఖర్చులు వేసుకుని సరసమైన రేట్సుకు యిస్తే, యివాళ కావలసినంత ధాన్యం దొరుకుతుంది. పండించిన రైతుకు గ్యారంటీ ఏర్పడుతుంది. కన్స్యూమర్‌కు సరసమైన రేటుకు రావడానికి వీలవుతుంది. అలాంటి పద్ధతిని, మొత్తం ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వమే స్వీకరించి చేయవలసి వుంటుందని, లేకపోతే రానున్న కాలములో యింకా విపరీతమైన కష్టాలకు, నష్టాలకు గురి కావలసి వస్తుందని హెచ్చరిస్తూ, యీ తీర్మానమును ఆమోదించ వలసినదిగా నేను కోరుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, ఈ ఆహార సమస్యపై యీ శాసన సభలో గత అయిదుసంవత్సరాలు తర్జన భర్జన జరిగింది. ఇప్పుడు నాగిరెడ్డిగారు తీసుకువచ్చిన తీర్మానాన్ని నేను బలపడుస్తున్నాను. ఈ ప్రభుత్వం ఆహారసమస్య విషయంలో చాలా ఘోరాన్ని, అన్యాయాన్ని చేస్తున్నదని నేను అంటున్నాను. ఎందుకంటె—గ్రామాలలో పెట్టుబడిదారీ విధానాన్ని బలపరచడానికి, యీ ఆహారోత్పత్తిదారులను ప్రభుత్వం చంకలో పెట్టుకున్నది. ఈ ప్రభుత్వం గ్రామాలలో పెట్టుబడిదారీ విధానాన్ని బలపరచి, తద్వారా ప్రజలకు తిండి లేకుండాచేసి, తిండిలేనివారు తమకు లొంగివుండి, తమకు వోట్లువేసే మెషీన్‌గా తయారుచెయ్యాలనే ఉద్దేశంతోనే యీ నాడు ఆహారపదార్థాల ధరలను విపరీతంగా పెంచి, దుష్టవిధానాన్ని అమలుజరుపుతున్నది. ఆహారాన్ని పండించే వేద రైతుకు కనీసం పెంటుభూమికూడా లేకుండాచేసి, భూములు పంచుతున్నాం అనే నినాదంతో—వట్టి బూటకపు నినాదంతో—ఏ మనిషైతే దుష్టపడి ప్రజలకు తిండిని సరఫరా చేయగలడో, ఆ మనిషియొక్క కాళ్లూ చేతులూ కట్టివేసినది యీ ప్రభుత్వం. ఇకపోతే, ఆహారసమస్య విషయంలో-యీనాడు ప్రభుత్వంసేకరించి, చౌకగా అమ్ముతామనే ఒక హిపోక్రటికల్ గెస్చర్ కూడా చేసిందని మనవి జేస్తున్నాను. భూమినిదున్ని పండించే చిన్నరైతుకు తను పండించేచానినుండి ఏమాత్రం లబ్ధిలేదు. పెద్ద భూస్వాములు, మధ్యదళారీలు వీరుమాత్రమే దీని నుండి లబ్ధిని పొందడానికి వీలుగా యీ ప్రభుత్వం తయారుజేసి, యీ పెద్ద భూస్వాములతోను, మొనాపాలిస్టులతోను, మిల్లర్సుతోను యీ ప్రభుత్వం లాలూచీలయి చేస్తున్నది. ఈ పెట్టుబడిదారీ ప్రభుత్వానికి మిల్లరు దళారీ. ఈ మిల్లర్సు చేతిలో పెద్దభూస్వాముల తరపున వారు వాదించడం, ప్రభుత్వం తరపున వారు ఒకవిధమైన ఏజెంట్సుగా వుండడం. ప్రభుక్వం ప్రజలను ఏడ్పించే విధానంలో యీ ఆహార సమస్యను నడుపుతున్నది. ఇక మార్గం ఏమిటి? మిల్లర్సుకు వచ్చే సరుకులో 40 పర్సెంటో ఎంతో యీ ప్రభుత్వం సేకరిస్తుందట. కోర్సుధాన్యం క్వింటాల్‌కు యింతఅని, ఫైన్‌ధాన్యం క్వింటాల్‌కు యింతఅని రెండు భాగాలుగా విభజించింది. కాబట్టి, మిల్లర్సుదగ్గరనుండి తాను సేకరిస్తుందట. తాను సేకరించి, దానిపైన తాను వేరే యింకో వ్యాపారం చేస్తుందట. దీనికి, ప్రజలకు మధ్యన ఎఫ్. సి. ఐ. అని ఒక వైట్ ఎలిఫెంట్

తయారైంది. పెంట్రల్ గవర్నమెంటు, రాష్ట్రప్రభుత్వం లాలూచీఅయి, ప్రత్యేకంగా కాపిటలిస్టు విధానం–బురాక్రటిక్ సంస్థను తయారుచేసినది. విళ్ళ ఉద్దేశమంతాకూడా–పెట్టుబడిదారీ విధానం బలపరచడానికి, ధరలను అధికం చేయడానికి, ప్రజలను వంచించడానికి–తను 69 రూ.లకు సంపాదించి, యీ బురాక్రటిక్ ఎఫ్. సి. ఐ, దానిపై యింకా 40 రూ. లు తన ఖర్చులు వేసుకుని, ప్రజలకు అమ్ముతాము, అంతేగాక, క్వింటాల్ వందరూపాయిలకు అమ్ముతామని, కిలో రూపాయికి అమ్ముతామని అదొక మహత్తరమైన విషయంగా, ప్రభుత్వపు దయాదాక్షిణ్యాలపై ప్రజలను ఆధారపడేటట్లు చేయడానికి యీ మోస విధానంతో యీ ప్రభుత్వం కపటనాటకం ఆడుతున్నది. కాబట్టి, యీ హోల్ స్ట్రక్చర్ అంతాచూస్తే-యిది ప్రజలను మోసగించి, ప్రజలను దోపిడీ చేసినదిగా వుంది. అయితే ప్రజలకి యిప్పుడున్న దుర్భర దారిద్ర్యంలో కిలో రూపాయికి యివ్వడం కూడా మహోపకారంగావుంది. కానీయీ ప్రభుత్వం వాగ్దానం చేసినా, అక్కుళ్ళబియ్యం, రూపాయి బియ్యాన్ని రూపాయికి యిచ్చే దశలో లేనేలేదు. అయితే, దీనికి చొక్కడిపోలని మచ్చుకు ఒక పట్టణంలో–లక్షా యాభై వేలు జనాభావున్న పట్టణంలో వందో, రెండువందలో పెట్టి–అక్కడ ప్రజలలో ప్రజలు తన్నుకునేట్లు, వారు ఎగబడి చాలా యిబ్బందులకు గురి అయ్యేట్లుగా ప్రజలను ఏడిపిస్తున్నది; యీ పద్ధతిలో యీ దోపిడీ విధానాన్ని యీ ప్రభుత్వం కొనసాగిస్తున్నది. ప్రభుత్వం యీ పెట్టుబడిదారీ విధానంద్వారా, యీ భూస్వామ్య విధానంద్వారా యీ ఆహారసమస్యలో లబ్ధిని పొందడానికి పూనుకున్నది. ఇది అందరికీ తెలిసిన విషయమే. పార్టీ లెవీని విధించి, అధికధరలకు ఆహారధాన్యాలను అమ్ముతున్నది. ఈ పద్ధతిలో యీ ప్రభుత్వం కపటనాటకాన్ని సాగిస్తున్నది. కాబట్టి, యిది మార్చడం ఎట్లా? ఈ ప్రభుత్వం పోతేతప్ప ప్రజలకు తిండి దొరకదని నేను విశ్వసిస్తున్నాను. అయితే యీ ప్రభుత్వం ఎప్పుడు పోతుందో చెప్పలేము ఈ ప్రభుత్వాన్ని లొంగదియ్యాలి. ఈ ప్రభుత్వం ఆడుతున్న యీ మాయదారి కపటనాటకాన్ని దృష్టిలోకి తీసుకుని మాత్రమే మనం ఏదయినా అంచనా వేసుకోవలసి ఉంటుంది. కాంగ్రెసు మెంబర్సుకూడా తాము ప్రజలవద్దకు వెళ్ళినప్పుడు వారు పడుతున్న బాధలను చూసివుంటారు–చిన్నరైతుకు ఎట్లా ధరలు గిట్టుబాటు కావడం లేదోకూడా వారికి తెలుసు. ప్రభుత్వం నిర్ణయించినధర 69 రూ.లు వున్నప్పుడు, ఆ ధర సరియైన ధరేనని నేను భావిస్తున్నాను. ఆ ధరపైన అదనంగా వేసి యీ బురాక్రసీని పెంచాలని చూస్తున్నది. అందువలన, బియ్యం కిలో రూపాయికి అందుబాటులో లేకుండా పోతున్నాయి. అయిదు సంవత్సరాలక్రిందట కె. జి. 75 పైసలువుంటే యిప్పుడు రూ. 1–50 పైసలు అయింది. ఈ విషయం ప్రజల ప్రతినిధులుగా ఎన్నుకోబడినవారు–ఏ పార్టీవారయినప్పటికి గమనించాలని నేను హెచ్చరిస్తున్నాను. ఇంకా, యిది రూ. 1–50 పైసలమండి పెరిగేటట్లు వుందిసరి, తగ్గేట్లుగాలేదు. ఈ బియ్యంకూడా చాలా కల్తీబియ్యం, ధరలు విపరీతంగా పెరిగినందువలన వేదరైతుకు లాభమేమీలేదు. కన్స్యూమర్‌కు

లాభంలేదు. దేశానికికూడా ఏ విధంగా లాభంలేకుండా వుంది. ఇటువంటి పరిస్థితులలో నేను యిచ్చేసూచన ఏమంటే—కంపల్సరీ స్టాట్యుటరీ రేషనింగ్ విధానం అన్నిచోట్ల అమలుజరపమని సూచిస్తున్నాను. తానే నేకరించి ప్రభుత్వం ప్రజలకు తక్కువ రేటుకు అందుబాటు చేయవచ్చు. ప్రభుత్వానికి ప్రజలను రక్షిద్దామని తలంపేవుంటే, నిజాయితియేవుంటే ఆ విధంగా చేయాలి. అసలు మన ప్రజలు తినేదేమిటి? అన్నం గంజితవ్వ వారు తినేది యింకేమీ లేదు గదా. అందువలన, ప్రతిపక్ష సభ్యులు చెబుతున్నారనిగాక, ప్రభుత్వ పక్ష సభ్యులుకూడా యీ విషయాన్నిగనుక స్పష్టంగా చూసినట్లయితే వారుకూడ దీనిపై తిరగబడవలసి వుంది. లేకపోతే, పెట్టుబడిదారులు, దోపిడిదారులు, భూస్వాములు ప్రభుత్వం లాలూచీఅయి యీ విధంగా ధరలు పెంచుకుంటూ పోతే ప్రజలు తిరగబడే పరిస్థితి వస్తుందని నేను హెచ్చరిస్తున్నాను. ఎందుకంటే వేలకొలది బస్తాలు పెట్టుబడిదారుల గోడౌన్స్‌లో నిలవవుండి ఖయిట ప్రజలను మూడి చావమని వారి దయాదాక్షిణ్యాలపై ఆధారపడమని ఏ ప్రజాప్రతినిధి చెప్పడానికి వీలులేదు. కాంగ్రెసు ప్రతినిధులుకూడ ప్రజలను స్వాధీనం చేసుకోమని చెప్పవలసిన పరిస్థితి వస్తుందని నేను హెచ్చరిస్తున్నాను. మనిషి జీవించడానికి యీ భూమిపై పుట్టాడుగాని, దోపిడీ చేయబడడానికి యీ భూమిపై పుట్టలేదు. మనిషి అన్నంతింటూ బెరగడానికి పుట్టబడ్డాడుగాని యీ దుష్ట పాలనలో ఏడిపించబడడానికి పుట్టలేదని నేను హెచ్చరిస్తున్నాను. కాబట్టి, యీ పంటనంతా స్వాధీనం చేసుకోమని హెచ్చరిస్తున్నాను. అందువల్ల, పండించే రైతుకు గిట్టుబాటయ్యేధర యివ్వవచ్చు, అది ప్రభుత్వం చెయ్యవచ్చు. అందుకు గాను, యీ వైట్ ఎలిఫెంట్ ఎఫ్. సి. ఐ. ని రద్దుచేయమని నేనుకోరుతున్నాను. అది సెంట్రల్ గవర్నమెంటు వ్యవహారమయిశే యీ ప్రభుత్వమే తనకు కావలసిన సరుకును తాను స్వాధీనం చేసుకని, సెంట్రల్ గవర్నమెంటుకు యిచ్చే సరుకును ఎఫ్. సి. ఐ. కి యివ్వవచ్చును. ఎఫ్. సి. ఐ కూడా విపరీతమైన లంచాలతో మునిగిపోయింది. తక్కువరకం సరుకును లంచంపుచ్చుకుని ఎక్కువరకం సరుకుగా రిజిస్టరు చేస్తున్నది. ఈ ప్రభుత్వానికికూడా యీ ఎఫ్. సి. ఐ. ఒక గుదిబండగా తయారైంది. పండించే పంటను స్వాధీనం చేసుకుని, పండించే రైతుకు సక్రమమైన ధరయిచ్చి, మధ్యదళారీలు పెట్టుబడిదారులను, భూస్వాములు, మిల్లర్లును—వీరు పేదప్రజలను, దేశాన్ని మింగేయకుండా చేయడానికి ప్రభుత్వమే దీనిని స్వాధీనం చేసుకుని యీ దళారీ వ్యాపారానికి స్వస్తి చెప్పమని కోరుతున్నాను. ఈ సందర్భంలో వారి జీవనోపాధి ఎట్లా? వారికి ప్రభుత్వం నిర్ణయించిన విధానంలోనే పంపిణి పద్ధతిలోనే వారికి జీవనాధారంగా వేతనాలు ఇవ్వవచ్చునని భావిస్తున్నాను. బియ్యండర రూపాయికూడా పోదే అని భావిస్తున్నాను. నేను అక్కళ్ల మాట చెబుతున్నాను. ప్రభుత్వానికి కె జి. 75 పైసలు గిట్టుబాటైనది ప్రజలందరికి చౌకగా సరఫరా చేయాలని హెచ్చరిస్తున్నాను. ఈ విషయంలో

ఎన్ని అక్రమ విధానాలు జరుగుతున్నాయో హిందూ పత్రికలో వచ్చిన ట్రెజ్ స్టేటుమెంటు చదివి వినిపిస్తాను.

About 2600 quintals of rice and paddy valued at Rs. 2.5 lakhs were seized by the State Civil Supplies Department, Vigilance staff, in raids at 2 mills at Nellore and Kovur. According to Mr.Gurunadha Rao, Superintendent of Police, Vigilance the two mills had been supplying rice to inter-state smuggle s operating across the State borders with Madras. From the raids, the officials detected serious violations of the Andhra Pradesh Foodgrains Dealers Licencing Order. The Vigilance staff said that one dealer was arrested and the other was absconding

This is just a sampling matter. In this way, the whole thing is being abused and illicit trade is going on. Even the Vigilance officers were not assisted by the Government. That is my charge also. What they want to do is only just to put up a particular number of cases, and nothing beyond. From the Government records, it is clear that trade in foodgrains has become a smuggling trade; foodgrains trade has become an exploiting trade; and the people are made to starve. Therefore, I demand that Government should effectively take action. So long as this Government lasts, it should get a good name. The State Government should immediately take effective step take into its hands the whole of the food-grains that is produce in the State assuring a reasonable price to the ryot and sell it to the consumer at a reasonable price. That way alone lies the salvation so far as food distribution is concerned.

శ్రీ వై. వెంకటరావు :— అధ్యక్షా, ఆహార సమస్య విషయంలో ప్రభుత్వం విఫలమయినదని వేరే చెప్పవలసిన పనిలేదు. సంఘంలో అశేష ప్రజానీకంగా ఉన్న వ్యవసాయ కూలీలు, పారిశ్రామిక కార్మికులు, రైతులు గత సంవత్సరం పడిన యిక్కట్లు చెప్పడానికి వీలులేదు, 1971 వ సంవత్సరం హార్వెస్ట్ సీజన్‌తో అంటే జనవరి, ఫిబ్రవరిమాసాల్లో కష్టపడి శ్రమించి పండించిన ధాన్యాన్ని తమ రిక్వెయిర్‌మెంట్సు మీట్ కావడానికి రూ. 84-85 లకు అమ్ముకున్న విషయం అందరకు తెలుసు. నిజానికి అవి డిస్ట్రెస్ సేల్స్ అని చెప్పాలి. అప్పుడు కొన్ని రిప్రెజెంటేషన్స్ మీద ఎఫ్. సి. ఐ. ఎంటరయినది. వారు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనడం జరిగింది. ఐతే ఎఫ్. సి. ఐ. ఫంక్షనింగ్ బాగా లేదని చెప్పక తప్పదు. మరొక ఏజన్సీ పెట్టి రెగ్యులేట్ చేసుకుంటే బాగుంటుంది కాని ఎఫ్. సి. ఐ. వారు ఫెయిర్ ఏవరేజి క్వాలిటీని కూడా టాలరెన్స్ లిమిట్ లేదని ఫారిన్ మాటర్ ఉందని రిజెక్ట్ చేయడం, కట్స్ ఇంపోజ్ చేయడంవల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. తెనాలినుండి 6 మైళ్ళ దూరంలో ఉన్న పెదవడ్లపూడిలో సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్స్ ఉన్నాయి, హాండ్లింగ్ చార్జెస్ కింద క్వింటాల్‌కు రూ. 13 లు వాడికి ఇస్తున్నారు. ఇదివరలో శాసనసభలో అనేకసార్లు ఎఫ్. సి. ఐ. అనేది వైట్ ఎలిఫెంట్ మాదిరి తయారయినదని ఓవర్ హెడ్ చార్జెస్ చాలా ఎక్కువగా

అపుతున్నాయని వారికి ఎంట్రస్ట్ చేయడం కూడదని విమర్శించడం జరిగింది. ఎఫ్ సి. ఐ. ప్రభుత్వం నిర్ణయించిన ధర ఇవ్వవచ్చును కాని అందులో కూడా రైతాంగం చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం మరొక పబ్లిసిటీద్వారా రిగ్యులేట్ చేస్తే బాగుంటుంది. రైతు అధికోత్పత్తి సాధించాలని చెబుతున్నారు. ఫర్టిలైజర్స్ దొరకడంలేదు. కెమికల్ ఫర్టిలైజర్సు ఇన్‌పుట్స్ లేనిదే ఉత్పత్తి పెరుగదు. అవి సకాలంలో దొరకవు. సరిఅయిన ఎరువు సరిఅయిన ధరకు సకాలంలో దొరకాలి. అప్పుడే రైతుకు ప్రయోజనం ఉంటుంది. జూన్, జూలైలో దొరకవలసిన ఎరువు ఆగస్టులో దొరికితే ప్రయోజనం లేదు. ఎప్పుడు దొరకవలసిన ఎరువు అప్పుడు దొరకాలి. నీళ్ళు లేక పొలాలు బీటలువారిపోయాయి. అది వేరే సమస్య. ఎరువుల పరిస్థితి ఎట్లా ఉందంటే మొన్న వెళ్ళి కనుక్కుంటే అమోనియం సల్ఫేటు బస్తా రు. 95 లు ఉంది. ఈనాడు కావలసిన ఎరువులు సరఫరా చేస్తాం అంటున్నారు. కాంపిటీటివ్ రేట్లలో అనేకమంది ప్రైవేటు డీలర్సు చౌకగా సప్లయి చేస్తుంటే కేంద్ర ప్రభుత్వ పూల్ లోనిదే సొసైటీలకు సప్లయి చేస్తున్నారు. సొసైటీల పంక్షనింగ్ సరిగా ఉండడం లేదని శాసన సభలోనే అనేకసార్లు చెప్పడం జరిగింది నీటికి సంబంధించి నిన్న మొన్నకూడా అనేక కాల్ ఎటెన్షన్ నోటీసులు వచ్చాయి. గిడ్డంగి సౌకర్యాలు లేవు. క్రెడిట్ ఫెసిలిటీస్ లేవు. ఉత్పత్తి ఎట్లా సాధించగలరు ? వ్యవసాయ కూలీల పరిస్థితి చెప్పాలంటే గత ఆగస్టు, సెప్టెంబరులలో ఆకలితో పస్తులు పడుకోవలసిన పరిస్థితులు వచ్చాయి. మా నియోజక వర్గంలో ఆకలి యాత్రలు జరిపాము. ఫెయిర్ ప్రైస్ షాప్స్ పెడతారేమో అనుకున్నాం. పెట్టలేదు. బిట్రగుంటవద్ద 18 లక్షల రూపాయిల విలువ కలిగిన 33 వాగన్లు పట్టుకుంటే ఆ విషయం డిటిరియరేట్ అవుతున్నది తప్ప మరొకరికి ఉపయోగపడినట్లులేదు. నాకు అర్థమైనదానిని బట్టి కృష్ణా జిల్లాలో ఐదారు కోట్ల రూపాయిల విలువ కలిగిన బాయిల్డ్ రైస్ ఉన్నాయి. ప్రభుత్వం దానిని తీసుకుని ఏదైనా చేయాలి కాని స్టాక్ డిటిరియరేట్ అవుతోయే పరిస్థితి వచ్చింది. సివిల్ సప్లయిస్ మంత్రిగారుకూడా ఉన్నారు. వారికికూడా ఈ విషయాలు తెలుసు. దీనిపై తక్షణమే చర్య తీసుకుని ఆ స్టాక్ మరొకరికి ఉపయోగపడేట్లు చూడాలి కాని ఎవరికి పనికి రాని పరిస్థితి రాకూడదు. ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. నిన్న మొన్న మా నియోజక వర్గానికి వెడితే కోయర్స్ రైస్ రు 61–62 లు, మీడియం రు. 55–58 లు వరకు ఉంది నిత్య జీవిత అవసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి. వ్యవసాయ కూలీలకు సీజన్‌లోకూడా పనులు దొరకని స్థితిగా ఉంది. కొనుక్కోడానికి కటకటలాడుతున్నారు. ప్రొక్యూర్‌మెంట్‌వారు వచ్చి మూడు నాలుగు ఎకరాలున్నవారి నుంచి రిక్వైర్మెంట్స్‌కే చాలిచాలనివారినుంచి ప్రొక్యూర్ చేసుకుపోతున్నారు. ఈ విధంగా రైతాంగం అవస్థ పడుతుంటే ఉత్పత్తి పెంచడానికి ఇన్‌సెంటివ్స్ ఇవ్వరు. కేంద్ర బడ్జెట్ చూస్తే ఎలక్ట్రిక్ మోటార్సుపై పెంచారు. ఫర్టిలైజర్సు మీద పెంచారు. ఇన్‌సెంటివ్స్ లేకపోగా నడుములు విరగకొడుతున్నారు.

వండించిన రైతుకు గిట్టుబాటు ధర లేదు. అటు వినియోగదారులకు బియ్యముకాని, ఇతర నిత్యజీవితావసర వస్తువులుకాని అందుబాటులో లేకుండా వుంది. మధ్య దళారీలు బాగుపడుతున్నారు అని చెప్పకతప్పదు. ప్రభుత్వము దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులకు గిట్టుబాటు ధర యిప్పించడము పరవతి సౌకర్యాలు కలుగచేయడం అవసరము. డిస్ట్రిక్ సేల్స్ ఎవాయిడ్ చేసినవాడే బాగుపడుతుంది. రైతాంగము దెబ్బతింటే దేశము బాగుపడదు. As Goldsmith said in "The Deserted Village" "The bold peasantry the country's pride; when once destroyed, can never be supplied". ప్రొక్యూర్‌మెంట్ కార్పొరేషను ఫంక్షనింగ్ బాగాలేదు. కంకోక పబ్లిసిటీ ద్వారా రైతులకు గిట్టుబాటు అయ్యే ధర, వినియోగదారులకు చౌక ధరకు ధాన్యము అందిచేస్తే నాగిరెడ్డిగారు ప్రతిపాదించిన రిజల్యూషనును బలపరచడానికి యిబ్బంది వుండదు.

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు :—అధ్యక్షా, ఈ తీర్మానము అస్పష్టముగా వున్నది. మోనోపలిస్టిక్‌గా ధాన్యమును ప్రభుత్వమువారు యఫ్. సి. ఐ. వారు తీసుకోవడమనడం అంతా తప్పు అయిన విషయమని మనవిచేస్తున్నాను. మనకు అనుభవము వుంది. ప్రభుత్వ సంస్థలద్వారా జరిగింది అంతా చాల లాభదాయకముగా కాని, ప్రజలకు ఉపయోగకరముగా కాని జరుగుతుందనుకోవడము పొరపాటు. అటువంటి విధానము కమ్యూనిస్టు దేశాలలో వుంది. కాని భారత దేశములో ఏవిధంగా జరుగుతున్నదీ తెలిసిన విషయమే. మన అనుభవాన్నిబట్టి ఈ విధానము కూడదని మనవిచేస్తున్నాను. నాదగ్గర ఒక పేపరు కటింగ్ వున్నది, ప్రభుత్వ రంగములోని పరిశ్రమలలో 1970–71 లో 3.4 కోట్లు నష్టము. ఈ విధముగా ఇన్ఎఫిషియెంటుగా, నష్టదాయకముగా ప్రజలకు ప్రయోజనము లేకుండా వ్యవహారాలు జరుగుతున్నవి. ఈ ధాన్యాలు ప్రొక్యూర్‌మెంటులోను, నిలువలోను, అమ్మకములోను వచ్చిన ఫిర్యాదులు ఎన్నోవున్నవి. పగటిపూట వెడితే గింజ దొరకదు. సాయంత్రము పెరటి వెనుకనుంచి వెడితే దొరుకుతుంది. ఈ ధాన్యాలను కొనడానికి ఉద్యోగులను పెడితే ఫలానా రకానికి ఫలానా ధర అని నిర్ణయిస్తారు. ధాన్యము తీసుకువెడితే ఫలానా రకముకాదు కనుక ఆ రకము ధర రాదు అని చెబుతారు. గోదాములో ధాన్యము నిలువ పుంచుతారు. అవి ముక్కిపోతాయి. అటు సంఘానికి ఉపయోగములేకుండా వుంది. ఇటు ప్రభుత్వానికి నష్టదాయకముగా తయారై, పనికిమాలిన సరుకు క్రింద తయారై పాడైన సంఘటనలు ఎన్నోవున్నవి. ప్రభుత్వమే పూర్తిగా, మోనోపలిస్టిక్‌గా ఈ ధాన్యము వ్యాపారాన్ని తీసుకొనడమనేది సంఘానికి, నష్టము అనేది మన అనుభవము చెబుతున్నది. అందువల్ల ఫుడ్ కార్పొరేషను కూడ ఒక పర్చేజింగ్ ఏజన్సీగా వ్యవహారం చేయవచ్చును. ఫ్రీ మార్కెటుకూడ వుండాలి. ప్రభుత్వమువారు నిర్ణయించిన రీజనబుల్ రేటు, ఫెయిర్ ప్రైస్ అనే విషయములో మాట్లాడవలసి వుంది. రీజనబుల్ రేటు నిర్ణయించారు. దానిప్రకారము యఫ్. సి. ఐ. కి గాని, ఇంకా ఎవరైనా కొనుక్కొనే వారికి గాని రైతు స్వేచ్ఛగా అమ్మడానికి అవకాశము వుండాలి. అప్పుడు యఫ్.సి.ఐ. దగ్గరకు రైతులు వెళ్ళిపోతారనే భయముతో వ్యాపారము జరుగుతుంది.

బేలన్స్‌డ్ ఫుడ్ జరుగుతుంది. రీజనబుల్ రేటు గురించి చెప్పారు. ఫెయిర్ ప్రైస్ అనేది లేబరర్స్‌కి, ఉద్యోగులకు, పట్టణాలలో వున్నవారికి ఇవ్వడము కొరకు ఈ ఏర్పాటు కావాలని చెబుతున్నారు. ఫెయిర్ ప్రైస్, రీజనబుల్ రేటు ఈ రెండూ స్పష్టముగా వుంటేతప్ప లేకపోతే రైతులకు చాల నష్టము అవుతుంది, రైతులేకాదు. పల్లెలలో వుండి పంట పండించే రూరల్ వర్కర్, చిన్న వ్యవసాయదారుల స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ ఏమిటి? వారి లెక్కలనుబట్టి ఇది రీజనబుల్ రేటు అనుకొంటే అది ఒక బండ అంకెగా అనుకోవడమేనా? దానికి ఒక విధానము వున్నదా? బేసిస్ వున్నదా? లేదా? వ్యవసాయదారులు గౌరవముగా బ్రతకడానికి సాధనము కావాలి. గౌరవముగా బ్రతకడము అంటే ఏమిటి? పట్టణాలలోవున్న గుమాస్తాలకు రూ. 250 లు జీతము చాలము అంటున్నారు? బంట్రోతుకు రూ. 150 లు చాలము అంటున్నారు. వ్యవసాయదారుల సంగతి ఏమిటి? ఇక్కడ 8 గంటలు కష్టపడతారు. పల్లెలలోవున్న వ్యవసాయదారుడు 8 గంటలుకాదు, రాత్రి అనక, పగలు అనక కష్టపడతారు. ఉద్యోగులకు 52 ఆదివారాలు, 17 కలపదినాలు, ప్రివిలేజ్ లీవ్, మెడికల్ లీవ్ ఇవన్నీ వున్నాయి. వ్యవసాయరంగములో పనిచేసేవారికి ఈ కాలము, ఆ కాలము అని ఏమీలేదు విరామము అంటూ లేదు. కలపు అంటూ ఏమీ లేదు. అటువంటివారికి ఏ స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ ఏర్పాటు చేస్తున్నారు? ప్రోలిటేరియన్ ఛాంపియన్స్ స్టాండర్డ్ ఆఫ్ లివింగ్, గౌరవ భృతి అనేక సిద్ధాంతాల గురించి ఒల్లగుద్ది చెబుతూవుంటారు. పరిశ్రమలలో వున్నవారి స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ ఏమిటి? వారిని గురించి ఏమైనా ఆలోచన జరిగినదా? రీజనబుల్ రేటు అనేదానికి బేసిస్ ఏమిటి? మనకు అన్నమును ఇచ్చే వ్యవసాయదారునికి గౌరవముగా బ్రతకాలి అంటే 4 కమీజులు కావాలి. 4 పంచెలు కావాలి. బుష్‌కోటు కావాలి. చక్కని దుస్తులు వేసుకోవాలి. సినిమాకు వెళ్ళాలి అటువంటి సౌకర్యాలు వారికి వుండాలా అక్కరలేదా? మనకు ధాన్యమును పండించే వారికి ఆ సౌకర్యాలు వుండాలా వద్దా? పెద్దమాటలు ఉపయోగిస్తారు. ఎక్స్ ప్లాయిటర్ అంటారు. వ్యవసాయరంగమునుంచి డబ్బు తీయాలి అంటున్నారు. అనేక ఎకనామిక్ థియొరిస్ వింటున్నాము. ఎకనామిక్ థియొరిస్ సంగతి చెప్పవచ్చును. ప్రాక్టికల్‌గా వారి స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ ఫిక్స్ చేయాలి. దాని పరిశోధనకు ఫారమ్ ఇవాల్యుయేషను కమిటీ అని వెంకటసుబ్బయ్యగారితో ఏర్పాటుచేశారు. వారు ఏమిచేస్తున్నారో ఎవరికి తెలియదు. ఎక్కడకూ వచ్చినట్లులేదు. ఈ స్టాండర్డ్ విషయములో కొంచెము తెలియాలి. ఫెయిర్ ప్రైస్ అన్నారు. దానికి రీజనబుల్ రేటు అనేదానికి పరిపోవాలి. యఫ్. సి. ఐ. వల్ల ఫెయిర్ ప్రైస్ ఏనాడూ రాదు. అది ఒక తెల్ల ఏనుగు. దానికి ఎంత రొట్ట వేసినా చాలదు. ఈ ధర పండించే వారికి దక్కదు. తినేవారికి దక్కదు. తూకముదగ్గర తక్కువే. అన్ని విషయాలలోను తక్కువే. దానితో ధర పెరుగుతుంది. మోనోపలిస్టిక్‌గా పర్చేజింగ్ ఏజన్సీగాను, సెల్లింగ్ ఏజన్సీగాను యఫ్. సి. ఐ. వుండడము

సంఘానికి క్షేమము కాదు. ప్రమాదకరము. ఆల్టర్‌నేటివ్ ఏజన్సీ కూడ వుంటే పోటీతో వ్యవహారము జరగడానికి వీలు వుంటుంది కాబట్టి దానిని సపోర్ట్ చేస్తే నే నేను సపోర్టు చేస్తాను లేకపోతే నేను దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని మనవి చేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, కంట్రోల్ అనేటప్పటికి కరప్షన్ అనే పదము వస్తుంది. మర్చంట్సు అంతా గోడౌన్స్‌లో దాచుకొనడము ప్రారంభిస్తారు. కంట్రోల్ లేకపోతే సరుకు అంతా బయటకు వస్తుంది. స్త్రీని ఫుడ్ మినిష్టరు ఇంటికి అని చెప్పవచ్చు. ఆడవారికి ఈ బాధలు అన్నీ బాగా తెలుసు. మగవారు డబ్బు తీసుకువచ్చి యిస్తే ఏ విధంగా కుటుంబాన్ని నడిపించాలి అనేది స్త్రీ చూసుకొని నడుపుతుంది. ఈ సరుకులు తెచ్చుకోడానికి గంటల కొలది క్యూలలో నిలబడవలసి వస్తున్నది. ఇక బియ్యము ఆంధ్రనుంచి తెలంగాణాకు తీసుకువస్తారు. దానికి ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ అవుతాయి. తెలంగాణాలో మంచి బియ్యము పండుతాయి. కాని ఈ బియ్యము చూద్దాము అంటే కన్పించదు. ఎక్కడకు పోతున్నది. ఎందుకు అక్కడనుంచి బియ్యాన్ని తెప్పించి ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ వేసి అమ్ముతారు ? ఇక్కడ పండే బియ్యము సరిపోకపోతే అక్కడనుంచి తెప్పించవచ్చును. ఈ ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ప్రజలమీద విధించేటప్పటికి చాలా బాధగా వుంటున్నది. తెలంగాణా బియ్యం—వరంగల్లుకాని, నిజామాబాదు బియ్యంకాని తెలంగాణాకు యివ్వండి. ఇక్కడ బంగారము వంటి బియ్యం పండుతున్నాయి. ఇవి ఎక్కడకు పోతున్నాయో, ఎందుకు సరిపోవడం లేదో చూడాలి. ఫుడ్ కార్పొరేషన్ వయిట్ ఎలిఫెంట్ మాదిరి తయారైనది. వారు ఏ విధంగా కొంటున్నారు? వారికి లాభాలు ఎందుకు? నో లాస్ నో ప్రాఫిట్ మీద ఎందుకు చేయకూడదు? ప్రాఫిట్‌కు ఎందుకు అమ్మాలి. కష్టపడి పండించేది రైతు అయితే అతనికి లాభం అక్కరలేదా ? ఈనాడు కష్టపడి పండించే రైతుకు ఉండడానికి యిల్లు లేదు. కట్టుకోడానికి సరైన బట్ట లేదు. ఎన్నో బాధలు పడుతున్నాడు. రైతు తను పండించిన పంటను తన చేతుల్లో ఉంచుకోకుండా మిల్లర్స్ చేతుల్లో పెడుతున్నారు. డైరెక్టుగా రైతుల నుండే ధాన్యం కొంటే రైతుకు లాభము వస్తుంది కదా. రైతు తన అవసరాలకు మిల్లర్స్‌కు తక్కువ ధరకు అమ్ముకో వలసివస్తున్నది. మిల్లర్స్ తవుడు, నూకలు అన్నీ కూడా అమ్ముకొంటున్నాడు. వయిట్ ఎలిఫెంట్ మాదిరి ఉన్న ఫుడ్ కార్పొరేషన్ వెంటనే తీసివేయాలని మనవిచేస్తున్నాను.

ఇక పప్పుదినుసుల ధరలు చూస్తుంటే యివి సంవత్సర సంవత్సరానికి పెరుగుతున్నాయి. గవర్నమెంటు ఉద్యోగుల జీతాలు పెరగకపోయినా వీటిధర మాత్రం విపరీతంగా పెరుగుతున్నాయి. పేదవాడు, మిడిల్ క్లాస్ మనిషి ఎలా బ్రతకాలి ? మేమేదో పైకి యిలా కనిపిస్తున్నా మా సాధక బాధకాలు చెప్పుకోవాలంటే ఎన్నో ఉన్నాయి. షుగర్ 60 పర్సంట్ కంట్రోల్‌కు

అమ్ముకోండి అన్నారు. ఎన్నికల సమయములో మూడున్నర రూపాయలు కిలో అమ్మారు. కంట్రోల్ లేదంటారు. ఇదేమి పద్ధతి అధ్యక్షా. ప్రభుత్వధోరణి బ్లాక్ మార్కెటీర్లను ఎంకరేజ్ చేసే పద్ధతిగా కన్పిస్తున్నది. చౌక దుకాణాల సంగతి చూస్తే జిల్లాలలో కాని, ఇతర గ్రామాలలో కాని 30, 40 మైళ్ల నుండి సరుకు తెచ్చుకోవాలంటే ఆ దుకాణందారుకు ట్రాన్స్‌పోర్టు చార్జీలు అవుతాయి. గవర్నమెంటు రూపాయకి అమ్మాలంటుంది. ట్రాన్స్‌పోర్టు చార్జీలకు కాస్త ఎక్కువకు అమ్మితే దుకాణం తీసేస్తున్నారు. కనీసం ట్రాన్స్‌పోర్టు ఉచితంగా ఉండే సౌకర్యం వారికి కలిగిస్తే వారు రూపాయకి అమ్మగలుగుతారు కనుక అలాంటి సౌకర్యం కలుగచేయాలని మనవిచేస్తున్నాను. ఎల్లారెడ్డి దగ్గర గాంధారి అనే హాల్ట్ ఉంది. అక్కడ ఉన్న రేషన్ షాపుకు మూడు నెలల నుండి రేషన్ యివ్వడం లేదు. ఎల్లారెడ్డి నుండి గాంధారి రావాలంటే కామారెడ్డి నుండి రావాలి. కామారెడ్డికి యివ్వమని అడిగాము. అక్కడ కూడా మూడు నెలల నుండి రేషన్ దొరకడంలేదు. నిజామాబాదులో షుగర్ ఫ్యాక్టరీ ఉన్నా అక్కడ పండుగకు ఎవరికీ షుగర్ దొరకలేదు. సర్కిల్ వైజ్‌గా యిస్తారు. ఒక్కొక్క సర్కిల్‌లో 4 వేల మంది ప్రజలు ఉంటారు. అక్కడ ఒక్కొక్క సర్కిల్‌కు 2, 3 బస్తాలు యిస్తే ఎలా చాలుతుంది? సరిపోయే సరుకు యివ్వాలి. తెలంగాణాలో పేద ప్రజలు చింతపండు, మిరపకాయల వచ్చడి, పులుసు ఎక్కువగా తింటారు. అవి రెండూ ఎక్కువ ధరకు కాని దొరకడము లేదు. చెన్నారెడ్డి గారు మినిస్టరుగా ఉన్నప్పుడు చాలా గొడవలు వచ్చాయి. చల్లా సుబ్బారాయుడు గారికి మాట చెప్పాను. అప్పుడు లక్షల రూపాయలు తిన్నారు అని పేపరులో ఓవెన్‌గా వచ్చింది. కంట్రోల్ రేటు ఫిక్స్ చేసి ఆ ప్రకారం అమ్మకపోతే పనిష్ చేస్తామని వార్నింగ్ యివ్వండి. ఏవో యిక్కడ యిన్ని కేసులు పట్టాము. అక్కడ అన్ని కేసులు పట్టాము అని వార్తికలలో వస్తూనే ఉంటుంది. కాని పట్టుకొన్న వారికి ఎలాంటి శిక్ష పడిందో మాత్రము తెలియదు. టాఫ్ టు కాటమ్ కరప్షన్‌తో నిండి ఉంది. చింతపండు రూపాయికి 5 కిలోలు అమ్మేది యిప్పుడు కిలో 5 రూపాయలైనా దొరకడము లేదు. ప్రభుత్వం చింత చెట్లు పెంచుతున్నదా? ఉప్పు గురించి మహాత్మాగాంధీ సత్యాగ్రహం చేశారు. చంటి బిడ్డలతో స్త్రీలు జైళ్లకు వెళ్ళారు. అలాంటి ఉప్పు మీద టాక్స్ వేస్తున్నారు. ఇదివరకు కిలో రెండు అణాలు ఉండేది యిప్పుడు నాలుగణాలకు అమ్ముతున్నారు. ప్రతి వస్తువు ధర యిలా పెరుగుతుంటే సామాన్య ప్రజలు ఎలా జీవించగలరు? వీటన్నింటిని పరిశీలించటానికి ప్రభుత్వం ఒక కమిటీ వేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకరు :—గౌరవసభ్యులు ఎప్పటికప్పుడు చిట్స్ పంపుతున్నారు. అట్లా గాకుండా దేని మీదనైన డిస్కషన్ జరిగేటప్పుడు అది ప్రారంభించిన 15 నిమిషాలలో సభ్యులు వారి వారి పార్టీ విప్‌ల ద్వారా పంపించినట్లయితే వ్యవధి ఏర్పాటు చేయడానికి నాకు సులువుగా వుంటుంది.

శ్రీ ఎ. భాస్కరరావు :—అధ్యక్షా, ఆహార ధాన్యాలకు సంబంధించి కొనుగోలు పంపిణీ అనేవి చాలా కాలముగా వున్నవి. ఈనాడు సమాజములో ఆహారధాన్యాల కొనుగోలు వ్యవస్థ, పంపిణీ వ్యవస్థ ఒక క్రమమైన పంథాలో నడుస్తున్నవా అనే విషయము మనకు బోధపడకుండా వుంది. సమాజములో ఆహార ధాన్యాల ధరలు పెరుగుతూ వుండడమువల్ల చాలా యిబ్బంది కరముగావుంది. అందువల్ల యిప్పుడు వున్నదానికంటే దీనికి ఏదో ఒక ప్రత్యామ్నాయ మార్గము వుండడము చాలా అవసరముగా భావిస్తున్నాను. ముఖ్యంగా తమ అనుభవములో తెలుసు. ధాన్యము పండి కోతకు వచ్చినప్పుడు మార్కెటులో చాలా తక్కువ ధర వుంటుంది. కాలము గడచిన కొద్ది పెచ్చు ధర అవుతుంది. ఒక నిర్ణిత వ్యవస్థ లేకుండా దానిని క్రమబద్ధం చేయడము కష్టము. ప్రభుత్వ యాజమాన్యములోగాని మరొక వ్యవస్థ ద్వారాగాని, అట్లా చేయడానికి ప్రభుత్వము దీర్ఘంగా ఆలోచించాలి. దానిని ఆచరించి వుండడానికి అవకాశములేదు. ఈ ధరవరల వ్యత్యాసము సమాజములో అసంతృప్తిని కలుగజేస్తున్నది. అవసరాలు తీరడము లేదు. దానికి ఏదో ఒక ప్రత్యామ్నాయ మార్గాన్ని ఆలోచించకపోతే చాలా ఇబ్బందులు కలుగుతాయి. నాకు తోచిన ఒక విధానము మనవిచేస్తాను దీనిని క్రమబద్ధం చేయాలంటే ఆహార ధాన్యాలను జాతీయము చేయవలసిన అవసరము లేదు. జాతీయము అనేది మరొక విధంగా ఆలోచిస్తే ఆలోచించవచ్చు. అది వేరు. ప్రధానమైన విషయం ఏమంటే, అసలు వుత్పత్తిదారులకు తాము పండించిన పంటకు ధర గిట్టాలి రెండవది, కొనుగోలుదారులకు నిర్ణితమైన రేట్లుకు ఆహార ధాన్యాలు లభించాలి. ఈ రెండింటిని సమన్వయము చేయడానికి జాతీయం చేయవలసిన అవసరములేదు. ఏదో ఒక పద్ధతిద్వారా ఈ సమాజము యొక్క అవసరాలను తీర్చడానికి అవకాశము వుందని నేను భావిస్తున్నాను. ప్రత్యేకించి, దీని కొరకు, ప్రభుత్వము పెట్టుబడిని పెట్టవలసిన అవసరములేదు. మనము ఒక విషయము గమనించాలి. రాష్ట్రములో ప్రభుత్వమేగాక యితర అనేక సంస్థలు వున్నవి. ఈ సంస్థలను ఒక క్రమబద్ధం చేయాలంటే దానిని ఏదో ఒక రకమైన అజమాయిషి వుండాలి. రాష్ట్ర వ్యాపితముగా ప్రభుత్వానికి తోడ్పడడానికి, దాని ఆదర్శాలకు అనుకూలంగా పని చేసేటటువంటి ఒక వ్యవస్థ వుంది. అది అమలులోవుంది. అయితే అనేక కారణాలవల్ల అది దుర్వినియోగము అవుతున్నదనే ఒక అపఖ్యాతి వుంది. అది సహకార వ్యవస్థ. దానిని సక్రమంగా నడపాలి. సహకార వ్యవస్థ ద్వారా ప్రతి గ్రామములో ప్రైమరీ సొసైటి వుంది. క్రెడిట్ సొసైటీస్ అవే గాకుండా మల్టీపర్పస్ సొసైటీస్ అనే పేరుతోవున్నవి. అందుచేత గ్రామాలలో, వరిపండే ప్రాంతాలలో—ప్రతి గ్రామములో ధాన్యము ఎంత అవసరముంది, ఆ అవసరాన్నిబట్టి బేరీజ్ వేసుకొని ఆ అవసరము మేరకు ఆ మార్కెటింగు సొసైటి ధాన్యమునుకొని సక్రమంగా పంపిణిచేసే ఏర్పాటు చేసుకోవచ్చు పండనటువంటి ప్రాంతాలకు, డిస్ట్రిక్టు సొసైటీస్ ద్వారా లేక తాలూకా సొసైటీస్ ద్వారా పండిన ప్రాంతాల నుండి ధాన్యం పంపడానికి అవకాశంవుంది.

సూక్ష్మంగా చెప్పాలంటే, 1948 వ సంవత్సరంలో టంగుటూరి ప్రకాశం పంతులు గారు ముఖ్యమంత్రిగా వుండి ఒక వ్యవస్థను ఏర్పాటు చేశారు. ప్రొడ్యూసర్స్ కం కంజ్యూమర్స్ సొసైటి అని. వాటికి అన్ని జిల్లాలలో శాఖలు ఏర్పాటు చేశారు. అవి యీ నాటికి అమలులో వుంటే యీ రకమైన యిబ్బంది వచ్చేదిగాదు. ఇప్పుడు ఆ వ్యవస్థను మరొకరకంగా తీర్చి దిద్దుకోడానికి అవకాశము వుంది. జిల్లాలలో మార్కెటింగు సొసైటీస్ వున్నవి. తాలూకాలలోవున్నవి. గ్రామాలలో ఉన్నవి. ఆ సొసైటీస్‌కు వుపయోగించుకోడానికి అవకాశం ఉంది. ఒకసారి పెద్ద ఎత్తున యీ స్కీమును అమలు జరుపుతున్నా, ఎక్స్‌పరిమెంటల్‌గా ఒక జిల్లాలోనో తాలూకాలోనో పెట్టి, మాటి మాటికి ధాన్యము కొని నిలవ చేయడము అనేది గాకుండా, ఆ ప్రైమరీ యూనిట్ తనకు తాను కొనుగోలు చేసి అక్కడనే డిస్ట్రిబ్యూట్ చేసేట్లు చేయాలి. పోతే దీనికి ఆర్థిక వనరులు కావాలంటారేమో, ప్రతి సొసైటీకి అక్కడి సెంట్రల్ బ్యాంకుతో లింక్ వుంటుంది ఇతర సౌకర్యాల కోరకు క్యాష్ యిస్తూ వుంటుంది. ఆ పద్ధతినే ఆహార ధాన్యాల కొనుగోలు పంపిణీకి ప్రతిపాదించినట్లయితే, ప్రతి ప్రైమరీ సొసైటీకి 5, 10 వేల రూపాయలు అవసరము పడుతూ వుంటాయి, ఈ డబ్బుతో ఆ యూనిట్‌కు సరిపోయే ఆహారధాన్యాలను కొనడము తిరిగి అమ్మడం చేయవచ్చును యీ వ్యవస్థను సక్రమంగా చేసినట్లయితే ఓడుమిడుకులు లేకుండా పోతుంది ఇప్పుడు వున్నటువంటి మధ్యదళారుల నుండి సమాజాన్ని రక్షించడానికి వీలుంటుంది పెద్ద ఎత్తున దీనిని ప్రారంభించకున్నా ప్రభుత్వము ఎక్స్‌పరిమెంటల్ బేసిస్ మీద సహకార వ్యవస్థను వినియోగించుకోవానికి అట్లా చేయాలని నా సూచనగా యీ తీర్మానము ద్వారా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్

శ్రీ ఎ. వీరప్ప (నెల్లమడ) :—అధ్యక్షా, ఈ రెజల్యూషన్‌ను వ్యతిరేకిస్తూ నాలుగు మాటలు చెప్పదలచుకున్నాను ముఖ్యంగా అందరు రైతు దేశానికి వెన్నుముక అని చెబుతూ ఒక వంక ప్రేమాభిమానాలు చూపిస్తూనే మరొక వంక వారి వీపు మీద తడుతున్నారు. ప్రేమతో తడుతున్నప్పటికి వారి వెన్నెముక విరిగే సూచన కన్పిస్తున్నది. రైతుకు ఏవిధమైన సహాయంగాని పరపతిగాని ఎరువులు వగైరా సౌకర్యాలు చేయకున్నప్పుడు, అతడు ఈనాడు వ్యవసాయానికి ఎంత ఖర్చు పెడుతున్నాడు? ఎకరాకు ఎంత డబ్బు ఖర్చు పెడుతున్నాడనేది ఆలోచించకుండా ధరలు నిర్ణయముచేస్తారు. రైతుల పరిస్థితి ఎవరూ గుర్తించడము లేదని మనవిచేస్తున్నాను. రైతు తనకు కావలసిన వస్తువులు తీసుకునేటప్పుడు వాటి ధరలు ఎట్లా వున్నాయనేది గుర్తించకుండా ఆహార ధాన్యాలకు సంబంధించి మాత్రము రేటు తగ్గాలని చెబితే లాభము ఏమిటి? నిజముగా ధరలు తగ్గవలసిందే, అయితే యితర వస్తువుల ధరలు తగ్గాలిగదా, అట్లా తగ్గనిదే, వ్యవసాయ చారులను రేట్లు తగ్గించుమని అడిగే అర్హతలేదని మనవిచేస్తున్నాను. అదేకాకుండా యీ నాడు ఒక వయివు వర్తిపాలవారు చెబుతున్నారు. వ్యవసాయచారులఖాళలు గుర్తిస్తున్నారు. లెవిన్ పుడ్‌కార్న్ రేషనుద్వారా

సరఫరా చేయాలని చెబుతున్నారు. అయితే అది నినాదానికి పరిమితమవుతుంది. యీ రోజు ఇతరవస్తువులతో పోల్చిచూస్తే ధరలు అన్ని పెరిగాయి. పదిసంవత్సరాల క్రిందట బస్తా 50-60 రూ.లు ఉంటే ఇప్పుడు పదిరూపాయలు అదనంగా పెరిగాయి. ఇతరవస్తువుల ధరలు స్టీలుగాని ఐరన్‌గాని గుడ్డలుగాని ఒకటికి పదిరెట్లు పెరిగాయి. అవి రయితు ఏ విధంగా కొనగలడు. రయితు రేటు తగ్గించడానికి వీలుకలగడంలేదు. కంట్రోలు అంటే కరప్షను ఉన్నది అంటున్నాము. కప్పుడు పర్మిటులకు అదాయంలేకుండా పర్మిటుత్వమునకు ఆదాయం లేకుండా మధ్య ఉత్పత్తి దారుకూ ఆదాయంలేకుండా మధ్యలోకిగే తతంగముకు అంతాపోతున్నది. రయితులకు సక్రమంగా ఏవి అందడంలేదు. ఇతరరాష్ట్రాలకంటే మనరాష్ట్రంలో అభివృద్ధి చాలా తక్కువగా ఉందంటున్నారు. అభివృద్ధి తక్కువగా ఉన్నప్పుడు అభివృద్ధిదారులకు ఏదో లోటు ఉందనే విషయం గమనించాలి. అభివృద్ధిచేసే రయితులకు సక్రమంగా సత్కారం లేకుండా ఉన్నది. అభివృద్ధి పెరగాలంటే వారికి ఉత్సాహకరమైన రేట్లు పెంచితే అభివృద్ధి పెరుగుతుందిగాని ఉత్పత్తి చేస్తున్నవారిని ఇబ్బందిపెట్టి సక్రమమయిన రేట్లు లేనందువలన అభివృద్ధి మొదటినుంచి కుంటుపడుతున్నదనే విషయం మనవిచేస్తూ రయితుకు గిట్టుబాటు ధర ఉండేట్లుగా చూసి ఇతర రేట్లుకూడా తగ్గించాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

కుమారి కె. కమలమ్మ (నర్సీకల్) :—అధ్యక్షా, ప్రతిపక్షాలవారి తీర్మానం చూస్తే నిజంగా యీ రోజు రయితులకు ఎంతో బాధగా ఉన్నది. రయితులకు కావలసిన ఎరువులు మొదలయినవి ధరలు బాగా పెరిగిపోయినాయి. రెండు నెలలక్రిందట ఫెర్టిలయిజర్సు కొనాలంటే అవి ఇక్కడ దొరకనందున బొంబాయినుంచి తెప్పించి 54 రూ.లు ఉన్నటువంటివి 69 రూ. లకు పెంచారు. కోరమండిల్ ఫెర్టిలయిజర్సు అన్నికూడా అలాగే ఉన్నవి. వారు బయట హెచ్చు ధరకుకొని వ్యవసాయం చేయడం చాలా కష్టం. యీ విషయం ప్రభుత్వం పరిశీలించాలి. ధరలు తక్కువచేయాలని ఒక ప్రక్క అంటుంటే మొన్న బజారులో తక్కువధరకు బియ్యము ప్రభుత్వం అమ్ముతుంటే అక్కడున్నవారు ఒక్కొక్క ఇంటినుంచి పదిమందివచ్చి ఒక్కొక్కరు పది కిలోల బియ్యం తీసుకుని బయట కిలోకు పది పయిసల చొప్పున అమ్ముకున్నారు. నేను మొన్న సూపరు బజారులో క్యులో నిలబడినాను. ఒక పదిమంది చొప్పున ఇంటినుంచివచ్చి పదేసి కిలోలబియ్యం తీసుకుని 1-10 పైసలకు అమ్ముకున్నారు. యీ విధంగా ఎందుకు జరుగుతున్నదో నాకు అర్థంకావడంలేదు. ప్రభుత్వం చేసిన పనికాగుంది. కాని ఆట్లాగ తీసుకుని అమ్మడం అరికట్టడము కష్టంగా ఉన్నది. దీని విషయములో ప్రతిపక్షమువారు ప్రభుత్వపక్షమువారు అందరూకూడా కార్యతవహించాలని కోరుతున్నాము. బజారులో వ్యాపారస్థులు అదనపుధరలు తీసుకొంటున్నారు. రయితుకు ఏ విధంగా సహాయం చేయాలనే విషయం అందరమూ బాగా ఆలోచించాలి. మొన్న వల్లగొండ జిల్లాలో మా పార్టివారు బియ్యం అమ్మిస్తుంటే అవతలి పార్టీవారు వచ్చి మీరు ఎక్కువతీసుకుంటున్నారు సరిగా ఇవ్వడం లేదని

గొడవచేశారు. అప్పుడు మేము సరే బాబా మీరే ఇప్పటినుంచి అమ్ముండి అని కమ్యూనిస్టుపార్టీకి ఇచ్చాము. వారుకూడా మేము చేసినట్లేచేశారు. వంద కుటుంబాలకు బస్తా 105 రూ. లకు అమ్ముతున్నారు. బాగా బ్రతికడానికి అందరకూ హక్కు ఉంది కాబట్టి అన్ని పార్టీలవారు యీ విషయాలు బాగా ఆలోచించాలనికోరుతున్నాను. ప్రజలకు ముఖ్యముగా కావలసినవి మూడు. అవి తినడానికి తిండి, ఉండడానికిల్లు, కట్టడానికి గుడ్డ, ఇవి పేదలకు సరిగా అందేటట్లుగా చూడవలసిన బాధ్యత మనపయిన ఉంది. మొన్నటిరోజున కూలీలు తినే అన్నము చూస్తే ఆ అన్నమంతా నూకలతోకూడినది దానినిండా రాళ్లు. నాకు చాలా విచారంకలిగింది. ప్రజలకు ఆహారం సరిగా అందకపోతే మనం ఏ సోషలిస్టుస్థాపనయి ముందుకు పోతున్నామో ఆ ఉద్దేశం నెరవేరడము కష్టము. మన సోషలిస్టు వ్యవస్థ సరిగా ఉండాలంటే అందరమూ కలిసి దేశాన్ని ముందుకు తీసుకునిపోయే బాధ్యతవహించాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

(శ్రీ) యన్. రామచంద్రారెడ్డి (డోర్నకల్) :—అధ్యక్షా, ఆహార ధాన్యాల ధరల సమస్య గురించి ఇప్పుడు కష్టపడి పండించే రయితుకు గిట్టుబాటు ధర దొరకకపోవడం, పట్టణాలలో ఉండేవారు కొనుక్కుని తినడానికి సరయిన ధరకు తిండిగింజలు దొరకకపోవడం ఉంది. ఈ విషయంలో ప్రభుత్వ సభ్యులమయిన మేముకూడా ఆందోళన చెందుతున్నాము. అయితే ప్రభుత్వమును మంత్రులను దుష్టపాలకులని విమర్శిస్తే మాత్రం సమస్య పరిష్కారంకాదు. దేశంలో సోషలిస్టు సమాజస్థాపనకావాలని గాలికబుర్లు చెప్పడంకాదు. కొన్ని నిర్దుష్టమైన చర్యలు ఇందిరాగాంధిగారుచేసి కార్యక్రమములలో ప్రారంభించినందు వలన కాంగ్రెసులో చీలికలు వచ్చాయి. రెండు సారులు దేశంలో ఉన్న ప్రజలు అధిక సంఖ్యలో కాంగ్రెసు పార్టికి అఖండ మెజారిటి రావడానికి ప్రయత్నించడం కూడా యీ సోషలిస్టు సమాజస్థాపనా కార్యక్రమాలపయిన ఇందిరాగాంధి శ్రద్ధ చూపించి చేపట్టారనే విశ్వాసం ఉన్నందువలన అనేసంగతి గుర్తించాలి. తరువాత మన కార్యక్రమములలో తిండి గింజలసమస్య ముఖ్యమయినది. యీ రోజు మొదటి సమస్య అందరకూ తిండిగింజలసమస్య. యీ రోజు గ్రామాలలో నూటికి 95 శాతం మంది పంటలు పండగానే ధాన్యం అమ్ముకుంటున్నారు. వారికి గిట్టుబాటు ధర లభ్యంకావడంలేదు. రెండవవైపు పట్టణాలలో వున్న వారు విపరీతమైన ధరకు కొనుక్కొంటున్నారు. ఈ మధ్యన విపరీతమైనటువంటి లాభాలు ఏవైతే ఉన్నాయో అవి మధ్య దళారీలకు పోతున్నాయని మనవిచేస్తున్నాను. ఈ కరువు పరిస్థితులలో ఫెయిర్ ప్రైసుయిసు షాపులు పెట్టారు. పట్టణంలో రూపాయికి కిలో బియ్యం ఇస్తున్నారు కాని గ్రామాలలో పరిస్థితి తీసుకుంటే ఆ ధరకు లభించడంలేదు. మా సిద్ధిపేట తాలూకాలో నా అనుభవంతో చెబుతున్నాను. ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ధరకు ఏ ఊరులోనూ అమ్మడం లేదని మీ కందరికి మనవిచేస్తున్నాను. ఆర్. డి. ఓ. గారి ఎదుట, తహసీల్దారుగారి ఎదుట లెక్కలువేసి ఇది మాకు

గిట్టుబాటు కావడం లేదని చూపిస్తున్నారు. మాకు ట్రాన్స్‌పోర్టు ఛార్జెస్ అవుతుంది, పైన, 1, 2 పైసలు లాభం కావాలని లెక్కలువేసి చూస్తే వారికి లాభం రావడంలేదు. అందుచేత వారు ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధర కంటే ఎక్కువ ధరకు అమ్ముకున్నారు ప్రభుత్వాధికారులకు తెలిసికూడా వూరుకొంటున్నారు. అందుకని నునం ఫెయిర్ ప్రైసు షాపు అని పెట్టినప్పుడు, అందులో ఒక ధర నిర్ణయించినప్పుడు ఆధరకు బోరికేట్లు అమ్మే పరిస్థితులలో చూడవలసి వుంటుంది. లేకపోతే కాస్త పెంచడానికైనా ప్రభుత్వం వెనక్కు పోకూడదు. కాని ఖచ్చితంగా ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం అమలులో వుండాలని మనవి చేస్తున్నాను. అయితే ఈ ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని జాతీయంచేసి ఫుడ్ కార్పొరేషను ద్వారా కాని లేకపోతే ఇతర సంస్థ ద్వారా కాని ప్రభుత్వమే చేపట్టాలనేది కాంగ్రెసు ఆమోదించినటువంటి మూల కార్యక్రమాలలో ఇది ఒక కార్యక్రమము. ఈ తీర్మానంయొక్క స్పిరిట్ సంపూర్ణంగా ప్రతిపక్షాలవారు, కాంగ్రెసు పక్ష సభ్యులైనటువంటి మేము బలపరుస్తున్నాము. ఈ తీర్మానాన్ని ఏ మైనా మార్పులు చేసి అయినా, రిడ్రాఫ్టు చేసి అయినా ఈ స్పిరిట్‌కు ఏమాత్రం భంగం రాకుండా ఆమోదించాలని నేను ప్రతిపక్ష సభ్యులను, మా నాయకులను కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

డాక్టర్ వి. చక్రధరరావు (నిజామాబాద్) :—అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఫుడ్ కార్పొరేషను ద్వారా అయినా లేకపోతే ప్రభుత్వం గిడ్డంగులు పెట్టి అయినా రైతుల దగ్గరనుంచి ధాన్యం కొనడం, అవసరమైన సమయంలో కనీస ధరలకు ప్రజలకు అందజేయడం అనేది ఆలోచించవలసిన విషయం. ముఖ్యంగా ఇప్పుడు ఫుడ్ కార్పొరేషను వుంది అది సరిగా పని చేయడంలేదు. అందులో ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పారు. అందులో ప్రభుత్వానికి కూడా అది సహకరించడం లేదు కాబట్టి ప్రభుత్వమే సరైన విధానంలో ఆలోచించి గిడ్డంగులు పెట్టి చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను. పంటలు పండిన వెంటనే అమ్ముకున్న రైతుకు ఏధర అయితే చిక్కుతుందో అటువంటి ధర 6 మాసాలు అయ్యేసరికి దానికి రెండింతలు పెరిగిపోతున్నది. రైతుకు ఎంత అన్యాయం జరుగుతున్నదో ఆలోచించవలసిన అవసరం వుంది. రైతుకు సరైన ధరకు దొరికేట్లు ఆలోచించవలసిన విషయం అని మనవిచేస్తున్నాను. నిజామాబాదు ముఖ్యమైన పట్టణం. తెలంగాణాలో ఇది మొదటి జిల్లా పంటలు పండించడానికి. అక్కడ నుండి 6 మాసాల క్రిందట 30 వేల టన్నుల బియ్యం మహారాష్ట్రకు పంపించబడింది ప్రభుత్వం ప్రొహిబిషన్ రైసు క్రింద పర్మిట్సు యిచ్చి. ఇప్పుడు అక్కడ ధాన్యం కొనే పరిస్థితి సమయంలో వేరే రాష్ట్రానికి 80 వేల టన్నులు పంపవలసిన అవసరం ఏమి వచ్చింది. ప్రభుత్వంకూడా ఇటువంటి తప్పుడు పని ఎందుకు చేసిందో ఆలోచించవలసిన విషయమని మనవిచేస్తున్నాను. ఈ రోజు ప్రజలు ఒత్తిడిచేస్తే ఫెయిర్ ప్రైసు షాపు సరైన పద్ధతిలో పెట్టక కిలో 1–50 పైసలకు అమ్మబడుతున్నది. ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇది ప్రభుత్వం ఆలోచించవలసిన విషయం. ఇటువంటి సమయంలో తెనాలినుంచి

బంచరునుంచి, కృష్ణా డిస్ట్రిక్టునుంచి, ఏలూరునుంచి తెప్పిస్తామని అంటుంది. ఎక్కడైతే పంటలు పండుతాయో అక్కడ పంటను పట్టి అన్నిద్వారా అమ్మడం అక్కడ అవసరం వున్నప్పుడు వేరే జిల్లాలనుంచి రవాణా ఖర్చులుచేసి ప్రజల నెత్తిమీద రుద్దుతున్నారు. ప్రభుత్వం ఇది ఆలోచించకుండా చేయడం చాలా తీవ్రమైన చర్య అని మనవిచేస్తున్నాను. ప్రభుత్వమే దీనికి సరైన పద్ధతిగా ఆలోచించి ప్రభుత్వం గిడ్డంగులు పెట్టి ఫుడ్ కార్పొరేషనుమీద ఆధారపడకుండా ఉండాలని రైతుకు సరైన ధరలు కొరికేట్లు ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్) :—అధ్యక్షా ఈతీర్మానంలో గౌరవ సభ్యులు ప్రవేశపెట్టిన అంశాలను నేను బలపరుస్తూ కొన్ని విషయాలు మీదృష్టికి తీసుకొని వస్తున్నాను ఈ ఆహార సమస్య ప్రతి సంవత్సరం అసెంబ్లీలో చర్చించ బడుతూనే ఉంది. ప్రభుత్వం దానికి లిస్టు ప్రిఫరెన్సు ఇస్తుందని అనడంలో అతిశయోక్తి లేదు. సాధారణంగా నీటి విషయంలో ఎంత శ్రద్ధ అయితే తీసుకొంటున్నదో ఈ ఆహార ధాన్యాల విషయంలో కూడా అంతే శ్రద్ధ తీసుకుంటున్నదని చెప్పడంలో కూడా అతిశయోక్తి లేదు. నిజంగా కొందరు అనుభవస్తులైన మంత్రులు కాబినెట్‌లో ఉండి కూడా ఈ ఆహార సమస్యను పరిష్కరించలేక పోతున్నారంటే అది కేవలం ఆ కాబినెట్‌కే ఒక దురదృష్టకరమైనటువంటివిషయం. అంతే కాకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి మన ప్రజలకు అవమానకరమేమోనని కూడా నేను భావిస్తున్నాను. అధ్యక్షా ఫుడ్ కార్పొరేషను ఒకటి సృష్టించబడింది. అది సర్వసాధారణంగా దాని చైర్మన్‌నోలేక వారి ఏజంట్లో లాభ పడడానికి నియమింపబడిందే తప్ప నిజంగా దానివల్ల ప్రజలకు మాత్రం సౌకర్యం కలగడం లేదు. రైతు వద్దకర 70, 75 రూపాయలు పెట్టి ఒక బస్తా ఖరీదు చేస్తే అది మళ్లీ రైతులకు విక్రయించాలి అంటే 80, 85 రూపాయల హెచ్చింపుతో విక్రయిస్తున్నారంటే ఇంత బ్లాకు మార్కెటు చూత్రం ఏవర్తకుడు చేయడన్న సంగతి మనమంత్రి వర్గానికి కూడా తెలియనిది కాదు. వ్యక్తిగతంగా ఎవరో వ్యాపారం చేసుకొంటున్నటువంటి ఒక వర్తకుడు 5, 10 రూపాయలు హెచ్చించి విక్రయిస్తున్నప్పుడు అతనిని మనం బ్లాకు మార్కెటుదారుడు అంటాము. కాని ప్రభుత్వమే ఇలాడబుల్, లిబుల్‌కు మించిన ధర ఈ కార్పొరేషను ద్వారా తీసినప్పుడు అది బ్లాకు మార్కెటు అనడానికి వీలులేదు. ఈ విధానం ఎందుకు కొనసాగిస్తున్నారు. వారి ఏజంట్లును బ్రతికించడం కోసం కొనసాగిస్తున్నారో లేక కొందరి అన్ ఎంప్లాయిమెంటు తొలగించడానికి కొనసాగిస్తున్నారో ఊహించలేక పోతున్నాను. ఆహార సమస్యను అంత చులకనగా చూడడం దురదృష్టకరమైన విషయం. ఇది ఎంత చెప్పినా తీరని బాధగా ఉంది. ఈ రోజు మన రాష్ట్రంలో ఆహారధాన్యాల కొరత ఎంతగానో ఉంది. ముఖ్యంగా ఇప్పుడు బియ్యం తప్ప మిగతా ధాన్యాలు తినే వాళ్ళకు అసలు ఆ ధాన్యాలు లభించడం లేదు. రూపాయ ఒక్కంటికి కిలో దొరుకుతున్న ఈ ఆహారధాన్యాలను కొని ప్రజలు ఎట్లా జీవించకలుగుతారు. అది కనీసం ఒక సారి అయినా ప్రభుత్వం ఆలోచిస్తే వారికి ఆ ప్రజల యొక్క ఇబ్బందులు, కష్టాలు

అర్థం అయ్యేవి. మద్రాసు రాష్ట్రంలో ఇంతకుముందు ఆహారం ఎద్దడి ఏర్పడుతున్నప్పుడు, ధరలు పెరిగిపోతున్నప్పుడు ఆ ప్రభుత్వం కొంత సబ్సిడీ భరించి మీద ప్రజలకు చౌక ధరకు విక్రయించేవి. ఈ పరిస్థితులలో ఈ ప్రభుత్వం మీద ప్రజలకు ఎందుకు చేయలేదో నాకు తోచడం లేదు. కేవలం మనం సోషలిజం పేరుతో ఉపన్యాసాలు ఇవ్వడమే సరిపోదు. నిర్దిష్టమైన కార్యక్రమం చేపట్టి ప్రజలకు ఏరీతిగా ఎప్పుడు ఏమి చేయకలుగుతారు అన్న విషయాన్ని నేను ప్రభుత్వాన్ని మీద్వారా ప్రశ్నిస్తున్నాను. ముఖ్యంగా రైతుకు తన అవసరాలనుబట్టి చౌక ధరలకు అమ్ముకోక తప్పదు ఇప్పుడు అదే రైతు లేకపోతే రైతు కూలి కొనవలసి వస్తే రెట్టింపు ధరకు కొనవలసిన పరిస్థితి ఏర్పడింది. ఆహారధాన్యాలు సప్లయి చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిది లేదా అని మీద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. మొత్తం మీద ప్రతిపక్షాలవారు ఇట్లాగే అంటూ ఉంటారు అనే ఉదాసీనం వహించకుండా ట్రెజరీ బెంచెస్ వారు కూడా చెబుతున్న విషయాలను కాస్త గమనించాలని కోరుతున్నాను. ఈ హౌసులో ఉన్నటువంటి వాళ్ళు చాలా వరకు రైతులే, రైతులు పడుతున్న ఇబ్బందులు కూడా వారికి తెలుసు. అయితే పెద్ద రైతులకు, మంత్రులకు ఆ ఇబ్బందులు తాత్కాలికంగా అర్థం కాకపోవచ్చు. కాని ఇతర సభ్యులకు ప్రజలకు ఆ ఇబ్బందులు, కష్టాలు అర్థం అవుతున్నాయి. ఈ పరిస్థితులలో ఈ ఆహార సమస్యను తీర్చాలి అంటే కేవలం ఏదో ఒక మంత్రి ఆ సమస్యను పరిష్కరించవేడు. కాబట్టి ఖచ్చితంగా ఈ సమస్యను అర్థం చేసుకొని ఇప్పుడే కాదు భవిష్యత్తులో కూడా దీనిపైన ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన విధానాన్ని అవలంబించవలసిన అవసరం ఉంది. కాబట్టి విజ్ఞానులైన వాళ్ళందరినీ ఒకచోట సమావేశపరచి వాళ్ల అభిప్రాయాలను తీసుకొని ఒక విధానం తప్పకుండా తీసుకొని వాని తద్వారా ప్రజలకు ఇటు రైతుకు లాభం చేకూరేటువంటి గిట్టుబాటు ధరలు ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని సాధ్యమైనంత త్వరలో చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటాను.

శ్రీ యం. ఓంకార్ (నరసంపేట) :—అధ్యక్షా, ఆహార ధాన్యాల వ్యాపారాన్ని జాతీయము చేయడము గాని చౌక ధరలకు అమ్మించడము గాని ప్రభుత్వము యొక్క ప్రాథమిక పాలసీతో ముడిపడి వుంది. అది మనకు తెలిసిన విషయమే. ఆర్థిక శాస్త్రములో ఏ మాత్రము ప్రవేశమున్నవారికి కూడా తెలుసు ఏ దేశములో జరుగుతున్నటువంటి ఇట్టి వస్తువుల విలువ కన్న వెండి బంగారం విలువ కన్న మించి ఎక్కువగా నోట్లను అచ్చుగుద్ది వినియోగములోకి తీసుకొనివెడమువల్ల ధరలు పెరిగిపోతున్నాయి. అది పారిశ్రామిక రంగానికి వ్యవసాయ రంగానికి కూడా వర్తిస్తుంది. దానికితోడు అన్ని రంగాలలో మన దేశములో వ్యాపారము గుత్త పెట్టుబడిదారుల చేతిలో ఉంది. పారిశ్రామిక ప్రయోజనాలు వ్యవసాయ ప్రయోజనాలు తప్పనిసరిగా ఈ గుత్త పెట్టుబడిదారుల చేతిలోవున్నవి. వారు సహజముగా తమ ప్రయోజనాల నిమిత్తం పారిశ్రామిక వ్యవసాయ రంగములో ధరవరలను మార్కెట్‌లో ఒడుదుడుకులు సృష్టించి మామూలుగా చిన్నకారు మధ్యతరగతి రైతుల నడుము విరగగొట్టివారు, ఆ ఫలితముగా

ఆ రైతులు తమ భూములను పోగొట్టుకునే దుస్థితికి వచ్చారు. వారిని అట్లా చేయడము జరిగింది. అంటే ఒక మాటలో చెప్పాలంటే ఇది పెట్టుబడిదారులయొక్క ప్రభుత్వ పరిపాలన మూలంగా జరుగుతున్నటువంటి దుస్థితి. నిజముగా ఈ సమస్య పరిష్కారము కావాలంటే అసలు మూలమట్టంగా, పెట్టుబడిదారీ విధానాలను, సామ్రాజ్యవాదులతో మిలాఖాత్ అయి సాగిస్తున్న విధానాలను రూపుమాపవలసి వుంటుంది. అది లేకుండా ఎంత చెప్పినా అది కేవల శోష అవుతుంది తప్ప మరొకటి కాదు. అయితే అది ఒకేసారి రద్దు అయ్యే పరిస్థితి లేదు. కాని అట్లా పూర్తిగా రద్దు అయ్యేవరకు, ఏ మేరకు అయితే ఆ మేరకు ప్రజలకు ప్రయోజనాలు కల్పించడం అవసరము. ఆ విధంగా చేయాలన్నప్పుడు. మొత్తము గుత్త వ్యాపారాన్ని తొలగించి ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టాలని మా పార్టీ మొదటి నుండి కోరుతున్నది. ఆ విధంగా చేపట్టే మార్గాలను పద్ధతులను ఆన్వేషించవలసి వుంటుంది. ఇటీవల ప్రభుత్వము తీసుకొన్న చర్యలు కొన్ని వున్నవి. జిల్లాలో చిన్న రైతులు ధాన్యము అమ్మినప్పుడు ఒక కనీస రేటు నిర్ణయము చేయబడింది. రేటు కచ్చినప్పుడు వారి నుండి ఖచ్చితముగా కొనడానికి మార్కెటింగు సొసైటీ పూర్తిగా బాధ్యత తీసుకోవడము లేదు. వరంగల్ మార్కెటింగు సొసైటీకి సంబంధించి నాకు ప్రత్యక్షంగా అనుభవము వుంది. ప్రభుత్వము నిర్ణయించిన రేటుకన్న అధిక ధర చెల్లించి వర్తకులు కొంటున్నారు. ప్రభుత్వ ఆర్డర్సు డిఫై చేస్తున్నారు. రైతులకు మూడు నాలుగు రూపాయలు ఎక్కువ చెల్లించడముతో వారు అమ్ముకొంటున్నారు తరువాత వర్తకులు ఆ ధాన్యాన్ని నిలువచేసుకొని ఆ రేటు మీద పది రూపాయలు పెంచి అమ్ముకొని వారు అధిక లాభాలను ఆర్జించుకుంటున్నారు. ఎక్కడ ఏ గోడౌన్‌లో ఎంత ధాన్యము ఉంటుందో ప్రభుత్వము దగ్గర లెక్కలు వున్నవి. భూస్వాములు గడిలెల్లో ఎంత ధాన్యము నిలువ చేసుకుంటారో ప్రభుత్వము దగ్గర ఉంటుంది వాటిని ఎందుకు ప్రొక్యూర్ చేయడములేదు. ప్రొక్యూర్‌మెంట్ అని పేరు చెప్పి మధ్య తరగతి సన్నకారు రైతులనుండి తీసుకొంటున్నారు. అసలు భూస్వాముల నుండి పెద్దవాళ్ళనుండి ధాన్యము ప్రభుత్వమే తీసుకుంటే ఏ ఒడుదుడుకులు లేకుండా పేదవారికి వ్యవసాయ కార్మికులకు సరసమైన ధరలకు అందజేయడానికి వీలు కలుగుతుంది. అసలు ప్రభుత్వము తన చేతిలో తగినన్ని నిలవలు వుంచుకోవలసిన అవసరము వుంటుంది. అప్పుడే పై స్థాయి వర్తకులు పెంచే ధరలను అదుపులో పెట్టడానికి ఆస్కారము వుంటుంది. వాటి కొరకు ఏమైనా చర్యలు వున్నవా అంటే లేవు. నిజము చెప్పాలంటే ప్రభుత్వము తన స్వంత బాధ్యత మీద స్టేటు ఫార్మింగ్ చేపట్టి ఆ విధంగా చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ క్షేత్రాలు వుండాలి. వాటి ద్వారా అధికోత్పత్తి జరిపించి ఆ నిలవలు వుంచుకోవలసిన అవసరం వుంది. రెండవది భూస్వాముల వద్ద వున్న నిలవలను ప్రభుత్వము తీసుకోవాలి. మూడవది గోడౌన్స్‌లో వున్న గుత్త వ్యాపారుల ధాన్యాన్ని తీసుకోవాలి. నాలుగవది, కిల్లాలు రావడానికి ముందు ఒకసరసమైన పద్ధతిలో—పచ్చి ధాన్యము కొన్నప్పుడు తరువాత నిలువ చేయడానికి అన్నప్పుడు, ఆ తరుగు ఏదైతే పోతుందో ఆమేరకు

లేదా వుండేట్లు ధరలు నిర్ణయించి కొని ప్రభుత్వము చేతిలో పెట్టుకుంటే, చిన్న వర్తకులు అధిక ధరలకు పెంచడానికి వీలులేని విధంగా వుంటుంది, ఈ రకమైన పద్ధతిని ప్రభుత్వము చేపట్టవలసిన అవసరముంది. అది చేయకుండా, గత్త వ్యాపారస్తులమీద ఖచ్చితమైన చర్యలు చూస్తామనడమీద నిర్దాక్షిణ్యమైన చర్యలు తీసుకోవలసి వుంటుంది. దానికొరకు ప్రభుత్వము సిద్ధపడాలి. అంతేగాదు, వారి వ్యాపారిక వస్తువుల ధరలు చేతులో పెరుగుతూవుంటే, ధాన్యము ధరలు పెరగకుండా వుండడము కష్టమైన పని. మార్కెట్లో ఒక దాని ధర పెరిగినప్పుడు రెండవ దాని ధర పెరుగుతుంది. మొన్న బడ్జెట్లో కేవలము వంటి సబ్సిడీ పన్ను వేశామన్నారు, బట్టల సబ్సిడీ మీద లేదన్నారు, ఓనోవానికి వుపయోగపడే సిగరెట్ల మీద పన్ను వేశామన్నారు అని కాగితము మీద నిజమే అనిపిస్తుంది లేదా కనబడదు, కాని మార్కెట్లో అన్నిటి మీద పెరుగుతుంది. ఒక వస్తువు ధర పెరిగినప్పుడు యింకొక దాని ధర పెరగకుండా వుండడం అసాధ్యం అవుతుంది. అందుకని ప్రభుత్వము ధరల విషయములో పునరాలోచన చేసుకోవలసిన అవసరముంటుంది. నేను చెప్పినట్లుగా నాలుగు విధాల ఖచ్చితమైన చర్యలు తీసుకోవడము ద్వారా ఈ పని సాధ్యము అవుతుంది కాబట్టి ఈ తీర్మానాన్ని నేను సంపూర్ణంగా బలపరుస్తూ, యిప్పటికైనా టోకు వ్యాపారాన్ని ప్రభుత్వము తన చేతిలోకి తీసుకోవాలి, ఆహార ధాన్యాల రంగములో ప్రభుత్వము కొంత సబ్సిడీ యిచ్చి అయినా సరే పట్టణాలలో పల్లెల్లో వేదవారికి 75 పైసలకు కిలో చొప్పున బియ్యం, జొన్నలు, యితర ధాన్యం అమ్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :— అధ్యక్షా, ఈ తీర్మానము ఈ సభలో వున్నటువంటి సభ్యులయొక్క రాజకీయ విధానాల గురించి తెలుసుకోవడానికి అద్దం లాంటిది. వారు వారు చెప్పినటువంటి మాటలకు కట్టుబడి వుండి అమలు పరుస్తారా లేక ఏమి చేస్తారు అనేదానికి చాలా నిర్దిష్టంగా అర్థము చేసుకోడానికి వుపయోగపడింది. కాంగ్రెసు తరపున మాట్లాడినటువంటి గౌరవ సభ్యులలో, పార్టీ యిది వరకు, ప్రకటించినటువంటి విధానాలకు కట్టుబడి నిజాయితీగా నిలబడినటువంటి వారు సిద్ధిపేట నుండి వచ్చిన ఒక గౌరవ సభ్యులు మాత్రమే కనబడినారు ఈ తీర్మానము, కాంగ్రెసు పార్టీ బెంగళూరు ఎ. ఐ. సి. సి. లో తరువాత తమ ఎన్నికల ప్రణాళికలో చేసినటువంటి తీర్మానాలకు ఎక్కడ కూడా పొల్లు మాట గాని భిన్నత్వం గాని లేదు. ఆ పార్టీ పేరుతో ఎన్నికలయి యిక్కడకు వచ్చిన తరువాత పార్టీ ప్రకటించిన విధానాలకు వ్యతిరేకముగా పని చేయకుండా కాస్త జాగ్రత్త పడడము ఆ పార్టీ నాయకులకు పార్టీలోని పెద్దలకు కూడా అవసరము వుందని మనవి చేస్తూన్నాను.

మిస్టర్ చైర్మన్:—సిద్ధిపేట వారు దొమ్మాట నుండి.....

శ్రీ వి. శ్రీకృష్ణ :—అదే దొమ్మాట నుండి వచ్చిన సభ్యులు. పోతే ఆహార ధరలు, జీవిత అవసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి అనే మాటను

ఆర్థిక శాఖా మంత్రిగారు అంగీకరించారు. కాని మేము ఏమి చేయలేకపోతున్నామని ఆశక్తతను వెలిబుచ్చారు. 24 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత వరసగా అధికారములో వుండి, 10 సంవత్సరాలు ప్రణాళికలను చేపట్టి అమలు పరిచికూడా ఈ రోజున అశక్తతను వెలిబుచ్చడానికి కారణము ఏమిటో వెనక్కు తిరిగిపరిశీలించుకోండి. అన్నిరకాల ప్రయత్నాలు చేశారు మిక్సెడ్ ఎకానమీ అన్నారు, సోషలిస్టు తరహా సమాజం అన్నారు, ఫ్రీ ట్రేడ్ అన్నారు, పార్షల్ కంట్రోలు పెట్టారు. అనేక పద్ధతులు అయిన తరువాత చివరకు ఒక విధానం రూపొందించడానికి అధికారపార్టీ వచ్చిన తరువాత అమలు పెట్టడానికి అనేక ఆటంకాలు చెబుతున్నారు. ఇది కేంద్రముతో సంబంధించిన విషయమని మా కాళ్లు చేతులు కట్టివేయబడ్డాయని చెబుతున్నారు. నేనుకూడ ఒక విషయం నిర్దిష్టముగా చెబుతున్నాను దానికి సూటిగా సమాధానం చెప్పాలి. భూ సంస్కరణలు అమలు జరపాలని అఖిలభారత కాంగ్రెసు కమిటీ, కేంద్రప్రభుత్వ సలహా సంఘాలు రాష్ట్రప్రభుత్వాలకు ఆదేశాలు పంపాయి. అవి అమలుజరిపి నీతి నిజాయితీ నిలబెట్టుకొన్నటువంటి కాంగ్రెసు ప్రభుత్వం ఏ రాష్ట్రంలోనూ లేకపోయింది. భూ సంస్కరణలను అమలుపెట్టే ఖ్యాతి కేరళలో కమ్యూనిస్టుపార్టీ అచ్యుత మీనన్ ప్రభుత్వం. కార్మికుల హక్కులు కాపాడతామని వాగ్దానాలు చేశారు. కంపల్సరీ గ్రాట్యుయిటీ స్కీమును ఆర్డినెన్సుద్వారా 15 రోజులలో జారీచేయగలిగిన ఖ్యాతి కేరళలో కమ్యూనిస్టుపార్టీ అచ్యుతమీనన్ ప్రభుత్వం. ఆహారధాన్యాల టోకువ్యాపారం జాతీయం చేస్తామని తీర్మానాలు చేశారు. అది చేయటానికి ఆటంకం ఉందని ఆర్థికశాఖా మంత్రిగారు చెబున్నారు. దానిని 15 రోజులలో శాసనసభా సమావేశాల్లో ముందు ఆర్డినెన్సుద్వారా ఫుడ్ కార్పొరేషనుకు ఆహారపదార్థాలు హేండోవర్ చేసి బాధ్యత వప్పగించి ఆరకంగా సమస్యా పరిష్కారం చేయడానికి పూనుకొన్న ప్రభుత్వం కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం. వాగ్దానాలు చేయడం కాంగ్రెసుగుంతు. 24 సంవత్సరాల అనుభవం తరువాత ప్రజల వత్తిడిద్వారా కాంగ్రెసు అంగీకరించిన విధానాలను ఆచరణలో పెట్టడం అది మరొకరివంతు. ఆవిధంగాచేసి మార్చి వేరే ఆచరణలో పెట్టడం కాంగ్రెసు నంతు. దానిని పరిశీలించమని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రం ఆహారపదార్థాలు అధికపంటలు పండే ప్రాంతం. సర్ప్లస్ స్టేటు. ఇతర రాష్ట్రాలకు ధాన్యంపంపే శాపాతు మనకు ఉంది. కాని ప్రజలకు తిండిపెట్టడానికి మనకు శక్తిలేదు. ఎందుకు యీ విషయం వచ్చింది? అనుసరించే విధానం ఏమిటి? రైతు ధాన్యాన్ని కళ్లంలో అమ్ముకొంటాడు. ఎవరు అమ్ముకొంటారు? కొంతమంది, రైతులు, రైతులు, రైతులు అనిచెప్పి రైతులకు చాంపియన్సుగా మాట్లాడుతున్నారు. ఏ రైతులు? రాజా ఆఫ్ చల్లపల్లి రైతా? రాజా ఆఫ్ బొబ్బిలి రైతా? రాజా ఆఫ్ వెంకటగిరి రైతా? వంతల ఎకరాలు పెట్టుకొన్న భూస్వాములు రైతులా? చిన్న రైతులమంచి

కళ్లములో కొని తమ ధాన్యంతో కలిపి గాదెలలో నింపి నవంబరుదాకా తీయకుండా, యిలాగా జనాన్ని చంపి ఇబ్బందులలో పెట్టి ప్రభుత్వాన్ని దివాళా తీయించి దొంగచాటుగా బ్లాక్‌లో రూపాయకు 5 గిద్దలు అమ్ముకోవచ్చారంతా రైతులా? కళ్లములో కక్కుర్తికి కిస్తులు కట్టుకొనుటకో వ్యవసాయ ఖర్చుల కోసం చేసిన అప్పులు తీర్చుకొనుటకో అమ్ముకొంటాడు. ఆ రైతు అమ్ముకొనే టప్పుడు ధర ఉండదు రూ. 66 లు ఉంటుంది కాని బియ్యం కొని దాని అమ్మేవారికి రూ. 78 లు ధర. మధ్యన రూ 42 లు దళారీలు కొల్లేస్తున్నారు. అందువల్ల ప్రభుత్వం ఎక్కడ పొరపాటు చేస్తున్నదంటే—మార్కెటబుల్ సర్‌ప్లస్ అంటూ ఎంత ఉన్నదో అంచనా వేసుకొని ఆ సర్‌ప్లస్ అంతా ప్రభుత్వ చేతుల్లోకి తీసుకోండి. తీసుకొనడానికి డబ్బు లేదనడం పొరపాటు. నేషనలైజ్ బ్యాంక్సునుంచి దొంగవ్యాపారం చేయడానికి చట్టా వ్యాపారం చేయడానికి లోన్సు యిస్తున్నారు. మొన్నామధ్యన్సును 150 కోట్లు యిచ్చారు గత సంవత్సరం. ఆ డబ్బు యివ్వకుండా అది మీ చేతుల్లో పెట్టుకోండి. రైతు ధాన్యం అమ్మేచోట మార్కెటబుల్ సర్‌ప్లస్ అంతా మీ చేతుల్లోకి తీసుకొని మీరు నిల్వ చేయండి. ఫుడ్ కార్పొరేషనో లేక యింకొకటి పెడతారో పెట్టి చేయండి. రౌతు మెత్తనైతే గుర్రం గంతు లేస్తుంది. ప్రభుత్వం అసమర్థంగా ఉంటే అన్ని సంస్థలూ యిట్లానే యిబ్బందులు పడుతుంటాయి. మీ అమ్ము తప్పుతుంది. మీకు సవారీ చేయడం చేతకాదు. మెతక రౌతులు. వారినుంచి రెండు రూపాయలు, నాలుగు రూపాయలు డబ్బులు పుచ్చుకొని మెతక పడిపోతున్నారు. మీరు ధాన్యంలో 50 పర్సెంటు తీసుకొని 50 పర్సెంటు మిల్లర్సుకు వదులుతున్నారు. వారికి ధర నిర్దిష్టముగా యివ్వకేసు. వారిని యిష్టము వచ్చినట్లు అమ్ముకోమన్నారు. వారికి వచ్చిన కొరత ఎట్లా పూడ్చుకోవాలనేది వారు మిగతా బియ్యాన్ని అధిక ధరలకు ఎగుమతి చేసుకొని యిష్టము వచ్చినట్లు అమ్ముకోమన్నారు. మొట్ట మొదట కళ్ళీ, దేశానికి దగా, ప్రజలకు దగా, చివరకు ఆర్థిక విధానాల్లో దగా. కొంత కాలం ఆయినతరువాత ధాన్యం మళ్ళీ కావాలంటే ఇన్‌సెంటివ్ స్కీము అని చెప్పి రెండు వాగన్సు మాకు యిస్తే మూడు వాగన్సు మీరు ఎగుమతి చేసుకోమన్నారు ఈ విధంగా ఆర్గనైజ్డ్ దొంగ మార్కెటును ప్రోత్సహించి ఆ రకంగా యిష్టము వచ్చినట్లు అమ్ముకొనేందుకు అవకాశం యిచ్చినందున ధాన్యం అడుగులో వుండదు. నవంబరు వచ్చేలప్పటికి చౌక డిపోలో బియ్యం ఉండవు. సత్యాగ్రహాలు, నిరశనవ్రతాలు, నిరాహార దీక్షలు తప్పనిసరి అయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి ఇక పంచదార వుంది. 60% గవర్నమెంటు తీసుకొంటుంది. 40% వారి యిష్టము వచ్చినరేటుకు అమ్ముకోవచ్చును. 1 ఆ 60 పర్సెంటులో, అమెరికాకు ఎంతకు అమ్ముతున్నారు? మన దేశంలో పంచదార మన పౌరుడికి, జీవ ప్రజలకు కిలో రూ. 8½ అయితే అమెరికాను 22½ పైసలు, ఒక సంవత్సరం 55 పైసలు, ఆ వస్తం ఎవరు భరించాలంటే 66-67, 65-66లో కేంద్ర ప్రభుత్వం మిల్లు యజమానులకు

నష్ట పరిహారం క్రింద సంవత్సరానికి 22 కోట్లు చెల్లించలేదా? కనీసం యిది పరిశీలిస్తున్నారా? ప్రభుత్వం 60 పర్సెంటు తీసుకుని, మిగతా 40 పర్సెంటు మార్కెటులో యిష్టంవచ్చిన రేటుకు అమ్ముకోమంటే కొద్ది కొద్దిగా విడుదల చేస్తూ, కిలో రు. 3½కు అమ్మతుంటే యిట్లాంటి పరిస్థితిని అదుపులో పెట్టాలంటే ఏదో ఒకటి చేయాలి. నేను కొన్ని నిర్దుష్టమైన సూచనలు చేస్తున్నాను ప్రభుత్వం ఆలోచించమని కోరుతున్నాను. ఫుడ్ కార్పొరేషన్ గోడౌన్స్ కొన్ని కోట్లు ఖర్చుపెట్టి కట్టారు. నిలవ చేసుకొనడానికి ఉన్నవి. ఇంకా కావాలంటే కట్టండి. మార్కెటబుల్ సర్ప్లస్ అంచనా వేయండి. చిన్న రైతులను మినహాయించండి. సంవత్సరానికి సరిపడి ఉన్నవారిని వ్యవసాయ ఖర్చులకు కూలీలకు యిచ్చుకోనుటకు ఎంత ఉంటుందో అట్లాంటి రైతులను లెవీప్రొక్యూర్ మెంటునుంచి మినహాయించండి. మొనాపలీ ప్రొక్యూర్ మెంటు ప్రభుత్వం తీసుకోండి. అధిక ధాన్యం పండించి నిలవచేసి దొంగ మార్కెటు చేసేవారినుంచి మార్కెటబుల్ సర్ప్లస్ అంతా స్వాధీనం చేసుకోండి. బ్యాంక్సులో డబ్బుతో కొని గోడౌన్స్‌లో నిలవచేయండి. తరువాత జనాభా లెక్కలు తీయండి. కో ఆపరేటివ్ సొసైటీస్, మల్టీ పర్పస్ కో ఆపరేటివ్ సొసైటీస్ ఉన్నాయి. వాటిని అదుపులో పెట్టే శక్తి లేదు; అంతా దిగమింగడమే. మన రాష్ట్రంలో ప్రతి జిల్లాలో 3 లక్షలు, రెండ్మిది లక్షలు, 18 లక్షలు కూడా నష్టం వచ్చిన సొసైటీసును గురించి అజమాయిషీ పెట్టి, డిస్ట్రిబ్యూషన్ మెకానిజమ్‌గా చౌక డిపోలలో ఆ కోఆపరేటివ్ సొసైటీసులో సైమల్టేనియస్‌గా మార్కెటులో పెట్టాలి. నిలవ చేసిన ధాన్యాన్ని మిల్ ఓనర్సుకు ఒక రేటుయిచ్చి వర్కింగ్ చార్జెస్ యిచ్చి బియ్యం చేయించాలి. కో ఆపరేటివ్ మిల్సు ఉన్నాయి. వాటి ఫంక్షనింగు తెలుసు, అవి దివాళా తీస్తున్నాయి.అవి అడ్జస్టు అవుతున్నాయి. వర్క్ చేయలేరు. అక్కడ వర్కింగ్ చార్జెస్ యిచ్చి బియ్యం చేయించి సరసమయిన ధరలకు కావాలంటే సబ్సిడైజ్ చేసి చౌక డిపోల ద్వారా అందేట్లు చేయండి. రైతుకు తప్పనిసరిగా మేలు చేయండి. వ్యాపార పంటల గురించి చూస్తే దివాళాఎత్తే ధరలు. మొనాపాలిస్టును కొట్టేస్తున్నారు. వారికి న్యాయమైన ధరలు వచ్చేటట్లుగా చేయండి. వారికి యిచ్చే ఎరువులకు ధర రైజ్ చేశాము. వారికి ఏరకమైన ఎరువులు కావాలో అవి ఇవ్వమనండి. పెస్టిసైడ్స్ యివ్వమనండి, కావలసిన వ్యవసాయ పరికరాలు యివ్వమనండి, కావలసిన విత్తనాలు యివ్వమనండి. నీటి సౌకర్యాలు కలిగించమనండి. గిట్టుబాటు అయిన ధర నిర్ణయించి నాలుగు రూపాయలు పెచ్చు యిచ్చినా 40 యిచ్చినా 45యిచ్చినా అభ్యంతరం లేదు. ఆ రకంగా సామాన్య రైతుకు, చిన్న రైతుకు ధర గిట్టుబాటు కావాలి. కాని యీ ఎక్కువ రేటు ఎవరు తింటున్నారంటే మధ్య దళారీలే విపరీతంగా తింటున్నారు. వరి రు. లు రైతుకు ఇస్తే 42 రు. లు మధ్య దళారీలు కొట్టేస్తున్నారు 4 రూపాయలు గవర్నమెంటుకు వస్తుంది. ఇది జాగ్రత్తగాపరిశీలించి సరియయిన పద్ధతిలో అనులుజరపాలి. కాంగ్రెసు ప్రభుత్వం తమడిక్లేర్డు పాలసీలు అమలుజరపవలసిన బాధ్యత ఉన్నది. స్వతంత్రము

వచ్చిన 25 సంవత్సరాల తరువాత కూడా జనానికి తిండి తిప్పలు లేకుండా ధరలు పెంచి జనాన్ని పొట్టలుకొట్టే సమస్యగానే ఉన్నది. దీని పరిష్కారాని యీ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలి. అవసరమయితే ప్రభుత్వానికి బలము యిస్తున్నాము, శక్తి యివ్వబోతున్నాము. ఇది కేంద్ర సమస్య అని చెప్పి నిన్న మీ ఆశక్తత వెలిబుచ్చారు. మీ ఆశక్తత పోగొట్టుకోవాలంటే కేంద్రం ఇంటర్ వీన్ అయి మీకు సహకారం చేసి,మేము కూడా యిది అమలు జరపడానికి తోడ్పడాలంటే దీనిని ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమలుజరపడానికి పూనుకోవాలని మీ అందరికీ మనవిచేస్తున్నాను. దీనితోబాటు మరొకటి చెప్పాలి. బాంకు క్రెడిట్ మీ అదుపులోపెట్టుకోవాలి. ఎవరికీకూడ బ్యాంకులలోఉన్న డబ్బును ప్రజలకు అవసరమైనవస్తువులను కొని దాచే అవకాశం యివ్వకూడదు. ప్రొడక్షన్ ఓరియంటెడ్ క్రెడిట్ పాలసీ ఉండాలి. ఉత్పత్తి పెంచేవారికి క్రెడిట్ యివ్వాలి. ఉత్పత్తి అయిన సరుకును దాచి ధరలు పెంచే వారికి ధనాన్ని యివ్వకుండా బాంకు క్రెడిట్ పాలసీని కంట్రోలు చేయకపోతే బాంకు ఎందుకు నేషనలైజ్ చేశామో ఆ పర్పస్ నెరవేరలేదు. డిస్ట్రిబ్యూషన్ మెకానిజమ్ ఆర్గనైజేషన్ మీద పాప్యులర్ కమిటీస్‌ను వేయాలని సలహా యిస్తున్నాను. రైతుల నుంచి ప్రొక్యూర్‌మెంట్ లోను, తరువాత చౌక డిపోల ద్వారా—డిస్ట్రిబ్యూషన్ లోనూ, యితర క్రానుు ఇబ్బందులు ఎందుకు వస్తున్నాయంటే ఆఫీసర్స్ మెత్తదనాన్ని బట్టి లంచాలతో అవకారం చేస్తుంటే ప్రభుత్వ పాలసీలను శాబటేజ్ చేస్తుంటే ఆ శాబటేజ్ జరగకుండా పీపుల్స్ యింటరెస్టులో ప్రభుత్వం నిలబడాలంటే పాప్యులర్ కమిటీస్ యనైజ్డ్ కమిటీస్ నిర్మాణము చేసి వాటి అజ్మాయిషీ క్రింద ప్రొక్యూర్‌మెంట్ మెకానిజమ్, డిస్ట్రిబ్యూషన్ మెకానిజమ్ జరగాలి. గవర్నమెంటు ఆఫీసర్స్ కూడ కలసి పాపులర్ కమిటీస్‌కు వైటేజి ఉండేట్లు చేసి ఆ రకంగా అజ్మాయిషీ చేస్తే యీ విధానం సక్రమంగా అమలుజరుగుతుంది. ప్రభుత్వం మమ్మల్ని నిర్దుష్టమైన సూచనలు చెప్పమంటారు. మేము యివాళ ప్రజల జీవితానికి ముఖ్యమైన సమస్యల మీద నిర్దుష్టమైన సూచనలు చేస్తున్నాము. నిర్దుష్టమైన సూచనలు చేస్తూ దానికి అనుగుణ్యమైన తీర్మాణం పెట్టినందుకు మమ్మల్ని అభినందించవలసినదిగా కోరుతూ యీ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించమని కోరుతున్నాను. ఇది పరీక్ష కాబోతున్నది. దీనివల్ల ఎవరు ప్రజలకు అనుకూలమో, ఎవరు వ్యాపారస్తులకు అనుకూలమో తెలుస్తుంది. ఈ తీర్మానాన్ని ఎవరు బలపరుస్తారో, ఎవరు వ్యతిరేకిస్తారో దానిని బట్టి మన జాతకాలు బయట పడతాయని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నారు.

శ్రీ ఏవెంచ్. సుబ్బాగాయుడు :-అధ్యక్షా, ఈ తీర్మానంపైన 14 మంది మాట్లాడారు. చాలా సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం అమలులో ఉన్నటువంటి విధానం గురించి దానికి సంబధించి మార్పులు అవసరం గురించి మనవిచేశారు. శ్రీకృష్ణ గారు చెప్పినట్లు మనరాష్ట్రం ఆహారోత్పత్తి కిసంబంధించినంతవరకు మిగులురాష్ట్రం.

మన అవసరాలు తీర్చడమే కాకుండా యితర రాష్ట్రాల అవసరాలు కూడ తీరుస్తూ వచ్చిన విషయం అందరికి తెలుసు. కాకపోతే-అప్పుడప్పుడు వరదలు, అనావృష్టి పరిస్థితులు వచ్చినప్పుడు కాస్త మనం యిబ్బందులకు గురికావలసిన అవసరం ఏర్పడుతూ వచ్చింది. ఇతర రాష్ట్రాలలో ఆహారోత్పత్తి పెరుగుదల అయినట్లుగా మన రాష్ట్రంలో కాలేదనేది యదార్థమే. మనం మన రాష్ట్ర అవసరాలే కాకుండా యితర రాష్ట్ర అవసరాలు తీర్చేటప్పుడు యిక్కడ చౌక దుకాణాలు గాని, సబ్సిడీతో అందచేయవలసినటువంటి అవసరాలుగాని చాలా పరిమితకారిగా ఉంటాయి. ఈనాడు ఏర్పడిన ప్రత్యేక పరిస్థితులవల్ల, అనావృష్టి పరిస్థితులవల్ల చౌక దుకాణాలు ఏర్పాటు చేయడం జరిగింది. సబ్సిడీతో రూపాయికి కిలో బియ్యం అందజేస్తున్నాము. సబ్సిడీ క్రింద ప్రభుత్వం కోటి రూపాయలు భరిస్తున్నది. ఈ చౌక దుకాణాల అవసరం ఎందుకు వచ్చిందనేది మీకందరికి తెలుసు. అనావృష్టి పరిస్థితులు, పోయిన సంవత్సరం ఎక్కువ ధాన్యం మన రాష్ట్రం నుంచి యితర రాష్ట్రాలకు ఎగుమతి చేసిన కారణం చేత—యీ పరిస్థితులు వచ్చాయి. అందువలన రూపాయకి కిలో బియ్యం అందజేస్తున్నాము. ప్రతిపక్షసభ్యులు ఒక వైపున యీ ఫుడ్ కార్పొరేషన్ వైట్ ఎలిఫెంట్‌గా ఉన్నదని చెబుతూ, యీ వ్యాపారం ప్రభుత్వమే చేపట్టాలి అంటున్నారు. ప్రభుత్వం సేకరిస్తున్న ధాన్యం ఎఫ్. సి. ఐ. ద్వారా చౌక దుకాణాల ద్వారా ప్రజలకు అందజేస్తున్నప్పుడు—ప్రొక్యూర్ చేసేటప్పుడు యిస్తున్న ధాన్యం విలువకు యిక్కడ కన్‌జూమర్‌కు ఇస్తున్న ప్రయిజ్‌కు మధ్య 20 రూపాయలు తేడా ఉంటున్నదని ప్రతిపక్షసభ్యులు ఒక వైపున విమర్శ చేస్తున్నారు. ఇందువల్ల ధరలు పెరుగుతున్నాయని, కన్‌జూమర్‌కు ఎక్కువ ధరకు యిస్తున్నారని చెబుతున్నారు. ఈ వ్యాపారం అంతా జాతీయం చేసి ఎఫ్. సి. ఐ. కి యిస్తే—యీ ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జెస్, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు—యివన్నీ కన్‌జ్యూమర్స్ భరించవలసి ఉంటుంది.

శ్రీ బి. రత్నసభాపతి :—ఏఫ్. సి. ఐ. రైతుల దగ్గర నుంచి ప్రొక్యూర్ చేస్తున్నారు, కొనుగోలు చేస్తున్నారు. వారు క్వింటాల్‌కు ఎంత ఇస్తున్నారు? కన్‌జూమర్‌కు ఎంతకు అమ్ముతున్నారు? ఈ మధ్యలో ఎఫ్. సి. ఐ, నెంబర్ అఫ్ వెరైటీస్ ఆఫ్ చార్జెస్ లెక్కకట్టి, కిలో 75 పైసలకు కొనుగోలు చేసి కాన్‌జూమర్‌కు కిలో 1.25 పైసలకు అమ్ముతున్నారు. ఇంత పెద్ద డిఫరెన్స్ కన్‌జూమర్ పైన వేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జెస్ ఎంత అవుతున్నవో చెప్పండి. వారు తీసుకువచ్చిన కాపిటల్‌కు ఇంటరెస్ట్ ఎంత అవుతున్నదో చెప్పండి. ఈ రకంగా వేసిన పెద్ద పెద్ద చార్జెస్ ఎవరికి యిస్తున్నారు. ఎందుకు యిస్తున్నారు అన్న విషయం మంత్రిగారు తెలియచేస్తే బాగుంటుంది. వారు చేస్తున్న ఎడిషనల్ ఎక్స్‌పెండిచర్ భారం కన్‌జూమర్స్ పైన వేయటం ధర్మమా, న్యాయమా, అని అడుగుతున్నాను. ఆ చార్జెస్‌కు ప్రభుత్వం సబ్సిడైజ్ చేసి, కన్‌జూమర్స్‌కు సరసమైన ధరలకు ఎందుకు అంద చేయడం లేదని అడుగుతున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఫుడ్ కార్పొరేషన్‌లో ఓవర్ హెడ్ చార్జెస్ పెట్టి కన్‌జ్యూమర్స్‌కు ఎక్కువ ధరలకు యిస్తున్నప్పుడు ప్రభుత్వం ఏమి చేస్తున్నది? ఫుడ్ కార్పొరేషన్ సెంట్రల్ గవర్నమెంట్ ఆధీనంలో ఉన్నప్పుడు—గవర్నమెంట్ చేతిలో ఉన్న పని గవర్నమెంట్ చేయకపోతే—రాతు మెత్తన అయితే గుర్రము మూడు కాళ్ళతో చిందులేస్తుంది.

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—ప్రయివేటు వ్యాపారస్తుల కంటే గవర్నమెంట్ గాని, కార్పొరేషన్ గాని చేస్తే ట్రాన్స్‌పోర్ట్ చార్జెస్, గోడవున్ చార్జెస్ అవుతాయి. మనం పబ్లిక్ సెక్టారులో చూస్తున్నాము. ప్రయివేట్ వ్యాపారస్థులకు, గవర్నమెంట్‌కు కార్పొరేషన్‌కు—యీ చార్జెస్ విషయంలో ఎక్కడా పొందిక ఉండదు. ధరలు పెరుగుతాయి అన్నది నిర్వివాదాంశము. ట్రాన్స్‌పోర్ట్ చార్జెస్ కావచ్చును; గోడవున్ చార్జెస్ కావచ్చును; సూపర్ విజన్ చార్జెస్ కావచ్చును. ఇదంతా లెక్క వేసుకొంటే కార్పొరేషన్ గాని, ప్రభుత్వానికి గాని ఎక్కువ చార్జెస్ అవుతాయి. ప్రయివేట్ వ్యాపారస్థుడు మార్కెట్ రేట్ ప్రకారం అమ్ముతూ ఉంటాడు. అతనికి ఒకప్పుడు లాభం వస్తుంది, ఒకప్పుడు నష్టం వస్తుంది. గోడవున్స్ విషయంలో కార్పొరేషన్ ఖర్చులకు, వ్యాపారస్థులు పెట్టే ఖర్చులకు తేడా వస్తుంది.

శ్రీ బి. రత్నసభాపతి :—ఫాక్ట్స్ అండ్ ఫిగర్స్ యిచ్చి—రీజనబుల్ ఎక్స్ పెండీచర్ ఎంత యాడ్ చేయవచ్చును. అన్ రీజనబుల్ ఎక్స్‌పెండీచర్ ఎంత తీయవచ్చును—అన్నది కూడ చెప్పండి. ఫుడ్ కార్పొరేషన్ వారికి మొనాపలీ ఆఫ్ ప్రొక్యూర్‌మెంట్ యిచ్చి, కన్‌జూమర్ పైన యింత పెద్ద ఎత్తున యీ భారం వేయటము ధర్మమా? ఈ ఫుడ్ కార్పొరేషన్ వారికి అది యివ్వటంలో మీ ఉద్దేశ్యము ఏమిటి? కన్‌జూమర్స్ పైన ఎక్కువ ధరలు వేయటమా? లేక కన్‌జూమర్స్‌కు రీజనబుల్ ప్రైయిస్‌కు అందచేయటమా?

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—ఈ టోకు వ్యాపారం ప్రభుత్వమే చేసుకోవాలి. ఏఫ్. సి. ఐ. ద్వారా చేయాలి అంటే—మనం అనుభవంలో చూస్తున్నాము. ఎఫ్. సి. ఐ. వ్యవహారం మనం చూస్తున్నాము. ఏఫ్.సి.ఐ. చేసే వ్యాపారానికి, ప్రయివేట్ వ్యాపారస్థులు చేసే వ్యాపారానికి ఎక్కడా సంబంధం లేదు. ఎఫ్. సి. ఐ. ద్వారా చేస్తే ఖర్చు ఎక్కువ అవుతుంది. వినియోగదారులు ఎక్కువ భరించవలసిన అవసరం ఏర్పడుతుంది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ప్రభుత్వాన్ని నిర్వహించమంటే—తినేయమనా అర్థం.

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—సబ్సిడీ యివ్వడం అన్న ప్రశ్న లేదు. గుత్త వాపార్ం ఎఫ్. సి. ఐ. గాని, ప్రభుత్వం గాని తీసుకొన్నట్లయితే ఆఖర్చులు కన్‌జూమర్స్ భరించవలసి వస్తుంది. వ్యాపారస్థుల ద్వారా ఈ వ్యవహారం జరిగితే తక్కువ ఖర్చుతో—వినియోగదారులకు దొరుకుతుంది.

(శ్రీ) బి. రత్నసభాపతి :—ఇవాళ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానంవల్ల ఎవరికి లాభం కలుగచేస్తున్నారు? ఇటు ప్రొడ్యూసర్‌కు లాభం లేదు. అటు కన్‌జూమర్‌కు లాభం లేదు. ఎవరిని ప్రతికించటానికి ప్రభుత్వం యీ విధానం అవలంబిస్తున్నది?

(శ్రీ) సిహెచ్. సుబ్బారాయుడు :—ప్రభుత్వ విధానం అదికాదు. ఈ వ్యాపారాన్ని స్వాధీనం చేసుకొని, టోకు వ్యాపారం నడపడానికి ప్రభుత్వం సిద్ధంగాలేదు. ఆ పాలసీని అమలు పెట్టడంలేదు.

(శ్రీ) వి. శ్రీకృష్ణ :—కాంగ్రెస్ ప్రజలకు యిచ్చిన వాగ్దానాలు, తీర్మానాలు ఉన్నాయి. ఇప్పటికికూడ దానిమీద నిర్దుష్టమైన నిర్ణయం లేదు అని చెపుతున్నాను. నిన్నటిదాకా ఇందిరాగాంధి, సోషలిజం అని చేసిన ఉపన్యాసాలన్నీ, క్రిందనుంచి ప్రజలను ఉద్ధరిస్తాము అని ప్రకటించిన విధానాలకు వ్యతిరేకంగా ప్రకటిస్తున్నారు. ఉపన్యాసాలలో చెప్పేదానికి, యిక్కడ చెప్పేదానికి, తీర్మానాలకు, ఆచరణకు అన్నిటికి భిన్నం అని చెపుతున్నాను.

(శ్రీ) సిహెచ్. సుబ్బారాయుడు :—ప్రస్తుతానికి లేదు అని మనవి చేస్తున్నాను.

(శ్రీ) సి. పరశురామనాయుడు :—సోషలిజం పేరున ఎవరికి లాభం లేనటువంటి, అందరికి నష్టదాయకమైనటువంటి, అందరికి అప్రతిష్ట తెచ్చేటటువంటి పని చేయదగదు గదా?

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—ప్రస్తుతం అంటే ఎన్నేళ్లు? ఆలోచన అంటే ఆరు ఏళ్లు. ప్రయత్నం అంటే 12 ఏళ్లు ప్రస్తుతం అంటే.....

(శ్రీ) సిహెచ్. సుబ్బారాయుడు :—భాస్కరరావుగారు తెలిచ్చారు. అక్కడక్కడ గ్రామాలలో ఉండే కో-ఆపరేటివ్ సొసైటీస్ ద్వారా వారి అవసరాలకు కావలసిన ధాన్యాలను సేకరించుకొని నిలవలు పెట్టుకొని ఆ గ్రామాల అవసరాలు తీర్చుకొనేటట్లు క్రెడిట్ సొసైటీస్ కొంత ఫైనాన్స్ అందజేసినట్లయితే అది చాల సదుపాయంగా ఉంటుంది. అదిమాడల్‌గా ఒక తాలూకాలో ఒక జిల్లాలో ప్రవేశపెట్టినట్లయితే దాని ఫలితాలు మనం గమనించడానికి వీలు ఉంటుందని తెలిచ్చారు. ప్రకాశంగారు ఉన్నప్పుడు మద్రాసులో విక్రయదారుల, వినిమయదారుల సంఘాలను పెట్టాలని వారు చూశారు. ఆ రకంగా ఏ గ్రామానికి సంబంధించినంతవరకు ఆ గ్రామ అవసరాలు సంబంధించినంతవరకు అటువంటి సంస్థలు ఏర్పాటు, ఆ సంస్థల నిర్వహణ చేసినట్లయితే ప్రతి గ్రామానికి వారి అవసరాలు తీర్చడానికి వీలు అవుతుంది. దానిని గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుందని మనవిచేస్తున్నాము. ఎగుమతుల గురించి దొంగ రవాణా గురించి చెప్పారు. రవాణ చేసిన వారిని బిట్రగుంటలో పట్టుకొన్నది యింకా కేసు ఉన్నది. ఆ ధాన్యాన్ని స్వాధీనం చేసుకొన్నది కోర్టు. తిరిగి

దానిని రిమాండ్ చేసిన కారణంచేత కంప్లీట్‌గా డిస్‌పోజ్ చేయడానికి అవకాశం లేకుండా పరిస్థితులు ఏర్పడినాయి.

శ్రీ బి. రత్నసభాపతి :—బిట్రగుంట రైల్వేస్టేషన్‌లో కొన్ని వేల టన్నులు పట్టుబడినాయి. అక్కడ నిలుపుదల చేశారు. కోర్టుకు పోయింది. డిస్‌పోజల్ యిచ్చినారు. జడ్జిమెంట్ నాకు తెలియదు. నేను వినడం ఏమంటే—అది ప్రజలకు డిస్ట్రిబ్యూట్ చేయవచ్చునని. కోర్టువారి డెసిషన్ ప్రకారం గవర్నమెంట్ యిస్తున్నది. గవర్నమెంటువారికి చిక్కినటువంటి బియ్యం అంతా సక్రమమైనటువంటి పద్ధతిలో నిలవ చేయకపోవడంవల్ల హ్యూమన్ కన్‌సంప్షన్‌కు ఉపయోగపడనటువంటి పరిస్థితిలో ఉన్నదని, దానిలో బియ్యంకంటె పురుగులు ఎక్కువ అవుతున్నాయని వింటున్నాము. అది ఎట్లాగో దుర్వినియోగం అయిపోయింది. ప్రభుత్వం ధర్మమా అని లాభమో నష్టమో జరిగిపోయింది. ఆ బియ్యం ప్రజలకు అందజేసి ఉన్న ప్రజలను చంపకుండా రక్షించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—అది కోర్ట్ ప్రాపర్టీ. సెషన్ కోర్టులో రిమాండ్ చేశారు. తిరిగి శాంపిల్స్ తీసుకొని ఎనలైజ్ చేయాలని తీర్పు యిచ్చారు. హైకోర్టులో రివిజన్ పైల్ చేయడం జరిగింది. అందువల్ల యిప్పుడు ఏమి చేయడానికి అవకాశంలేదు.

శ్రీ సి. వి. కె. రావు :—బిట్రగుంట కేస్‌కు సంబంధించి దానిలో యిన్‌వాల్వ్ అయిన డీలర్స్ బ్రోకెన్ రైస్ అని మంచి రైస్ ఎక్స్‌పోర్ట్ చేసేటటువంటి వారియొక్క కేసులు ఉపసంహరణ చేయడానికి కొన్ని పెద్ద సర్కిల్స్‌లో ప్రయత్నాలు జరుగుతున్నాయని నాకు వదంతులు వచ్చినాయి. ఏ దశలో ఉన్నదో చెప్పగలరా ?

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—అటువంటిది ఏమి లేదు.

శ్రీ సి. వి. కె. రావు :—ఆ విషయం గురించి ఆచూకిచేసి చెప్పడం మంచిదేమో. రేపు అయినా ఫరవాలేదు. స్పాంటేనియస్‌గా యివ్వడంవల్ల ట్రూత్ బైటకు రాదేమోననుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—నాకు తెలిసినంతవరకు అటువంటిది ఏమి లేదు అని మనవిచేస్తున్నాను. దానిపై చర్య తీసుకుంటున్నాము. రామచంద్రారెడ్డిగారు డిపోలద్వారా అందజేస్తున్న ధాన్యం ప్రజలకు అందడం లేదు అనేమాట తెలివిచ్చారు. ఎందుకు అందడంలేదో అర్థంకాకుండా ఉన్నది. స్థానికంగా డీలర్స్ మిస్‌బిహేవ్ చేస్తూ ఉండవచ్చు. కాని ఉన్న పరిస్థితులలో 8 వేల చౌక దుకాణాలు ఉన్నాయి. వీటిపైన అజమాయిషి చేయవలసిన అవసరం ఎంతైనా యున్నది. చాలినంత స్టాఫ్ ఉంటేతప్ప వాటిని సక్రమంగా నడపడానికి అవకాశం అంత ఎక్కువగా ఉండదు. అందువల్ల సానికంగా ఉండే

ప్రజా ప్రతినిధులు శ్రద్ధ తీసుకోనేటట్లయితే అది సక్రమంగా నడపడానికి ఎంతైనా దోహదం కలిగిస్తున్నట్లుగా ఉంటుంది. అందువల్ల రాష్ట్రీ అవసరాలకు సంబంధించి నంతవరకు ధాన్యాన్ని సేకరించడం, మనఅవసరాలకే కాకుండా కేంద్రానికి కొంత అందజేయవలసిన అవసరం యున్నది. అదే ఎఫ్. సి. ఐ. ద్వారా అందజేస్తున్నాము. ఈ పరిస్థితులలో తీర్మానంలో మనవిచేసినట్లుగా ఈ వ్యాపారాన్ని ప్రభుత్వం నడపడానికి ప్రస్తుతానికి అటువంటి విధానంలేదు. ఆ విధానాన్ని అమలు పెట్టవలసిన అవసరంలేదు. అది కేంద్రం ఆలోచించవలసిన సబ్జెక్ట్. ఆ పాలసి తీర్మానం చేయవలసినవారు కేంద్రం. మిల్ లెవి ఎందుకు చేస్తున్నారు అంటున్నారు. మిల్ లెవి లేకపోతే ప్రొడ్యూసర్ లెవి తీసుకోవాలి.

శ్రీ వి. శ్రీకృష్ణ :—కేరళలో ఫుడ్ కార్పొరేషన్‌కు అప్పజెప్పారు. గవర్నమెంట్ వచ్చిన తరువాత 15 రోజులలో ఫుడ్ గ్రెయిన్స్ డిస్ట్రిబ్యూషన్. బ్రేడ్ అంతా ఫుడ్ కార్పొరేషన్‌కు అప్పజెప్పమన్నారు. కేంద్రం అపాయింట్ చేసిన ఫుడ్ కార్పొరేషన్‌కే కేరళలో కమ్యూనిస్టు గవర్నమెంటు అప్పజెప్పినప్పుడు మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమునకు ఏమి యిబ్బంది వచ్చినది ? ఆ టెక్నికల్ డిఫికల్టీస్ ఏమిటి ?

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—కేరళకు సంబంధించి అది డిఫిసిట్ రాష్ట్రం. ఇతర రాష్ట్రాలనుంచి ధాన్యం తెప్పించుకోవలసిన అవసరం ఆ రాష్ట్రానికి ఉన్నది. అందువల్ల అక్కడ డిస్ట్రిబ్యూషన్‌కు ఎఫ్. సి. ఐ. ఉపయోగపడవచ్చు. మనది మిగులురాష్ట్రం.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఆ రాష్ట్రంలో చేసినప్పుడు మన రాష్ట్రానికి అభ్యంతరం ఎట్లా ఉంటుంది చెప్పండి. కేంద్రంనుంచి అభ్యంతరాలు వస్తున్నాయా ?

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—కేంద్రం కొశ్చన్ కాదు. అది తరుగు రాష్ట్రం, ఇతర రాష్ట్రాలనుంచి ధాన్యాన్ని ఆ రాష్ట్రం తెచ్చుకుంటుంది.

శ్రీ వి. శ్రీ కృష్ణ :—మనం తీసుకుందామంటే కేంద్రం అభ్యంతరం చెబుతుందా ? ఆ విషయం చెప్పండి. అప్పుడు పార్లమెంటులో రెయిజ్ చేస్తాం. మనకు కేంద్రం అడ్డం వస్తున్నదా ?

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—మనకు అటువంటిఅవసరం లేదు. ఎఫ్.సి.ఐ. ద్వారా మనం చేయవలసిన అవసరం లేదని చెబుతున్నామగదా.

శ్రీ బి. రత్నసభాపతి :—ప్రొక్యూర్‌మెంట్, పైరిస్, సెల్లింగ్ పైరిస్—ఆ డిఫరెన్స్ యిస్తామన్నారు. అవి యివ్వాళ రేపు అందజేస్తారా ?

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—అలాగే.

(శ్రీ) సి. వి. కె. రావు :—మీరు ఎంతధరకు ప్రొక్యూర్ చేస్తున్నారు? ఎంత ధరకు కోర్స్ రైస్ ప్రొక్యూర్ చేస్తున్నారు; ఎంత ధరకు ఫైన్ రైస్ ప్రొక్యూర్ చేస్తున్నారు? ఎఫ్. సి. ఐ. ఖర్చులు కలిపి అది ఎంత ధర అవుతున్నది?

(శ్రీ) సిహెచ్. సుబ్బారాయుడు :—ఆ పర్టిక్యులర్స్, నోటిఫైడ్ రేట్స్, ఎఫ్. సి. ఐ. రేట్సు అవన్నీ వున్నాయి. అవి మీకు అందజేస్తాను.

(శ్రీ) సి. వి. కె. రావు :—అక్కుళ్లు బ్యాగ్ 69 రూపాయిలా? ఎఫ్.సి.ఐ. ఖర్చంతా కలిపి ఎంత అవుతున్నదని అడుగుతున్నాను.

(శ్రీ) సిహెచ్. సుబ్బారాయుడు :—ఆ పర్టిక్యులర్స్ ఇస్తానని చెబుతున్నాను. ఎఫ్.సి.ఐ.—రెండు మాసాలయితే దాని యింటరెస్టు, గొడౌన్ చార్జెస్ పెరుగుతూ పోతాయి.

Sri C. V. K. Rao :—Will you give us an opportunity for discussion, Sir, because on the basis of that I want to pin down the hon. Minister that now an abnormal administrative cost is being levied on that.

Mr. Speaker :—Let him give the details first.

Sri C. V. K. Rao :—That is true, Sir, will we be given an occasion to discuss?

Mr. Speaker :—You must find the rule under which you want the Chair to give you an opportunity. Then certainly you will get it.

(శ్రీ) సిహెచ్. సుబ్బారాయుడు :—మిల్ లెవీ వసూలు చేస్తున్నారన్నారు. మిల్ లెవీకి బదులు ప్రొడ్యూసర్స్ లెవీ యిప్పుడు అమలులో లేదు. అక్కడక్కడ నిలవవున్నప్పుడు, అవసరం వచ్చినప్పుడు రెక్విజిషన్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది, మిల్ లెవీ డిస్పెన్స్ చేయాలంటే — ప్రొడ్యూసర్స్ లెవీ ఇంపోజ్ చేయవలసివస్తుంది. ప్రొడ్యూసర్స్ లెవీ ఇంపోజ్ చేస్తే — దానికి ఎక్కువ ఎస్టాబ్లిష్‌మెంట్ అవసరమని, దానిలో ఎక్కువ సాధకబాధకాలు వుంటాయనే ఉద్దేశంతో ముందువున్న ప్రొడ్యూసర్స్ లెవీని మానివేసి,యీ మిల్ లెవీకి మార్చడం జరిగింది. ఇప్పుడు మిల్ లెవీ కంటిన్యూ అవుతున్నది. దీంట్లో 50 పర్సెంట్ కొన్ని జోన్స్‌లో వసూలుచేస్తున్నాం,75 పర్సెంట్ కొన్నిచోట్ల వసూలు చేస్తున్నాం. మిగతాది, వారికియిష్టంవచ్చినరేట్ డెఫిసిట్ జోన్స్‌కు పంపించుకోవచ్చు,రాష్ట్రం నుంచి ఇతరరాష్ట్రాలకు క్రెడిట్ ఎకౌంట్‌పై అక్కడ పర్మిట్ నిషేధించాము. కాకపోతే,ఎఫ్ సి.ఐ.ద్వారా సెంట్రల్ పూల్‌కు కొంతసేకరించి, మహరాష్ట్ర అవసరాలేగాకుండా,సెంట్రల్ పూల్‌కు కూడా కొంత అందజేయడానికి ఏర్పాట్లుచేయడం జరిగింది. మరొక విషయం-ధరల గురించి, అది న్యాయమైన ధరా? ఆనిఆలోచిస్తే ప్రొడ్యూసర్‌ను తీసుకున్నట్లయితే,అతని ఖర్చులు-వ్యవసాయ ఖర్చులుమొదలయినవి దృష్టిలోకి తీసుకుంటే-వ్యవసాయాన్నికూడా ఇండస్ట్రీస్‌తో పోల్చి చూస్తే యితర ఇండస్ట్రీస్‌పై ఇంటరెస్టు వేస్తారు; వారి వర్కింగ్

ఎక్స్‌పెన్సెస్ వేస్తారు. ఎస్టాబ్లిస్‌మెంట్ చార్జెస్ వేస్తారు, ఎవరయినా పని చేసినట్లయితే-మేనేజరు కావచ్చు. మేనేజింగ్ డైరెక్టర్ కావచ్చు, వారికి ఫీజు కూడా వేస్తారు. ఆ దృష్టితో ఆలోచిస్తే, ఇతర ఇండస్ట్రీస్‌తో పోల్చి ఇది కూడా ఒక ఇండస్ట్రీగా ట్రీట్ చేసినట్లయితే రైతుకు మాత్రం న్యాయం జరగడం లేదనడంలో సందేహం లేదు. అది నిర్వివాదాంశం, ఇతర ఇండస్ట్రీస్ పోల్చి చూస్తే-ఇందాక మిత్రులు పరశురామనాయుడుగారు చెప్పారు-రైతు తను, తన కుటుంబంలో వుండే యావన్మంది రాత్రనక, పగలనక తిన్నా, తినకున్నా సంవత్సరం పొడుగునా కష్టపడిన దానికి లెక్క కడితే రైతుకు ఇప్పుడు ఇచ్చే ధర న్యాయంగా లేదనడం నిర్వివాదం, ఇది నా స్వంత అభిప్రాయం.

Sri C. V. K. Rao :—Permit me to question that, Sir.

Mr. Speaker :—Why don't you let him complete ?

Sri C. V. K. Rao :—This is pertinent here. Here is the hon. Minister in charge of food port-folio. He is questioning the very price that his government and the Central Government have fixed for procurement of levy rice. I am unable to understand whether he sincerely believes in that thing. If that were the position, he must leave his position and fight the government. The government has fixed certain procurement price. He states that the procurement price is irrational. Very funny state of affairs Procurement price is not the actual price that is being given to the ryot. They change hands from the small ryot it comes to another ryot, from that ryot it comes to a middle man i.e. the miller, a business man and to him that price is being fixed — not to the actualryot. That means it includes so many middle men I am very much surprised. This is one way in which the vicious circle is being moved so much so the price can be enhanced if he wants to benefit the ryot who is the producer. There are ways and means. Now he is trying to sabotage the consumer.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, కోల్ విషయం చూడండి. ప్రభుత్వ చేతిలో వున్నవి మైన్స్. కోల్ 60 రూపాయలు అమ్మవలసినది 150 రూపాయలు అమ్మిస్తున్నారు. రైతులకు గిట్టుబాటుధర లేదని యిక్కడ మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. మొసలికన్నీళ్లు కార్చడంవలన వుపయోగమేమిటండీ?

Mr. Speaker :—I will be also able to understand fully. Then you can raise any question if you want.

శ్రీ సి. వి. కె. రావు :—నేను అడిగింది చాలా సింపుల్, గవర్నమెంటు ఒక ధర పెట్టింది-బస్తా ముతకబియ్యం యింత, సన్నబియ్యం యింత అని-ఆ ధర అన్ని కాలిక్యులేట్ చేసి ఏర్పాటు చేసిందేగదా. ఆ ధర గిట్టుబాటు కావడం లేదని ఎవరు అంటున్నారు ? వారు అంటున్నారు, పెద్ద రైతులు అంటున్నారు, వారి ఏజెంట్సు అంటున్నారు. ఒకవేళ, వారు గిట్టుబాటు కాదన్నప్పుడు గవర్నమెంటు ఏమిటి చేయాలి ? గవర్నమెంటు చేతిలో ఉందిగదా ఏమి చేయాలన్నా

నేనన్నదేమంటే-గవర్నమెంటు ఫిక్స్ చేసిన ప్రైస్‌కు బస్తా ప్రజలకు అందడంలేదు. రు. 75 లు అని గవర్నమెంటు అంటే, ప్రజలకు వంద రూపాయలకు అమ్ముతున్నారు.

మిస్టర్ స్పీకర్ :—మంత్రిగారిని పూర్తిగా చెప్పనివ్వండి, మీకు బాగా అర్థమవుతుంది. నేను చెప్పేది వినండి. వారు చెప్పింది ఏమిటంటే-నాకు అర్థమైనంతవరకు-రైతులు ఉత్పత్తి చేయడానికి అయే ఖర్చులు దృష్టిలో పెట్టుకుంటే వారికిచ్చే ధర తక్కువే అనే భావం, ఆ భావంకూడా నా స్వంత అభిప్రాయం, అన్నారు.

(శ్రీ) వి. శ్రీకృష్ణ:—మీరు చెప్పింది కరక్టే. ఏ రేటు తీసుకుంటారు? బ్లాక్ మార్కెటులో రు. 150 లకు అమ్మే రేటా, రు. 75 ల రేటా?

(శ్రీ) సిహెచ్. సుబ్బారాయుడు :— ఇతర పరిశ్రమలలో ఏ బేసిస్‌మీద ఉందో, ఇంటరెస్టు, మేనేజిమెంటు ఖర్చులు, వ్యవసాయదారుడు అతని కుటుంబ సభ్యులు పని చేసిన దానికి కూలి వేసుకుంటే ఇది న్యాయమైన రేటుకు వర్కవ్ కాదని చెప్పాను.

(శ్రీ) సి. వి. కె. రావు :—కేంద్ర ప్రభుత్వంవారు ధర నిర్ణయించేటప్పుడు మంత్రులందరిని ఢిల్లీ పిలుస్తున్నారు కదా. ఆయన వెళ్లలేదా? వెడితే ఈ వాదన అక్కడ చేసారా?

(శ్రీ) సిహెచ్. సుబ్బారాయుడు :—ఇక వినియోగదారుల దృష్ట్యా చూస్తే ఫిక్సెడ్ ఇన్‌కం వచ్చేవారికి ధరలలో ఈ ఎగుడుదిగుళ్లు ఇబ్బందులు కలుగ చేస్తాయనే మాట నిజం. ధరల పెరుగుదలతో వారు ఇబ్బందులకు గురికావలసి వస్తున్నది. ఈ రెండు దృక్పథాలను చూచినప్పుడు రైతుకు ఎక్కువ ధర ఇవ్వవలసి వస్తుంది. వినియోగదారుకు తన ఆదాయంలో శక్తికి లోబడి ధర ఉండేట్లు చేయవలసి ఉంటుంది. అంటే ప్రభుత్వం అవసరం వచ్చినప్పుడు సబ్సిడీ భరించి రైతుకు ఎక్కువ ధర గిట్టుబాటు అయేట్లుచేసి వినియోగదారుకు తక్కువ ధరకు అందేట్లు చేయవలసి ఉంటుంది. ఇద్దరికి న్యాయం చేయాలంటే ఇంతకంటె మార్గం లేదు. వినియోగదారుకు ఎంత తక్కువ ధర ఐతే అంత మంచిదనే భావం ఉంటుంది. ఉత్పత్తదారుకు వీలైనంత ఎక్కువ ధర రావాలని ఉంటుంది. ఈ రెండు దృక్పథాలు సమన్వయం చేయాలి. సబ్సిడీ భరించాలంటే ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో ఎంతవరకు ప్రభుత్వం భరించగలదనేది కూడా చూడాలి. ఇప్పటికే ఆహార ధాన్యాలకు సంబంధించినంతవరకు క్రితం సంవత్సరం కోటి రూపాయలవరకు సబ్సిడీ భరించడం ప్రభుత్వం చేసింది. రూపాయికి కిలో చొప్పున ఇప్పటికే నెలకు 3కి వేలు టన్నులు రాష్ట్రంలో చౌక దుకాణాల ద్వారా అందచేస్తున్నాము. ఇంకా ఎంతవరకు అవసరమవుతుందో అంతవరకు ప్రభుత్వం అందచేయడానికి నిర్ణయించింది. మనది మిగులురాష్ట్రం. మిగులురాష్ట్రంకనుక ఇతరరాష్ట్రాల అవసరాలను తీర్చడానికి మనము ఇప్పటికే ఎఫ్. సి. ఐ. ద్వారా వ్యవహారం చేస్తున్నాము.

శ్రీమతి జె. బాయి :— రైతు నుంచి కొనే ధర యేమిటి ? ఎంత లాభం పెట్టుకుని అమ్ముతున్నారు ?

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :— ప్రభుత్వానికి లేదమ్మా. ఒక కోటి రూపాయలు సబ్సిడీ ద్వారా అందచేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ :—అమ్మా అనబోకు నేను ఇక్కడ అయ్యను ఉన్నాను.

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :— అందువల్ల నాగిరెడ్డి గారు ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకుంటారని ప్రభుత్వమే ఈ వ్యాపారాన్ని చేపట్ట వలసిన పరిస్థితి ఏర్పడినప్పుడు తప్పనిసరిగా చేపడతారని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ డి. వెంకటేశం :— కోటి రూపాయలు సబ్సిడీ ఇచ్చామని అన్నారు. అదిఎవరికిఇచ్చారు. రైతుకా, వినియోగదారుకా ? దేనిక్రింద ఖర్చుచేశారు ?

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—కన్జ్యూమరుకే. రూపాయికి కిలో చొప్పున అమ్మడానికి ప్రభుత్వం కోటి రూపాయలు ఖర్చుచేస్తారు.

శ్రీ సి.వి.కె.రావు :—మంత్రిగారి సమాధానం విన్నతరువాత అంగట్లో అన్నీవున్నాయి, అల్లుని నోట్లో శనిఉంది అన్న సామెత గుర్తుకువస్తుంది. మనది మిగులు రాష్ట్రం. ప్రొక్యూర్‌మెంటు ధరపెట్టి ప్రొక్యూర్ చేస్తున్నారు. బాగానే ఉంది. కోటి రూపాయలు ఖర్చు చేశారు. బాగానే వుంది. డిపోలు పెట్టమంటున్నారు కాని ప్రజలకు మంచి బియ్యం దొరుకుతున్నాయా అంటేలేదు. వారుచూచారోలేదో కాని నేను చూచాను. చౌకదుకాణాలలో ఇచ్చేబియ్యం మనుష్యులు తినే బియ్యంకాదు. ఆ విధంగా ఇచ్చే బియ్యంకూడా ప్రజలమధ్య తగాదాలు పెట్టడానికి ఇస్తున్నారు. డిపోలు పెట్టడంవల్ల బైటమార్కెట్ బ్లాక్ మార్కెట్‌గా మారిపోయింది. చేయడం చేతకాదు. చేసినదికూడా సవ్యంగా చేయడంలేదు. కాకినాడ పట్టణమే తీసుకుంటే 180 వేలమంది జనాభాఉన్నారు. వారందరికి సరిపడే బియ్యం చౌకదుకాణాలద్వారా అమ్మేటట్లు చేయాలని కోరుతున్నాను. దీనికి అడ్డం ఏమిటి ? ఆ డిపోలు లంచగొండితనానికి అవినీతికి ఉపయోగపడే సాధనాలుగా తయారైనాయి.

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—దుకాణాలు మూసివేస్తే అవినీతి లేకుండా పోతుందా ?

శ్రీ సి. వి. కె. రావు :—మినిస్టర్ గారిని అడుగగలను కాని తెలివితేటలు ఇచ్చేసాధనం నావద్ద లేదు. కిలో రూపాయి చొప్పున బియ్యం అమ్మించండి, చౌకదుకాణాలు అవినీతికి సాధనాలు కాకుండా చూడండి అని ప్రార్థిస్తున్నాను.

(శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—సి. వి. కె. రావుగారి వంటివారు తలచుకొంటే వీటిని అరికట్టడానికి వీలుంటుంది.

(శ్రీ సి. వి. కె. రావు :— నేను కన్నీరు కారుస్తున్నాను. కలెక్టరుతో చెబుతాను. తహసిల్దారుతో చెబుతాను. చూపిస్తాను. సరే చూద్దామంటారు. ఇక్కడ మంత్రిగారికి చెబుతాను. ఇంతకంటె నేను తీసుకోవలసిన శ్రద్ధ ఏమిటి ? ఐతే ఇమీడియట్‌గా ఆర్డర్ ఇవ్వండి— సి. వి. కె. రావు చెప్పినట్లు అందరికీ చౌక డిపోలు ఏర్పాటుచేసి మనిషికి రెండు కిలోలు చొప్పున బియ్యం ఇప్పించండి అని. తరువాత నేను అమలుచేయిస్తాను.

(శ్రీ యం. నాగిరెడ్డి :—అధ్యక్షా, యీ తీర్మానంమీద దాదాపు 15 మందిసభ్యులు మాట్లాడారు. కొందరు సభ్యులు ఎఫ్. సి. ఐ. వల్ల రేట్లు బాగా పెరుగుతున్నాయని అక్రమాలు జరుగుతున్నాయని రద్దుచేస్తే మంచిదని మనవి చేస్తున్నారు. ఆ అక్రమాలను సరిచేయడానికి ప్రభుత్వం పూనుకోవాలి తప్ప ఎఫ్. సి. ఐ. లేకపోతే మరొక ఏజెన్సీ ఐనాఉండాలి తప్ప ఖర్చులు ఎక్కువ అవుతున్నాయికాబట్టి రద్దుచేయాలి అనడం వాస్తవానికి విరుద్ధమైనది. పబ్లిక్ సెక్టరులో ఏ పరిశ్రమ పెట్టినా ఇదే ప్రశ్న వస్తుంది. ఈ వాదన ప్రభుత్వ ఏజెన్సీని నిరుత్సాహపరచడానికి పనికివస్తుందితప్ప మరేమీ కాదు. పరుశురామ నాయుడుగారు తీర్మానం స్పష్టంగా లేదని అన్నారు, మరెవ్వరూ ఆమాట అనలేదు. స్టేటుఏజెన్సీని ఇప్పుడుమాదిరిగానే కొనాలి అనండి, ఫ్రీ మార్కెటు కూడా వదలండి అన్నారు. ఫ్రీ మార్కెటువల్ల వచ్చే నష్టం కనబడుతోంది. కనుక ఫ్రీ మార్కెటు తీసివేసి మొత్తం ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని నా తీర్మానంఉద్దేశం. రీజనబుల్ షేట్ వర్సస్ ఫైర్ ప్రైస్ అనేవాదన తీసుకు వస్తున్నారు. మా పాయంటు ఏమిటంటే రీజనబుల్ రేటైనప్పటికి ఫెయిర్ ప్రైసైనప్పటికి ఏదైతే గవర్నమెంటు నిర్ణయిస్తుందో—అది సరైనది కాకపోతే అది వేరే విషయం—ఆ ధరకు ఇవ్వాలనేది. రైతు నుంచి ఏ రేటుకు కొంటున్నారో ఆ రేటుపై హాండ్లింగ్ ఛార్జెస్ వేసి మిల్లింగ్ ఛార్జెస్ వేసి కనీసం ప్రాఫిట్ వేసి ఏ న్యాయమైన రేటుకు కన్‌స్యూమరుకు ఇవ్వడానికి అవకాశం ఉందో ఆ రేటుకు ఇవ్వడంలేదు. ఆ రేటుకు ఇవ్వకుండా మిడిల్‌మెన్ తింటున్నాడు. మిల్లర్లు కాజేస్తున్నారు. అందుకు బ్యాంకులు సహాయం చేస్తున్నాయి. బ్లాక్‌మార్కెటు చేస్తున్నారు. ఇది మా కన్‌క్లెన్షన్. ప్రభుత్వం ఏ రేటుకు కొంటున్నారో ఆ రేటు మీద ఫెయిర్ ప్రైస్‌షాప్స్‌కు ఇస్తున్నారా? రైతుకు గిట్టుబాటు అవుతుందా లేదా అనేది వేరే విషయం. భాస్కరరావుగారు సహకార సంస్థలుంటే బాగుంటుంది అన్నారు. అది ఆచరణలో వీలయేదికాదు. ప్రభుత్వమే డబ్బు పెట్టుబడి పెట్టి నిలువచేసి అమ్మించలేనప్పుడు సహకార సంస్థలు డబ్బులు ఇస్తేనే కాని నిలబడలేవు. వాటి బాగోగులు మనకు తెలియనివి కావు. గుళ్లూ గోపురాలు మొత్తం మింగే పెత్తందారులకు అప్పగించడం తప్ప మరేమీ కాదు. వారికి డబ్బులు లేవు. షేర్లు లేవు. చివరకు అంతా ఎలుకలు తినేసాయి అంటారు. సహకార

సంస్థలకు అప్పగించడం వాస్తవమైన విధానం కాదు. బసప్పగారు రైతులు కొనవలసిన వస్తువుల ధరలు కూడా పెరిగాయి, పెరుగుతున్నాయి, వారికి తక్కువ రేటు ఇవ్వడం న్యాయం కాదు అన్నారు. రైతులు కొనేవాటి ధరలు కూడా ప్రభుత్వం కంట్రోలు చేయకుండా పారిశ్రామిక యజమానులకు వత్తాసుగా ఉంటున్నారు. రైతులకు కావలసిన వస్తువుల ధరలు పెరిగిపొతున్నమాట వాస్తవమే. రైతుల నుంచి కొనుగోలుచేసే రేటు బట్టి కన్స్యూమర్ పైస్ ఉండడం లేదనేది నా పాయింట్. రేషన్ షాపులలో ఇచ్చే బియ్యాన్ని పేదవారు అమ్ముకుంటున్నారని కమలమ్మగారు అన్నారు. సోషలిజం ఐడియాతో గెలిచామని అన్నారు. కిలోకు పదిపైసలు ఎక్కువకు అమ్ముకున్నాడనే అనుకుందాము. రెండు మూడు కిలోలే కదా ఇచ్చేది. బ్లాక్ మార్కెటులో అమ్ముకున్నా వానికి మిగిలేది 20—30 పైసలే కదా. ఆ 20—30 పైసలు కూలి కూడా రోజుకు దొరికే పరిస్థితి వారు ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వము కలుగచేయని దుష్ట విధానంలో వారు బ్లాక్ మార్కెటు చేస్తున్నారు కాబట్టి చౌక దుకాణాలు ఎత్తివేయాలని సూచన చేస్తున్నారంటే ఇదేమి సోషలిజమో అర్థము చేసుకోవలసి ఉంది. ఇక మంత్రిగారి సమాధానం చూస్తే నాకు చాలా బాధవేసింది. సర్కసులో రోప్ డాన్స్ చేసినట్లు ఉంది వారి సమాధానం. సరిగా ఇస్తున్నామని గుండె మీద చేయి వేసుకొని కన్విన్స్ అయి చెప్పగలిగిన స్థితిలేదు. వారి పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న బ్లాక్ మార్కెటు దారులను అణచిపెట్టి చెప్పగలిగిన స్థితిలో లేకుండా పోయారు. రోప్ డాన్స్ ఉపన్యాసం అది. క్రాస్ క్వశ్చన్స్ వచ్చినప్పుడు తడబడడం ఆ పరిస్థితులలో సహజం. వారి పరిస్థితికి నిజంగా విచారం వెలిబుచ్చుతున్నాను. మన రాష్ట్రము మిగులు రాష్ట్రం, ఇక్కడ నుంచి కొని ఎగుమతి చేయాలి అన్నారు. మనది మిగులు రాష్ట్రమైనప్పుడు గ్యారంటీగా తినడానికి అహోర ధాన్యాలు ఉన్నప్పుడు చౌక దుకాణాలు పెట్టి వాటి ద్వారా సప్లయిఅయేట్లు స్టాట్యూటరీ రేషనింగు పెట్టడానికి ఎందుకు సంకోచిస్తున్నారు? కార్డు సిస్టం పెట్టి గారంటీగా ఎందుకు సప్లయి చేయలేరు? తరుగు రాష్ట్రాలలోనే ఆ విధంగా సప్లయి చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పుడు ఇక్కడ ఎందుకు అటువంటి ప్రయత్నం చేయరు? మీరు బ్లాక్ మార్కెటులో కొనుక్కోండి, మేము సప్లయి చేయలేమని చెప్పడమేకదా. వారానికి అర్ధ కిలో రూపాయి బియ్యం ఇస్తానంటే మిగతాది బ్లాక్ మార్కెటులో కొనుక్కోమని ఇన్ డైరెక్టుగా చెప్పడం కాదా? మిగులు రాష్ట్రం కాబట్టి మనం ఎఫ్. సి. ఐ. వద్ద కొనుక్కోనక్కరలేదు. కేరళలో కొంటున్నారు అన్నారు. అక్కడ వారికే సాధ్యమైనప్పుడు మనకు ఎందుకు సాధ్యం కాదు? ఎఫ్. సి. ఐ. మన కంట్రోలులో లేదు, ఎక్కువ పైస్ అవుతుంది అంటే వేరొక ఎఫ్. సి. ఐ. పెట్టండి. దాని ద్వారా మొత్తం కొనుగోలు చేయండి.

శ్రీ సి హెచ్. సుబ్బరాయుడు:— ధాన్యం, బియ్యం సంబంధించినంతవరకు కంట్రోలు లేదు. ఎఫ్. సి. ఐ. వారు ప్రొక్యూర్ మెంటుకు తీసుకుంటున్నారు.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—వాస్తవమే. కాని ప్రక్కన ఫ్రీ మార్కెటు ఎందుకు ఎలా చేస్తున్నారు? ఎఫ్.సి.ఐ వల్ల దెబ్బ ఉంది అనుకున్నప్పటికి ఆ బియ్యం బ్లాక్ మార్కెటులో కంటె తక్కువకే వస్తున్నాయి. అందుచేత మాకు కూడా అవి ఇవ్వాలని జనం వస్తున్నారు. రెండూ ఉండడం మంచిది కాదు.

7 వేల చౌక దుకాణాలు పెట్టాము. సప్లయి చేస్తున్నాము అన్నారు. నేను మంత్రిగారిని, మంత్రిమండలిని ఒకటే అడుగుతున్నాను. గుండె మీద చేయివేసుకొని చెప్పమనండి. ఫెయిర్ ప్రైస్ షాప్స్‌కి కావలసిన సరుకు యిస్తున్నారా? సరిపోయినది యిస్తున్నారా? లేదు అని చెప్పకతప్పదు. 7 వేల షాపులు పెట్టినట్లు కాగితాలలో వుంది. మేము గొడవ చేస్తే 50 వేల షాపులు యిస్తాము అంటారు. ఊరికే ఇవి ఎందుకు? ఎవరికి బియ్యము యివ్వడము లేదు. తహశీలుదారు దగ్గరకు కలెక్టరు దగ్గరకు వెడితే స్టాకు లేదు. మేము వేసేది 5 బస్తాలు, 10 బస్తాలు అంటారు. ఆంధ్రా సిమెంటు కంపెనీ, మాచర్ల, యూనియన్ ప్రెసిడెంటుగా లేబరు స్టోర్సుకి సిమెంటు కోసము వెడితే 1 టన్ను, 2 టన్నులు యిస్తాము అంటారు. వదివందల వర్కర్స్ పనిచేస్తూంటే 1 టన్ను, 2 టన్నులు ఇస్తే ఎట్లాఅంటే రోజుకు ఒక బస్తా అమ్ముకోవాలి అంటారు. వాస్తవానికి విరుద్ధమైన ప్రకటనలు పేపర్సులో యివ్వడము సరియైన విషయము కాదు.

శ్రీ సి వెంచ్. సుబ్బారాయుడు:— చాలినంత అందరికీ అందచేస్తున్నామా అంటే లేదని నేను ఒప్పుకొంటున్నాను. అయితే నెలసరి 88 వేల టన్నులు రాష్ట్రములో పంచిపెట్టబడుతోంది.

శ్రీ సి. వి. కె. రావు:— పేటలో 200 మంది వుంటారు. సరదాగా 25 మందికి యిస్తాము అంటే ఏమి ప్రయోజనము? అందరికి యివ్వాలి. రాష్ట్రము మొత్తము మీద ఇన్ని వేల టన్నులు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాము అంటే ఏమి ప్రయోజనము? పేటకు అంతకూ ఇవ్వకుండా ఏదో 10 మందికో 15 మందికో యిస్తే ఏమి లాభము ?

శ్రీ ఎం. నాగిరెడ్డి:— మిల్స్ మీద లెవీ వేసి వసూలు చేస్తున్నాము. రైతుల దగ్గరకు పోవడము లేదని చెప్పారు. రైతుల నుంచి వసూలు చేయడానికి మేము ఎవ్వరమూ వ్యతిరేకము కాదు. 5, 10 ఎకరాలు వున్న సామాన్య రైతుల మీద లెవీ వేయకుండా భూస్వాముల మీద, ధనిక రైతుల మీద లెవీ వసూలు చేస్తే ఇక్కడ ఎవరికి ఆక్షేపణ వుండదు. ఈ ప్రభుత్వానికి అనుచర వర్గముగా వున్న భూస్వాములు, ధనిక రైతులు, మీదపడకుండా వుండడానికి మిల్స్ మీద లెవీ వసూలు చేస్తున్నారు. సీజను వచ్చేటప్పటికి రైతులు శిస్తులు కట్టలేదని ప్రభుత్వ ఉద్యోగస్తులు జప్తులు చేస్తాము అంటారు. ఆ పరిస్థితులలో చిన్న రైతులు గత్యంతరము లేక వారివద్ద వున్న ధాన్యాన్ని అమ్ముకొంటున్నారు. పెద్ద రైతులు నిలువ చేస్తారు. చిన్న రైతులు అమ్ముకొన్నదానిలో నుంచి లెవీ వసూలు చేసి మిగతా వారు ఫ్రీ మార్కెటులో అమ్ముకోవచ్చునని అనడము జరుగుతోంది.

25, 30 ఎకరాలు, పందల బస్తాలు వున్నవారి నుంచి లెవీ వసూలు చేయండి. 1, 2, 3 ఎకరాలు వున్న చిన్న రైతుల నుంచి వసూలు చేయకుండా వుంటే మాకు ఆక్షేపణ లేదు. మిల్స్ నుంచి వసూలు చేసి రైతులకు యిబ్బంది లేకుండా చేస్తాము అనేది ఫ్రీ మార్కెటుకు దోహదము చేస్తుంది. ఫిక్సేషన్ ఆఫ్ రేటు విషయములో మొసలి కన్నీరు కార్చారు. రైతులకు గిట్టుబాటు ధర లేదు అన్నారు. ధాన్యము బస్తాకు రేటు ఎక్కువ కావాలి. గిట్టడము లేదని అడగడము లేదు. మాకు కల్తీలేని ఎరువులు సక్రమమైన రేటుకు యివ్వాలని, బండి పట్టాలు, నాగళ్ళు సక్రమమైన రేటుకు యివ్వాలని చెబుతున్నాము. కిర్సనాయిలు సరియయిన రేటుకు కావాలి. బట్టలు సరసమైన రేటుకు కావాలి. జీవితావసర వస్తువుల ధరలను అదుపులో పెట్టి సరసమైన రేటుకు యివ్వాలని అంటున్నాము. అట్లా యివ్వగలిగిన పరిస్థితులలో బస్తా ధాన్యము రూ. 35, 40లకు ఇవ్వాలంటే ఏ రైతు వెనుకాడడు. పారిశ్రామిక వస్తువుల ధరలను అదుపులో పెట్టలేని ఈ ప్రభుత్వము, పారిశ్రామిక యజమానులకు, గుత్త వ్యాపారస్తులకు లొంగిపోయి లాలూచి అయ్యే ఈ ప్రభుత్వము చిన్న రైతులకు ఉపయోగపడే వాటిని అమలులో పెట్టలేకపోతున్నది కాబట్టి రైతుల ఖర్చులు పెరిగిపోతున్నవి. కాబట్టి రేటు ఎక్కువ కావాలని అంటున్నారు తప్ప ధరలను అదుపులో పెట్టినప్పుడు రైతులు అడగరు. శ్రీ కృష్ణ గాడు చెప్పినట్లు వర్జీనియా పొగాకును క్యూర్ చేయించడానికి, స్టేటుకు సంబంధించిన, ప్రభుత్వ కంట్రోలులో వున్న సింగరేణి బొగ్గు బ్లాక్ మార్కెటులో అమ్ముతున్నారు. అట్లాగే రైతులకు కావలసిన వస్తువులన్నీ బ్లాకులో అమ్ముతూ రైతులపట్ల ప్రేమ ఒలకబోస్తున్నారు. ఈ రేట్లు కావాలని మేము కోరుతూ వుంటే కమ్యూనిస్టు సోదరులు కూలీలకు చౌకగా కావాలని అంటున్నారు అని కమ్యూనిస్టు పార్టీ మీద రైతులకు ఏదో దురభిప్రాయము కలిగించడానికి చేసే ప్రచారము తప్ప మరొకటికాదు. రైతుకు కావలసిన వస్తువులు సరసమైన రేట్లకు సప్లయి చేస్తే ప్రభుత్వం నిర్ణయించిన రేటు 35 రూపాయలు కాని 36 రూపాయిలు కాని యివ్వడానికి రైతులు తయారుగా ఉన్నారని నేను రైతుగా మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. పరశురామనాయుడు :— రైతుకు పట్టణాలలో వున్న వారితో సరిపోయే జీవితప్రమాణము వచ్చే విధంగా పంట ధర నిర్ణయము కావాలి. తాను పండించిన పంటవల్ల తన జీవిత ప్రమాణము నిర్ణయము కావాలి. అందుకు అవసరమైన రీసెర్చి జరిపి సరియయిన పైరిటీ పాలసీని నిర్ణయము చేయాలి. అర్బన్ ఏరియాలో వుండే లోయర్ డివిజన్ క్లర్క్ స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ సామాన్య వ్యవసాయ కూలీకి వచ్చే విధంగా నిర్ణయంచేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—పండించిన రైతులను ఒకవైపున నష్టపరుస్తున్నారు. రైతులకు కావలసిన వస్తువులను సరసమైన రేట్లకు సప్లయి చేయడము లేదు. మధ్య దళారీలు లాభము పొందుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నవి. కన్స్యూమర్స్‌కు సరియయిన రేట్లకు యివ్వలేని పరిస్థితులలో ఎలాంటి గ్యారంటి మంత్రిగారి నుంచి రాకుండానే ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని కోరడము

సమంజసము కాదు. సరియయిన ధరలకు అందుబాటులో వుండే విధంగా సామాన్య ప్రజానీకానికి అందించాలనేది కనుక వుంటే వెంటనే ప్రయివేటు మార్కెటింగ్ రద్దుచేయాలి. ప్రభుత్వమే కొనుగోలును, అమ్మకాన్ని చేపట్టాలని, అది యఫ్ సి. ఐ. ద్వారానా, స్టేట్ ఫుడ్ కార్పొరేషన్ పెడతారా, మరొక ఏజన్సీ పెడతారా ఏదైనాసరే అది ప్రభుత్వానికి వదిలిపెట్టినప్పటికి ఆ రకంగా చేయాలని మనవిచేస్తున్నాను. గ్రెజరీ బెంచీలలో వున్నవారికి ఫ్రీ ఓటింగ్‌కి అవకాశమిచ్చి సీక్రెట్ బాలట్ జరిపితే నా తీర్మానము గెలవడము ఖాయము అనే నమ్మకము వుంది. అందువల్ల ఫ్రీ ఓటింగ్‌కి స్వేచ్ఛ అటువైపును వున్న గౌరవ సభ్యులకు యివ్వాలని కోరుతూ నా తీర్మానాన్ని బలపరచాలని మనవిచేస్తున్నాను.

(శ్రీ) వి. శ్రీకృష్ణ :—చౌక దుకాణాల ద్వారా అందరకూ కాకపోయినా కొంతమందికి అయినా మేము సప్లయి చేస్తున్నామని చెప్పారు? రాష్ట్రంలో కొనుక్కొనే వారి జనాభా ఎంత? భాగ్యవంతులను, ఉత్పత్తి చేసే వారిని వదలివేయండి. ఎంత పర్సంటేజ్ ప్రజలు కొనేవారువున్నారు, ఎంత పర్సంటేజ్ వారికి మీరు సప్లయి చేస్తున్నారు? ఆ ఫిగర్స్ చెప్పగలరా?

(శ్రీ) సిహెచ్. సుబ్బారాయుడు :—గ్రామాలలో వ్యవసాయం మీద ఆధారపడిన వ్యవసాయ కూలీలు ఉన్నారు. చాలా చోట్ల రెండవ పంట వచ్చింది. ముఖ్యంగా పట్టణాలలో ఎక్కువ అవసరం ఉంటుంది. వారి అవసరాల కోరకు ప్రభుత్వం దగ్గర ఉండే నిల్వలను బట్టి సప్లయి చేయడం జరుగుతుంది.

(శ్రీ) వి. శ్రీకృష్ణ :—ఇన్ ప్రిన్సిపల్ అంగీకరించామంటున్నారు. ఈ సిట్యుయేషన్ తీవ్రమయితే వెంటనే యాక్షను తీసుకొంటారా, అలాంటి హామీ ఇస్తారా?

(శ్రీ) సిహెచ్. సుబ్బారాయుడు :— ధరలను అదుపులో పెట్టటానికి, ప్రజల అవసరాలు తీర్చటానికి అవసరమైన చర్యలు తీసుకొంటామని మనవి చేస్తున్నాను.

(శ్రీ) యం. నాగిరెడ్డి :—మీరు నిర్ణయించిన కిలో రూపాయికి అందించే గ్యారెంటి ఇస్తారా?

(శ్రీ) సిహెచ్. సుబ్బారాయుడు :—ఇప్పుడు అందిస్తున్నాము.

(శ్రీ) వి. శ్రీకృష్ణ :—ఇన్ ప్రిన్సిపుల్ అంగీకరించామని అంటున్నారు. విధానం మంచిదే కాని ఒకవేళ అటువంటి పరిస్థితి వస్తే, మీ కంటోర్సిలు తప్పితే ఈ తీర్మానంలో వున్న స్పిరిట్‌ను ఇంప్లిమెంటు చేస్తామని హామీ ఇస్తారా?

(శ్రీ) సిహెచ్. సుబ్బారాయుడు :— అవసరం వచ్చినప్పుడు రిక్విజిషన్ చేయటానికి రైతుల నుండి చేయటానికి, వ్యాపారులనుండి చేయడానికి ప్రభుత్వానికి అధికారం వుంది. అవసరమైనప్పుడు చేస్తూనే వున్నాము.

మిస్టర్ స్పీకర్ :—ప్రస్తుతం వున్న పరిస్థితులలో మీరు దానిని అంగీకరించ లేదనిఅన్నారు. కాని మూల విధానానికి వ్యతిరేకిని కాను, రాష్ట్రంలో అమలు పెట్టనలసిన పరిస్థితి వచ్చినప్పుడు అమలు పెట్టటానికి మాకు ఎటువంటి అభ్యంతరం వుండదు అనే హామీ ఇవ్వగలరా అని వారు అడుగుతున్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—వారు ఇంకో మాట కూడా అన్నారు. ఈ విధానం మేము ఏకీభవించినదే అని కూడా అన్నారు. మరి దీనికి అభ్యంతరం ఏమిటి?

మిస్టర్ స్పీకర్ :—ఎ. ఐ. సి. సి. చెప్పింది. కాంగ్రెసు చెప్పింది, ఎలక్షన్ మానిఫెస్టో చెప్పింది

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—అటువంటి పరిస్థితి వస్తే తప్పనిసరిగా అన్ని చర్యలు తీసుకొంటామని చెప్పాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అన్ని చర్యలూ అంటే?

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—ప్రభుత్వం అవసరమైన వస్తువులు స్వాధీనం చేసుకోటానికి అధికారం తీసుకొన్నప్పుడు ఆ పని ఎందుకు చేయదు?

Mr. Speaker:—(To Mr. Nagi Reddy) Do you want to withdraw?

Sri M. Nagireddy :—Yes Sir. I beg to leave of the House to withdraw the resolution moved by me.

Mr. Speaker:—The question is:

that the Resolution moved by Sri M .Nagi Reddy be withdrawn.

The motion was adopted.

The resolution was, by leave of the House, withdrawn.

POINT OF INFORMATION

re: RELEASE OF WATER FROM THUNGABHADRA DAM RESERVOIR

